31-12Pg1exHMNWJQE.qxd:31-12Pg1exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 330 పేజీలు: 16 వెల: 6.50

# నేటి నుంచి కొత్త జిల్లాలు



మార్కాపురం, పోలవరం జిల్లాల మ్యాప్‌లు

## తుది నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
కొత్తగా పోలవరం, మార్కాపురం
అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె
కొన్ని మండలాల సరిహద్దుల్లో మార్పులు
28 జిల్లాలు, 5 కొత్త రెవెన్యూ డివిజన్లతో మారిన రాష్ట్ర రూపు రేఖలు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తజిల్లాల ఏర్పాటుపై తుది నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదలచేసింది. ఏపీలో కొత్తగా మార్కాపురం, పోలవరం జిల్లాలనుఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేసినట్లు, మార్కాపురం కేంద్రంగా మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొంది. 2కొత్త జిల్లాల ఏర్పాటుతో రాష్ట్రంలో మొత్తం జిల్లాల సంఖ్య 26నుంచి 28కి పెరిగింది. మదనపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేస్తామని సీఎం హామీ ఇచ్చిన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా హెడ్ క్వార్టర్‌ను రాయచోటి నుంచి మదనపల్లికి మార్చారు. ప్రజలకు వేగంగా పాలన అందించడం, సుపరిపాలనే లక్ష్యంగా రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లనూ ఏర్పాటుచేసింది. పలు మండలాల సరి హద్దులనూ మార్చింది. ప్రజల కోరిక మేరకు సమీప జిల్లాల్లో కలి పింది. కొత్తగా రెవెన్యూ డివిజన్లుగా అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్, ప్రకాశం జిల్లాలో అద్దంకి, అన్నమయ్య జిల్లాలో పీలేరు, శ్రీ సత్యసాయి జిల్లాలో మడకశిర, నంద్యాల జిల్లాలో బనగానపల్లి రెవెన్యూ డివిజన్లు కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మార్పులు బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. మార్పుల్లో నందిగామ మండలాన్ని పలాస రెవెన్యూ డివిజన్ నుంచి టెక్కలి డివిజన్‌కు మార్చింది. సామర్లకోట మండలాన్ని కాకినాడ డివిజన్ నుంచి పెద్దపురం డివిజన్‌కు మారుస్తూ ఏపీ సర్కార్ కీలకమార్పులు చేసింది. అలాగే, పాడేరు కేంద్రంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రీస్ట్రక్చర్ చేయడం,పెనుగొం >>2

### కొత్త రెవెన్యూ డివిజన్లు
అనకాపల్లి జిల్లా: అడ్డరోడ్డుజంక్షన్
ప్రకాశం జిల్లా: అద్దంకి
అన్నమయ్య జిల్లా: పీలేరు
శ్రీసత్యసాయి జిల్లా: మడకశిర
నంద్యాల జిల్లా: బనగానపల్లి
గూడూరు నియోజకవర్గంలోని మూడు మండలాలు నెల్లూరుకు
రైల్వేకోడూరు నియోజకవర్గం తిరుపతి జిల్లాలోకి
రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కడపలోకి
ఎటువంటి మార్పులు లేని తొమ్మిది జిల్లాలు



## బంగ్లా తొలి మహిళా ప్రధాని ఖలీదా జియా కన్నుమూత
కొన్ని వారాలుగా తీవ్ర అనారోగ్యంతో మాజీ ప్రధాని
5లో

## 2 నుంచి 21.80 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణి

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** జనవరి నెల 2 నుంచి 9 లోపు రాష్ట్ర వ్యాప్తంగా 21.80 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ రాజ ముద్రతో కొత్తగా ముద్రించిన వీటి పంపిణీకి ఏర్పాట్లు చేస్తామని సోమవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. 'గత పాలకుడు తన ఫొటోను రైతుల పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించారు. సర్వే రాళ్ళను సైతం వదల్లేదు. పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం చేశారు. ప్రస్తుతం పంపిణీ చేయనున్న పాస్ పుస్తకాల్లో తప్పులేమైనా దొర్లితే వెంటనే సరి చేయాలని అధికారులను >>2



## సంక్రాంతికి మరో 11 ప్రత్యేక రైళ్లు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దక్షిణ మధ్య రైల్వే 11 ప్రత్యేక రైళ్ళను ప్రకటించింది. ఈ ప్రత్యేక రైళ్ళు కాకినాడ టౌన్, వికారాబాద్, పార్వతీపురం, సికింద్రాబాద్ మధ్య జనవరి 7 నుంచి 12,2026 మధ్య వివిధ తేదీల్లో నడుస్తాయి. కొన్ని రైళ్ళు సాయంత్రం లేదా రాత్రి బయలుదేరి మరుసటి రోజు గమ్యస్థానానికి చేరుకుంటాయి. ఈ రైళ్ళలో ఏసీ, స్లీపర్, జనరల్ బోగీలు ఉంటాయి. >>2

## స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు గ్రామ, వార్డు సచివాలయాల పేరు మార్పు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయాల పేర్లు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మార్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉద్దేశించిన చట్ట సవరణ ఆర్డినెన్స్ ప్రతిపాదనను తాజా మంత్రిమండలి ఆమోదించింది. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలకపాత్ర పోషించనున్నాయని ఇందుకుగాను కార్య నిర్వాహకుల పాత్రలు, బాధ్యతలు సవరించాల్సిన అవసరముందని అభిప్రాయపడింది. అందుకే సచివాలయాల పేరు మారుస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం అదికారికంగా ఉత్తర్వులు జారీ చేయనున్నది. ఇక రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ ప్రాజెక్టుల అమలుకు నాబార్డు, నాబార్డు ఇన్‌ఫ్రా అసిస్టెన్స్ పథకాల కింద రూ. 7,387కోట్ల రుణం తీసుకునే ప్రతి పాదనకూ కేబినెట్ ఆమోదముద్ర >>2

## 'ఫుట్‌పాత్'వాసులను 'హోమ్'లకు పంపండి





### రాత్రివేళ రోడ్లపక్క నిద్రిస్తున్న అభాగ్యుల దీనస్థితిపై హైకోర్టు స్పందన
మహిళలకు ఆశ్రయం లేకపోవడంపై విస్మయం
వివిధ జిల్లాల్లో ఏచర్యలు తీసుకొంటున్నారో చెప్పాలని ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 30, ప్రభాతవార్తప్రతినిధి:** రాత్రి వేళల్లో దయనీయ స్థితిలో ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న ఎంతో మంది అభాగ్యుల దీనస్థితి చూసి హైకోర్టు స్పందించింది. ఈ క్రమంలోనే నిరాశ్రయులు, అనాథలు రాత్రివేళల్లో ఫుట్‌పాత్‌ల మీద నిద్రించడంపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ వ్యవహారంపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. అనుభవం ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని షెల్టర్ హోంల నిర్వహణ ఏర్పాటు తప్పనిసరి అని సూచించింది. ఈ నేపథ్యంలో విజయవాడతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఆశ్రయ/వసతి గృహాలు (షెల్టర్ హోం) ఏర్పాటు విషయంలో తీసుకుంటున్న చర్యలపై రెండు వారాల్లో అఫిడవిట్ వేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్‌కు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్నవారిని తక్షణమే ఆశ్రయ కేంద్రాలకు తరలించాలని స్పష్టం చేసింది. ఈనెల 31కి తదుపరి విచారణను వాయిదా వేసింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. విజయవాడ కృష్ణా బ్యారేజ్ ఫుట్‌పాత్‌లపై నిరాశ్రయులు రాత్రి వేళల్లో దయనీయ స్థితిలో నిద్రపోతున్నారని వారికి ఆశ్రయం కల్పించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటూ న్యాయవాది ఆది రామకృష్ణుడు పిల్ వేశారు. ఆయన నేరుగా వాదనలు వినిపిస్తూ పట్టణ నిరాశ్రయుల పథకం (షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్‌ఎస్‌యూహెచ్) కింద నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కొన్ని ప్రాంతాల్లో షెల్టర్ హోంలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా ఎంతోమంది ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్నారన్నారు. ధర్మాసనం స్పందిస్తూ ఫుట్‌పాత్‌లపై నిద్రించడం ప్రమాదకరమని, చలికాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా, మహిళలకు ఆశ్రయ హోంలు లేవని తెలుసుకొని >>2

## సంక్షేమగృహాలపై గట్టి నిఘా

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో ఆరోగ్యపరిస్థితులపై నిరంతరం నిఘా ఉండాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లల్లో తనిఖీలను విస్తృతంగా నిర్వహించాలన్నారు. మంచినీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. వసతి గృహాల్లో పరిశుభ్రత ఉండాలన్నారు. విద్యార్థులకు తరచు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ఆయా హాస్టళ్ళ నిర్దేశిత అధికారులు బాధ్యతగా వ్యవహరించకుంటే తీవ్ర చర్యలు తప్పవన్నారు. మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు మొదలుకుని క్షేత్రస్థాయి సిబ్బంది వరకు తమ విధి నిర్వహణలో భాగంగా చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లోని నీటి సరఫరా, పారిశుద్ధం, ఇతర సదుపాయాలపై ముఖ్యమంత్రి సంబంధిత శాఖాధికారులను ఆరా తీసారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి మార్గదర్శనం చేస్తూ సంక్షేమ శాఖ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో పారిశుద్ధం నూటికి నూరు శాతం నిర్వహించాలి. ఎక్కడా ఏ చిన్న పొరపాటు జరిగినా సహించేది లేదు. ఇటీవల కాలంలో హాస్టళ్లల్లో జరిగిన తప్పిదాలు మళ్లీ రిపీట్ కాకూడదు. అలాంటివి పునరావృతమైతే ఏం జరిగిందని తెలుసుకునేది ఉండదు. నేరుగా బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. 20 శాతం హాస్టళ్లల్లో టాయిలెట్ల నిర్మాణం ఇంకా జరపాల్సి ఉంది. ఈ టాయిలెట్ల నిర్మాణం కోసం అవసరమైన రూ. 40కోట్లు విడుదల చేస్తామన్నారు. టాయిలెట్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి. ఆర్వో ప్లాంట్లు, టాయిలెట్లు లేకుండా హాస్టళ్లు ఉండడం సరి కాదు. గత ప్రభుత్వం చేసిన నిరక్ష్యం వల్ల ఇవన్నీ జరిగాయి. ఆర్వో ప్లాంట్లు లేని ప్రతి హాస్టల్లోనూ... ప్రతి రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాలి. డాక్టర్లతో విద్యార్థులకు రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. హాస్టళ్లలోని 4.17 లక్షల మంది విద్యార్థుల రక్త నమూనాలు సేకరించి సమస్యలు ఉన్నవారిని ముందుగానే గుర్తించి చికిత్సలు అందించాలి అన్నారు., బడుగు విద్యా ర్థులకు చేసే సాయాన్ని బాధ్యతగా తీసుకోవాలి. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో హాస్టళ్లు పెట్టారు. దీనికి విఘాతం కల్గించేలా అలక్ష్యం చేస్తే ఊరుకునేదే లేదు. హాస్టళ్లల్లో పరిస్థితి >>2

### విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
ఆర్వోప్లాంట్లు, టాయిలెట్లు తప్పనిసరి
స్టూడెంట్ల రక్త నమూనాలు సేకరించి పరీక్షించాలి: సీఎం చంద్రబాబు ఆదేశం



## శంకరగుప్తం డ్రెయిన్ ఆధునీకరణ


శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులకు వర్చువల్‌గా శంకుస్థాపన చేస్తున్న డిసిఎం పవన్

### కోనసీమ కొబ్బరి రైతు కన్నీరు కదిలించింది
సినిమా అడ్వాన్స్ డబ్బు రూ.5కోట్లు కౌలురైతులకు ఇచ్చేశా: డిసిఎం పవన్

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నం పెట్టే రైతుకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుంది అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ అన్నారు. మన రాష్ట్రం రైతు కన్నీరు పెట్టని రాష్ట్రంగా ఉండాలన్నది కూటమి ఆకాంక్ష అని తెలిపారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. గత నెలలో రాజోలు పర్యటనకు వెళ్లినప్పుడు సముద్రం పోటుతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఏ విధంగా సమస్యగా మారి కొబ్బరి తోటలు నాశనం అవుతున్నాయో చూశామన్నారు. మరో కొబ్బరి చెట్టు దెబ్బ తినక ముందే ఈ సమస్యను పరిష్కరించాలని నిర్ణయించుకున్నా. ముక్కోటి ఏకాదశి రోజున శంకరగుప్తం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. కోనసీమ కొబ్బరి రైతుల సమస్య తెలియ జేసిన వెంటనే మనసుతో విని తక్షణం స్పందించి నిధులు మంజూరు >>2

## మినీ అంగన్వాడీల స్థాయి పెంపు

### మంత్రి సంధ్యారాణి



**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది మహిళా, శిశు సంక్షేమ శాఖల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. అందులో భాగంగా మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చాం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీలను ప్రధాన అంగన్వాడీలుగా మార్చాం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్వాడీలను అప్‌గ్రేడ్ చేశామన్నారు. అంతేకాకుండా అంగన్వాడీలకు సెల్‌ఫోన్ సౌకర్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు మెరుగైన సేవలు అందించడానికి పాత 4జీ ఫన్ల స్థానంలో 5జీ స్మార్ట్ ఫోన్లను కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. తద్వారా క్షేత్రస్థాయి నివేదికలు వేగవంతమవుతాయని, గర్భిణీలు, తల్లులు, పిల్లలకు సేవలు సమర్థవంతంగా అందుతాయని వివరించారు. రాష్ట్రం లోని గిరిజన ప్రాంతాల్లో డోలీ మోతలు లేకండా రహదారుల సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. తద్వారా గర్భిణులు, అనారోగ్యంతో బాధపడే వారు ఆస్పత్రికి తీసుకెళ్ళేందుకు ఇబ్బందులను తొలగిస్తున్నామని స్పష్టం చేశారు. >>2

## ప్రశాంతంగా 'ఉత్తరద్వార' దర్శనాలు


వైకుంఠద్వార దర్శనాలతో ఆలయం వెలుపల భక్తులు

### తిరుమలలో టోకెన్ భక్తులకు పూర్తి సౌకర్యాలు
నేడు పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం
భక్తుల రద్దీ అత్యధికంగా ఉన్నట్లు అధికారుల వెల్లడి

**తిరుమల,డిసెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిలయమైన ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వార దర్శనాలను సినీప్రముఖులతో బాటు సామాన్యభక్తులు వైకుంఠ ఏకాదశి ఘడియల్లో ప్రశాంతంగా చేసుకుంటున్నారు. మంగళవారం వేకువజామున వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వైకుంఠద్వార దర్శనాలు మొదలయ్యాయి. వేకువజామున 1.30గంటలకు మొదలైన ప్రోటోకాల్ ప్రముఖుల దర్శనాలు ఏకధాటిగా ఉదయం 6గంటల వరకు సాగాయి. ఆ తరువాత ముందుగా నిర్దేశించిన సమయం ప్రకారం టోకెన్లుపొందిన భక్తులను స్లాట్‌ల వారీగా సమయం ప్రకారం ఆలయంలోనికి అనుమతించారు. సర్వదర్శనం ప్రారంభించడంతో సామాన్యభక్తులు ఏడుకొండల స్వామితోబాటు >>2

## గ్రూప్-2 అభ్యర్థులకు హైకోర్టులో ఊరట

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ గ్రూప్2 అభ్యర్థులకు భారీ ఊరట దక్కింది. గ్రూప్2 రిజర్వేషన్లపై దాఖలైన పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. కాగా, 2023లో విడుదలైన గ్రూప్2 నోటిఫికేషన్‌పై రిజర్వేషన్ల విధానాన్ని సవాల్ చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వేషన్ రోస్టర్‌ను పాటించాలని కోరుతూ అభ్యర్థులు పిటిషన్లు దాఖలు చేశారు. 2023లో విడుదలైన గ్రూప్2 నోటిఫికేషన్‌ను రద్దుచేసి, పాత నోటిఫికేషన్‌కు బదులు కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అభ్యర్థులు కోరారు. >>2



మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో తిరుమలలో ఉత్తరద్వార దర్శనం

## ప్రశాంతంగా 'ఉత్తరద్వార' దర్శనాలు

>> వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకొంటున్నారు. తమిళనాడు, కర్నాటక, కేరళ,తెలుగురాష్ట్రాలకు చెందిన భక్తులు తిరుమల ఆలయంలో వైకుంఠదర్శనాలు చేసుకున్నారు. సాయంత్రం వరకు 40వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. తిరుమలలో సామాన్యభక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే మూడునెలల నుండి ప్రణాళికా బద్దంగా టిటిడి,పోలీసు యంత్రాంగం చక్కటి ఏర్పాట్లు చేపట్టింది. క్యూలైన్లలో, కంపార్ట్మెంట్లలో ఉన్న భక్తులకు నిరంతరాయంగా టీ,పాలు, అల్పాహారం, అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. సోమవారం రాత్రికే తిరుమల కొండ సామాన్యభక్తుల తో నిండిపోయినా టోకెన్ ఉన్నవారినే ఆలయంలోనికి అనుమతించడం జరిగింది. ఏడుకొండలు గోవిందనామాలతో మారుమోగుతున్నాయి.

**సంతృప్తికరంగా వైకుంఠద్వార దర్శనం:** వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు సంతృప్తికరంగా వైకుంఠ ద్వార దర్శనం టిటిడి అధికారులు చేయిస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేశారు. స్లాట్ వారీగా సర్వదర్శనం అనుమతి నిస్తున్నారు. రోజుకు 65వేలమంది భక్తులకు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేసి టోకెన్లు జారీచేశారు. పదిరోజులకు 7.50లక్షలమంది భక్తులు వైకుంఠద్వారంలో వేంకటేశ్వరుని దర్శించుకునేలా ఏర్పాట్లు జరిగాయి. **నేడు చక్రస్నానం:** వైకుంఠ ద్వాదశి పర్వదినాన బుధవారం ఉదయం స్వామివారి పుష్కరిణిలో చక్రత్తాళ్వార్‌కు చక్రస్నానం జరిపిస్తారు. ఆగమోక్తంగా అర్చకులు పవిత్ర కార్యక్రమం నిర్వహించిన అనంతరం సామాన్యభక్తులు పుణ్యస్నానాలాచరిస్తారు.

## భారత్, పాక్‌లమధ్య మళ్లీ యుద్ధ మేఘాలు!
### అమెరికా థింక్‌ట్యాంక్ విశ్లేషణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** భారత్ పాకిస్తాన్‌లమధ్య వచ్చే ఏడాది మరోసారి యుద్ధంజరిగే అవకాశం ఉందని అమెరికన్ విదేశాంగ నిపుణులను సర్వేచేసే యుఎస్ థింక్‌ట్యాంక్ నివేదిక విడుదలచేసింది. కౌన్సిల్ ఆన్ ఫారిన్ రిలేషన్స్ సాయుధ సంఘర్షణ అవకాశాలకు ఎక్కువ ఆస్కారం ఉందని తెలిపింది. అమెరికన్‌ప్రయోజనాలపై పరిమిత ప్రభావం చూపవచ్చని ఉగ్రవాద కార్యకలాపాల పెరుగుదల కారణంగా భారత్, పాక్ మధ్య తిరిగి సాయుధ సంఘర్షణకు అవకాశం ఉన్నట్లు సిఎఫ్ఆర్ తన కాన్‌ఫ్లిక్ట్ వాచ్‌ఇన్ 2026 నివేదికలో ఉటంకించింది. భారత్‌తోనే కాకుండా పాక్ ఆఫ్ఘనిస్తాన్ మధ్యకూడా సాయుధ పోరాటం ఉంటుందని హెచ్చరించింది. పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్ వ్యాప్తంగా ఉన్న లష్కరే, జైషే ఉగ్రవాద స్థావరాలు కార్యాలయాలపై దాడులుచేసింది. వందలాదిమంది ఉగ్రవాదులు హతమయ్యారు. తర్వాత పాక్‌సైన్యం భారత్‌పై దాడులకు ప్రయత్నిస్తే పాక్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 11 ఎయిర్‌బేస్‌లను భారత్ క్షిపణులు ఢీకొట్టాయి. తర్వాత తాజాగా థింక్‌ట్యాంక్‌నుంచి ఈ నివేదికవచ్చింది. ప్రత్యేకించి ఆర్మీచీఫ్‌గా ఆసిమ్‌మునీర్‌కు అత్యున్నత పదవి లభించిన తర్వాత భారత్ లక్ష్యంగా కార్యకలాపాలు పెరిగాయి. రెండుదేశాలు కూడా రక్షణ వ్యవస్థను బలోపేతంచేసుకుంటున్నాయి. రెండురోజులక్రితమే రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ 79 వేల కోట్ల విలువైన రక్షణ సామగ్రి కొనుగోలుకు ఆమోదం తెలిపారు. అదేవిధంగా పాక్ కూడా అమెరికా,చైనాలపై రక్షణ సామగ్రి దిగుమతికి ఆధారపడింది. దీనికితోడు ఆసిమ్‌మునీర్ హయాంలోనే ఉగ్రవాదం ఇతర దేశాలకు కూడా పాకుతోంది. ఇటీవలే స్పానిష్ పోలీసులు 11 మంది పాకిస్తానీ దేశీయులను తాలిబన్ టెర్రరిస్టులుగా అనుమతనిస్తూ అరెస్టులుచేయడంతో జీహాదీ చర్యలు బలపడ్డాయి. ఉత్తర అమెరికాలోకూడా 20 ఏళ్ల పాకిస్తాన్ వ్యక్తిని కెనడాలో ఉండగా అరెస్టుచేసారు. కాగా భారత్‌లో తీవ్రమైన చలివాతావరణంలో భారీ ఎత్తున మంచుకురుస్తున్నప్పటికీ ఇప్పటికే 30 మంది ఉగ్రవాదులు ఉన్నట్లు నిఘా ఏజెన్సీలు గుర్తించాయి. వీటన్నింటి దృష్ట్యా వచ్చే ఏడాదిలో మళ్లీ యుద్ధమేఘాలు అలుముకునే ప్రమాదం ఉందన్న అమెరికా థింక్‌ట్యాంక్ విశ్లేషణ నిజమనిపిస్తోంది.

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు ఇజ్రాయెల్ అత్యున్నత పురస్కారం

**ఫ్లోరిడా, డిసెంబరు 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ ప్రభుత్వం అరుదైన గౌరవాన్ని ప్రకటించింది. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన "ఇజ్రాయెల్ ప్రైజ్ ఫర్ పీస్"ను ట్రంప్‌నకు ప్రదానం చేయనున్నట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించారు. ఫ్లోరిడాలోని మార్‌ఎలాగోలో ఇరువురు నేతల మధ్య జరిగిన ద్వైపాక్షిక భేటీ అనంతరం ఈ ప్రకటన వెలువడింది. గత 80 ఏళ్ల చరిత్రలో ఈ పురస్కారాన్ని ఓ విదేశీయుడికి (నాన్‌ఇజ్రాయెల్ సిటిజన్) ఇవ్వడం ఇదే తొలిసారి కాగా శాంతి విభాగంలో అవార్డును ప్రకటించడం కూడా ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ ఏడాది జులై లో ఇజ్రాయెల్ తమ నిబంధనలను సవరించి మరీ విదేశీయులకు ఈ అవార్డు ఇచ్చేలా మార్పులు చేసింది. ఇజ్రాయెల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరై ట్రంప్ ఈ అవార్డును స్వీకరించే అవకాశం ఉంది.ట్రంప్ ఎన్నో సంప్రదాయాలను తిరగరాసి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందుకే మేం కూడా సంప్రదాయాన్ని పక్కనపెట్టి తొలిసారి ఓ ఇజ్రాయేలేతరుడికి ఈ అవార్డును ఇస్తున్నాం. యూదు ప్రజలకు, ఇజ్రాయెల్ భద్రతకు ట్రంప్ చేసిన సేవలకు ఇది గుర్తింపని నెతన్యాహు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ట్రంప్ ఈ గౌరవం తనను ఆశ్చర్యపరిచిందని, ఇజ్రాయెల్ గుర్తింపు పట్ల ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. భేటీలో భాగంగా గాజా శాంతి ఒప్పందం రెండో దశ, వెస్ట్ బ్యాంక్ అంశాలపై ఇరువురు నేతలు సుదీర్ఘంగా చర్చించారు. వెస్ట్ బ్యాంక్ విషయంలో తమ మధ్య కొన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ఇజ్రాయెల్ ఒప్పందానికి కట్టుబడి ఉందని, ఆ దేశం బలంగా ఉందని ట్రంప్ కితాబునిచ్చారు. చర్చలు ఫలప్రదంగా జరిగాయని నెతన్యాహు వెల్లడించారు.

# నేటి నుంచి కొత్త జిల్లాలు

>> డను వాసవి పెనుగొండగా మార్పడం వంటి మార్పులు కూడా నోటిఫికేషన్‌లో చేర్చింది. అనకాపల్లి జిల్లాలో అడ్డరోడ్డు జంక్షన్‌తో రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయడం, అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్పడం ద్వారా స్థానిక పరిపాలన మరింత సులభతరం అవుతుందని కూటమి ప్రభుత్వం భావించింది. ఈ మార్పుల ద్వారా జిల్లా పరిపాలన, రెవెన్యూ కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అనుకుంటుంది. ఈ నిర్ణయం గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు సమగ్ర సేవలందించడానికి తీసుకున్నదని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. కొత్త జిల్లాల ఏర్పాటుతో పౌరుల సేవల చేరిక వేగవంతం అవుతుంది... రెవెన్యూ డివిజన్ల మార్పులు, చేర్పులు స్థానిక అధికారుల ప్రవర్తనను మరింత సమర్థవంతంగా చేస్తాయని భావిస్తోంది. తుది నోటిఫికేషన్ ప్రకారం, రేపటి నుంచి కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల సరిహద్దుల మార్పులు అధికారికంగా అమల్లోకి రానున్నాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మండలాలను మార్చారు. గూడూరు నియోజకవర్గంలోనిలోని 3మండలాలు నెల్లూరుకు తీసుకువచ్చారు. రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని తిరుపతిజిల్లాలోకి, రాజంపేట నియోజకవర్గాన్ని వైఎస్ఆర్ కడపలోకి మార్చాలని ప్రజల కోరిక మేరకు క్యాబినెట్ ఆమోదం తెలపగా వాటికి సంబంధించి తుది నోటిఫికేషన్ విడుదల య్యాయి. 17జిల్లాల్లో 25 మార్పులు చేస్తూ క్యాబినెట్లో ఆమోదం తెలపగా వాటన్నింటికీ సంబంధించిన తుది ప్రకటన జారీ అయ్యాయి. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, సహా మండలాల చేర్పులన్నీ డిసెంబర్ 31నుండే అమల్లోకి వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ప్రజలు, స్థానిక సంస్థలు, అధికారులు అన్నివిధాలుగా ఈ మార్పులకు అనుగుణంగా తమ కార్యక్రమాలను సర్దుబాటు చేసుకోవాల్సి ఉంది. ఈ కొత్త ఏర్పాట్లు ఏపీలో పరిపాలనలో సమర్థత, ప్రజల చేరికలో సౌలభ్యం, స్థానిక అభివృద్ధికి దోహదపడతాయని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది.

## 'ఫుట్‌పాత్'వాసులను 'హోమ్'లకు పంపండి

>> విస్మయం వ్యక్తం చేసింది. ఈ విషయంలో జాప్యం చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. విజయవాడ నగరపాలక సంస్థ తరఫు న్యాయవాది స్పందిస్తూ మహిళలకు షెల్టర్ హోంలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. విజయవాడ కృష్ణా బ్యారేజ్ ఫుట్‌పాత్‌లపై నిరాశ్రయులు రాత్రి వేళల్లో దయనీయ స్థితిలో నిద్రపోతున్నారని వారికి ఆశ్రయం కల్పించే విషయంలో అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పేర్కొంటూ న్యాయవాది ఆది రామకృష్ణుడు పిల్ వేశారు. ఆయన నేరుగా వాదనలు వినిపిస్తూ పట్టణ నిరాశ్రయుల పథకం (షెల్టర్ ఫర్ అర్బన్ హోంలెస్‌ఎస్‌యూహెచ్) కింద నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కొన్ని ప్రాంతాల్లో షెల్టర్ హోంలు ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా ఎంతోమంది ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్నారన్నారు. ధర్మాసనం స్పందిస్తూ ఫుట్‌పాత్‌పై నిద్రించడం ప్రమాదకరమని, చలికాలంలో పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని వ్యాఖ్యానించింది. విచారణ సందర్భంగా, మహిళలకు ఆశ్రయ హోంలు లేవని తెలుసుకొని విస్మయం వ్యక్తం చేసింది. ఈ విషయంలో జాప్యం చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. విజయవాడ నగరపాలక సంస్థ తరఫు న్యాయవాది స్పందిస్తూ మహిళలకు షెల్టర్ హోంలు ఏర్పాటు ప్రతిపాదన ఉందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కోర్టుకు సహాయకులుగా వ్యవహరించేందుకు అమికస్ క్యూరిగా నియమితులైన సీనియర్ న్యాయవాది కేవీఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ గతంలో షెల్టర్ హోంలను స్వచ్ఛంద సంస్థలు నిర్వహించేవన్నారు. గత ప్రభుత్వం సొమ్ము చెల్లించకపోవడంతో హోంల నిర్వహణ నుంచి ఎన్జీవోలు తప్పుకున్నాయని పేర్కొన్నారు. దారిలేక కొందరు దారితప్పి మరికొందరు పనికోసం ఒకరు పనిలేక మరొకరు ఇలా చాలా మంది విజయవాడ నగరానికి చేరుతున్నారు. వీరిలో ఉపాధి కోసం నగరానికి వచ్చే వారి సంఖ్యనే అధికం. రాత్రుళ్లు లాడ్జిలో ఉండాలన్నా అధిక మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. దీంతోపాటు భోజనం, ఇతర అవసరాలకు మరింత ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. ఇలా ఖర్చు పెట్టలేక చాలా మంది వలసొచ్చిన కార్మికులు, నిరాశ్రయులు నగరంలోని బస్టాండ్, రైల్వేస్టేషన్, బీఆర్టీఎస్ రోడ్డు, దుర్గగుడి ఫ్లై ఓవర్ కింద, ప్రకాశం బ్యారేజీ, ఏలూరు రోడ్డులోని ఫుట్‌పాత్‌లు, డివైడర్లపైన ఆవాసాలుగా చేసుకుంటున్నారు. ఇలాంటి వారి కోసం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నగరంలో నాలుగు నిరాశ్రయుల వసతి గృహాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటి గురించి తెలియక చాలా మంది ప్రధాన కూడళ్లు, ఫుట్‌పాత్‌లపైనే రాత్రుళ్లు పడుకుంటున్నారు.

## శంకరగుప్తం డ్రెయిన్ ఆధునీకరణ

>> చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోనసీమ రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు. సుబ్రహ్మణ్య షష్టి రోజు సమస్య తెలుసుకుని.. ముక్కోటి ఏకాదశి నాటికి పరిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునీకరణ పనులకు రాజోలు ప్రాంతంలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నారు. రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌శంకరగుప్తం నుంచి పాల్గొన్నారు. రూ. 20.62 కోట్లు అంచనా వ్యయంతో శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ 8.50 కిలోమీటర్ నుంచి 16.50 కిలోమీటర్ వరకు ద్వారా పూడిక తీత పనులు, డ్రెయిన్ మొదలైన ప్రాంతం నుంచి 14.50 కిలోమీటర్ వరకు ఇరువైపులా గట్టు పటిష్టపరచడం తదితర పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "శంకరగుప్తం డ్రెయిన్ సమస్యను పరిశీలన చేసేందుకు రాజోలు నియోజకవర్గం కేశవదాసుపాలెం వచ్చినప్పుడు తలలు వాల్చిన కొబ్బరి తోటలు చూస్తే బాధ కలిగింది. రెండు దశాబ్దాల రైతుల ఆవేదన స్వయంగా విన్నాను. సుమారు లక్షన్నర చెట్లు మోడుబారిపోయిన విషయం తెలుసుకుని కలత చెందాను. కొబ్బరి తోటలు లేని కోనసీమను ఊహించలేం. ఆర్థిక పరిస్థితి చూసి తిరిగి వచ్చిన వెంటనే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లాను. 45 రోజుల్లో సమస్య పరిష్కారానికి ఒక యాక్షన్ ప్లాన్ అవసరం అని వివరించా. ఆయన సకాలంలో స్పందించి ఈ రోజున 35 రోజుల్లోపే రూ. 20.77 కోట్లు కేటాయించి ముక్కోటి ఏకాదశి పర్వదినాన పనులు ప్రారంభించే అవకాశం కల్పించారు. కోనసీమ ఆక్రమణలపై అధికారులు దృష్టి సారించాలి. డ్రెయిన్ ఆధునీకరణ చేయడంతో పాటు డ్రెయిన్ ఆక్రమణలు ఉన్న విషయం మా దృష్టికి వచ్చింది.

శంకరగుప్తం డ్రెయిన్ లో 250 ఎకరాలు అన్యాక్రాంతం అయినట్టు తెలిసింది. ఈ ఆక్రమణలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి. నవంబర్ 26న కేశవదాసుపాలెంలో పర్యటించినప్పుడు తక్షణ ఉపశమన చర్యల ఆవశ్యకతను గుర్తించాం. ఫైలు ముఖ్యమంత్రి గారి కార్యాలయంతో పాటు సంబంధిత ప్రభుత్వ శాఖల ముందు ఉంచాం. ఆర్థిక పరిస్థితి చూస్తే ఈ ఏడాది బడ్జెట్ కేటాయించేందుకు నిధుల సమస్య ఉంది. అలాంటి పరిస్థితుల్లో కూడా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యను ప్రాధాన్యతాంశంగా స్వీకరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో నిధులు మంజూరు చేయించుకోగలిగాం. కోనసీమ కొబ్బరి రైతుల సమస్యకు ప్రాధాన్యత ఇచ్చి అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

**నాడు కౌలు రైతుల కుటుంబాలకు భరోసా**

పది మందికి అన్నం పెట్టే రైతుకు కష్టం వస్తే చాలా బాధ కలుగుతుంది. గతంలో ఒక ముక్కోటి ఏకాదశి రోజున మంత్రి నాదెండ్ల మనోహర్ కౌలు రైతుల ఆత్మహత్యల అంశాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ రోజున కౌలు రైతుల కుటుంబాలకు ఎంత మేరకు సహాయం చేయగలం, వారి బతుకులకు భరోసా ఇవ్వాలని ఆలోచన నుంచే కౌలు రైతు భరోసా యాత్ర అనే గొప్ప కార్యక్రమం మొదలయ్యింది. అదే రోజు ఓ సినిమా ఒప్పుకొని, అప్పుడు వచ్చిన అడ్వాన్స్ డబ్బు రూ. 5 కోట్లను కౌలు రైతుల కోసం ఇచ్చేసి కౌలు రైతు భరోసా యాత్ర ప్రారంభించాం. మరికొందరు దాతల సహకారంతో కూటమి ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో చేస్తుంది. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయబోతున్నాం.

ఆ దిశలోనే ఇప్పుడు శంకరగుప్తం డ్రెయిన్‌కి రూ. 20.77 కోట్లతో ఊపిరిపోయబోతున్నాం. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్ ఆధునికీకరణతో వందలాది మంది కొబ్బరి రైతులకు ఉపసమనం కలుగుతుంది. ఇప్పటి వరకు జరిగిన నష్టాన్ని పూడ్చలేకపోయినా.. భవిష్యత్తు నష్టాన్ని నివారించేందుకు ఆధునికీకరణ పనులు ఉపయోగపడతాయి.

ఈ కార్యక్రమానికి సహకరించిన జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో డ్రెయిన్లు, పంట కాలువల ఆధునీకరణకు సుమారు రూ. 4 వేల కోట్లు అవసరం అని గత పర్యటనలో అధికారులు చెప్పారు.

కోనసీమ ప్రాంతంలో డ్రెయిన్లపై నీటిపారుదలశాఖ నిపుణులు బి.సి. రోశయ్య గారి రిపోర్టుపై అధ్యయనం చేస్తున్నాం. నివేదిక వచ్చిన వెంటనే మంత్రివర్గంలో చర్చించి డ్రెయిన్ల ఆధునీకరణ అంశాన్ని ముందుకు తీసుకువెళ్తాం. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి, ముఖ్యంగా కోనసీమ కొబ్బరి రైతుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంది. కోనసీమలో కోకోనట్ బోర్డు ఏర్పాటు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకువెళ్తాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



మంగళవారం కోలకతాలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

## సంక్షేమగృహాలపై గట్టి నిఘా

>> పరిశీలించేందుకు క్షేత్రస్థాయి పర్యటనల చేపట్టడంతో పాటు పరిస్థితులపై నిత్యం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించుకోవాలి.సంక్షేమ రంగానికి చెందిన శాఖలన్నీ కలిపి ఉమ్మడిగా ఓ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసుకోవాలి. అన్ని హాస్టళ్లల్లోని విద్యార్థులకు డిజిటల్ హెల్త్ రికార్డ్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. వైద్య పరీక్షలు నిర్వహించే సందర్భంగా విద్యార్థుల్లో ఏమైనా ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే,ఆ అనారోగ్య సమస్యలకు గల మూలాలను విశ్లేషించాలి. దానికి అనుగుణంగా వైద్యం అందేలా చూడాలి. ఏజెన్సీప్రాంతాల్లోని హాస్టళ్లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరిగేలా ప్రత్యేక కౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇప్పించండి. బాలుర హాస్టళ్లల్లోని వారికి మగ కౌన్సిలర్ల ద్వారా బాలికల హాస్టళ్లోని వారికి మహిళాకౌన్సిలర్లతో కౌన్సిలింగ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితుల నైనా తట్టుకునే ఆత్మస్థైర్యంతో నిలబ డగలిగేలా విద్యార్థులను తీర్చి దిద్దాలి. హాస్టళ్లల్లో నీటి సరఫరా విషయంలో పంచాయతీరాజ్, హెల్త్, మున్సిపల్ శాఖలు, సంక్షేమ, వైద్యారోగ్య శాఖలు కలిసి పని చేయాలి. అన్ని హాస్టళ్లల్లో వాటర్ శాంపిల్స్ కూడా తీసుకోవాలి. ఎనిమియా, సికెల్ సెల్ వ్యాధులపై అవగాహన కల్పించే బాధ్యతను అధికారులపైనే ఉందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఆర్థికవృద్ధిలో జపాన్‌ను అధిగమించిన భారత్
### 4.1 లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థకు చేరిక
### 2030 నాటికి జర్మనీని సైతం అధిగమిస్తుందని రేటింగ్స్ అంచనాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** ఆర్థిక వ్యవస్థ వృద్ధితో భారత్ ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా నిలిచింది. ప్రస్తుతం నాలుగోస్థానంలో ఉన్న జపాన్‌ను అధిగమించి 4.18 లక్షలకోట్ల డాలర్లకు చేరింది. 2030 నాటికి జర్మనీని సైతం అధిగమిస్తుందని అంచనాలున్నాయి. శరవేగంగా అభివృద్ధిచెందుతున్నదేశంగా కొనసాగుతున్న భారత్ దేశీయంగా వినియోగం, నిర్మాణాత్మక సంస్కరణలతో మరింత వృద్ధి వేగవంతం అవుతోంది. భారత్ వాస్తవ జిడిపి 8.2శాతం రెండోత్రైమాసికంలో పెరిగింది. అంతకుముందు తొలిత్రైమాసికంలో 7.8శాతంకాగా గత ఏడాది నాలుగో త్రైమాసికంలో 7.4శాతం మాత్రమే వృద్ధిని నమోదుచేసింది. 2030 నాటికి భారత్ 7.3 లక్షలకోట్ల డాలర్ల జిడిపితో ఉంటుందని అంచనా. అంతర్జాతీయ సంస్థలు కూడా భారత్ వృద్ధి అవకాశాలపై సానుకూలంగా రేటింగ్ ఇచ్చాయి. ప్రపంచ బ్యాంకు 2026 లో 6.5శాతం ఉంటుందని,మూడీస్ రేటింగ్ అయితే 6.4శాతంగా ఉంటుందని 2027లో 6.5శాతం ఉంటుందని అంచనాలు వేసింది. ఇక అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ అయితే భారత్ అంచనాలు 2025లో 6.6శాతం, 2026లో 6.2శాతంగా ఉంటాయి. ఇక ఒఇసిడి అంచనాలు 2025లతో 6.7శాతం, 2026లో 6.2శాతంగా ఉంటాయని తేల్చింది. ఇక అమెరికాకు చెందిన ఎస్‌అండ్‌పి 6.5శాతం 2025-26లోను వచ్చే 2026 ఆర్థికసంవత్సరానికిగాను 6.7శాతంగాను ఉంటుందని వెల్లడించింది. ఆసియా అభివృద్ధి బానయంకు కూడా భారత్ వృద్ధి అంచనాలను 7.2శాతంగా వెల్లడించింది. ఫిచ్ రేటింగ్స్ కూడా భారత్ 2026 ఆర్థికవృద్ధి 7.4శాతంగా ఉంటుందని తెలిపింది. వృద్ధికి మూలకారణాలు ద్రవ్యోల్బణం అందుపులోనే ఉండటం, రిజర్వుబ్యాంకు అంచనాలకు అనుగుణంగానే కొనసాగడం, నిరుద్యోగం తగ్గడం, ఎగుమతులు పెరగడం వంటివి మూల కారణాలుగా రేటింగ్స్ సంస్థలు వర్ణిఇస్తున్నాయి. ఆర్థిక పరిస్థితులు స్థిరంగాను పటిష్టంగాను ఉన్నాయని, వాణిజ్యరంగానికి రుణసాయం కూడా సులువుగానే అందుతోంది.

## పాస్ పుస్తకాల పంపిణి

>> ఆదేశించాం. గ్రేటర్ విజయవాడ,తిరుపతి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. రాబోయే రోజుల్లో వాటిని మహా నగరాలుగా అభివృద్ధి చేయనున్నాం'అని సత్యప్రసాద్ వివరించారు.

## మరో 11 ప్రత్యేక రైళ్లు

>> కొన్ని రైళ్ళకు టికెట్ బుక్కింగ్ ఈ రోజు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమైంది. సంక్రాంతికి స్వగ్రామాలకు వెళ్ళే వారికి ఈ ప్రత్యేక రైళ్ళు చాలా ఉపయోగంగా ఉంటాయని రైల్వే అధికారులు తెలిపారు. ప్రయాణానికి ముందు రైలు సమయాలు చూసుకొని టికెట్ బుక్ చేసుకోవాలని సూచించారు.

## స్థాయి పెంపు

>> గిరిజన ప్రాంతవాసులు సౌక ర్యవంతమైన రోడ్డు ప్రయాణం అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి పెద్ద పీట వేస్తోందన్నారు. అందులో భాగంగా గిరిజన రైతుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అన్ని ఐటీడీఏలకు రూ.13.70కోట్ల నిధులను విడుదల చేశామన్నారు. 9ఐటీడీఏల పరిధిలో ట్రైకార్ రుణాలను పునరుద్ధరించామన్నారు. గిరిజన రైతులకు 90శాతం భారీ సబ్సిడీతో ట్రాక్టర్లు,మినీ ట్రాక్టర్లు,ట్రక్కులు,ఆయిల్ ఇంజిన్లు,టార్పాలిన్లు పంపిణీ చేయనున్నామని ప్రకటించారు. అంతే కాకుండా పశుపోషణ ద్వారా అదనపు ఆదాయం కల్పించేందుకు గోకులాలు మంజూరు చేస్తున్నా కీలక నిర్ణయం తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రానున్న 2026లో మరింత రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామని ప్రకటించారు.

## పేరు మార్పు

>> వేసింది. రాజధానిలో రూ.538 కోట్ల విలువైన వివిధ పనుల ప్రతిపాదనల్నీ ఆమోదించింది. రాజధానిలో రూ.137 కోట్లతో అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణ పనులను టెండర్‌లో తక్కువకు కోట్ చేసిన ఎల్ అండ్ టీ కి అప్పగిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.రూ. 41.61 కోట్ల వడ్డీ మాఫీ: తద్వారా నెలకు రూ.22.5 కోట్లు, ఏడాదికి రూ. 270 కోట్లు ఆదాయం వస్తుందని అంచనా వేస్తోంది. కేంద్ర ప్రాయోజిత పథకాలైన జాతీయ ఎస్సీ ఆర్థికాభివృద్ధి సంస్థ ఎన్ఎస్ఎఫ్‌డీసీ (నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), జాతీయ సఫాయి కర్మచారీ ఆర్థికాభివృద్ధి సంస్థ కింద రాయితీ రుణాలు పొందిన 11,479 మందికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. కొన్నేళ్లుగా వాయిదాలు చెల్లించకపోవడం వల్ల పేరుకుపోయిన రూ.41.61 కోట్ల రూపాయల వడ్డీ మాఫీకి ఆమోదం తెలిపింది.

### వారం - వర్జ్యం

31-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.1.46
కృత్తిక రా.1.28, పూర్వాషాఢ కార్తె
వర్జ్యం : మ.3.41-5.06
దు.ఉ.11.41-మ.12.33
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామి సలహాతో కొత్త కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారాలలో మంచి మార్పులు ఉంటాయి.

**వృషభం:** జీవితాశయాన్ని ఏ విధంగానయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు. సోదరుల కలయిక.

**మిథునం:** చర్మసంబంధిత బాధలు కలుగ కుండా జాగ్రత్తలు పాటించండి. మొండి వ్యవహారాలను కాలానికి వదిలివేస్తారు.

**కర్కాటకం :** మీ పరోక్షంలో జరుగుతున్న అన్ని పనులను కూడా గమనిస్తూ కఠినంగా ప్రవర్తిస్తారు. ప్రయాణాలు.

**సింహం:** సంతానాన్ని సక్రమమైన పంథాలో నడిపించడానికి విశేషంగా కృషి చేస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కన్య :** చికాకు కలిగించే కుటుంబ పరిస్థితులకు దూరంగా పారిపోకుండా సమర్థవంతంగా బాధ్యతలు నెరవేరుస్తారు.

**తుల :** అప్పుచేయకపోవటమే నిజమైన పొదుపు అని గుర్తిస్తారు. ప్రతికూల వాతావరణాన్ని కూడా కృషితో అనుకూలంగా మలచుకుంటారు.

**వృశ్చికం:** ఎదుటివారి సంభాషణలలోని నిజానిజాలను గుర్తెరిగి తదనుకూలంగా నడుచుకుంటారు. వాహనయోగం.

**ధనుస్సు:** ఇంటా బయటా సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

**మకరం:** సంతానరీత్యా సంఘంలో గౌరవ మర్యాదలు లభిస్తాయి. సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**కుంభం:** అమ్మకాలు కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు స్తబ్దతగా ఉంటాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాల పట్ల ఆసక్తి కనబరుస్తారు.

**మీనం :** జీవిత భాగస్వామితో సంయమనం పాటించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. కోర్టుకేసుల నుండి బయటపడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.డిసెంబరు30:** తెలంగాణ రాష్ట్రంలో పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీలు, నియామకాలకు సంబంధించి ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ మార్పులు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ బదిలీల్లో జీహెచ్ఎంసీ, జిల్లా కలెక్టర్ పదవులు, కీలక శాఖల కమిషనర్ పోస్టులు ఉన్నాయి. పంచాయతీరాజ్ డైరెక్టర్‌గా ఉన్న జి.శ్రీజనను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో (కూకట్‌పల్లి,శేర్‌లింగంపల్లి,కుత్బుల్లాపూర్ జోన్లు) అదనపు కమిషనర్‌గా బదిలీ చేశారు.నిజామాబాద్ కలెక్టర్‌గా ఉన్న వినయ్ కృష్ణారెడ్డిని జీహెచ్ఎంసీ(మల్కాజ్‌గిరి,ఎల్‌బినగర్,ఉప్పల్‌జోన్లు)లో అదనపు కమిషనర్‌గా బదిలీ అయ్యారు. హైదరాబాద్ నగర పరిపాలన మరింత సమర్థవంతంగా ఉండేందుకు ఈ నియామకాలు దోహదపడతాయని అధికారులు భావిస్తున్నారు. నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక వంటి అంశాల్లో వీరి పాత్ర కీలకంగా ఉండనుంది.వుమెన్ చైల్డ్ వెల్‌ఫేర్ డైరెక్టర్‌గా ఉన్న శృతి ఓజాకు పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థల పర్యవేక్షణ, గ్రామస్థాయి పరిపాలన బలోపేతం దిశగా ఈ నియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామీణ మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టిసారించే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఇలా త్రిపాఠిని నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. సంగారెడ్డి అదనపు కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌ను నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బదిలీ చేశారు. నల్గొండ జిల్లాలో సాగునీరు, వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి వంటి రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇక నారాయణపేట జిల్లాలో అదనపు కలెక్టర్‌గా ఉమాశంకర్ ప్రసాద్‌ను నియమించారు.

## హైకోర్టులో ఊరట

>> రిజర్వేషన్ల పాయింట్లను సవాల్ చేస్తూ, ప్రభుత్వ నిర్ణయాలు సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై విచారణ జరిపిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, రిజర్వేషన్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను తిరస్కరించింది.

# పవిత్ర 'వైకుంఠవాకిలి' దర్శనంతో పులకింత

**తిరుమల,డిసెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఎల బ్రహ్మముహూర్తంలోపెద్దసంఖ్యలో ప్రముఖులు పవిత్రమైన వైకుంఠవాకిలి దర్శనాలను చేసుకున్నారు. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియలు అర్ధరాత్రి దాటిన తరువాత ఆరంభం కావడంతో మంగళవారం వేకువజామున 1.30గంటల నుండి ఉదయం 6.30గంటల వరకు ఏకధాటిగా దేవదేవుడ్ని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకున్న ప్రముఖులు పులకించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన పవిత్రత ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి ,సద్గుణాలు, ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపాలని ప్రముఖులంతా ఆకాంక్షించారు. ఆపదమొక్కులవాడి ఆశీస్సులతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. వైకుంఠ ఏకాదశి ఘడియల్లో మంగళవారం వేకువజామున ఆలయంలో వైకుంఠద్వారాలు తెరచుకున్నాయి. విశేష పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగపరిధిలోని ప్రోటోకాల్ ప్రముఖులు సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబంతో కలసి ఆలయంలోనికి ప్రవేశం కల్పించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు, తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంత్రులు నిమ్మలరామానాయుడు, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, అనగాని సత్యప్రసాద్, కొల్లురవీంద్ర,సవిత, ఎంఎల్‌సిలు పోచంపల్లి శ్రీనివాస్, కల్యాణి, దువ్వాడ శ్రీనివాస్ దంపతులు, ఎంపిలు మిథున్‌రెడ్డి, డికె అరుణ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, మల్లారెడ్డి, మాజీ ఎంపి సంతోష్ వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి ప్రవేశించిన ప్రముఖులందరూ హారతి లేని లఘు దర్శనంలో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. సాక్షాత్తు వైకుంఠంలో శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా కొలువై భక్తులను కటాక్షిస్తున్నారు.


కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ,ఎపి మంత్రులు

వైకుంఠద్వారంలో వేంకటేశ్వరునిదర్శించుకుని ప్రముఖులంతా భక్తిపారవశ్యం చెందారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఓ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ కెవి మురళీకృష్ణ ,పలుశాఖల అధికారులు చక్కగా దర్శనం ,వసతి సౌకర్యాలు కల్పించారని ప్రముఖులు అభినందించారు. వేకువజామున 1.30గంటలనుండి ఉదయం 6గంటల వరకు ఏకధాటిగా ఐదుగంటల పాటు రాజ్యాంగపరిధిలోని ప్రముఖులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వీరందరికీ స్వయంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి ఆలయ వర్గాలు చక్కటి సంతృప్తికర దర్శనం చేయించారు. ఉదయం ఆరుగంటలకు ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన స్లాట్ భక్తులను దర్శనాలకు అనుమతించారు. భక్తులు గోవింద నామస్మరణలు చేసుకుంటూ ఆలయంలోనికి చేరుకున్నారు. తొలిరోజు ప్రముఖులతో బాటు సామాన్యభక్తులు భక్తితో ప్రశాంతంగా వైకుంఠవాకిలి దర్శనం చేసుకోవడం విశేషం.

# తిరుమల సమాచారం

## వైకుంఠ ఏకాదశినాడు స్వర్ణరథమెక్కిన శేషాచలాధీశుడు

**తిరుమల,డిసెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న శేషాచలకొండల్లో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి వైకుంఠ ఏకాదశి పర్వదినాన మంగళవారం ఉదయం స్వర్ణమయమైన మహోన్నత రథం అధిరోహించి భక్తులను కటాక్షించాడు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులను విశేషాభరణాలంకృతుడ్ని చేసిన అర్చకులు బంగారురథంపై అధిరోహింపజేశారు. ఉదయం చక్కటి వాతా వరణంలో చల్లటిగాలులు వీస్తుండగా భగవంతుడు శైల్య,సుగ్రీవ, మేఘ,పుష్ప, వలహాకా అనే నాలుగు గుర్రాలు పూన్చిన స్వర్ణరథం ఎక్కి విహరించాడు. దారుకుడు ఆయన సారధి. ఈ రథంమీద పయనిస్తూన్న శ్రీమలయప్పస్వామిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతులయ్యారు. ఈ వాహనసేవలో పెద్ద జీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, సివిఎస్ఒ మురళీకృష్ణ, బోర్డు మహిళ సభ్యులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.



## వైకుంఠాన్ని తలపిస్తున్న తిరుమలగిరులు

### - తిరుమల ఆలయం వెలుపల సినీనటుడు చిరంజీవి కుటుంబం

**తిరుమల,డిసెంబర్ 30ప్రభాతవార్తప్రతినిధి:** దేవలోకంలో వైకుంఠాన్ని తలపించేలా కలియుగక్షేత్రం తిరుమలను టిటిడి అధికారులు అద్భుతంగా ఫల, పుష్పఅలంకరణలు, విద్యుద్దీపకాంతులతో చక్కగా తీర్చిదిద్దారు. అన్నిటికంటే మించి తిరుమల ఆలయం సమీపంలో శ్రీరంగాన్ని తలపించేలా రంగనాథస్వామి ఆలయ సెట్టింగ్స్‌తో దర్శనం టోకెన్ లేని భక్తులు ఈ ఆలయాన్ని సందర్శించి మోక్షం పొందామని అనుభూతి కలుగుతోంది. ఆలయంలోపల, వెలుపల సువాసనల పుష్పాలతో బంగారువాకిలి, ఆనందనిలయం, వెండివాకిలి, ధ్వజస్తంభం, బలిపీఠం,మహద్వారం ,గోపురం ప్రాంతాలను ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా తీర్చిదిద్దారు.ఆలయంపైభాగాన మహద్వారం గేట్‌పైన వైకుంఠంలో శ్రీమహావిష్ణువు కొలువైనట్లు అద్భుతంగా తీర్చిదిద్దారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన పలువురు సినీప్రముఖులు ప్రముఖ నటుడు చిరంజీవి కుటుంబసభ్యులు, సినీనటుడు రాజేంద్రప్రసాద్, సినీనటుడు బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర, నారారోహిత్,శివాజీ, శ్రీలీల,నటి హేమ, సినీనిర్మాతలు దానయ్య, బండ్ల గణేశ్, ఇండియన్‌క్రికెటర్ తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్, చాముండేశ్వరినాథ్, సామాన్యభక్తులు వెంకన్న దర్శనంతో బాటు వైకుంఠద్వార దర్శనం ప్రశాంతంగా చేసుకున్నారు. రాత్రి వరకు 55వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం కల్పించారు. రు.




శ్రీవారి వైకుంఠద్వార దర్శనంలో సినీ ప్రముఖులు

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాజీ సిఎం జగన్ శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా .మంగళవారం వైసిపి అధినేత వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి తెలుగు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆ వైకుంఠవాసుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకుంటూ.. తెలుగు ప్రజలందరికీ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు అంటూ తన ఎక్స్ ఖాతా ద్వారా జగన్ పోస్టు పెట్టారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారుగా చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్ నియామకం

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాత వార్తప్రతి నిధి:** చుండూరి సీతారామాంజనేయ ప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయన రెండేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. ఒంగోలులో జన్మించి, అక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసిన సీతారామాంజనేయ ప్రసాద్ చిన్నతనం నుంచే ఆధ్యాత్మిక భావాలతో పెరిగారు. యువకుడిగా ఉన్నప్పుడే అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గుర్తింపు పొందారు. 2014-19 మధ్య కాలంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో దేవాదాయ శాఖ పరిధిలోని హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ (హెచ్‌డీపీటీ) చైర్మన్‌గా ఆయన సేవలందించారు. ఆ సమయంలో రాష్ట్రంలోని అనేక దేవాలయాల జీర్ణోద్ధరణ చేపట్టడంతో పాటు, పలు ప్రాంతాల్లో కోటి దీపోత్సవం, దశ సహస్ర సువాసినీ పూజ వంటి విశిష్ట కార్యక్రమాలను నిర్వహించారు.



## అజ్ఞాతంలోకి వైసిపి నేత వల్లభనేని వంశీ

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాత వార్తప్రతి నిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత వల్లభనేని వంశీ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. ఈ అంశం తాజాగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. కొన్ని రోజులుగా ఆయన ఎవరికీ అందుబాటులోకి రాకుండా అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. విజయవాడలోని మాచవరం పోలీసులు తనను ఏ క్షణమైనా అరెస్టు చేసే అవకాశం ఉందన్న అనుమానంతోనే ఆయన అందుబాటులోకి లేకుండా పోయినట్లు భావిస్తున్నారు. ఈ నెల 17న విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన హత్యాయత్నం కేసులో వంశీని ప్రధాన నిందితుడిగా (ఏ1) పోలీసులు చేర్చారు. 2024 జూన్ 7న సునీల్ అనే వ్యక్తిపై దాడి చేయాలని తన అనుచరులను వంశీ రెచ్చగొట్టడంతో వారు కర్రలు, మారణాయుధాలతో తీవ్రంగా గాయపరిచారని నేరాభియోగం నమోదైంది. ఈ కేసులో వంశీతో పాటు యతీంద్ర రామకృష్ణ, కొమ్మా కోట్లు, ఓలుపల్లి రంగా, కాట్ర శేషు, ఎం.బాబు, మల్పూరి ప్రభుకాంత్, అనగాని రవి సహా పలువురు నిందితులుగా ఉన్నారు.

వారం రోజుల క్రితమే వంశీ నివాసానికి వెళ్లిన పోలీసులు సమన్లు ఇచ్చేందుకు ప్రయత్నించగా, ఆయన అక్కడ అందుబాటులో లేరు. ఈ క్రమంలోనే ముందస్తు బెయిల్ కోసం ఆయన హైకోర్టును ఆశ్రయించినా,

న్యాయస్థానం నుంచి ఎలాంటి ఉపశమనం లభించలేదు. దీంతో ఆయన తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లారు. తాజాగా సోమవారం విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టులో జరగాల్సిన సత్యవర్ధన్ కేసు విచారణకు కూడా వంశీ, ఆయన అనుచరుడు ఓలుపల్లి రంగా గైర్హాజరయ్యారు. ప్రస్తుతం వంశీ కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.



# వైకుంఠ ఏకాదశి పర్వదినాన ఆలయాలకు పోటెత్తిన భక్తజనం

- తెల్లవారుజామునుంచే భక్తులు బారులు
- ప్రత్యేక పూజలు, గ్రామోత్సవాల నిర్వహణ

విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: వైకుంఠ ఏకాదశి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ధనుర్మాసంలో వచ్చే వైకుంఠ ఏకాదశికి ప్రత్యేక విశిష్టత వుందనీ, ఈ రోజున విష్ణుమూర్తి వైకుంఠ ద్వారాలు తెరుస్తారనీ, ఆయనను దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం, స్వర్గద్వార ఏకాదశి అని కూడా పిలిచే ఈ రోజునే మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తులకు దర్శనమిస్తారని పురాణాలు చెబుతున్నాయి.. తెల్లవారుజాము నుంచే వైష్ణవాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా కడప జిల్లాలోని ఆలయాలు తెల్లవారుజామున నుంచే భక్తులతో రద్దీగా మారాయి. కడపలోని తిరుమల తొలిగడప దేవుని కడప శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, ఒంటిమిట్ట శ్రీ కోదండరామయ్య స్వామి ఆలయాలకు తెల్లవారుజామున రెండు గంటల నుంచే భక్తులు పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. జమ్మలమడుగులోని శ్రీ నారాపుర వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తుల సందడి నెలకొంది. ఆలయ పూజారులు వైకుంఠ ఏకాదశి విశిష్టతను భక్తులకు తెలియజేశారు. కోనసీమ తిరుమలగా పేరుగాంచిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతపురం జిల్లా రాయదుర్గం కోటలో వెలసిన సుప్రసిద్ధ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి అర్చకులు వేదమంత్రోచ్ఛరణల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉరవకొండ శ్రీవెంకటేశ్వరస్వామి, బెలుగుప్ప మండలం శ్రీరంగాపురం రంగనాథస్వామి ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తుండడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం, కనిగిరి, పామూరు మండలాల్లోని ఆలయాలు గోవిందా నామస్మరణతో మార్మోగాయి. విష్ణుమూర్తి ఉత్తర ద్వారం ద్వారా ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. నందిగామలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, తిరువూరు శ్రీ కోదండ రామాలయం, జగ్గయ్యపేటలోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవాలయంలో ఉత్తరద్వార దర్శనానికి జనం పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పట్టణాలు, గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.



# అంతర్ రాష్ట్ర బ్యాగ్ లిఫ్టింగ్ ముఠా అరెస్ట్

- రూ.75లక్షల బంగారు, వెండి నగలు స్వాధీనం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

**కడప క్రైం, డిసెంబరు 30, ప్రభాతవార్త:** కడప జిల్లాలో బస్సులు, బస్సు స్టాండ్లు మరియు ఆటోలలో ప్రయాణికులను లక్ష్యంగా చేసుకొని బ్యాగ్ లిఫ్టింగ్‌కు పాల్పడుతున్న అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను ఎర్రగుంట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో భారీగా దొంగ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో మీడియా సమావేశంలో తెలిపారు. ఎర్రగుంట్ల, ముద్దనూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు, బద్వేలు తదితర ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన ముఠా సభ్యుల నుంచి రూ.75లక్షలు విలువైన బంగారు, వెండి వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ ముఠాపై 23 కేసులు చేధించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, నంద్యాల, తూగో, కాకినాడ, బీఆర్ అంబేద్కర్ తదితర జిల్లాల్లో అనేక కేసులు నమోదయ్యాయన్నారు. పోషమ్మపై 15 కేసులు, ఆమె భర్త పోతురాజుపై 42 కేసులు, రావుల లక్ష్మీ అలియాస్ అంబటి సీత అలియాస్ పిచ్చిలక్ష్మిపై సుమారు 10 కేసులు ఉన్నాయన్నారు. వారితో పాటు కావేటి అరుణపై 1, పాల శ్రీకాంత్ అలియాస్ స్వామిపై ఒక కేసు ఉందన్నారు. జిల్లాలో జరుగుతున్న బ్యాగ్ లిఫ్టింగ్ ఘటనలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జమ్మలమడుగు డీఎస్పీ పర్యవేక్షణలో ఎర్రగుంట్ల పీఎస్‌లో సీఐ విశ్వనాథ్, ఎస్సై నాగ మురళీ, సిబ్బందిలు తమ సిబ్బందిలో నిఘా ఉంచి బ్యాగ్‌లిఫ్టింగ్ ముఠాను తమకు రాబడిన సమాచారంతో ముద్దనూరు-కడప మెయిన్ రోడ్డు, వలసపల్లె క్రాస్ వద్ద సోమవారం అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముఠాను అరెస్టు చేయడంలో తమ సిబ్బంది చేసిన కృషిని ఎస్పీ అభినందించారు.




## జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ :మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ అంటేనే ఒక ఫెయిల్యూర్ పొలిటీషియన్ అని మంత్రి కొల్లు రవీంద్ర కీలక వ్యాఖ్యలు చేసారు.మంగళవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసారు. దోచుకోవటం, దౌర్జన్యాలు చేయడం , ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలు చేయడమే అతని విధానమన్నారు. తన విలాసవంతమైన నివాసం కోసం రిషికొండలో రూ.400 కోట్ల ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారన్నారు.రుషికొండ భవనానికి, యోగాకి లింకు పెడుతున్నాడు అంటే ఇలాంటి వ్యక్తులు ఉండటం దురదృష్టకరమన్నారు. యోగా అనేది మన సనాతనమైన ఆస్తి అని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చొరవతో 2014 నుంచి ప్రతి సంవత్సరం దేశంలో ఒక్కో ప్రాంతంలో నిర్వహిస్తున్నారని అన్నారు. వైజాగ్‌లో నిర్వహించిన యోగా డే ఖర్చు రూ.18 కోట్లు అని.. దానిని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. యోగా వల్ల ప్రజల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. ఏపీ ప్రభుత్వం నెల రోజుల పాటు యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తే, అవగాహన లేని జగన్ దానిని రాజకీయం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ గురించి ఏం మాట్లాడాలో అర్థం కావట్లేదన్నారు. అతనికి ప్రజలే తగిన తీర్పునిచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్‌ను మరలా రివైజ్ చేస్తున్నామన్నారు. లాభాలలో నడుస్తోందని అన్నారు. అభివృద్ధి చేస్తున్నా ప్రజలను తప్పుదోవ పట్టించే దుర్మార్గమైన మనస్తత్వం కలిగిన వ్యక్తిగా జగన్ ఉన్నారంటూ విరుచుకుపడ్డారు. ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రం అభివృద్ధి చెందటం జగన్మోహన్ రెడ్డికి ఇష్టం లేదన్నారు. జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేస్తే వైఎస్ఆర్ పార్టీ సమాధిగా మారి పోతుందంటూ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.



## ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.1 కోటి పరిహారం అందజేసిన సిఎం

**విజయవాడ డిసెంబర్ 30,ప్రభాతవార్తప్రతినిధి :** విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ పిచ్చేశ్వర రావు కుటుంబానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ.1 కోటి పరిహార చెక్కును అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం-స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మధ్య 2025 మార్చిలో కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం అమలులో ఉన్న ఎస్‌బీఐ బీమా పథకం కింద ఈ పరిహారం మంజూరైంది. ఒప్పందం తర్వాత ఈ పథకం ద్వారా పరిహారం అందజేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యుల్లో అర్హులైన వారికి కారుణ్య నియామకం కల్పిస్తామని తెలిపారు. ఎక్సైజ్ శాఖను ప్రభుత్వం ఏర్పడిన తక్కువ సమయంలోనే పునఃవ్యవస్థీకరించి, సమర్థంగా ముందుకు నడిపించినందుకు ముఖ్యమంత్రికి ఎక్సైజ్ అధికారులు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.



## వైకుంఠ ఏకాదశి సందర్భంగా సిఎం చంద్రబాబు శుభాకాంక్షలు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశ పవిత్ర దినాన్ని తెలుగు వారు భక్తి ప్రపత్తులతో జరుపుకుంటారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పర్వదినాన ఉత్తర ద్వార దర్శనం చేసుకుంటే సకల పుణ్యాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయన్నారు. పవిత్రమైన ఈ పండుగ సందర్భంగా అందరికీ మంచి జరగాలని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.ఏడాదిలో తొలి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి అత్యంత పవిత్రమై రోజులు. ఈ రోజులను ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు పర్వదినాలుగా భావిస్తారు.

PUB/1674

పత్రికా ప్రకటన
భారత ప్రభుత్వం
పౌర విమానయాన మంత్రిత్వ శాఖ
రైల్వే భద్రతా కమిషన్

29.12.2025న విజయవాడ (BZA) డివిజన్ యొక్క VSKP BZA సెక్షన్‌లో ఎలమంచిలి (YLM) స్టేషన్ వద్ద TR NO. 18189 (TATA-ERS) UP ఎక్స్‌ప్రెస్‌పై అగ్ని సంఘటనకు సంబంధించిన విషయమై చట్టబద్ధమైన విచారణ చేపట్టబడుతుంది.

పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి సికింద్రాబాద్, దక్షిణ మధ్య రైల్వే రైలు భద్రతా కమిషనర్ శ్రీమతి మాధవి, పై సంఘటనకు సంబంధించిన చట్టబద్ధమైన విచారణను 31.12.2025 మరియు 01.01.2026న "ఎలక్ట్రిక్ ట్రాక్షన్ ట్రైనింగ్ సెంటర్ (ETTC), విజయవాడ" వద్ద నిర్వర్తిస్తారు.

పై ప్రమాదానికి సంబంధించిన ఎరుకగల ప్రజానీక సభ్యులు మరియు అక్కడితో సంబంధించిన ఆ విషయాలతో తెలిసినవారు మరియు సాక్ష్యం ఇవ్వదలచిన కోర్కెగల వారు విచారణ యొక్క తేదీన పై ప్రదేశం వద్ద ఆ విధంగా చేయవచ్చును. లేదా ఈ క్రింది అధికారయుత చిరునామాకు ఆమెకు లిఖితపూర్వకంగా వ్రాయవచ్చును.

ది కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సౌత్ సెంట్రల్ సర్కిల్, రైల్ నిర్మాణ్ భవన్, సరోజినీ దేవీ రోడ్, సికింద్రాబాద్ 500025 లేదా వారిని ఫోన్ నంబర్ 040-27820104 పై కాంటాక్ట్ చేయవచ్చును.

చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
వారిచే జారీ చేయబడింది
దక్షిణ మధ్య రైల్వే

A2130

AMARAVATI GROWTH AND INFRASTRUCTURE CORPORATION LTD.
Project Office, Rayapudi, Amaravati, AP - 522 237

Employment Notification No.3/2025, Dt. 30.12.2025

Notification is hereby issued for engagement of services in AGICL, Amaravati on Deputation/contract basis. **From Sl. No. 1 to Sl. No. 10 on Deputation/contract basis. From Sl. No. 11 to Sl. No. 18 on contract basis only.** Online application is available in the APCRDA & AGICL website in careers tab and can be submitted **from dt.31.12.2025 to dt.19.01.2026.** For further details, please visit **https://crda.ap.gov.in & www.agicl.org**

| Sl. No | Name of the Post | Nos |
|---|---|---|
| 1 | Chief Eng-1 (Civil) | 1 |
| 2 | EE- (Civil) | 2 |
| 3 | DE- (Civil) | 2 |
| 4 | AE- (Civil) | 5 |
| 5 | AE- (Mechanical) | 1 |
| 6 | AE- (Electrical) | 1 |
| 7 | Environment Engineers | 2 |
| 8 | Manager Lands | 2 |
| 9 | Asst. Manager Lands | 2 |
| 10 | Peshi - MD AGIC | 2 |
| 11 | GIS & Remote sensing | 2 |
| 12 | Surveyor (Outsource), DGPS, GPS | 2 |
| 13 | IT | 1 |
| 14 | DEO | 5 |
| 15 | Receptionist | 1 |
| 16 | Attenders | 4 |
| 17 | Admin Officer | 1 |
| 18 | Executive Assistants - MD Support | 2 |

Sd/- Managing Director, AGICL, Amaravati.

# స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఆంక్షలు లేకుండా చూడండి

### రాష్ట్రన సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

**విజయవాడ,డిసెంబరు 30,ప్రభాతవార్తప్రతినిధి:** స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులు ఆంక్షలు లేకుండా చూడాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు విజ్ఞప్తి చేసారుజ.రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌ల సమస్యలను శశి భూషణ్ కుమార్ కు తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు ప్రధానంగా ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయం నుంచి వచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ 15 వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం పైన తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కరెంటు బకాయిలు గ్రీన్ అంబాసిడర్ జీతాలు చెత్త సేకరణ వాటికి ఖర్చు పెట్టాలని ఆదేశాలు ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఆందోళనలో ఉన్న విషయాన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లారు ఆదేశాలను సడలించాలని గతంలో మాదిరిగానే చేసిన పనులకు అంగన్వాడి భవనాలకు సీసీ రోడ్లకు, సైడ్ డ్రయిన్స్ కు విద్యుత్ పరికరాల కొనుగోలు రిపేర్లు, మోటార్ రిపేర్లకు వాడుకునే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వినతిపత్రాన్ని ఇచ్చారు.

గత 25 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో సాధారణ నిధులు కూడా బిల్లులు పాస్ కాకుండా ఉన్న విషయాన్ని కూడా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తో చర్చించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ సాధారణ నిధులు బిల్లులు పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు వినతి పత్రాన్ని పరి శీలించి చర్యలు తీసుకుంటామన్నారు.


శశిభూషణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న జాస్తి

వార్త

అంతరంగపు ఓటమి తప్పితే, మరెలాంటి ఓటమి లేదు. ఉద్దేశపరమైన అంతరంగిక బలహీనత తప్ప మనం దాటలేని అడ్డంకులంటూ ఏమీ లేవు.

-ఎమర్సన్

# పతనం అంచుకు ప్రజారోగ్యం?

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి అనేక పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది కోట్లరూపాయలు ఖర్చుచేశారు. చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ ప్రజలను అనారోగ్యం భారి నుండికాపాడేందుకు శక్తిమేరకు కృషి చేస్తూనే ఉన్నట్లు చెబుతున్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా లక్షలాది మంది వైద్యసిబ్బందిని కూడా నియమించారు. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్నారు. స్వాతంత్య్రం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా అందరికి కనీస ఆరోగ్య వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగాచెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులు కొనసాగిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా గిరిజనప్రాంతాల్లో నేటికీస్వాతంత్య్రం పూర్వం ఉన్న పరిస్థితిని గుర్తు తెస్తున్నాయి. ఇప్పటికీ దారుల్లేక డోలీ కట్టుకొని రోగులను మోసుకుపోవాల్సిన పరిస్థితుల నుంచి బయటపడలేకపోతున్నారు. సకాలంలో వైద్యసహాయం అందక ఎందరు మరణిస్తున్నారో లెక్కలకే అందదు. ఇక వ్యాధులు కూడా రకరకాలుగా విస్తరిస్తున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు, ఆధునిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపుస్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగ పీడితులుగా మారుతుంటే లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్నమొన్నటి వరకు ప్రపంచాన్నే గడగడలాడించిన కరోనా బారినపడినవారు వాడిన మందుల ప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. ఇటీవల గుండెజబ్బులు పెరిగిపోయాయి. వయస్సుతో సంబంధం లేకుండా పదిహేనేళ్ల వయసు నుంచి అరవైయేళ్ల వరకు గుండెపోటుకు గురై క్షణాల్లో మరణిస్తున్నారు. అయితే ఇందుకు కరోనా నివారణ మందులు కారణమనే ప్రచారాన్ని తాజాగా ఢిల్లీలోని వైద్యనిపుణుల బృందం తోసిపుచ్చింది. ఈ గుండెజబ్బులకు ఆ మందులకు సంబంధం లేదని తమ పరిశోధనల్లో తేలినట్లు వారు స్పష్టంచేశారు. దీంతో ఈ జబ్బులు ఎందుకు ఎక్కువ అవుతున్నాయనేది అర్థంకాకుండా పోతున్నది. అయితే మారిన, మారుతున్న అలవాట్లు, కాలుష్యం లాంటివి ఎన్నోకారణాలు ఉండవచ్చుననే ఊహాలు వెలువడుతున్నాయి. ఇదికాక దోమల నుండి వస్తున్నవ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. ఇంకొకపక్క చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ప్రాణాంతకమైన కేన్సర్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్నది. పాలకులు చేస్తున్న ప్రయత్నాలు దీన్ని నివారించలేకపోతున్నాయి. చికిత్స ఉన్నా సకాలంలో ముఖ్యంగా ప్రారంభదశలో ఈ వ్యాధిని గుర్తించగలిగితే నియంత్రించగలుగుతున్నారు. కానీరెండు, మూడు దశలు దాటిపోతే పరలోకానికి పయనం కట్టాల్సిందే. వీటన్నింటి కంటే మించి రకరకాల కారణాలతో కిడ్నీవ్యాధులు ఊహించనిరీతిలో విస్తరిస్తున్నాయి. దయాలసిస్‌కు ప్రభుత్వపరంగా ఏర్పాటు చేసినా అవి అవసరానికి తగినంతగా లేవు. కిడ్నీమార్పిడి అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయిందనే చెప్పొచ్చు. ఇలా రకరకాల వ్యాధుల విస్తరణతో దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులతోపాటు ప్రైవేట్ దవాఖానాలు కూడా కిటకిటలాడిపోతున్నాయి. అయితే వ్యాధివచ్చిన తర్వాత చికిత్స కంటే రాకుండా ముందుగా జాగ్రత్తలు తీసుకుంటే మంచిదనే అభిప్రాయం అందరూ డాక్టర్లు వ్యక్తం చేస్తున్నారు. వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశం ఉందని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం, హోమియో, తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీని పెంచుకోవాలని సలహాలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటినుంచో చెప్తున్నారు. అయినా రోగనిరోధక శక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు?అందుకు కారణాలేమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలను పరిశీలించాల్సిన తరుణమిది. రోగ నిరోధకశక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్నవారు భారత్‌లో కోట్లాది మంది ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలావస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మద్యపానం లాంటి కొన్ని విధానాలు కూడా ప్రజారోగ్యానికి హాని చేస్తున్నాయి. ప్రజాసంక్షేమమే ధ్యేయమని పదేపదే చెప్పుకునే పాలకులు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి ధనార్జనచేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పటికైనా పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. అలాగే ప్రజారోగ్య సంరక్షణ బాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ యజ్ఞంలో పాలుపంచుకోవాలి.

# వ్యక్తిగత స్వేచ్ఛకు కట్టుబాట్లు అవసరం

**మగవారికైనా, ఆడవారికైనా విచ్చల విడితనం తప్పు. అదిసమాజాన్ని కలుషితం చేస్తుంది. కలుషితమైన సమాజంలో మన కుటుంబాలు సురక్షితంగా జీవించగలుగుతాయా? ఆలోచించండి. ఇది పాతకాలంనాటి మనస్తత్వంతో చేసే వాదన కాదు. మనిషి సమాజంలో సురక్షితంగా జీవించడానికి కొన్ని కట్టుబాట్లు అవసరం. వాటిని అందరూ తప్పక పాటించాలి. స్త్రీ అయినా, పురుషుడైనా సభ్య సమాజం హర్షించే విధంగా వస్త్రాలు ధరించాలి. 'నాకు వస్త్రాలు ధరించడం ఇష్టం లేదు. అది నా స్వేచ్ఛ'అని పూర్తిగా దిగంబరులుగా తిరిగితే మనం ఊరుకోగలమా? సమాజ కట్టుబాట్లకు వ్యతిరేకంగా ఎవ్వరూ వ్యస్త్రధారణ చేయకూడదు. సందర్భానుసారంగా వస్త్రాలనుధరించడం అనేది మనసామాజిక సంస్కృతిలో భాగం. భావితరాల సురక్షిత భవిష్యత్తుకు అందించే రక్షణకవచం, వ్యక్తిత్వ వికాసం. అందుకే వస్త్రధారణ అనేది మనిషి వ్యక్తిగత స్వేద కాదు సామాజిక బాధ్యత.**



నునుబోలు రాజశేఖర్

ఇటీవల ఒక సినిమా వేడుకలో 30 ఏళ్లగా సినీ పరిశ్రమలో అనుభవం ఉన్న ఒక వట్టి సినిమా కథానాయికల వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలు అన్ని సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ మీడియా న్యూస్ ఛానళ్లలో విశేషమైన చర్చకు అంశాలుగా మారాయి. సామాన్యుల నుంచి ప్రముఖ విశ్లేషకుల వరకు ముఖ్యంగా అధిక సంఖ్యలో మహిళలు వివిధ కోణాల్లో తమ అభిప్రాయాలనుసామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తపరుస్తున్నారు. అయితే, కొందరు ప్రముఖులు తమ వాదనలో ఎటువంటి ప్రామాణికత నిర్మాణాత్మకత లేకపోయినా, వస్త్రధారణపై తమ వ్యక్తిగత అభిప్రాయాలను సమాజంపై బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్త్రీ, పురుషులు వస్త్రధారణ ఎలా ఉండాలి అనే అంశంపై స్పష్టత అవసరం. లేకపోతే భావితరాలకు ఒక తప్పుడు సందేశం వెళ్లే ప్రమాదం ఉంది. అందుకే వస్త్రధారణ మూలాలతోపాటు చర్చించి, వస్త్రధారణ విషయంలో నిజాన్ని నిర్భయంగా సమాజానికి చాటి చెప్పాల్సిన అవసరం ఉంది. సమాజంలో మనిషి హాయిగా, ఆనందంగా, సురక్షితంగా జీవించాలంటే కొన్ని కట్టుబాట్లు తప్పనిసరిగా ఉండాలి. మనిషి దిగంబరుడిగా, అనాగరికతతో జీవించే పాత రాతి యుగం నుండి వస్త్రాలు తయారు చేసి, తన శరీరాన్ని పూర్తిగా కప్పుకొని మంచి భాషను నేర్చుకొని నాగరికుడిగా మారిన క్షణంతోనే మానవుని అభివృద్ధి ప్రారంభమైంది. మానవ అభివృద్ధి ప్రారంభమైన కాలాన్నే నాగరిక యుగంగా పిలుస్తారు. ఆ నాగరిక యుగం నుండి మన పూర్వీకులు అవలంబించి మనకు అందించిన సంప్రదాయాలు, కళారూపాలు, భాషసంభాషణ, ఆచరణలు, విలువలు అన్నీ మన సంస్కృతిగా రూపొందాయి. మనిషి కట్టు, బొట్టు, నడవడిక, ప్రవర్తన అన్నీ మనం మన రక్షణకోసం నిర్మించుకున్న సంస్కృతిలో భాగాలే. వస్త్రధారణ కూడా మన సంస్కృతిలో భాగమే. అంతేకాదు, మనిషి వ్యక్తిత్వ వికాసంలో వస్త్రధారణ కూడా ఒక ముఖ్యమైన అంశమే. చేసే వృత్తిని బట్టి, చదివే విద్యను బట్టి, వెళ్లే ప్రదేశాన్ని బట్టి కూడా మన వస్త్రధారణలో మార్పులు చేసుకుంటూ ఉంటాం. ఎందుకంటే మనం ధరించే వస్త్రాలు మన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తాయి. ఏ రకమైన వస్త్రాలు ధరించాలి అన్నది ప్రాంతాన్ని బట్టి, కుటుంబాన్ని బట్టి మారుతుంటుంది. అయితే ఇందులో ముఖ్యమైన విషయం ఏమిటంటే శరీరాన్ని, సిగ్గును కాపాడే విధంగా వస్త్రాలు ధరించడమే ప్రధానమైనది. అది ఏ రకమైన వస్త్రమైనా కావచ్చు. వస్త్రధారణ స్వేచ్ఛకు సంబంధించిన విషయం కాదు. అది సమాజ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం. మనిషి వ్యక్తిత్వంలోనూ, సమాజ సంస్కృతిలోనూ ఎంతో కీలకమైన స్థానమున్న వస్త్రాలను నిండుగా ధరించకుండా సమాజంలో తిరగటం స్వేచ్ఛ కాదు. అది ఒక అనాగరిక చర్య. ఇది మళ్లీ నాగరిక ప్రపంచం నుండి మనిషిని అనాగరిక ప్రపంచంవైపు తీసుకెళ్లే ప్రమాదకరమైన వాదన. స్త్రీలపై జరిగే అకృత్యాలకు వస్త్రధారణే కారణమని కచ్చితంగా చెప్పలేము ఎందుకంటే, చాలీచాలని వస్త్రాలు ధరించిన మహిళలపైనే కాదు, సరైనరీతిలో వస్త్రాలు ధరించిన మహిళలపై కూడా లైంగిక దాడులు, వేధింపులు జరుగుతున్నాయి. ఇలాంటి అకృత్యాలకు పాల్పడేవారు మానవత్వాన్ని మరిచి మృగాల్లా ప్రవర్తించే సామాజిక ద్రోహులు. అలాంటి వారిపై ప్రభుత్వాలు కఠిన శిక్షలు విధించాలి. విధిస్తున్నాయి కూడా. అయితే, వస్త్రధారణ ఎలాఉన్నా అకృత్యాలు జరుగుతున్నాయనే కారణంతో మాకు నచ్చినట్లు వస్త్రాలు ధరిస్తాం అనే



వాదన చేయడం సమంజసం కాదు. ఇంటికి తాళం వేసినా కూడా దొంగతనాలు జరుగుతున్నాయని, ఇంటికి తాళం వేయడం మానేస్తామా? తాళం వేసిన ఇంటిలో దొంగతనాల శాతం తక్కువగాఉంటుంది. తాళంవేయని ఇంటిలో దొంగతనాల శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మన ఇంటికి తాళం వేసి ముందు జాగ్రత్త ఎలా తీసుకుంటామో, అదే విధంగా ప్రతి ఒక్కరికి వ్యక్తిగత జాగ్రత్త అవసరం. సమా జంలో పలుకుబడి, రక్షణ వలయాలు ఉన్న స్త్రీలు ఎటు వంటి వస్త్రధారణ చేసిన వారికి భద్రత ఉంటుంది. వారిని చూసి సామాన్యులు కూడా అలాంటి వస్త్రాలను ధరించి సమాజంలో తిరిగితే ప్రతి ఆడపిల్లకు అలాంటి రక్షణ ఉండదు. ప్రభుత్వాలు సైతం ఎంతమందికి రక్షణ కల్పించగలుగుతాయి. అందుకే ఇంటి నుంచి బయటకు వెళ్లే ప్రతి ఆడపిల్ల తన వ్యక్తిగత భద్రతకోసం సమాజానికి అనుగుణంగా, సరిగ్గా వస్త్రాలను ధరించడం ఒక ప్రాథమిక జాగ్రత్త. ఇది నింద కాదు, బాధ్యత. దుష్ట ఆలోచనతో చూసే దృష్టిని మార్చుకోవాలి అన్నది నిజమే కానీ విశ్లేషణ వేదికలపై కూర్చొని చెప్పే ఇలాంటి సందేశాలతో వెంటనే దుష్ప్రభావాలను, వారి దుగ్ధ ఆలోచనలను మార్చలేం. అందుకే సంస్కారవంతులైన మనమే జాగ్రత్తగా ఉండాలి. 'చూసేవారి దృష్టే తప్పు' అనే వాదంతో మాత్రమే ముందుకు వెళ్లలేం. ఎందుకంటే సమాజంలో మంచిఉన్నట్లే చేదు కూడా ఉంది అనే సత్యాన్ని మనం మర్చిపోవద్దు. సమాజంలోస్త్రీకి అత్యంత ఉత్తమమైనస్థానం ఉంది. అందుకే అలాంటి స్త్రీ వస్త్రధారణపై ఒక్కొక్కసారి ఇలాంటి చర్చలు జరుగుతూ ఉంటాయి. అది స్త్రీ మీద ఉన్న అపారమైన గౌరవంతోనే తప్పా అగౌరవంతోకాదు అని అర్థంచేసుకోవాలి. భారతీయ స్త్రీ కట్టు, బొట్లు, ప్రవర్తన, సంస్కారం ప్రపంచ దేశాలకు ఇప్పటికీ, ఎప్పటికీ ఆదర్శమే. భారతీయ మహిళలలో సుమారు95శాతం మంది గొప్ప వస్త్ర సంస్కృతిని పాటిస్తున్నారు. మిగిలిన ఐదుశాతానికి సంబంధించిన వారితోనే సమస్యలు కనిపిస్తున్నాయి. కుటుంబ వ్యవస్థలోని తల్లిదండ్రుల పెంపకం, విద్యావ్యవస్థలో అందించే విద్యలోని లోపాలుకూడాఇందుకు కారణాలు. ఒక వ్యక్తి మంచి పౌరుడిగా లేదా అసాంఘిక శక్తిగా మారడం వెనుక అతడు పెరిగిన వాతావరణం, పొందిన విద్యకీలక పాత్ర పోషిస్తాయి. చిన్ననాటి నుంచే పిల్లలకు క్రమశిక్షణ, బాధ్యత, మానవీయ విలువలు నేర్పించడంలో తల్లిదండ్రులు, విద్యావ్యవస్థ విఫలమైతే, సమాజానికి హానికరమైన వ్యక్తులు తయారవుతారు. తల్లిదండ్రులు పిల్లలను స్వేచ్ఛపేరుతో నియంత్రణ లేకుండా పెంచడం, తప్పులను సరిదిద్దకుండా కప్పిపుచ్చడం, తప్పు చేసినా సమర్థించడం, అనే పెంపకంలోని లోపాలు పిల్లల్లో చిన్నప్పుడే అసాంఘిక ఆలోచనలకు బీజంవేస్తుంది. అందుకే అసాంఘిక శక్తులను అరికట్టాలంటే శిక్షలతోపాటు బాధ్యతాయుత మైన తల్లిదండ్రుల పెంపకం అవసరం. విద్య అంటే కేవలం మార్కులు సాధించడం మాత్రమేకాదు. నైపుణ్యం, వ్యక్తిత్వ వికాసం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను అలవర్చే ప్రక్రియకూడా. వస్త్రధారణ మన సంస్కృతిలో, వ్యక్తిత్వ వికాసంలో ప్రధాన భాగమే. సమాజానికి హానిచేసే ఏపనైనా నా స్వేచ్ఛలోకిరాదు. చలి నుంచి, ఎండ నుంచి, దుమ్ముధూళి నుంచి మనల్ని రక్షించేది. మన సిగ్గును కాపాడేదిసరైన వస్త్రధారణే. స్త్రీ అయినా, పురుషుడైనా సభ్య సమాజం హర్షించేదుస్తులనే వేసుకోవాలి. సమాజంలో మన మందరం హాయిగా, ఆనందంగా, సురక్షితంగా జీవించాలంటే స్త్రీ పురుషులు ఇద్దరూ తమపరిధులకులోబడి కట్టుబాటుతో జీవించాలి. సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా మనిషి తన వ్యక్తిత్వాన్ని కోల్పో కూడదు. సమాజ శ్రేయస్సు కోసం సరైన రీతులో వస్త్రాలుధరించండని చెప్పడం ఏ మాత్రం తప్పుకాదు. ఒక సురక్షితమైన సమాజాన్ని నిర్మించగలిగితే అందులో మనం, మన కుటుంబంహాయిగా జీవించగలుగుతుంది. మగవారికైనా, ఆడ వారికైనా విచ్చల విడితనం తప్పు. అది సమాజాన్ని కలుషితం చేస్తుంది. కలుషితమైన సమాజంలో మన కుటుంబాలు సురక్షితంగా జీవించగలుగుతాయా? ఆలోచించండి. ఇది పాతకాలంనాటి మన స్తత్వంతో చేసే వాదన కాదు. మనిషి సమాజంలో సురక్షితంగా జీవించడాని కి కొన్ని కట్టుబాట్లు అవసరం. వాటిని అందరూ తప్పక పాటించాలి. స్త్రీ అయినా, పురుషుడైనా సభ్యసమాజం హర్షించే విధంగా వస్త్రాలు ధరించాలి. 'నాకు వస్త్రాలు ధరించడం ఇష్టం లేదు. అది నా స్వేచ్ఛ' అని పూర్తిగా దిగంబరులుగా తిరిగితే మనం ఊరుకోగలమా?సమాజ కట్టు బాట్లకు వ్యతిరేకంగా ఎవ్వరూ వస్త్రధారణ చేయకూడదు. సందర్భానుసారంగా వస్త్రాలనుధరించడం అనేది మనసామా జిక సంస్కృతిలో భాగం. భావితరాల సురక్షిత భవిష్యత్తుకు అందించే రక్షణకవచం, వ్యక్తిత్వ వికాసం. అందుకే వస్త్రధారణ అనేది మనిషి వ్యక్తిగత స్వేచ్ఛకాదు సామాజిక బాధ్యత. ●

కోపం తెలివి తక్కువ తనంతో ప్రారంభమై, పశ్చాత్తాపంతో అంతం అవుతుంది.



తిరువళ్లువర్

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏ చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

# కొంపముంచుతున్న ఆన్‌లైన్ గేమ్స్

బుగ్గన మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో మీడియాలో వచ్చిన ఒక వార్త తీవ్ర ఆందోళనకు కలిగించేలా వుంది. అదేమిటంటే ఒక ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదోఅవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతాలోకి బదిలీ చేసిన 95 లక్షల రూపాయలను పోగొట్టుకున్న తీరును చూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించవచ్చు. అంతేకాదు ఈ బాధాకరమైన సంఘటనకు కేవలం ఆ విద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం. ఎందుకంటే ఈ సంఘటనలో తమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలో కూరుకుపోయి, బాధ్యతారాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లిదండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి వుంది. ముఖ్యంగా చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకునే కన్నా ముందుగానే మేల్కొని ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల వ్యవహారశైలిపై, వారి అలవాట్లపై ఎల్లవేళలా ఒక కన్నేసి ఉంచాలి. ఎందుకంటే ఈ మధ్యకాలంలో ఊహకు కూడా అందనంత రీతిలో టెక్నాలజీ తుఫాన్ వేగంతో కొత్త పుంతలు త్రొక్కుతున్న నేపథ్యంలో ఒక వైపుఅలాంటి టెక్నా లజీ మన దేశాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, మరోవైపు విద్యార్థుల ఉజ్వల భవితకు, ఎదుగుదలకు ఒక శనిలా, శాపంలా ఆన్‌లైన్ గేమ్‌ల రూపంలో ఈ టెక్నాలజీ మాయ పరిణమించడం అత్యంత దురదృష్టకరమైన విషయం. కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు ఆలస్యం అమృతం విషంలాగా పరిస్థితి తలెత్తకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల, ముఖ్యంగా వారి స్నేహితుల విషయంలో అత్యంత జాగరుకతతో వ్యవహరించాలి. తమ పిల్లలు మంకు పట్టు పడుతున్నారనో, వారికి బోర్ కొడుతుందనో వారి చేతికి పొరపాటున స్మార్ట్ ఫోన్ అందించి చేతులు దులుపుకున్నారు అంటే మాత్రం ముమ్ముందు భారీ మూల్యం చెల్లించక తప్పదు అనే విష యాన్నీ ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో వివేకం తో, పరిణతితో ఒక్కసారి ఆలోచించాలి. ఎలాగంటే ఈ పాటికే స్మార్ట్ ఫోన్‌ల వల్ల విద్యార్థులు ఎంతగా తమ చదువు సంధ్యలను, జ్ఞానాన్ని కోల్పోతున్నారో, ఎలా ఏ రీతిలో వారి అమూల్యమైన జీవితాలను భ్రష్టుపట్టించుకుం టున్నారో అందుకు సంబంధించి ఇటీవల మీడియాలలో వచ్చిన పలు వార్తలు మన కళ్లముందు సాక్షాత్కరిస్తూనే వున్నాయి అనేది ఎవరు కాదనలేని జగమెరిగిన సత్యం. ఏదిఏమైన ఇదివరకటి కంటేకూడా విద్యార్థుల తల్లిదండ్రు లు తమ పిల్లల నడవడికపై, వారి తీరు తెన్నులపై గట్టి నిఘాను పెట్టాల్సిన తరుణం ఆసన్నమైంది. తమ పిల్లలను నిరంతరం కనిపెట్టుకొని ఉండటం కోసంవిద్యార్థుల తల్లిదండ్రులు తమకు ఎన్ని పనులు, బాధ్యతలు ఉన్నప్పటికీ వాటిని కాస్త ప్రక్కకు పెట్టి పిల్లల ఎదుగుదల కోసం, వారి ఉజ్వల భవిష్యత్ కోసం రోజులో కనీసం కొంత సమయాన్ని వారికి కేటాయించక తప్పని పరిస్థితి. నేటి పిల్లలే రేపటి బాధ్యతగల పౌరులుగా నిలిచి ఈ యావత్తు దేశ ప్రజలు మెచ్చేలా నిలువాలంటే మాత్రం ఈ ఆన్‌లైన్ గేమ్‌ల వాసన కూడా తమ పిల్లల దరిచేరకుండా ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త వ్యవహరించాలి. ఫోన్‌లను అందుబాటులో లేకుండా చూసుకోవాలి. ●

# ప్రజావాక్కు



### ఆరావళి పై ఉండాల్సిన ఆలోచనా సరళి

ఆరావళి ప్రాంతంలో ఏయే గుట్టలు, పర్వతాలు ఆరావళి శ్రేణిగా నిర్వచించబడతాయో అన్న సందిగ్ధతకు సుప్రీం కోర్టు తాత్కాలిక బ్రేక్ వేయడం ముదావహం. గతంలో ప్రభుత్వ ప్రతిపాదనకు తానుఅంగీకరించి, ఇచ్చిన ఆదేశం పైతానే నేడు స్టేఇచ్చి విజ్ఞత చూపింది. ఆరావళి శ్రేణి అతి పురాతన పర్వతాల, గుట్టల వరుస. ఢిల్లీ నుంచి గుజరాత్ వరకు, నాలుగు రాష్ట్రాల్లో, 37 జిల్లాల్లో వ్యాపించి ఉత్తర భారతానికి రక్షణ గోడగా నిలిచాయి. ఆ శ్రేణి వల్ల థార్ ఎడారి తూర్పుదిశగా వ్యాపించడంలేదు. ఇసుక తుఫాన్లకు అడ్డుగోడ. ఆయా రాష్ట్రాలకు నీటి ఎద్దడి రానీయకుండా భూగర్భాన్ని రీ ఛార్జ్ చేస్తున్నాయి. పచ్చదనం నిండుగా ఉండి ఉత్తర భారతానికి ఊపిరితిత్తులుగా పిలవబడుతున్నాయి. అలాగే ఆప్రాంతంలోవిలువైన ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయి. గనుల తవ్వకాలకు అనుమతుల విషయ మై ఆరావళి శ్రేణి ప్రాంతం అనేక నిర్వచనాలకు గురవుతుంది. అందులో ఒకటి అధికారికమైంది.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### డిజిటల్ నేరస్తులు

ఈమధ్యన సైబర్‌నేరగాళ్లు బ్యాంక్ ఖాతాల్లోకి జొరబడి కొంతసొమ్మును విడతల వారీగా స్థంభింప చేస్తున్నారు. ఆ డబ్బు ఎక్కడికీపోదు. కాకపోతే సైబర్ నేరాలకు సంబంధించిన డిపార్టుమెంటు వారు పరిశీలించి విడుదల చేస్తేనేకాని ఖాతాదారునికి చెల్లింపబడదని బ్యాంక్ వారు సమాధానం ఇస్తున్నారు. ఇలా ఎన్నినెలలు కాలాయాపన చేయాలి. ఈలోగా ఖాతాదారుల జీవనం ఎలా?దేశంలో 8000కోట్లరూపాయల పైన డిజిటల్ నేరస్తుల గుప్పిట్లో ఉన్నాయనివార్త. కేంద్రం సత్వరచర్యలు తీసుకొనక పోతే ఖాతాదారులు మరింతఇబ్బందులు పడవలసి వస్తుంది.

- డా. ఎన్. ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### మార్చాల్సింది సమాజ దృక్పథాన్ని

అమ్మాయి రక్షణ గురించి చర్చ వచ్చిన ప్రతిసారీ, బాధ్యులను బోనులో నిలబెట్టాల్సింది పోయి బాధితురాలి రంగు, శరీరం, ఆమె ధరించిన దుస్తుల గురించి ప్రస్తావించడం ఒక అనాగరిక సంప్రదాయంగామారిపోయింది. అమ్మాయి సురక్షితంగా ఉండాలంటే పద్ధతిగా ఉండాలి అని సుద్దులు చెప్పే మేధావుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. అసలు రక్షణకు, దుస్తులకు ముడిపెట్టే ఈ కుసంస్కృతి ఇంకెంత కాలం కొనసాగుతుందనేది నేడు సమాజం ముందున్న అతిపెద్ద ప్రశ్న. వ్యక్తుల ప్రవర్తనను ప్రశ్నించకుండా, బాధితుల వేషధారణను విమర్శించడం అంటే పరోక్షంగా నేరాన్ని సమర్థించడమే అవుతుంది. ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే అత్యంత శక్తివంతమైన సినీరంగం నేడు మహిళల పట్ల ప్రదర్శిస్తున్న వైఖరి అత్యంత ఆందోళనకరం. ఒకప్పుడు మహిళా పాత్రలను ఎంతో గౌరవప్రదంగా, స్ఫూర్తిదాయకంగా చిత్రించిన వినోదరంగం, రానురాను వారిని కేవలం గ్లామర్ వస్తువులుగా మార్చేసింది.

- దిడ్డి శ్రీకాంత్, జమ్మికుంట, కరీంనగర్

### గ్రామీణ వ్యవస్థలోనే భారతదేశ ఆత్మ

ఎన్ని శాస్త్ర సాంకేతిక పద్ధతులు వచ్చినా భారత దేశం ఆత్మ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలలోనే ఉంది. తెలంగాణను సీడ్ హబ్‌గా తయారు చేయొచ్చు. అందుకే ఇప్పుడు గ్రామాలలో వివిధ పంటల విత్తనాలను పండించి కంపెనీలకు అమ్ముతున్నారు. ఇది ఒక రకంగా తెలంగాణ రైతులలో వచ్చిన అవగాహన ఫలితం. అయితే ఒక్క తెలంగాణకు మాత్రమే ఎందుకు పరిమితం కావాలి. కేంద్రం పూర్వోదయా ప్రణాళికను అమలుచేసినట్లు భూ పరివేష్టిత ప్రణాళికను అమలు చేయదు అనేది అసలు ప్రశ్న. భూ పరివేష్టిత రాష్ట్రాలకు ఉండే సౌలభ్యం మూలంగా కూడా ఈ ప్రణాళిక అమలు అవసరం.

- భారత అవినాష్, జనగామ

### వాక్ స్వేచ్ఛ.. అవగాహనకు దారితీసే సాధనం

మనరాజ్యాంగంలోని అనుచ్ఛేదం19(1)(ఎ) ప్రకారం ప్రతి పౌరునికి వాక్ స్వేచ్ఛ హక్కు కలదు. అయితే అనుచ్ఛేదం 19(2) ప్రకారం, ఆ స్వేచ్ఛ ప్రజా శాంతి, నీతి, మర్యాద, ఇతరుల గౌరవం దెబ్బతీయకుండా ఉండాలి. వాక్ స్వేచ్ఛ అంటే మనం ఇష్టం వచ్చినట్లు మాట్లాడే హక్కు కాదు. అది నిజాన్ని బాధ్యతతో వ్యక్తపరచే జ్ఞానం. వ్యంగ్యం అవమానంకాదు, అవగాహనకు దారి తీసే సాధనం కావాలి.

- వీరగంటి భాస్కర్ రావు, బొబ్బిలి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పాఠాలు, గుణపాఠాలతో మరో వత్సరంలోకి..



సుంకవల్లి సత్తిరాజు

కొన్ని చేదు జ్ఞాపకాలు, మరికొన్ని మధురమైన అనుభూతులను మిగిల్చి 2025 కాలగర్భంలో ఒదిగిపోతూ, కొన్ని పాఠాలను, గుణ పాఠాలను నేర్పి, 2026 నూతన సంవత్సరానికి జన వాహినిలో చోటు కల్పిస్తూ, సెలవంటూ వీడ్కోలు తీసుకుంది. 2025 సంవత్సరంలో కూడా ప్రపంచంలో అనేక దేశాలు ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొన్నాయి. ప్రపంచంలో యుద్ధ మేఘాలు గర్జించి, పెను పిడుగులు కురిపించాయి. భారత్‌లో జరిగిన పహల్గాం సంఘటన భారత్, పాక్‌ల మధ్య పెను సంఘర్షణకు దారితీసింది. భారత్ సైనిక, ఆయుధ సామర్థ్యం ముందు పాక్ నిలువలేక శరణుజొచ్చి, అమెరికా చెంత పాదాక్రాంతమై, బేలగా విలపించింది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌వలన కేవలం పాకిస్థాన్ మాత్రమే కాదు, అమెరికా, చైనా లాంటి దేశాలు కూడా భారత ఆయుధ, సాంకేతిక, సైనిక సామర్థ్యాన్ని చూసి ఉలిక్కిపడ్డాయి. ఎప్పటి మాదిరిగానే రష్యా భారత్‌కు వెన్నుదన్నుగా నిలిచింది. రష్యా ఆయుధాలు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడమే కాకుండా పాక్ క్షిపణులను, యుద్ధ విమానాలను గగన తలంలోనే తునాతునకలు చేయడం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అప్పటివరకు భారత్‌తో సత్సంబంధాలు కలిగి ఉన్న అమెరికా ఉలిక్కిపడి, ఉగ్రవాద దేశమైన పాక్‌కువంత పాడుతూ భారత్‌ను అనేక విధాలుగా ఇబ్బంది పెడుతూ ప్రపంచం దృష్టిలో చులకన కావడం జరిగింది. ప్రపంచ దేశాలు ఆయిల్ సంక్షోభం ఎదుర్కొంటున్న తరుణంలో భారత్‌కు కారు చౌకగా రష్యా ఇబ్బడిముబ్బడిగా చమురు సరఫరా చేయడాన్ని అమెరికా జీర్ణించుకోలేక, ఓర్వలేని తనంతో భారత్‌పై అకారణంగా వాణిజ్య సుంకాలను పెంచి, టారిఫ్ వార్ కొనసాగిస్తూ, భారత్ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీయాలని యత్నిస్తున్నది. అమెరికాను పట్టించుకోకుండా భారత్ రష్యాతో స్నేహం కొనసాగించడం ట్రంప్‌కుమింగుడు పడడం లేదు. సింధు జలాల నిలుపుదలతో పాక్ ఎడారిలా మారే అవకాశమున్నా, ప్రజల ఆకలి కేకలను పట్టించుకోకుండా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని పావులు కదపడం, భారత్‌పై కక్షతో బంగ్లాదేశ్ ప్రజలను రెచ్చగొట్టి, చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తూ, ఇస్లామిక్ ర్యాడికల్ తీవ్రవాదులతో కలిసి, బంగ్లాదేశ్‌లో స్థిరబడిన భారత జాతీయులను హింసకు గురిచేయడం అత్యంత పాశవికమైన చర్య. అవామీ లీగ్ పార్టీని ఎన్నికల బరిలో లేకుండా చేయడానికి ప్రయత్నించిన ఒక మతోన్మాద "ఇంక్విలాబ్ మంచా" నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యకు ప్రతీకారంగా బంగ్లాదేశ్‌లోని భారతీయులను ఊచకోత కోయడం దానవ సంస్కృతికి అద్దం పడుతున్నది. అవామీ లీగ్ పార్టీని వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో పోటీ చేయనీయకుండానిషేధిం చడంవలన షేక్




హసీనా ప్రత్యర్థి బేగం ఖలీదా జియా కుమారుడు తారీఖ్ రహ్మాన్ ఈఎన్నికల్లో విజయం సాధించడం కేవలం లాంఛన ప్రాయమే. ఎన్నికలు జరిగే వరకు బంగ్లాదేశ్‌లో చెలరేగిన మంటలు ఆగునా? బంగ్లాదేశ్ ఉద్యమాలు ఎగదోస్తున్నదెవరు? పాక్, బంగ్లాదేశ్‌లలోని పరిస్థితులు ఇలా ఉండగా, ఆఫ్ఘనిస్థాన్ పాక్‌పై దాడులుచేస్తూ, పాక్ పాలకులకు ముచ్చెమటలు పట్టిస్తున్నది. ఇదిలా ఉండగా, ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య తీవ్రమైన సంఘర్షణలు జరిగి, ప్రపంచాన్ని భయ భ్రాంతులకు గురిచేసాయి. గాజాలో ఇజ్రాయిల్ మారణహోమంలో ఎంతోమంది బలైపోయారు. గాజాలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. ఉక్రెయిన్, రష్యాల మధ్య సంవత్సరాల తరబడి సాగుతున్న యుద్ధంలో ఇరుపక్షాలకు చెందిన సైనికులు, పౌరులు లక్షల సంఖ్యలో మరణించారు. అయినప్పటికీ ఈ రెండు దేశాలమధ్య మారణహోమం ఆగడం లేదు. 2025ను యుద్ధాల సంవత్సరంగా భావించాలి. ఇక భారత్ విషయానికొస్తే సౌదీ అరేబియా నుండి 11వేలకు పైగా భారతీయులను బహిష్కరించడం దురదృష్టకరం. భారతీయులను వివిధకారణాల రీత్యా వెనక్కిపంపడంలో ప్రపంచంలో సౌదీ అరేబియా, అమెరికా దేశాలు మొదటి, రెండుస్థానాల్లో ఉన్నాయి. భారతీయుల బహిష్కరణ అంశంపై సౌదీ అరేబియా అత్యుత్సాహం ప్రదర్శించడంపై భారత్ దృష్టిసారించాలి. అమెరికా టారిఫ్‌వార్ కొనసాగిస్తున్నా, భారత్ నాల్గవ ఆర్థికవ్యవస్థగా ఎదగడంశుభసూచకం. అయితే అమెరికా డాలర్ విలువ పెరిగి, రూపాయి విలువ క్షీణించడం ఆందోళనకరం. దేశంలో సర్‌వివాదం కొనసాగుతూనే ఉంది. పశ్చిమ బెంగాల్‌లో హింసా కాండ ఫలితం రాబోయే ఎన్నికల్లో మమతా బెనర్జీ అధికారానికి మంగళం పాడే సూచనలు కనిపిస్తున్నాయి. 2025జూన్ నెలలో అహ్మదాబాద్ నుండి లండన్‌కు బయలు దేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ దశలోనే కూలిపోయి, సుమారు260మంది ప్రయాణీకులు మరణించిన సంఘటన అత్యంత విషాదాన్ని మిగిల్చింది. ఈ ప్రమాదంలో ఒకే ఒకవ్యక్తి మృత్యుంజ యుడై బయటపడడం విశేషం. ఇక తెలుగురాష్ట్రాల రాజకీయాల్లో విమర్శలు, వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. రెండేళ్ల మౌనం తర్వా త కె.సి.ఆర్ ఫాం హౌస్‌ను వీడి రేవంత్ సర్కార్ పై విరుచుకుపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల కోసం విస్తృత ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. రాజధాని అమరావతి నిర్మాణ పనులు జోరం దుకున్నాయి. పలు కేంద్ర ప్రభుత్వ సంస్థలు అమరావతిలో అడుగుపెట్టాయి. మెడికల్ కాలేజీల విషయంలో వై.సి.పి పోరుబాటలో పయనిస్తున్నది. పాలక కూటమిపై వై.సి.పి రప్పా రప్పా అంటూ వివాదాస్పద నినాదాలతో 2029 ఎన్నికల్లో విజయం కోసం రణనినాదం చేస్తున్నది. రాజకీయాలు హుందాగా నడపడానికి కేంద్రం, ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలి. 2025వ సంవత్సరంలో ప్రపంచ పరిణామాలు బాధను, అసంతృప్తిని మిగిల్చాయి. కాలగర్భంలో కలిసిపోతున్న 2025వ సంవత్సరపు చేదు జ్ఞాపకాలు పునరావృతంకాకుండా కొంగొత్త ఆశలతో అడుగిడుతున్న నూతన సంవత్సరం 2026 ప్రజల జీవితాల్లో సరికొత్త మార్పులు తీసుకురావాలని, యుద్ధాలు పరిసమాప్తి కావాలని, హింసకు తావులేని ప్రపంచం ఏర్పడాలనికోరుకుంటూ, కదిలేకాలంలో ఒదిగిపోయిన జ్ఞాపకాలను అనుభవాలుగా మలచుకుని, నూతన సంవత్సరాన్ని ఘనంగా స్వాగతిద్దాం. ●

31-12Pg5.qxd:31-12Pg5.qxd 1/1/02 5:45 AM Page 1



# దేశం కోసం జీవితం అంకితంచేసిన అమ్మ

## ఖలీదా జియా మృతిపట్ల ఆమె కుమారుడి భావోద్వేగం



**ధాకా, డిసెంబరు 30:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) అధినేత్రి ఖలీదా జియా మృతి పట్ల ఆమె కుమారుడు, పార్టీ తాత్కాలిక ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న 80 ఏళ్ల ఖలీదా జియా ధాకాలోని ఎవర్‌కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం 6 గంటలకు తుదిశ్వాస విడిచారు. తల్లి మరణంపై స్పందిస్తూ తారిఖ్ రెహమాన్ సోషల్ మీడియా వేదిక ఎక్స్ లో ఒక ఉద్వేగభరితమైన పోస్ట్ చేశారు. నా తల్లి అల్లా పిలుపు మేరకు మనల్ని విడిచి వెళ్లిపోయారు. చాలా మందికి ఆమె ప్రజాస్వామ్యానికి తల్లివంటిది (మదర్ ఆఫ్ డెమోక్రసీ), రాజీపడని నాయకురాలు. కానీ, నాకు మాత్రం ఆమె దేశం కోసమే జీవితాన్ని అంకితం చేసిన ప్రేమగల అమ్మని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ ఆమె కుటుంబానికి అండగా నిలిచారని తారిఖ్ గుర్తుచేసుకున్నారు. దేశం కోసం తన భర్తను, బిడ్డను కోల్పోయినప్పటికీ దేశ ప్రజలనే తన కుటుంబంగా భావించారని, ఆమె త్యాగాలు బంగ్లాదేశ్ ప్రజాస్వామ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని నివాళులర్పించారు. ఖలీదా జియా మృతికి సంతాపంగా బీఎన్‌పీ 7 రోజుల సంతాప దినాలను ప్రకటించగా, బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం 3 రోజుల అధికారిక సంతాపం, బుధవారం సాధారణ సెలవు ప్రకటించింది. రేపు ధాకాలో ఆమె అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో తారిఖ్ రెహమాన్ అధ్యక్షతన పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై సీనియర్ నేతలతో చర్చించారు.

# వెనెజులా భూభాగంపై తొలిసారి అమెరికా దాడి.. ధ్రువీకరించిన ట్రంప్

**వాషింగ్టన్, డిసెంబరు 30:** వెనుజులా భూభాగంపై తొలిసారిగా అగ్రరాజ్యం అమెరికా దాడికి పాల్పడింది. పడవల్లో డ్రగ్స్ లోడింగ్‌కు వాడే డాక్‌పై అమెరికా దళాలు దాడి చేశాయి. ఈ విషయాన్ని ఫ్లోరిడాలో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ధ్రువీకరించారు. 'ముందుగా అన్ని బోట్లను ధ్వంసం చేశాం. ఇప్పుడు వాటిని తరలించే ప్రాంతాన్ని కొట్టాం. ఆ డాక్ ఇక లేదు' అని తెలిపారు. గత వారం ఓ రేడియో ఇంటర్వ్యూలో కూడా ఈ దాడి గురించి ట్రంప్ ప్రస్తావించారు. ఓ పెద్ద సౌకర్య కేంద్రంపై అమెరికా ఆపరేషన్ జరిగిందని తెలిపారు. తాజాగా ఇప్పుడు రెండోసారి ఈ దాడి గురించి వెల్లడించారు. అయితే ఈ దాడి జరిగిన ప్రాంతం ఎక్కడ ఉంది? దాడి ఎప్పుడు జరిగిందనే విషయాన్ని ట్రంప్ వెల్లడించలేదు. ఈ దాడిలో కేవలం అమెరికా సైన్యమే పాల్గొందా? సిఐఎ ప్రమేయం ఉందా అన్న వివరాలు బయటపెట్టలేదు. ఈ దాడి వెనుజులా భూభాగంపైనే జరిగిందా? లేదా అన్నది కూడా ఇంకా స్పష్టం కాలేదు. ఈ దాడిపై వైట్‌హౌస్ కూడా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. గతంలో డ్రగ్స్ తరలించే బోట్లపై దాడుల సమయంలో చిత్రాలు, విడియోలను పెంటగాన్ విడుదల చేసింది. కానీ ఈ డాక్ ధ్వంసానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి ఫొటోలు విడుదల చేయలేదు. మరోవైపు వెనుజులా ప్రభుత్వం కూడా అధికారికంగా స్పందించలేదు. డ్రగ్స్ స్మగ్లింగ్‌పై అమెరికా గత యేడాది సెప్టెంబరు నుంచి ఉక్కుపాదం మోపుతోంది. పసిఫిక్, కరేబీయన్ సముద్రాల్లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్నాయని ఆరోపిస్తూ 20కిపైగా బోట్లపై అమెరికా దాడులు చేసింది. వీటిలో చాలావరకు వెనుజులాకు చెందిన బోట్లే ఉన్నాయని అమెరికా చెబుతుంది. ఈ మొత్తం దాడుల్లో 100 మంది వరకు చనిపోయినట్లు సమాచారం.

# మోడీ, అమిత్‌షాలు దుర్యోధన, దుశ్శాసనులు.. పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కతా, డిసెంబర్ 30:** పశ్చిమబెంగాల్ సిఎం, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బిజెపిపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను టార్గెట్ చేస్తూ విమర్శలు చేశారు. బెంగాల్ రాష్ట్రంలో ఉగ్రవాద నెట్‌వర్క్‌లు పనిచేస్తున్నాయని అమిత్ షా చేసిన ఆరోపణలపై స్పందిస్తూ పహల్గాం దాడిని కేంద్రమే చేసిందా? అని మమతా ప్రశ్నించారు. బెంగాల్‌లోని బంకురాలోని బిర్సింగ్‌పూర్‌లో జరిగిన ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, అమిత్ షా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీలను మహాభారత ఇతిహాసంలోని ఇద్దరు ప్రతినాయకులైన దుశ్శాసన, దుర్యోధనులుగా అభివర్ణించారు. శకుని శిష్యుడైన దుశ్శాసనుడు సమాచారం సేకరించడానికి బెంగాల్‌కు వచ్చాడు. ఎన్నికలు రాగానే ఈ దుశ్శాసన, దుర్యోధనులు ప్రత్యక్షమవుతారు అని ఆమె అన్నారు. బెంగాల్ ఉగ్రవాదులకు కేంద్రంగా మారిందన్న హోంమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, మమతా ఎదురుదాడికి దిగారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు లేకపోతే, పహల్గాం ఎలా జరిగింది? పహల్గాంలో దాడిని మీరే చేశారా? ఢిల్లీలో జరిగిన సంఘటన వెనుక ఎవరున్నారు? అని అడిగారు. బెంగాల్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ల జాబితా ప్రక్రియపై మమత విమర్శలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను ఎస్ఐఆర్ పేరుతో వేధిస్తున్నారని అన్నారు. రాజ్‌బన్షీలు, మతువాలు, ఆదివాసీలు వంటి అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకుంటున్నారన్నారు. ఎస్ఐఆర్ కింద 1.5 కోట్ల మంది పేర్లను తొలగించాలని యోచిస్తున్నారని ఆమె అన్నారు. దీని ద్వారా బెంగాలీల ఓటు హక్కును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లోకి అడుగు పెట్టాం

- వికసిత్ భారత్ లక్ష్యంగా సంస్కరణలు అమలు
- ఇంధనం, పన్నులు, విద్య రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** ఇంధనం, పన్నులు, వాణిజ్యం, విద్య తదితర రంగాల్లో 2025లో పరివర్తనాత్మక సంస్కరణలు అమలు చేశామని, తద్వారా భారత్ సంస్కరణ ఎక్స్‌ప్రెస్‌లోకి అడుగు పెట్టిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రకటించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా కార్మిక చట్టాలు, జన్ విశ్వాస్, సెక్యూరిటీల మార్కెట్, ఆదాయ పన్ను, జిఎస్‌టిలో మార్పులను ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ మేరకు మంగళవారం లింక్డ్‌ఇన్‌లో ప్రధాని మోడీ పోస్ట్ చేశారు. భారత్ సంస్కరణ ఎక్స్‌ప్రెస్‌లోకి అడుగుపెట్టిందని పేర్కొంటూ, 2025లో సంస్కరణల జాబితాను జతచేశారు. “2025 వివిధ రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలను చూసింది. ఇవి మన వృద్ధి ప్రయాణానికి ఊతం ఇచ్చాయి. అవి వికసిత్ భారత్‌ను నిర్మించడానికి మన ప్రయత్నాలను కూడా మెరుగు పరుస్తాయి“ అని ప్రధాని సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. 2025ని నిరంతర జాతీయ మిషన్‌గా సంస్కరణలపై దృష్టి సారించిన సంవత్సరంగా అభివర్ణించారు. 'గత 11 సంవత్సరాలుగా కొనసాగుతున్న పునాదిపై నిర్మించబడిన నిరంతర జాతీయ మిషన్‌గా సంస్కరణలపై దృష్టి సారించిన సంవ త్సరంగా భారతదేశానికి 2025 గుర్తుండిపోతుంది. తాము సంస్థలను ఆధునీకరించాం, పాలనను సరళీకృతం చేశాం, దీర్ఘకాలిక, సమగ్రవృద్ధికి పునాదులను బలోపేతం చేశాం' అని అన్నారు.

# తమిళ సీరియల్‌నటి నందిని ఆత్మహత్య



**చెన్నై, డిసెంబరు 30:** తమిళ టెలివిజన్ రంగంలో తక్కువ వయసులోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ సీరియల్ నటి నందిని (20) ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ సంఘటన ఇండస్ట్రీని ఒక్కసారిగా షాక్‌కు గురిచేసింది. షూటింగ్ పూర్తి చేసుకుని ఇంటికి వచ్చిన కొద్దిసేపటికే ఆమె ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు ప్రాథమిక సమాచారం. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. నందిని గది నుంచి ఒక సూసైడ్ లెటర్ స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఆ లేఖలో కుటుంబ సభ్యులు తనపై పెళ్లి విషయంలో ఒత్తిడి తీసుకువస్తున్నారని, ఆ మానసిక వేదనను తట్టుకోలేకపోయానని నందిని పేర్కొన్నట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా నందిని తీవ్ర మానసిక ఒత్తిడితో బాధపడుతోందని గుర్తించారు. కెరీర్ పరంగా ఎదుగుతున్న దశలోనే వ్యక్తిగత సమస్యలు ఆమెను కుంగదీసినట్లు తెలుస్తోంది. నందిని తెలుగమ్మాయే అయినప్పటికీ, ముందుగా కన్నడ సీరియల్ ఇండస్ట్రీలో అడుగుపెట్టి మొదటి సీరియల్‌తోనే మంచి పేరు తెచ్చుకుంది.



# బంగ్లా తొలి మహిళా ప్రధాని ఖలీదా జియా కన్నుమూత

### కొన్ని వారాలుగా తీవ్ర అనారోగ్యంతో మాజీ ప్రధాని
### మాజీ అధ్యక్షుడు జియాఉర్‌రహ్మాన్ భార్యగా రాజకీయ ప్రవేశం
### మూడుసార్లు ప్రధానిగా, బిఎన్పీఅధినేతగా బంగ్లాపై చెరగని ముద్ర
### 17 యేళ్ల తర్వాత తిరిగి స్వదేశానికి వచ్చిన కుమారుడు తారిక్ రెహ్మాన్

**ధాకా, డిసెంబరు 30:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో ధ్రువతార, ఆ దేశ తొలి మహిళా ప్రధానమంత్రి బేగం ఖలీదా జియా (80) మంగళవారం కన్నుమూశారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆమె నాయకత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ప్రకటించింది. 80 ఏళ్ల ఖలీదా జియా వృద్ధాప్య సమస్యలతో పాటు పలు తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్నారు. వైద్యుల కథనం ప్రకారం ఆమె కాలేయ వ్యాధి, కీళ్ల నొప్పులు, మధుమేహం, గుండె, ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని వారాలుగా ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో ఆసుపత్రిలో ప్రత్యేక నిఘాలో ఉంచి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. ఆమె చికిత్స పొందుతున్న ఎవర్‌కేర్ ఆసుపత్రికి బ్రిటన్, అమెరికా,చైనా, ఆస్ట్రేలియాలనుంచి వైద్యనిపుణులు వచ్చి కృషిచేసినా ఆమె తుదిశ్వాస విడిచారు. బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రెహ్మన్ భార్య అయిన ఖలీదా జియా తన భర్త మర ణానంతరం రాజకీయాల్లోకి వచ్చి దేశాన్ని శాసించారు. మూడు సార్లు ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆమె, బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు కృషి చేశారు. షేక్ హాసీనాతో సాగించిన దశాబ్దాల రాజకీయ పోరు బంగ్లాదేశ్ చరిత్రలో ఒక ప్రధాన ఘట్టం. ఆమె మరణవార్త తెలియగానే బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఉన్న బీఎన్‌పీ కార్యకర్తలు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఖలీదాకు కుమారుడు తారిక్‌రెహమాన్, కోడలు జుబైదారహమాన్, కకుమార్తె జైమా రహమాన్‌లు ఉన్నారు. 17 ఏళ్లప్రవాస జీవితం తర్వాత తొలిసారిగా ఈనెల 25వ తేదీనే ఆమెకుమారుడు ధాకాకు వచ్చారు. జియా చిన్నకుమారుడు అరాఫత్ రహమాన్ కోకో మలేసియాలో కొన్నేళ్లక్రితమే చనిపోయారు. బ్రిటిష్ పాలనలోని భారత్ తూర్పు బెంగాల్‌లోని దిజాన్‌పూర్‌లో 1946 ఆగస్టు 15న జన్మించిన ఖలీదాజియా తల్లితండ్రులు జల్పాయిగురిలో తేయాకు వానయపారంచేసేవారు.



తూరుపబెంగాల్‌కువెళ్లినతర్వాత తూర్పు పాకిస్తాన్‌గా మారింది. 1947లో భారత్ విభజనలో పాకిస్తాన్‌కిందకువెళ్లింది. తొలినాళ్లలో ఖలదా దినాజ్‌పూర్‌లోనే గడిపారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో చదువుకున్న తర్వాత సురేంద్రనాథ్ కళాశాలలో చేరారు. 1981లో ఆమె భర్త అప్పటి అధ్యక్షుడు జియావుర్ రెహమాన్‌ను మిలిటరీ తిరుగుబాటోల 1981 మే 30వ తేదీ ఛట్టోగ్రామ్ వద్ద హత్యకు గురికావడంతో ఖలీదా క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చారు. బిఎన్‌పిని ముందుండి నడిపించి జియావుర్‌ప్రాభవాన్ని కొనసాగించారు. రహమాన్ హత్యతర్వాత ఉపాధ్యక్షుడుఅ బ్దుస్ సత్తార్ తాత్కాలిక అధ్యక్షుడుగా వచ్చారు. కొన్ని నెలలకే ఆర్మీచీఫ్ హుస్సన్ ముహమ్మద్ ఎర్షాద్ అధికారం హస్తగతం చేసుకున్నారు. మార్షల్‌లా నడిచింది. 1982లో పార్టీలోచేరిన తర్వాత 1983లో వైస్‌ఛైర్మన్ అయ్యారు. ఆ తర్వాత 1984లో ఛైర్మన్‌గా వచ్చారు. మూడు పర్యాయాలు ఎన్నికల్లో విజయం సాధించి ప్రధానమంత్రిగా కొనసాగారు. తన దీర్ఘకాల ప్రత్యర్థి షేక్ హాసీనాకు ధీటుగా ఆమె వ్యూహాలు అమలుచేసారు. రానురాను ఆమె ప్రజాజీవితం సమస్యలతో నిండిపోయింది.

# ప్రధాని మోడీ సహా పలువురు నేతల ప్రగాఢ సంతాపం



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** బంగ్లాదేశ్ రాజకీయాల్లో దశాబ్దాల పాటు కీలక నేతగా వ్యవహరించిన ఆ దేశ మాజీ ప్రధాని, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్ ఖలీదా జియా మృతి పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ తొలి మహిళా ప్రధానిగా ఆమె సృష్టించిన చరిత్రను గుర్తుచేసుకుంటూ, ఎక్స్ వేదికగా నివాళులర్పించారు. బంగ్లాదేశ్

### చైనా, పాక్ నేతలతో పాటు హాసీనా, యూనస్‌ల నివాళి
### సోనియా, రాహుల్ పలువురు విపక్ష నేతల సంతాపం
### ఖలీదా మృతితో బంగ్లాలో మూడురోజులు సంతాపదినాలు, నేడు అంత్యక్రియలు


అభివృద్ధిలో, అలాగే భారత్‌బంగ్లాదేశ్ సంబంధాలను బలోపేతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించారని మోదీ పేర్కొన్నారు. 2015లో ధాకా పర్యటన సందర్భంగా ఆమెతో జరిగిన భేటీని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. జియా మృతి పట్ల బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ అధినేత మహమ్మద్ యూనస్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె కుమారుడు తారిఖ్ రెహ్మన్ ఇటీవలే లండన్ నుంచి తిరిగి రాగా, తల్లి చివరి క్షణాల్లో ఆసుపత్రిలోనే ఉన్నారు. ఖలీదా జియా మృతితో బంగ్లాదేశ్ రాజకీయాల్లో ఒక శకం ముగిసినట్లయింది. కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్‌యూనస్ తన సంతాప సందేశంలో బంగ్లాదేశ్ ఒక గొప్ప సంరక్షకురాలని కోల్పోయిందని, ఆమె రాజకీయ జీవితం ఎన్నో సవాళ్లు ఎదుర్కొని దేశ అభివృద్ధికి రాజీలేని పోరాటంచేసారని పేర్కొన్నారు. ఆమె పవిత్రాత్మకు శాంతిచేకూరాలని ఆకాంక్షించారు. మాజీ ప్రధాని అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హాసీనా తన



సంతాప సందేశంలో బంగ్లాదేశ్ రాజకీయాల్లో తీరని నష్టం వాటిల్లిందన్నారు. దేశ రాజకీయ చరిత్రలో జియా గుర్తుంచుకోదగిన నేతగా నిలిచారన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఎనలేని కృషిచేసారని హాసీనా కొనియాడారు. అదేవిధంగా ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ, సోనియా, ప్రియాంకలు కూడా ఖలీదాజియా మృతికి సంతాపం ప్రకటించారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్,చైనా దేశాధినేతలుసైతం ఖలీదాజియా మృతికి సంతాపం ప్రకటించారు. దేశంకోసం నిరంతరం అంకితమయిన నేతగా జియాను చైనా,పాక్‌నేతలు కొనియాడారు.

# రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇంటి వద్ద డ్రోన్ల దాడులు

### ఉక్రెయిన్ చర్యను గగనతలంలోనే ప్రతిఘటించామన్న మాస్కో రక్షణమంత్రి
### దౌత్యచర్చల సమయంలో ఇలాంటి దాడులు మంచిదికాదు.. ట్రంప్



**మాస్కో, డిసెంబరు 30:** రష్యా ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధంముగింపునకు వస్తున్న సందర్భంలో పుతిన్ నివాసంపై ఉక్రెయిన్‌డ్రోన్ దాడిచేసిందన్న వార్తలు దౌత్యచర్చలకు అంతరాయం కలిగించింది. తమ అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ నివాసంపై ఉక్రెయిన్ డ్రోన్లతో దాడిచేసిందని ఈదాడులను తీవ్రంగా ప్రతిఘటించామని రష్యా రక్షణ వ్యవస్థప్రకటించింది. ఈ ఘటనను ఉగ్రదాడిగా పేర్కొన్న మాస్కో యుద్ధవిరమణ చర్చలపై తమ వైఖరిని మార్చుకుంటామని వెల్లడించింది. ఆదివారం రాత్రినుంచి సోమవారం ఉదయం మధ్యలో మాస్కోలోని సెయింట్ పీటర్స్ బర్గ్‌మధ్య ఉన్న నోవ్గోరడ్‌ప్రాంతంలోని పుతిన్ అధికార నివాసం లక్ష్యంగా ఉక్రెయిన్ మొత్తం 91 డ్రోన్లు ప్రయోగించిందన్నారు. అయితే రష్యా గగనతల వ్యవస్థలన్నీ వీటిని ధ్వంసంచేసాయన్నారు. దీనితో యుద్ధవిరమణ చర్చలపై తమ వైఖరిని పునఃసమీక్ష చేసుకుంటామని రష్యా మంత్రి సెర్గీ లావ్రోవ్ అన్నారు. అయితే ఈఆరోపణలను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తీవ్రంగా ఖండించారు. అమెరికా నేతృత్వంలో సాగుతున్న దౌత్యప్రయత్నాలను భగ్నంచేయడానికే రష్యా ఈ ప్రమాదకర ప్రయత్నాలుచేస్తోందని విమర్శించారు. పుతిన్‌నివాసంపైదాడి కథనం పూర్తిగా కల్పితమనిచెప్పిన జెలెన్‌స్కీ యుద్ధం ముగింపునకు చర్యలు తీసుకోకుండా తప్పించుకోడానికి ఇలాంటిసాకులు చెపుతున్నదన్నారు.

**స్వయంగా పుతిన్ ఫోన్‌చేసి చెప్పారు...డొనాల్డ్‌ట్రంప్**

ఈ డ్రోన్ దాడి వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌పై తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. ఈ సమాచారం స్వయంగా అధ్యక్షుడు పుతిన్ తనకు చెప్పారని అంటూనే అయితే దాడిపై ఆయన సందేహాలు వ్యక్తంచేసారు. డ్రోన్‌దాడి జరక్కపోయి ఉండొచ్చని అందుకు ఆస్కారం కూడా ఉందని అన్నారు. అవమానకరంగా ప్రవర్తించడం ఒక ఎత్తు అయితే ఇంటిపై దాడిచేయడం మరో ఎత్తు అని ఇపుడే అలాంటిపనులుచేయడానికిఇది సరైన సమయం కాదని అన్నారు. అయినా దౌత్యచర్చల సమయంలో ఇలాంటి దాడులు ఎంతమాత్రం మంచిదికాదన్నారు.

# చీనాబ్‌పై కొత్త ప్రాజెక్టుకు ఆమోదం..

## పాక్ దాహంతో అల్లాడిపోవాల్సిందే



**శ్రీనగర్, డిసెంబరు 30:** పాకిస్థాకు గడ్డు కాలం మొదలు కానుంది. పర్యావరణ మంత్రిత్వ శాఖకు చెందిన ఒక కమిటీ జమ్మూ కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో చీనాబ్ నదిపై 260 మెగావాట్ల దుల్హస్తీ స్టేజ్–2 జలవిద్యుత్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌లో ఉన్న ఇండస్ జల ఒప్పందం (ఇండస్ వాటర్స్ ట్రీటీ) ప్రస్తుతం నిలిపివేసిన విషయం తెలిసిందే. ఇండస్ నది, దాని ఉప నదుల నీటి సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. పహల్గామ్‌లో జరిగిన పాకిస్థాన్ ప్రరేపిత ఉగ్రదాడి తర్వాత, 1960లో కుదిరిన ఇండస్ జల ఒప్పందాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు కేటాయించిన ఇండస్ నది పశ్చిమ ఉప నదులైన చీనాబ్, జీలమ్, ఇండస్‌లపై భారత్ తన హక్కులను వినియోగించుకునేందుకు వేగంగా చర్యలు ప్రారంభించింది. దీని లక్ష్యం జలవిద్యుత్ సామర్థ్యాన్ని పెంచడం, నీటి భద్రతను ప్రాధాన్యంగా తీసుకోవడం ప్రారంభించింది. దుల్హస్తీ స్టేజ్–2 ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ రావడం, జూలైలో ఇదే చీనాబ్ నదిపై 1,856 మెగావాట్ల సవాల్కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టుకు అంతర్జాతీయ టెండర్లు పిలిచిన కొన్ని నెలల తర్వాత ఇది జరిగింది. ఇండస్ జల ఒప్పందం అమలులో ఉన్నప్పుడు, పశ్చిమ నదులపై భారత్‌కు కేవలం నీటిని వినియోగించకుండా విద్యుత్ ఉత్పత్తి చేసే హక్కు మాత్రమే ఉండేది. ఇప్పుడు ఒప్పందం నిలిపివేయబడినప్పటికీ, కొత్తగా ఆమోదించిన ప్రాజెక్టులన్నీ 'రన్–ఆఫ్–ది–రివర్' విధానంలోనే ఉండటం గమనార్హం.

# సంక్షిప్తంగా..

## ఐఐటి కాన్పూర్‌కు పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళం



**కాన్పూర్, డిసెంబరు 30:** ఐఐటీ కాన్పూర్ క్యాంపస్‌లో ఇటీవల నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం దాతృత్వానికి ఒక మైలురాయిగా నిలిచింది. తమ కెరీర్, జీవితాల్ని తీర్చిదిద్దటంలో కీలకంగా నిలిచిన విద్యా సంస్థకు రూ.100 కోట్లు విరాళంగా అందజేస్తామని వాళ్లంతా ఉమ్మడిగా ప్రతిజ్ఞ చేశారు. దీనిపై ఐఐటీ కాన్పూర్ స్పందిస్తూ, దేశంలోనే అత్యధికం. పూర్వ విద్యార్థుల విరాళంలో ఇది చారిత్రక మైలురాయిని సూచిస్తున్నది. ఐఐటీ కాన్పూర్ పట్ల కృతజ్ఞతా భావాన్ని తెలుపుతుందని పేర్కొన్నది. ఐఐటీ కాన్పూర్‌లో మిలీనియం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సొసైటీని స్థాపించడానికి విరాళాల్ని ఉపయోగించాలని పూర్వ విద్యార్థులు ప్రతిపాదించారు. ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు.

## ప్రియాంక కుమారుడు రెహాన్ నిశ్చితార్థం



**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా కుమారుడు రేహాన్‌వాద్రా వివాహ నిశ్చితార్థం జరిగింది. తన స్నేహితురాలు అవీవాబేగ్‌తో రేహాన్ నిశ్చితార్థం జరిగినట్లు సమాచారం. రెండురోజులక్రితం వీరిద్దరూ దిగిన ఫోటోను అవీవా తన ఇన్‌స్టా స్టోరీస్‌లో పంచుకున్నారు. తర్వాత అదే ఫోటోను హైలైట్స్ సెక్షన్‌లో పోస్టుచేసారు. వీరి ఎంగేజ్‌మెంట్ వార్తలకు ఈ ఫోటోలు మరింత బలాన్నిచ్చాయి. రేహాన్ అవీవా ఏడేళ్లుగాస్నేహితులు. అవీవాముందు రేహాన్‌పెళ్లిప్రస్తావన తీసుకురాగా ఆమె ఆమోదించిందని తెలుస్తోంది. వీరి ప్రేమ బంధాన్ని ఇరుకుటుంబాలు అంగీకరించి నిశ్చితార్థం జరిపించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై గాంధీ, వాద్రా కుటుంబాలనుంచి ఎలాంటిప్రకటన ఇప్పటివరకూ రాలేదు. అవీవా కుటుంబసభ్యులు ఢిల్లీకి చెందినవారని రాబర్ట్ వాద్రా కుటుంబంతో వీరికి సన్నిహిత సంబంధాలున్నట్లు చెపుతున్నారు.

## ఉత్తరాఖండ్ లోయలో పడిన బస్సు.. ఏడుగురు మృతి!



**డెహ్రాడూన్, డిసెంబర్ 30:** ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున అల్మోరా జిల్లాలోని శిలాపానీ ప్రాంతంలో ప్రయాణికులతో వెళుతున్న బస్సు ప్రమాదవశాత్తు లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందగా మరో 11 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని పోలీసు పేర్కొన్నారు. అయితే ప్రమాదం జరిగిన లోయ ప్రదేశం ఇబ్బందికరంగా ఉండడం, వాహనం కింద బురద పేరుకుపోవడంతో అందులో ఇరుక్కుపోయిన వారిని వారిని బయటకు తీయడం కష్టంగా మారిందన్నారు. స్థానికుల సహాయంతో క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నట్లు తెలిపారు. బస్సు ద్వారహాత్ మీదుగా రాంనగర్‌కు వెళుతుండగా అదుపుతప్పి లోయలో పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామన్నారు.

## బంగ్లాదేశ్‌లో మరో హిందూ వ్యక్తి హత్య!



**ధాకా, డిసెంబర్ 30:** బంగ్లాదేశ్‌లో దీపూ చంద్ర దాస్, అమృత్ మండల్ అనే హిందూ యువకుల హత్యోదంతాలు మరువకముందే మరో హిందువు హత్యకు గురయ్యాడు. మయమన్‌సింగ్ జిల్లాలోని ఒక కర్మాగారంలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న బజేంద్ర బిశ్వాస్ (42)ను అతడి సహోద్యోగి నోమన్ మియా కాల్చి చంపినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. తాము ఇద్దరం ఫ్యాక్టరీ బారక్‌లో సరదాగా మాట్లాడుకుంటున్న సమయంలో భద్రత కోసం ఉపయోగించే తుపాకీని బిశ్వాస్‌వైపు గురిపెట్టానని అనుకోకుండా చేయి ట్రిగర్‌కు తాకడంతో తుపాకీ పేలి, బుల్లెట్ అతడికి తగిలిందని నోమన్ మియా పేర్కొన్నాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అతడు మరణించినట్లు వైద్యులు ధృవీకరించినట్లు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నోమన్ మియాను అరెస్టు చేశారు. బిశ్వాస్ మృతికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# రామతీర్థంలో మార్మోగిన రామనామస్మరణ



- ఘనంగా ముక్కోటి ఏకాదశి
- గిరిప్రదక్షిణకు పోటెత్తిన భక్తులు

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), డిసెంబరు 30 ప్రభాతవార్త: విజయనగరం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద ముక్కోటి ఏకాదశి పర్వదినం, గిరి ప్రదక్షిణ కార్యక్రమాల నేపథ్యంలో వచ్చిన వేలాది మంది భక్తులతో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. అడుగడుగునా జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ భక్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రామతీర్థం దేవస్థానం ఉత్తర ద్వారం గుండా వెళ్లి సీతారామ స్వాములను దర్శించుకున్నారు. అలాగే బోడికొండ మెట్ల వద్ద ఎమ్మెల్యే లోకం నాగ మాధవితో పాటు, సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి ఆధ్వర్యంలో మెట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక ప్రదర్శనలతో భక్తులు గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సుమారు 9 కిలోమీటర్లు నిడివిగల గిరిప్రదక్షిణారోడ్డు మార్గం సుమారు ఐదు గంటల పాటు భక్తులతో కిటకిటలాడింది. బోడికొండ మెట్ల వద్ద ప్రారంభమైన గిరిప్రదక్షిణ కార్యక్రమం రామతీర్థం ఎస్ టి కాలనీ, మెయిన్ రోడ్, సీతారాముని పేట జంక్షన్, గొర్లపేట కల్లాలు మీదుగా బోడికొండ చుట్టూ వేలాదిమంది ప్రదక్షిణ చేశారు. ప్రదక్షిణ చేసిన భక్తులు బోడికొండ కొండ మీదకు వెళ్లి కోదండ రామాలయంలో రామస్వామిని దర్శించుకున్నారు. కొండపై ఉన్న వివిధ చారిత్రక చిహ్నాలను సందర్శించారు. గిరిప్రదక్షిణ ఊరేగింపులో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గిరి ప్రదక్షణ ఊరేగింపు ఆద్యంతం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద సరస్వతి పాల్గొన్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు కొండ చుట్టూ గిరిప్రదక్షిణ మార్గంలో ఉచిత రీతిన మజ్జిగ ప్యాకెట్లను, బిస్కట్ ప్యాకెట్లను, మంచినీటి ప్యాకెట్లను వితరణగా అందజేశారు. అనంతరం దేవస్థానం వెనుక భాగాన ఉన్న ఖాళీ స్థలంలో వేలాది మంది భక్తులకు దేవస్థానం అధికారులు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేశారు.

### దైవదర్శనానికి ప్రముఖులు హాజరు

ముక్కోటి ఏకాదశి ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు పలువురు ప్రముఖులు మంగళవారం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానానికి చేరుకున్నారు. ఉత్తర ద్వార దర్శనం తలుపులు ఉదయం ఐదున్నర గంటలకు అర్చకులు తెరిచారు. ఉత్తర ద్వారంలో ఊయలపై స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఉంచి భక్తులకు దర్శనానికి అనుమతించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దంపతులతో పాటు విజయనగరం ఎమ్మెల్యే, రామతీర్థం దేవస్థానం ఆలయ ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు, విజయనగరం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, పలువురు అధికారులు రాజకీయ నాయకులు హాజరై దర్శనం చేసుకున్నారు. రామతీర్థంలో జరిగిన కార్యక్రమాలకు సుమారు 20వేల మందికి పైగా హాజరైనట్లు అధికారుల అంచనా. దేవస్థానంలో ఏర్పాట్లను ఈవో వై.శ్రీనివాసరావు అనుక్షణం పర్యవేక్షించారు. వేడుకలను, గిరిప్రదక్షిణ పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భోగాపురం రూరల్ సిఐ బి.రామకృష్ణ పర్యవేక్షణలో నెల్లిమర్ల, డెంకాడ, పూసపాటిరేగ ఎస్ఐలు బి.గణేష్, సన్యాసినాయుడు, దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటయింది. ఉత్తర ద్వార దర్శనం, గిరి ప్రదక్షణ కార్యక్రమాలు విజయవంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భక్తుల క్రమబద్ధీకరణలో పోలీసులతో పాటు పలు ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవ మహిళలు ఉచిత రీతిన సేవలు అందించారు.

# వేణుగోపాలస్వామి రథాన్ని పునః ప్రారంభిస్తాం

## ఆలయ ధర్మకర్త ఆర్.వి.ఎస్.కె రంగారావు

బొబ్బిలి (విజయనగరం జిల్లా), డిసెంబరు 30 ప్రభాతవార్త: ఎంతో చరిత్ర కలిగిన 90 ఏళ్ల క్రితం ఆగిపోయిన రథోత్సవాన్ని మళ్లీ పునః ప్రారంభిస్తామని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ధర్మకర్త ఆర్.వి.ఎస్.కే రంగారావు అన్నారు. 90 ఏళ్ల క్రితం ప్రతి ఏడాది శ్రీ వేణుగోపాలస్వామి వారిని దీపావళి అమావాస్య రోజున రాజ కుటుంబీకులు ఎంతో వైభవంగా రథోత్సవాన్ని నిర్వహించే వారని, 1930 దశకంలో ఒకసారి స్వామివారి రథోత్సవం ఏర్పాట్లు జరుగుతున్న రోజున అనుకోకుండా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ బొబ్బిలిలో అదే రోజు స్వతంత్రోద్యమ సభ ఏర్పాటు చేయదలచినప్పుడు ఈ రథోత్సవం ఏర్పాట్లను బొబ్బిలి రాజులు ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని కొందరు సమాచారం అందించడంతో ఆ విషయం తెలిసిన బొబ్బిలి రాజావారు నెహ్రూ గారికి మధ్యవర్తత్వం ద్వారా వాస్తవాన్ని తెలియపరిచే ప్రయత్నం చేసినా అది ఫలించిన కారణంగా ఆ రథాన్ని విరమించాలని అర్చక స్వాములను బొబ్బిలి రాజా వారు ఆదేశించడం జరిగిందని మరి ఏ కారణంతో ఆ వేడుకలు ఇప్పటివరకు జరిపించలేదని అన్నారు. మళ్ళీ ఇప్పుడు రథోత్సవ వైభవాన్ని పునః ప్రారంభించే ఉద్దేశంతో చిన్న జీయర్ స్వామి కలిసినప్పుడు బేబీ నాయన తన ఆలోచనను ఆయనకు తెలిపారు. అది మీకు దక్కిన గొప్ప అదృష్టంగా భావించి సత్వరమే పనులు ప్రారంభించమని చెప్పారన్నారు. రథం తయారీకి 27 అడుగుల ఎత్తు సుమారు 40 లక్షల ఖర్చు అవుతుందని



బొబ్బిలి రాజా కుటుంబం కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి శ్రీ వేణుగోపాల స్వామి వారి సేవ ని చేస్తున్నామని తాము సొంతంగా రథాన్ని చేయించగలిగినప్పటికీ బొబ్బిలి ప్రాంత ప్రజలందరికీ స్వామి వారి సేవా భాగ్యం కలిగించదలచి దాతలను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఒకటి రెండు రోజుల్లో సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు ఇస్తామని ఇందులో ఎటువంటి సమస్య లేదని ఇష్టపూర్వకంగానే దాతలు విరాళాలు ఇవ్వాలని అది పది రూపాయలైనా పదివేలు అయినా తీసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు. దీనికోసం ఒక హెల్ప్ లైన్ నెంబర్ ఇస్తామన్నారు. భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని రథాన్ని పునః ప్రారంభించడానికి మీరందరూ పాత్రులు కావాలని ఆయన కోరారు.

# శేషవాహనంపై శ్రీకాళహస్తీశ్వరుడు సింహవాహనంపై దేవేరి దర్శనం



బంగారు శేష,సింహ వాహనాలపై స్వామిఅమ్మవార్ల దర్శనం

శ్రీకాళహస్తి, డిసెంబరు 30 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ఖ్యాతిగడించిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి పూల సొగసులతో ముస్తాబు చేసారు. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో ఏడు ద్వారాలతో పాటు ఉత్తరద్వారాన్ని ఏర్పాటు చేసారు. విద్యుత్ దీపాలతో కళ్ళు జిగేలు మనిపించే విధంగా తీర్చిదిద్దారు. భక్తులతో కిటకిట లాడింది. వేకువ జాము నుంచి ఆలయంలో భక్తుల తాకిడి అధికమైంది. ఉదయం ఆలయంలోని అలంకార మండపంలో స్వామి అమ్మవార్లను చక్కగా ముస్తాబు చేశారు. బోయిలు స్వామి అమ్మవార్లను మోసుకుంటూ వాహనాల మండపం వద్దకు తీసుకొచ్చారు. ఇక్కడ స్వామి వారిని బంగారు శేష వాహనంపై ప్రతిష్టించారు. దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని బంగారు సింహవాహనంపై ప్రతిష్టించి మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో గ్రామంలో ఊరేగించారు. ఈ ఉత్సవానికి భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. తరువాత గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవాలను సమయపాలనతో నిర్వహించుటకు ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ఆదేశాలతో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, దఫేదార్ రాజాల పర్యవేక్షణలో గ్రామోత్సవం నిర్వహించారు.

# 'మనమిత్ర వాట్సప్ యాప్‌పై' విస్తృత ప్రచారం

## కొత్త కౌంటర్లను పరిశీలించిన దేవాదాయశాఖ కమిషనర్



శ్రీకాళహస్తి, డిసెంబరు 30 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.1.4కోట్లతో కొత్తగా ఒకేచోట ఏర్పాటు చేస్తున్న 8 కౌంటర్లను మంగళవారం దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ భక్తులతో మమేక మయ్యారు. ఆలయ ఇఓ డి.బాపిరెడ్డికి పలు సూచనలు చేస్తూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన మిత్ర వాట్సప్‌పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఇది భక్తులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించిన కమిషనర్ ఇక్కడ భక్తులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. టిక్కెట్లతో పాటు బస సదుపాయం, ఇతర సేవలకు సంబంధించిన అంశాలను పరిగణలోకి తీసుకొని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు స్పందించిన ఇఓ వివరణ ఇస్తూ ఇక్కడ అనుబంధంగా మరెన్నో కౌంటర్లుకు ఇటీవల జరిగిన ధర్మకర్తల మండలిలో తీర్మానం చేసి ఉన్నట్లు వివరించారు. ఇక్కడే భక్తుల వస్తువులు భద్రపరచుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

### భక్తుల అభిప్రాయాలకు పెద్దపీట వేయాలి

ఈ సందర్భంగా పలువురు భక్తులతో కమిషనర్ రామచంద్రమోహన్ దర్శనం, సిబ్బంది ప్రవర్తన తీరు, నిత్యాన్న ప్రసాదంలో భోజనం నాణ్యత, ప్రసాదాల రుచికి సంబంధించి వాకబు చేసారు. దేవస్థానం విధి విధానాలపై ఏమైనా అసంతృప్తి ఉంటే రాతపూర్వకంగా భక్తుని నుంచి ఫిర్యాదు తీసుకొని తీసుకున్న చర్యలకు సంబంధించి ఆ భక్తునికి చరవాణి సమాచారం పంపాలని సూచించారు. ఆన్‌లైన్ సేవలకు సంబంధించి మారుమూల కూడా తెలిసే టట్లు 'మన మిత్రవాట్సప్' సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ యాప్‌పై భక్తులకు సక్రమంగా అవగాహన కల్గితే ఎంతో ప్రయోజనం ఉంటుందని వివరించారు. దర్శన విరామ సమయంలో దేవస్థానం మైకుల ద్వారా మన మిత్ర యాప్‌కు సంబంధించి ఎడతెరపి లేకుండా ప్రచారం చేసి భక్తులకు అవగాహన కల్పిస్తూ సమాచారం ఇవ్వాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనల్లో కమిషర్ రామచంద్రమోహన్‌తో పాటు ధర్మక్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులు దండి రాఘవయ్య మర్యాద పూర్వకంగా కలసినారు. కమిషనర్ పరిశీలనల్లో ఇఓ బాపిరెడ్డి, ఎఇఓలు హేమామాలిని, విద్యాసాగం "రెడ్డి, మోహన్, సూపరింటెండెంట్‌లు రవి, నాగభూషనం యాదవ్, శ్రీహరి, ఇన్‌చార్జి ఇఓ శ్రీనివాసులు రెడ్డి, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కిషోర్ తదితరులున్నారు.

# మంగళగిరి పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయం, భీమవరం మావుళ్ళమ్మ తల్లి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు నియామకం

విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: మంగళగిరి పానకాల లక్ష్మీ ్మనరసింహస్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులను 12 మందిని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఇంకొక సభ్యుడు జనరల్ కేటగిరి నుంచి నియామకానికి అవకాశం ఉందని.. తర్వాత నియమిస్తామని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ప.గో.జిల్లా, భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులను 13 మందిని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. వీరంతా బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి 2 సంవత్సరాల పాటు పదవిలో ఉంటారని





# వైద్య సిబ్బంది తీరు మారాలి

- ఆరోగ్య భద్రత నవ సంవత్సరంలో సంకల్పం కావాలి
- వైద్య సిబ్బంది, రాష్ట్ర ప్రజలకు మంత్రి సత్యకుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

సచివాలయం, డిసెంబరు 30 ప్రభాతవార్త: సమగ్ర ప్రజారోగ్య భద్రత సాధనకు వైద్యులు, ఇతర సిబ్బంది తీరు మారాలని, దీంతో పాటు ప్రజల ఆచార వ్యవహారాలు, జీవనశైలిలో సమగ్ర మార్పు రావాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆకాంక్షి ంచారు. ఈ దిశగా అందరూ నూతన సంవత్సరం సందర్భంగా సంకల్పం తీసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. వైద్య సిబ్బందికి, రాష్ట్ర ప్రజలకు మంత్రి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఈ లక్ష ్య సాధనకు ప్రజల పూర్తి భాగస్వామ్యం కీలకమని మంగళవారంనాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత, నివాస ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానం పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలని మంత్రి కోరారు. వేగంగా విస్తరిస్తున్న మధుమేహం(బ్లడ్ షుగర్), రక్తపోటు(బ్లడ్ ప్రెషర్), క్యాన్సర్ వంటి అసంక్రమణ(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్) వ్యాధులకు అరికట్టడానికి ప్రజల జీవన విధానంలో సమగ్ర మార్పుల అవసరాన్ని మంత్రి నొక్కివక్కాణించారు. ఆరోగ్యకరమైన ఆహారం, నిత్య వ్యాయామం, యోగా మరియు ధ్యానం ప్రక్రియల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణపై ప్రజలు దృష్టి పెట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వాసుపత్రుల్లోని వైద్యులు, ఇతర సిబ్బంది విధుల నిర్వహణలో వెల్లడవుతున్న కొన్ని లోపాల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం కూటమి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆశించిన ఫలితాలు రావాలంటే వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది దృక్పథాల్లో మార్పులు రావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గత 19 నెలలుగా కూటమి ప్రభుత్వం ప్రయత్నాలతో కొంత మార్పు స్పష్టంగా వచ్చిందని, ఈ మార్పును మరింత విస్తృతంగా, లోతుగా సాధించాలని మంత్రి అభిప్రాయపడ్డారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ సాధనగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకనుగుణంగా అందరూ సమిష్టి కృషి చేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# సమన్వయ లోపంతో దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం

- తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు
- భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- దుర్గగుడి ఘటనపై రాజకీయ విమర్శలు దురదృష్టకరం
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలోని దుర్గగుడిలో విద్యుత్ అంతరాయం అంశాన్ని కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం నాడు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో సుమారు 15 నిమిషాల పాటు విద్యుత్ అంతరాయం కలగడానికి గల కారణాలపై దేవాదాయ, విద్యుత్ శాఖాధికారులతో సమావేశం నిర్వహించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. విద్యుత్ అంతరాయం విషయం తన దృష్టికి రాగానే... యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరిచామని వెల్లడించారు. అధికారుల మధ్య సమన్వయం లోపం వల్లే దుర్గ గుడిలో కరెంట్ సరఫరా నిలిచి పోయిందన్నారు. దీనిపై వెంటనే నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యుల మీద చర్యలు తీసుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. భక్తుల మనోభావాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మంత్రి గొట్టిపాటి ఉద్ఘాటించారు. జనవరి 6, 7 తేదీలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మరోసారి దుర్గ గుడి ఈవో, ముఖ్య అధికారులతో కలిసి సమావేశం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. సమన్వయ లోపం వల్ల జరిగిన ఈ చిన్న పొరపాటును పట్టుకొని రాజకీయ విమర్శలు చేయడం తగదని మంత్రి గొట్టిపాటి హితవు పలికారు. ప్రతీ చిన్న విషయాన్ని కూడా రాజకీయ అవసరాలకు వినియోగించుకోవడం వైసీపీ నాయకులకు అలవాటుగా మారిపోయిందని విమర్శించారు. సనాతన ధర్మానికి మాత్రమే కాకుండా ఏ ధర్మానికైనా.. కూటమి ప్రభుత్వంలోనే న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకు తగ్గట్టుగా అద్దంకి, కందుకూరు



నియోజకవర్గాలను ప్రకాశం జిల్లాలో కలపడం ఎంతో సంతోషదాయకమని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి దిద్దుతూ.. జిల్లాల పునర్విభజన జరిగింద న్నారు. పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం కందుకూరు, అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలిపినట్లు పేర్కొన్నారు. 2012 నుంచి అద్దంకి రెవెన్యూ డివిజన్ కోసం పోరాడుతుండగా... కూటమి ప్రభుత్వంలో సాకారమైనట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. అద్దంకిని రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సహకరించిన సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు మంత్రి వర్గ ఉపసంఘానికి మంత్రి గొట్టిపాటి కృతజ్ఞతలు తెలిపారు.



# సారస్ మస్కట్ విడుదల

- గుంటూరులో జనవరి 6 నుండి 18 వరకు సారస్
- సారస్ మస్కట్‌గా గుంటూరు మిరపకాయ

సచివాలయం, డిసెంబరు 30 ప్రభాతవార్త: సారస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) మస్కట్‌ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విడుదల చేశారు. సారస్ ను రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సౌజన్యంతో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహిస్తోంది. గుంటూరు మిరపకు ప్రసిద్ధి చెందడంతో "మిరప కాయ" నే మస్కట్ గా ఎంపిక చేసి రూపొందించారు. సారస్ ప్రదర్శన జనవరి 6వ తేదీ నుండి 18వ తేదీ వరకు గుంటూరులో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో నర్సరావుపేట రహదారిలో రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శనశాలల ఏర్పాటు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. మినీ భారత సాంస్కృతిక, కళా సమ్మేళనంను తలపిస్తుందని చెప్పారు. ఆరు వందల మందికి పైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్ షీట్‌లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ మినీ భారత సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పుటకు వేదికగా మలచాలని పిలుపునిచ్చారు. దేశం నలుమూలల నుండి స్వయం సహాయక సంఘాల సభ్యులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నందున వారి సురక్షి త, భద్రత మన బాధ్యత అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను గుంటూరు గౌరవం, అభిమానం వారు చూరగొనలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు తయారు చేసే పర్యావరణ హిత సామాగ్రిని వినియోగిస్తూ ప్లాస్టిక్ నిషేధిత జోన్ గా, స్వచ్ఛతకు శ్రీకారం చుట్టే విధంగా తీర్చిదిద్దాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. విజయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.



# బెజవాడలో తగ్గిన నేరాలు

- గత ఏడాదితో పోలిస్తే 21శాతం తగ్గుదల
- గంజాయి, డ్రగ్స్‌పై ప్రత్యేక నిఘా
- ట్రాఫిక్ నియంత్రణకు కఠిన చర్యలు
- పోలీస్ కమిషనర్ రాజశేఖర్‌బాబు వెల్లడి

విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని ప్రాంత పరిధిలో కీలకమైన విజయవాడ (ఎన్టీఆర్ జిల్లా) పోలీసు కమీషనరేట్ ప్రాంతంలో వచ్చే ఏడాదిలో సైబర్ నేరాల కట్టడిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. 2024తో పోలిస్తే ఈ సంవత్సరం నేరాల లెక్క తగ్గినట్లు, వార్షిక నేర సమీక్ష 2025లో భాగంగా వెల్లడించారు. 2025లో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మంచి ఫలితాలు సాధించా మన్నారు. సురక్ష ప్రాజెక్ట్ ద్వారా నగరంలో ఒకేసారి వెయ్యి కెమెరాలు ఏర్పాటు చేశమన్నారు. వచ్చే ఏడాది నార్కోటిక్, ఎకనామిక్ కేసులను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 21 శాతం క్రైం తగ్గించామని సీపీ రాజశేఖర్ బాబు తెలిపారు. ఎవిడెన్స్ బేస్ పోలీసింగ్‌కు ప్రధాన్యత ఇచ్చామన్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 10 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసామని ఆలయాల్లో, ప్రార్ధనా మందిరాల్లో కూడా కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల రవాణాను నియంత్రణ చేశామని వ్యాఖ్యానించారు. అస్త్రం ద్వారా ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నా మన్నారు. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టామని వెల్లడించారు. సైబర్ క్రైం తగ్గినా నగదు నష్టం ఎక్కువగా ఉందని వెల్లడించారు. 80.70 శాతం రికవరీ ఉండటం ఒక రికార్డు. 2024లో 52శాతం మాత్రమే రికవరీ ఉందన్నారు. కన్విక్షన్ 50 శాతం నిందితులకు పడిందని తెలిపారు. హత్యలు, కిడ్నాప్‌లు, అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలు తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాద మరణాలు ఇరవై శాతం తగ్గాయని హెల్మెట్, సీటు బెల్ట్ పై అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు వచ్చాయన్నారు. వచ్చే ఏడాదిలో ఈ ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గించేలా చేస్తామని వెల్లడించారు. ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ప్రమాదాల్లో మరణిస్తున్నారని తప్పకుండా ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడాలని సూచించారు. హిట్ అండ్ రన్ కేసులు 328 ఉంటే 238 మందికి ఆర్థిక సాయం రూ.2 కోట్లతో అందించామన్నారు. దేశంలోనే ఇది 3వ స్థానంలో ఉండటం ఎన్టీఆర్ పోలీస్ గొప్పగా భావిస్తున్నామన్నారు. సైబర్ క్రైంలో 9.54 కోట్ల రూపాయలను నిందితుల ఖాతాల్లో సీజ్ చేశామని తెలిపారు. నార్కోటిక్ కేసుల్లో 22 మంది పై పిట్ ఎన్డిపియస్ అమలు చేసామని రాష్ట్రంలో తొలిసారిగా ఇక్కడే ఈ సెక్షన్ కింద కేసు పెట్టామన్నారు.

### అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్ కష్టాలు లేకుండా చర్యలు

ఎన్టీఆర్ జిల్లా క్రైమ్‌కు ఎబీసీడీఅవార్డు వచ్చిందని టీంకు పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు అభినందనలు చెప్పారు. పసికందులను విక్రయించే ముఠాను అరెస్టు చేశామని కీలక వ్యక్తులను అరెస్టు చేసేందుకు బృందాలు పని చేస్తున్నాయన్నారు. అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్ కష్టాలు లేకుండా చర్యలు తీసుకున్నామని ఆయా ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్‌ల పనితీరు కూడా తెలిసిపోతుందన్నారు. వీటి ఆధారంగా వారి పనితీరులో మార్పు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రేపు ఏ జంక్షన్‌లో రద్దీ ఉండ బోతుందో కూడా ఈరోజు తెలుసుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అస్త్రం టూల్ ద్వారా కచ్చితమైన ఫలితాలు సాధిస్తున్నామని వెల్లడించారు. ఈ పాథ్ ద్వారా అంబులెన్స్ మూవ్‌మెంట్ తెలియజేస్తే గ్రీన్ ఛానల్ ఇచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. మనం ఏ రూటులో వెళితే రద్దీ ఉండదు అని ప్రజలకు యాప్ ను అందుబాటు లోకి తెస్తున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో రద్దీ, వీఐపీ మూవ్‌మెంట్ బట్టి ట్రాఫిక్ ఆగకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ఈ డిప్లాయిమెంట్ ద్వారానే సిబ్బందికి బందోబస్తు డ్యూటీలు వేస్తున్నామన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే విధానాన్ని అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు.

### పార్కింగ్ ప్రదేశాల్లోనూ కెమెరాలు

దసరా, భవానీ దీక్షల విరమణ, ఇతర భారీ ఉత్సవాలకు రద్దీని మానటరింగ్ చేయడంలో డ్రోన్‌లు కీలకంగా పని చేశాయని గుర్తు చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అద్భుతంగా పని చేశామన్నారు. 18 లక్షల మంది దసరాకు వచ్చినా, భవానీ దీక్షల విరమణకు 6 లక్షలు వచ్చినా ఎక్కడా ఇబ్బంది లేకుండా చేశామన్నారు. క్యూలైన్లలో కౌంటింగ్ కెమెరాలు పెట్టి ఎప్పటికప్పుడు క్రౌడ్‌ను అంచనా వేశామని తెలిపారు. అన్ని ఆలయాల్లో వచ్చే ఏడాదిలో ఈ కౌంటింగ్ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి అనుసంధానించే సర్వర్, ఇతర పరికరాలు కొనుగోలు చేయాల్సి ఉందని వెల్లడించారు. పార్కింగ్ ప్రదేశాల్లో కూడా కౌంటింగ్ కెమెరాలు పెట్టబోతున్నామని సిపి వివరించారు.

31-12P0g7exHMNWJQE.qxd:31-12P0g7exHMNWJQE.qxd 1/1/02 5:46 AM Page 1





# పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

**- నెల్లూరులో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ**

నెల్లూరు, డిసెంబరు 30 ప్రభాతవార్త-వైద్యం: పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని ఐదో డివిజన్లో వైకుంఠపురంలో పర్యటించారు. వారం క్రితం ఆ ప్రాంత వాసులు ముందు సమస్యలను తన దృష్టికి తీసుకుని వచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం అధికారులతో కలిసి వైకుంఠపురం ఏరియాలో పర్యటించినట్లు చెప్పారు. ఇంటింటికి వెళ్లి గిరిజనుల సమస్యలను తెలుసుకుని వారి సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇబ్బందులు చెప్పిన వారంలోపే తమ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. గత వారంలో ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు వైకుంఠపురానికి రావడం జరిగిందని, ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అధికారులకు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని మంత్రి చెప్పారు. వర్షాల్లో ముంపుకు గురయ్యే 22 ఇళ్లను గుర్తించామని, వాళ్ళ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. స్లమ్ ఏరియాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. వైజాగ్ లక్ష్మీపురం స్లమ్ ప్రాంతంలో 170 కుటుంబాల కోసం పీ4లో 20 అంతస్తుల భవనం నిర్మిస్తున్నామన్నారు. పేదల అభ్యున్నతే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి నారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఇన్చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, నగర పార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, డిజికన్ ప్రెసిడెంట్ గంగాధర్, కోవూరు రామారాయ చైర్మన్ సిరి శ్రీనివాస్, కార్పొరేషన్, రెవెన్యూ, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం: మాజీ మంత్రి ఆదిమూలపు

విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయాలు, ప్రయోగాలతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విద్యారంగంలో ఇష్టం వచ్చినట్లు చేస్తున్న మార్పులతో విద్యార్థులు కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుత విద్యారంగం పూర్తిగా నిర్వీర్యమైందని, నాడునేడు, సిబిఎస్ఇ, ఐబి, టోఫెల్ మాయం అయ్యాయని అన్నారు. విద్యా పథకాలన్నీ బకాయిలతో కుదేలవుతున్నాయని పేర్కొన్నారు. సర్కారీ బడులను 4.6 లక్షల మంది విద్యార్థులు వీడిపోయారని అన్నారు. విద్యా సంవత్సరం ఆరంభంతోనే విద్యార్థులు రోడ్లెక్కే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. యాప్ లు వద్దన్నవారే ఇప్పుడు యాప్ లు తెస్తున్నారన్నారు. సింగిల్ టీచర్లు, సబ్జెక్టు టీచర్లు లేక స్కూళ్లలో అవస్థలు పడుతున్నారని అన్నారు.

**డిజిపి వ్యాఖ్యలు చట్ట ఉల్లంఘనం**

పెట్రోలింగ్ వాహనం లేకపోవడంతో రోడ్డుపై నడిపించామని డిజిపి చెప్పడం చట్ట ఉల్లంఘనేనని వైసిపి లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్రెడ్డి అన్నారు. ఆ వ్యాఖ్యలు చట్టాలను ఉల్లంఘిస్తున్న పోలీసులకు వంతపాడటమేనని అన్నారు. గాడి తప్పిన శాంతిభద్రతలకు ఇదే నిదర్శనమని, ఈ రకమైన పనితీరుతోనే పోలీసు వ్యవస్థ పనితీరు దిగజారిందని విమర్శించారు.

# సీమకు జలసిరులు

**● ధాన్య రాశులు... ● గృహప్రవేశాలు.. ● యేడాదిలో ఎపి అద్భుత విజయాలు**



విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీ ప్రభుత్వం 2025 జలవనరులు, వ్యవసాయం, ఆక్వా రంగాల్లో అద్భుత ఫలితాలను సాధించింది. కీలకంగా ఇరిగేషన్ పరంగా మంచి విజయాలను సాధించింది. 100 రోజుల్లోనే హంద్రీనీవా కాలువ విస్తరణ పనులు చేపట్టి రికార్డు సృష్టించింది కూటమి ప్రభుత్వం. చెరువులు, ప్రాజెక్టులు నింపి రాయలసీమకు సాగు, తాగునీటిని ప్రభుత్వం అందించింది. సమర్థ నీటి నిర్వహణతో 6.08 మీటర్లకు భూగర్భ జలాలు పెరిగాయి. ఇక పోలవరం పనుల్లో పురోగతి పరుగులు పెడుతోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లింపులను వేగవంతం చేశారు. వేగంగా వెలిగొండ పనులను ప్రారంభించి... 2026లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే రికార్డ్ స్థాయిలో ధాన్యాన్ని సేకరించారు. 24 గంటల్లో రైతుల ఖాతాల్లో ధాన్యం సేకరణ డబ్బులను జమ చేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ ఖరీఫ్ సీజన్లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిన రాష్ట్ర ప్రభుత్వం... 5.48 లక్షల మంది రైతులకు రూ.8,120 కోట్లు జమ చేసింది. ఇక మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, కోకో, ఉల్లి సహా పంటలకు రూ.1,100 కోట్లకు పైగా సాయం అందించింది. ఇలాంటి వివిధ రకాల చర్యల ద్వారా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి డబుల్ డిజిట్ గ్రోత్ చేరుకుంది. 11.28 శాతంగా నమోదు చేసుకుంది. అంతే కాకుండా... రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టాల్సిన మూల ధన వ్యయం కూడా పెరిగింది. అలాగే రెవెన్యూ రంగంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రాజ ముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చారు. నాలా చట్టం రద్దు చేశారు. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఉచితంగా స్థలం, దరఖాస్తుల స్వీకరణ పూర్తి చేసింది. దీంతో పాటు 3 లక్షల ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించి... లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను ఈ ఏడాదే ప్రభుత్వం అందచేసింది. ఇక గేట్స్ ఫౌండేషన్, టాటా సౌజన్యంతో సంజీవని ప్రాజెక్టు కుప్పంలో పైలెట్ గా ఏర్పాటు చేశారు. ఇది భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలకు ఈ పథకం సంజీవనిగా మారనుంది. అలాగే డిజి హెల్త్ కేర్, యూనివర్సల్ హెల్త్ పాలసీల వంటి వాటితో వైద్యారోగ్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తెచ్చింది కూటమి ప్రభుత్వం. విద్యా వ్యవస్థలో పెనుమార్పులను తీసుకొచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. అలాగే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ కిట్లను విద్యార్థులకు ఎలాంటి రాజకీయ నేతల బొమ్మలు లేకుండా అందచేశారు. ఇక టీచర్ల బదిలీలను పారదర్శకంగా చేపట్టి... ఆదర్శంగా నిలిచింది విద్యా శాఖ. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 75 లక్షల విద్యార్థులకు హెల్త్ చెకప్, విద్యార్థుల్లో పరిశుభ్రత, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంచేలా ముస్తాబు కార్యక్రమాన్ని చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం.

**ఛార్జీలు తగ్గాయి... నేరాలూ తగ్గాయి....**

గత ప్రభుత్వం పీపీఏల రద్దుతో పూర్తిగా విద్యుత్ వ్యవస్థను నాశనం చేసింది. అలాంటి విద్యుత్ వ్యవస్థ ఈ ఏడాది గాడిన పడింది. విద్యుత్ ఛార్జీల పెంచుతూ... ప్రజలపై గత ప్రభుత్వం భారీ ఎత్తున ఆర్థిక భారాన్ని వేసింది. కానీ కూటమి ప్రభుత్వం తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసింది. దీంతో విద్యుత్ ఛార్జీలు కొంత మేర తగ్గాయి. ఇదే కాకుండా... విద్యుత్ కొనుగోళ్ల ధరలు తగ్గించేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ప్రస్తుతం ప్రభుత్వం కొనుగోలు చేసే విద్యుత్ యూనిట్ ధర రూ.5.19 నుంచి రూ.4.80కు తగ్గేలా చర్యలు చేపట్టింది కూటమి ప్రభుత్వం. ఇక క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల స్థాపనకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్- బీసీలకు రూ.20 వేల అదనపు సాయం అందించనుంది ప్రభుత్వం. ఇక వైసీపీ ప్రభుత్వం హయాంలో క్రైమ్ రేట్ గరిష్టంగా ఉండేది. కానీ ఈ ఏడాది కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో క్రైమ్ రేట్ తగ్గింది. నేరాలకు శిక్షలు పడ్డాయి. గంజాయి,డ్రగ్స్ అరికట్టేలా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. ఇది చాలా వరకు సక్సెస్ అయింది. ఇక స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్, వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ డెసిషన్స్, విపత్తుల నిర్వహణ, పీ4 వంటి వాటి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇక భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్లుగా అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసింది. కీలకమైన పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి చోటు దక్కింది. విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు ప్రారంభమయ్యాయి. ఇక కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ దాదాపు 90 కేంద్ర పథకాలు పునరుద్ధరించారు. కేంద్రం, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి వివిధ పరిశ్రమలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ సెంటిమెంట్ నిలబడింది. రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 11440 కోట్లతో కేంద్రం ఊతమిచ్చింది. దీంతో లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు వచ్చాయి. ఇక ఈ ఏడాది చివర్లో కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రజామోదం లభించింది. దీంతో 26 నుంచి 28కి ఏపీలో జిల్లాల సంఖ్య పెరగనుంది.



**2026లో ఘనమైన లక్ష్యాలు..**

ఇక 2026వ ఏడాదిలో కూడా ఘనమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుంది కూటమి ప్రభుత్వం. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను వీలైనంత ఎక్కువ స్థాయిలో పరిష్కరించాలని, వివాదాల్లేని భూములను రైతులకు, భూ యజమానులకు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజలకు మరింతగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతో పాటు... సంపద సృష్టి, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలపై దృష్టిపెట్టేలా కూటమి ప్రభుత్వం నూతన ఏడాదివైపు ముందడుగు వేస్తోంది.



## ఎఫ్‌డిసి చైర్మన్‌గా శ్రీనివాసనాయక్

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 30 ప్రభాతవార్త: రాష్ట్ర చలనచిత్ర, టెలివిజన్, నాటకరంగ అభివృద్దిసంస్థ జనరల్ మేనేజర్‌గా పదోన్నతి పొందిన శ్రీనివాసనాయక్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ ఆర్టీసి బస్టాండ్ ఆవరణలోని ఎఫ్‌డిసి కార్యాలయంలో మంగళవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎఫ్‌డిసిలో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగజీవితాన్ని ప్రారంభించిన నాయక్ అంచెలంచెలుగా ఎదుగుతూ జనరల్ మేనేజర్‌స్థాయికి చేరుకున్నారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, ఉన్నతాధికారుల సహకారంతో సంస్థ అభివృద్దితోపాటు, కళాకారుల సంక్షేమానికి కృషిచేస్తానని ఈ సందర్భంగా నాయక్ హామీ ఇచ్చారు. నాయక్‌కు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# కాణిపాకంలో నేత్రపర్వంగా ఉత్తరద్వార దర్శనం

**● వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు... పోటెత్తిన భక్తజనం**



కాణిపాకం, డిసెంబరు 30 ప్రభాతవార్త: ముక్తిని ప్రసాదించే వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీదేవి, భూదేవి పెరియదేవి సయిత శ్రీవరద రాజస్వామి ఆలయంలో మంగళవారం ఉత్తర ద్వార దర్శనం నేత్రపర్వంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వారి మూల విరాట్‌లకు వేకువజామున 3 గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు పరవస్తు శ్రీనివాస భట్టాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు, వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు, స్నపన తిరుమంజనం, ప్రత్యేక పూజలు నిర్వహించగా... అలంకరించిన శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వారి ఉత్సవమూర్తులను పవిత్రమైన ఉత్తరద్వారం వైపు వుంచి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. ఇదిలా వుండగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా వరద రాజస్వామి వారి ఆలయాని న సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సయిత శ్రీవరదరాజ స్వాముల వార్లకు ఆలయ చైర్మన్ వి.సురేంద్రబాబు, ఈఓ కె.పెంచల కిషోర్‌లు ఆలయ అధికారులు, అర్చకులు, పాలకమండలి సభ్యులతో కలిసి ప్రధాన ఆలయం నుండి పట్టువస్త్రాలను, పూజా సామాగ్రిని ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్ళి వరదరాజస్వామి ఆలయంలో ఆలయ అర్చకులకు సమర్పించారు. వీటిని ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దఎత్తున పలువురు ప్రముఖులు కాణిపాకం ఆలయ దర్శనార్థం తరలిరావడం గమనార్హం. అలాగే వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయం ఉదయం నుండి రాత్రి వరకు కిక్కిరిసింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఏఈఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెండెంట్ వాసు, పాలక మండలి సభ్యులు నాగరాజునాయుడు, కత్తి సుధాకర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చంద్రకళ, కృష్ణవేణి, నరేష్, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్,స్థానాచార్యులు పణిస్వామి, ఆలయ ఉభయదారులు,వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

**ఘనంగా గ్రామోత్సవం**

వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి అమ్మవార్లకు మంగళవారం ఉదయం గ్రామోత్సవంను అత్యంత ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఉదయం ఉత్తర ద్వారా దర్శనం కల్పించిన అనంతరం అలంకరించిన స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకపల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.



# గరుడవాహనంపై శ్రీవారు

**ఉత్తర ద్వారంలో నృసింహుని దర్శించుక్ను భక్తులు**

రాపూరు (నెల్లూరు), డిసెంబరు 30 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ముక్కోటి ఏకాదశి(వైకుంఠ ఏకాదశి)పర్వదినం సందర్భంగా మంగళవారం శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారు ఉత్తర ద్వారంలో బంగారు గరుడవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారి మూలమూర్తికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం వద్ద ఆలయ అర్చక స్వాములు పూజలు నిర్వహించి, ఉత్తర ద్వారా దర్శనం తలుపులు తీశారు. ఈ సందర్బంగా పెద్ద ఎత్తున గోవింద నామాలు పలుకుతూ ఉత్తర ద్వారం గుండా లోనికి వెల్లి అక్కడ స్వర్ణ గరుడవాహనంపై కోలువుతీరి వున్న శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం 8 గంటలకు గోనుపల్లి గ్రామంలో స్వామి వారికి గరుడవాహన క్షేత్రోత్సవం నిర్వహించారు. మద్యాహ్నం కోనలో పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కోనలో వేదపండితుల వేద మంత్రోచ్ఛరణల మద్య, మంగళ వాయిద్యాలు, గిరిజన మేళాలతో కోనలోని మాఢవీదులలో స్వామి వారికి బంగారు గరుడవాహన క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గోని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీనారాయణ, సిబ్బంది నరసింహ, వెంకట సుబ్బయ్య, పెంచల స్వామి, హర్షా, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చకుడు గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు వున్నారు.




## బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సచివాలయం, డిసెంబరు 30 ప్రభాతవార్త: దేశంలో 9బ్యాంకు ఉద్యోగుల సంఘాలు వారి డిమాండ్లలో భాగంగా మంగళవారం యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(యుఎఫ్‌బియు) తరపున దేశవ్యాప్తంగా అన్ని సెంటర్లలోను జిల్లా హెడ్ క్వార్టర్స్‌ల్లో జరిపిన నిరసన ప్రదర్శనలో బ్యాంకు ఉద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు.ముఖ్యంగా బ్యాంకుల్లో అన్ని విభాగాల్లో రిక్రూట్‌మెంట్,వారానికి 5రోజుల పనిదినాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టుల భర్తీని డిమాండ్ చేస్తుంది.ప్రధానంగా ఎస్‌బిఐ గుంటూరు మెయిన్ బ్రాంచ్ వద్ద జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో గుంటూరు మాడ్యూల్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజినల్ సెక్రటరీ కె.ఆర్.వి.జయకుమార్, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.కోటిరెడ్డి, ఎఐఎస్ వి.నరేంద్రకుమార్, ఎఐఎస్ పి.ఎస్.రంగసాయి, యుఎఫ్‌బియు అడ్వైయిజర్ పి.కిషోర్, యుఎఫ్‌బియు ప్రెసిడెంట్ ఇ.రవిచంద్రారెడ్డి, యుఎఫ్‌బియు జిల్లా కన్వీనర్ మహ్మద్ సయ్యద్ భాషా,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసర్స్ సెక్రటరీ ఎమ్.రాంబాబు, పి.కళ్యాణ్, ఎపిటిబిఈఎఫ్ ప్రెసిడెంట్ రామకృష్ణ,బెఫి స్టేట్ ప్రెసిడెంట్ ఎమ్.సాంబశివరావు, మిగిలిన నాయకులతోపాటు వివిధ శాఖల లోకల్ సెక్రటరీలు, బ్యాంకు సిబ్బంది పాల్గొని తమ నిరసన తెలియచేశారు.

# శైవక్షేత్రం ద్రాక్షారామంలో అగంతకుల దుశ్చర్య



రామచంద్రపురం, డిసెంబరు 30 ప్రభాతవార్త: పవిత్ర వైకుంఠ ఏకాదశి రోజున హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ద్రాక్షారామంలో శ్రీ మాణిక్యాంబా సమేత శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి ఉత్తర దిశగా సప్త గోదావరి తీరాన గల కపాలేశ్వర స్వామి లింగాన్ని సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు విచ్ఛిన్నం చేసి అదృశ్యమయ్యారు. తెల్లవారుజామున స్వాములు సప్త గోదావరి నదీ స్నానం అనంతరం కపాలేశ్వర స్వామి లింగానికి జలాభిషేకం చేసేందుకు సిద్ధపడగా ఈ దుశ్చర్య బయట పడిందని స్థానికులు చెబుతున్నారు. శివలింగాన్ని ధ్వంసం చేయడాన్ని హైందవ సంఘాల తీవ్రంగా తప్పుపట్టాయి. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలంటూ నినాదాలు చేశాయి.శివలింగం విధ్వంసం ఘటన వార్త తెలియగానే పోలీస్, దేవాదాయ, పురావస్తు శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. క్షణాల్లో ఆ ప్రాంతాన్ని కట్టుదిట్టం చేశారు. శివలింగం ధ్వంసమైన ప్రాంతాన్ని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా పరిశీలించారు. పూర్తిస్థాయిలో భద్రత దళాలను ఏర్పాటు చేశారు. పోలీసు ఉన్నతాధికారులు దేవస్థానానికి చేరుకుని లింగ విధ్వంసానికి పాల్పడిన దుండగుల ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఘటనకు సంబంధించిన నిందితులను గుర్తించేందుకు ఆరు పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. దీనిలో భాగంగా డాగ్ స్క్వాడ్, క్లూస్ టీములు రంగ ప్రవేశం చేశాయి. అన్ని కోణాల్లో విచారణ చేసి దోషులను త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# రాజకీయ వేధింపులు మితిమీరిపోతున్నాయి


**- వైసిపి స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**



విజయవాడ, డిసెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ వేధింపులు మితిమీరి పోతున్నాయని వైసీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. పార్టీ లీగల్ సెల్ నేతలతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించడాన్ని ఓర్వలేక వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. నియంతృత్వ పాలనకు ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేశ్‌లు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి వంత పాడుతున్న పోలీసుల చర్యలను ధీటుగా ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. చట్టాన్ని అతిక్రమిస్తున్న పోలీసులపై ప్రైవేట్ కేసులు వేద్దామని ఆయన అన్నారు. రెడ్‌బుక్ రాజ్యాంగంపై పోరాటం చేస్తూ ముందుకెళ్తున్న పార్టీ లీగల్ సెల్‌ను ఆయన అభినందించారు. చంద్రబాబు, బాలకృష్ణ ఫ్లెక్సీలకు పొట్టేళ్ల తలలతో హారం వేసిన ఘటనపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇటీవల ఒకరిపై రాజద్రోహం కేసు పెట్టారని, దీనికంటే దారుణం మరొకటి ఉండదని సజ్జల అన్నారు. హక్కుల కోసం పోరాడినందుకు కమ్యూనిస్ట్ నాయకుడిపై పీడీ యాక్ట్ కేసు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వైఎస్ జగన్ మరింత పట్టుదలతో పార్టీని నడిపిస్తూ, ప్రతి ప్రజా సమస్యపై ముందుండి పోరాడుతున్నారని చెప్పారు. కూటమి ప్రభుత్వ దమనకాండను తిప్పికొట్టేందుకు వైసీపీ సైన్యం పోరాట పటిమతో ముందుకు సాగుతుందని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# కాణిపాకంలో వివిపిల రద్దీ


**- గణనాధుని దర్శించుకున్న పలువురు ప్రముఖులు**



కాణిపాకం, డిసెంబరు 30 ప్రభాతవార్త: వైకుంఠ ఏకాదశి పండుగ పర్వదినం సందర్భంగా మంగళవారం పలువురు ప్రముఖులు కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారిని వేర్వేరుగా దర్శించుకున్నారు. ఈమేరకు ప్రధాన ఆలయ పునర్నిర్మాణ, బంగారు, వెండి వాకిలి దాతలు ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు, కృష్ణాజిల్లా పెడన ఎమ్మెల్యే కాగితపు కృష్ణప్రసాద్, తెలంగాణా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్,తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాదశీదేవి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ చావలి సునీల్‌లు కుటుంబసమేతంగా వేర్వేరుగా దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరింటెండెంట్‌లు వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు బాలాజినాయుడు, రవి, పాలకమండలి సభ్యులు నరేష్, సుబ్బారెడ్డి, చిత్తూరు కోర్టు సిబ్బంది, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి హిందువు గుడికి వెళ్లడం అలవర్చుకోవాలి

**- శ్రీకమలానంద భారతి స్వామీజీ**



ఐరాల, డిసెంబరు 30 ప్రభాతవార్త: ప్రతి హిందువు ప్రతి రోజూ గుడికి వెళ్ళడం అలవర్చుకోవాలని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతి శ్రీకమలానంద భారతి స్వామీజీ ఉద్బోదించారు. మండల కేంద్రం ఐరాలలో మంగళవారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన కమలానంద భారతి స్వామి మాట్లాడుతూ హిందూ అంటేనే నాగరికత అని తెలిపారు. హిందువులు భిన్నత్వంలో ఏకత్వం ప్రదర్శిస్తారని, హిందూత్వం ప్రకృతితో ముడిపడి వుందన్నారు. చెట్టు, పుట్ట, జంతువులను పూజించే గుణం హిందువుల్లో వుందన్నారు.భూమిపై వున్న సమస్త జీవరాశులు దేవుని ప్రతిరూపాలని స్వామీజీ అన్నారు. ఈకారణంగా హిందువుగా జీవించు, హిందువుగా గర్వించు అని అన్నారు. ప్రతి హిందువు ప్రతి రోజూ గుడికి వెళ్ళడం అలవర్చుకోవాలని సహూచించారు. మన గుడికి వెళ్లడానికి నాయకుల సిఫార్సులు ఎందుకని, అక్కడే మన సామర్థ్యం తేటతెల్లమవుతోందన్నారు. తిరుమలకు వెళ్లే భక్తులు ఒక్కరోజులో స్వామివారి దర్శనం చేసుకుని తిరిగి వచ్చేయాలన్న ఆలోచన మానుకుని ఎన్ని రోజులైనా వేచివుండి స్వామివారిని దర్శించుకుని ఇంటికి రావాలన్నారు. అలాగే హిందూత్వం గురించి పిల్లలకు తల్లిదండ్రులు చిన్నతనం నుండి తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. హిందువులపై ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న దాడులు మన రాష్ట్రంలో ప్రారంభం కాకముందే హిందువులందరూ మేల్కొనాలని స్వామీజీ సూచించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సీతాపతినాయుడు, విభాగ్ సహకార్యవాహ రెడ్డెప్పలతో పాటు అధిక సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

## వరల్డ్ బ్లిడ్జ్ ఛాంపియన్‌షిప్‌లో

# అర్జున్ చేతిలో కార్ల్‌సెన్ చిత్తు



**న్యూఢిల్లీ:** ప్రపంచ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్ చేతిలో రాపిడ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ చిత్తుగా ఓటమి చెందాడు. ఖతర్‌లో జరిగిన టోర్నమెంట్‌లో 13 రౌండ్ల తర్వాత దోహాలో మంచి ఫామ్‌ను కొనసాగించాడు. అతను 9వ రౌండ్‌లో ఛాంపియన్ కార్ల్‌సెన్‌ను కూడా మట్టికరిపించగా, ఇప్పుడు 10/13 పాయింట్లతో యుఎస్‌కు చెందిన ఫాబియానో కరువానా మరియు మాక్సిమ్ వాచియర్ లాగ్రేవ్ (ఎఫ్ఆర్ఎ) లతో సమంగా అగ్రస్థానంలో ఉన్నాడు. అర్జున్ అద్భుతంగా ప్రారంభించి మొదటి ఐదు వరుస గేమ్‌లను గెలుచుకున్నాడు. కానీ ఆ తర్వాత అతను రౌండ్ 6లో డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డెన్ వాన్ ఫారెస్ట్ చేతిలో తన తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. అతనికి ఎదురైన ఏకైక ఓటమి ఇదే, అయితే తర్వాత 7 ఆటలలో అర్జున్ అజేయంగా నిలిచాడు. 3 విజయాలు మరియు 4 డ్రాలతో రోజును మరో ఇద్దరు ఆటగాళ్లతో కలిసి అగ్రస్థానంలో ముగించాడు. ఇక మహిళల విభాగంలో టాప్ 30లో ఒక్క భారత్‌కు చెందినవారు కూడా లేరు. మహిళల విభాగంలో మొదటి రోజు మొదటి 10 ఆటల తర్వాత టాప్30లో ఎవరూ లేకపోవడంతో భారత్ చాలా పేలవంగా ఆడింది. రాపిడ్ విభాగంలో మూడు టాప్5 ఫినిషింగ్‌లను సాధించిన తర్వాత, భారత ఆటగాళ్ళు మొదటి రోజు బ్లిట్జ్ ప్రదర్శనతో నిరాశ చెందారు. ప్రస్తుతం మహిళల విభాగంలో అత్యుత్తమ ర్యాంక్‌లో ఉన్న భారత క్రీడాకారిణిల్లో దివ్య దేశ్‌ముఖ్ (34వ స్థానం), రక్షిత రవి (41), రాపిడ్ పతక విజేత కోనేరు హంపి 5 పాయింట్లు మాత్రమే గెలుచుకోని 61వ స్థానంలో ఉన్నారు.

## మహిళల షూటింగ్‌లో..

# నీరూ, ఆర్యవంశికి స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో (షాట్‌గన్) ఆసియా ఛాంపియన్‌షిప్ బంగారు పతక విజేత నీరు దండ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి మహిళల ట్రాప్ బంగారు పతకం సాధించింది. ఫైనల్లో నీరూ 41 హిట్స్ తో అగ్రస్థానంలో నిలిచింది. ఢిల్లీకి చెందిన కీర్తి గుప్తా 40 హిట్స్‌తో రజతం, ప్రగతి దూబే 32 హిట్స్‌తో కాంస్యన్ని గెలుచుకుంది. జూనియర్ పురుషుల ట్రాప్ ఫైనల్‌లో ఆర్యవంశ్ త్యాగి 42 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని, పంజాబ్‌కు చెందిన కేశవ్ చౌహాన్ 37 పాయింట్లతో రజతం, ఉత్తరప్రదేశ్‌కు చెందిన జుహైర్ ఖాన్ 30 పాయింట్లతో కాంస్యం సాధించాడు. టీమ్ ఈవెంట్లలో, మహిళల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో మధ్యప్రదేశ్ ఆధిపత్యం చెలాయించింది. ప్రగతి దుబే, నీరు దండా మరియు మనీషా కీర్ మొత్తం 339 పాయింట్లతో స్వర్ణం గెలుచుకుంది. అద్యా కత్యాల్, కీర్తి గుప్తా, భవ్య త్రిపాఠి 333 పాయింట్లతో ఢిల్లీ రజత పతకాన్ని గెలుచుకోగా, పంజాబ్ 319 పాయింట్లతో (రాజేశ్వరి కుమారి, పుఖ్రాజ్ కౌర్ చాహల్, క్రిషికా జోషి) కాంస్య పతకాన్ని గెలుచుకుంది.అలాగే అర్జున్, లక్ష్య అత్రీ, ప్రిక్షిత్ ఆర్య సౌజన్యంతో 336 స్కోరుతో జూనియర్ పురుషుల ట్రాప్ టీమ్ స్వర్ణాన్ని హర్యానా కైవసం చేసుకుంది. గుజరాత్ 327 (ఆర్యన్ సింగ్, భక్త్యార్ ఉద్దీన్ మహ్మద్ముజాహిద్, మానవరాజ్‌సింగ్ రాజేంద్రసింగ్ చుడాసమా) రజతంతో రెండో స్థానంలో, ఉదవ్ సింగ్ రాథోడ్, పృథ్వీరాజ్ సింగ్ రాథోడ్, వినయ్ ప్రతాప్ సింగ్ సి ద్వారా రాజస్థాన్ 326తో కాంస్యం సాధించింది. జూనియర్ మహిళల ట్రాప్ టీమ్ ఈవెంట్‌లో ఢిల్లీ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది, ఆద్య కత్యాల్, భవ్య త్రిపాఠి మరియు అనన్య యదువంశి కలిసి 323 పాయింట్లతో విజయం సాధించారు. తమిళనాడు 295 పాయింట్లతో రెండవ స్థానంలో నిలవగా, రాజస్థాన్ 274 పాయింట్లతో కాంస్య పతకాన్ని సాధించింది.

## 2025 అన్ని ఫార్మాట్‌లలో..

# దుమ్మురేపిన హీరోస్

### టాప్ 5లో భారత్ యశస్వికి చోటు

**న్యూఢిల్లీ:** ప్రేక్షకులకు అత్యంత వినోదం అందిస్తున్న క్రికెట్‌లో వన్డే, టీ20, టెస్టు ఫార్మాట్లు మూడు ఉన్నాయి. ఈ మూడు ఫార్మాట్‌లలోనూ సత్తా చాటే ఆటగాళ్లు తగ్గిపోతున్నారు.ఈ ఏడాది 2025లో మరో 48 గంటల్లో ముగియనున్ననేపథ్యంలో అన్నీ ఫార్మాట్‌లలో సత్తాచాటిన ఆటగాళ్ల గూర్చి తెలుసుకోవాల్సి న అవసరం ఉంది. మూడు ఫార్మాట్‌లలో సత్తా చాటేవారిలో ఐదుగురు క్రికెటర్లు ముందంజలో ఉన్నారు. టెస్టు, వన్డే, టీ20 ఫార్మాట్‌కు సరిపోయే ఆటగాళ్లలో మన భారత్ నుంచి యశస్వి జైస్వాల్ చోటు దక్కించుకోగా, మార్కో యాన్సె న్, జేకబ్ డఫీ, కామెరాన్ గ్రీన్, హ్యారీ బ్రూక్ ఉన్నారు. భారత యువ కెరటం యశస్వి జైస్వాల్ అద్భుత ప్రదర్శనతో దూసుకెళ్తున్నాడు. రెండున్నరేళ్ల



కిందట భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ముంబై పోరడు యశస్వి జైస్వాల్ ఫార్మాట్‌తో సంబంధం లేకుండా అదరగొడుతున్నాడు. టెస్టుల్లో సెంచరీలు, డబుల్ సెంచరీతో ఈ లెఫ్టాండర్ బ్యాటర్ ఓపెనర్‌గా రాణిస్తుండగా, వన్డే, టీ20లలో కూడా ఆడగల సత్తా ఉన్నాడు. 23 ఏళ్ల యశస్వి 28 టెస్టుల్లో ఏడు శతకాలు, రెండు డబుల్ సెంచరీలు బాదగా, 4 వన్డేల్లో 171, 23 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఇంగ్లండ్ ఆటగాడు హ్యారీ బ్రూక్ వచ్చి జట్టుకు ఊపిరిలూదాడు. టెస్టు, వన్డే, టీ20లలో రాణిస్తున్న బ్రూక్ ఇంగ్లండ్ జట్టుకు మిడిలార్డర్ సమస్యను తీర్చాడు. 26 ఏళ్లకే బ్రూక్ ఆ దేశ జట్టుకు వన్డే, టీ20 జట్లకు కెప్టెన్ అయ్యాడు. ఇప్పటివరకు 34 టెస్టులు, 35 వన్డేలు, 52 టీ20లు ఆడిన బ్రూక్ అన్నీ ఫార్మాట్లలో అదరగొడుతున్నాడు. సౌతాఫ్రికా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సె న్ ఆల్ ఫార్మాట్ స్టార్‌గా మారాడు. అత్యంత పొడవైన ఈ క్రికెటర్ మూడు ఫార్మాట్లలో దుమ్మురేపుతున్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక వేలానికి అమ్ముడుపోయిన ఆస్ట్రేలియా యువ ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ అద్భుతంగా ఆడుతున్నాడు. 26 ఏళ్ల ఆల్‌రౌండర్ గ్రీన్ ఐపీఎల్‌లో రూ.25.20 కోట్ల వేలం పలికిన విషయం తెలిసిందే. 36 టెస్టులు, 31 వన్డేలు, 21 టీ20లు గ్రీన్ ఆడాడు. న్యూజిలాండ్‌కు చెందిన 31 ఏళ్ల జేకబ్ డఫీ అన్నీ ఫార్మాట్‌లలో సత్తా చాటుతున్నాడు. కుడిచేతి వాటం బౌలర్ ఇప్పటికీ 4 మ్యాచ్‌లు ఆడి 25 వికెట్లు తీయగా, 19 వన్డేలు, 38 టీ20 మ్యాచ్‌లు ఆకట్టుకున్నాడు.

## మహిళల టి20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో

# వరల్డ్ నం.1 దీప్తి



ఆట

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టి20 ప్రపంచ ర్యాంకింగ్స్‌లో దీప్తి నంబర్ 1 స్థానంలో కొనసాగుతోంది. ఇటీవలే వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో 87 పరుగులతో పాటు రెండు వికెట్లు తీసి భారత్‌కు కప్ అందించడంలో కీలక పాత్ర పోషించిన ఓపెనర్ షఫాలీ టీ20 ఫార్మాట్‌లోనూ అదే జోరు కొనసాగిస్తోంది. తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత క్రికెటర్లు సత్తా చాటారు. ముఖ్యంగా శ్రీలంకతో జరుగుతున్న సిరీస్‌లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న భారత క్రీడాకారిణుల ర్యాంకులు గణనీయంగా మెరుగుపడ్డాయి. బౌలింగ్ విభాగంలో టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. శ్రీలంక సిరీస్‌లో ఇప్పటికే మూడు అర్ధసెంచరీలు సాధించిన షఫాలీ, తాజా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నాలుగు స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకుంది. ప్రస్తుతం ఆమె నెంబర్ వన్ ర్యాంకులో ఉన్న బెత్ మూనీకి కేవలం 60 పాయింట్ల దూరంలో ఉంది. అలాగే వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ కూడా ఏడు స్థానాలు మెరుగుపరచుకుని 20వ స్థానంలో నిలిచింది. బౌలింగ్ విభాగంలో పేసర్ రేణుకా సింగ్ ఎనిమిది స్థానాలు ఎగబాకి టాప్6లో చోటు దక్కించుకుంది. మూడో టీ20లో నాలుగు వికెట్లు తీసి ఆమె ఈ ఘనత సాధించింది. ఇక యువ బౌలర్లు శ్రీ చరణి 52వ స్థానానికి చేరుకోగా, అరంగేట్రం సిరీస్‌తోనే వైష్ణవి శర్మ ఏకంగా 390 స్థానాలు దాటి 124వ ర్యాంకుకు చేరుకోవడం విశేషం. వెస్టిండీస్ కెప్టెన్ హేలీ మాథ్యూస్ ఆల్ రౌండర్ల విభాగంలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుతం భారత్ శ్రీలంకపై 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 40 ఆధిక్యంలో ఉంది.



## సౌతాఫ్రికా టి-20 లీగ్‌లో..

# సన్‌రైజర్స్ రెండో హ్యాట్రిక్

### క్యాపిటల్స్ 48 రన్స్‌తో ఓటమి

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికా టీ20 లీగ్ 2025-26లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అనుబంధ సంస్థ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. ఈ లీగ్‌లో భాగంగా ప్రిటోరియా క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 48 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపొందింది. ఈ విజయంతో సన్‌రైజర్స్‌కు అదనంగా ఒక బోనస్ పాయింట్ కూడా లభించింది. ఇక ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ ఈస్టర్నన కేప్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు నష్టానికి 188 పరుగులు చేసింది. స్టార్ ఓపెనర్ క్వింటన్ డికాక్ మరోసారి చెలరేగాడు. 47 బంతులు ఎదుర్కొన్న డికాక్ 5 ఫోర్లు, 6 సిక్సర్లతో 77 పరుగులు చేశాడు. అతడితో పాటు, మాథ్యూ బ్రీట్జ్కే (33 బంతుల్లో 52 పరుగులు), జోర్డాన్ హెర్మాన్ (20 బంతుల్లో 37) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ప్రిటోరియా క్యాపిటల్స్ బౌలర్లలో టైమల్ మీల్స్ రెండు వికెట్లు పడగొట్టగా, లుంగి ఎంగిడీ, లుబ్బే తలా వికెట్ సాధించారు. అనంతరం 189 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ట్రిటోరియా క్యాపిటల్స్ 18 ఓవర్లలో 140 పరుగులకే కుప్పకూలింది. సన్‌రైజర్స్ స్పీడ్ స్టార్ ఆడమ్ మిల్నే 4 వికెట్లు పడగొట్టగా, రత్నాయకే రెండు, మార్కో జాన్సె న్, ముత్తుసామి తలా వికెట్ సాధించారు. ప్రిటోరియా ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ (36) టాప్ స్కోరర్‌గా నిలవగా, స్మిడ్ (35), రూథర్ ఫర్డ్ (25) ఫర్వాలేదనిపించారు. కాగా ప్రిటోరియా క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ వ్యవహరిస్తున్నాడు.

# ముక్కోటి రోజున సెన్సెక్స్, నిఫ్టీలు వెనక్కి

### స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్‌లదీ అదే దారి



వాణిజ్యం

**ముంబయి, డిసెంబరు 30:** ఈక్విటీ మార్కెట్లలో సెన్సెక్స్,నిఫ్టీలు దిగువ స్థాయిలోనే ట్రేడింగ్ ముగించాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గుచూపించడంతో షేర్లపై ఒత్తిడిపెరిగింది. దీనితో మార్కెట్లు దిగువ స్థాయికే దిగజారాయి. దీనికితోడు దేశీయంగా కూడా సంవత్సరాంతపు హాలిడే మూడ్ కనిపించింది. ఇన్వెస్టర్లు కార్పొరేట్ ఫలితాల సీజన్ వస్తుండటంతో కొంత ఆచితూచి పెట్టుబడులు పెట్టారు. నిఫ్టీ 25,950 మార్కు దిగువన ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 20.46 పాయింట్లు క్షీణించి 84,675.08 పాయింట్లవద్దట్రేడింగ్ ముగిస్తే నిఫ్టీ 50 సూచీ 3.25 పాయింట్లు క్షీణించి 25,938.85 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేసింది. బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 0.05శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.20శాతం క్షీణించాయి. మార్కెట్లపరంగా ప్రతికూలంగానే కనిపించింది. బిఎస్ఇలో 1936 కంపెనీలు పెరిగితే 2252 కంపెనీలు క్షీణించాయి. మొత్తంగా 171 కంపెనీలు షేర్లు మాత్రం స్థిరంగానే కనిపించాయి. కొత్త లిస్టింగ్‌లలో గుజరాత్ కిడ్నీసూపర్‌స్పెషాలిటీ ప్రస్తుతం 9.37శాతం డిస్కౌంట్‌కు 103.35 వద్ద కొనుగోళ్లుజరిగాయి. ఇక నిఫ్టీలో మెటల్‌సూచీ ఒక్కసారిగా జంప్‌చేసింది. 203శాతంపెరిగింది హిందూస్థాన్ కాపర్9.42, జిందాల్ స్టెయిన్‌లెస్ 6.52శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 5.18శాతం, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా 5.15శాతం, ఎన్ఎండిసి 3.22శాతం, జిందాల్ స్టీల్ 3.14శాతం,హిందాల్కో ఇండస్ట్రీస్ 2.22 శాతం,వేదాంత 2.11శాతం, టాటాస్టీల్ 2.04శాతం, జెఎస్‌డబ్ల్యుస్టీల్ 1.75శాతంచొప్పున పెరిగాయి. ఓరియంట్ టెక్నాలజీస్ 20శాతం ఎగువ సర్క్యూట్‌కు వెళ్లింది. బిల్ 0.04శాతం పెరిగింది. కంపెనీ 569 కోట్ల అదనపు ఆర్డర్లు రాబట్టింది. ప్రైమ్ ఫోకస్ 2.07శాతం పెరిగింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ 1.39 శాతం క్షీణించింది. గుజరాత్ నర్మదా వ్యాలీ ఫర్టిలైజర్స్ 1.82శాతం వారీ ఎనర్జీస్ 0.12శాతం క్షీణించాయి. లెమన్‌ట్రీ హోటల్స్ 0.87 శాతం పెరిగింది. నీరజ్ సిమెంట్స్ట్రక్చర్స్ 1.22శాతం పెరిగి 34.86 వద్ద ట్రేడ్ అయింది.ఫార్మాలో 0.07 శాతంతో లూపిన్‌షేర్లు ట్రేడ్ అయ్యాయి. యూరోపియన్ మార్కెట్లు లాభాల్లోనే ముగిస్తే ఆసియా మార్కెట్లు మిశ్రమంగా కనిపించాయి.వాల్‌స్ట్రీట్ మొత్తం కృత్రిమ మేధ భయాలతోనే ఊగిసలాడింది. రాత్రికి రాత్రే అమెరికాలో స్టాక్స్ క్షీణించాయి. ప్రత్యేకించి టెక్నాలజీరంగంలో భారీ పతనం చవిచూసాయి. ఎస్అండ్‌పి 500 0.35శాతం, నాస్‌డాక్ కాంపోజిట్ 0.50 శాతం, డౌజోన్స్ పారిశ్రామిక సగటు 249.04 పాయింట్లు చొప్పున క్షీణించాయి. ఇదిలా ఉంటే ఒక్కసారిగాపెరిగిన వెండి ఆరుశాతం క్షీణించింది. ఔన్స్ 80 డాలర్లకు పెరిగిన తర్వాత అనూహ్యంగా దిగి వచ్చింది.

# కృత్రిమ మేధ మిషన్‌కు రూ.10,300 కోట్లు



**న్యూఢిల్లీ,డిసెంబరు 30:**భారత్ కృత్రిమ మేధ మిషన్‌కు కేంద్రం రూ.10,300కోట్లు కేటా యించింది. ఐదేళ్లపాటు ఈనిధులు ఎఐని మరింత వృద్ధిలోకి తీసుకువచ్చేందుకు వినియో గిస్తుంది. భారత్ రానురాను కృత్రిమమేధ వినియోగం, అమలులో గ్లోబల్ లీడర్‌గా మారుతున్నది. ఇందుకోసమే కేంద్రం ఇండియా ఎఐ మిషన్ ఏర్పాటుచేసింది. 38వేలకుపైగా గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు పర్యవేక్షిస్తున్న మిషన్ స్టార్టప్‌లు, పరిశోధకులకు అందుబాటులో కంప్యూటింగ్ వనరులు అందించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. భారత్‌లో కృత్రిమ మేధ, భారత్‌కోసం కృత్రిమ మేధగా రూపాంతరం చేయాలన్నదే లక్ష్యమని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియా ఎఐ డివిజన్ ప్రకటించింది. అత్యున్నతస్థాయి ఎఐ కంప్యూటింగ్ మౌలికవనరులు ఏర్పాటు చేయడంతోపాటు జిపియుల పర్యవేక్షణ, పరిశోధకులు, స్టార్టప్‌లకు రాయితీతో కూడిన ధరలతో అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యం. ఇక ఇండియా ఎఐ ఇన్నొవేషన్ కేంద్రం స్వదేశీ ఎఐ మోడళ్లను కీలకరంగాలయిన హెల్త్‌కేర్, వ్యవసాయ రంగాల్లో అమలుచేస్తోంది. డేటాసెట్స్ ఫ్లాట్‌ఫామ్ ఎఐ ఖోష్ పరిధిలో ఎఐ మోడళ్లలోశిక్షణకు ఉన్నత ప్రమాణాలను అనుసరిం చడం, సామాజిక ఆర్థిక సవాళ్లను అధిగమిం చేందుకుగాను కొత్తకొత్త ఎఐ పరిష్కారాలు అన్వే షించడం ప్రభుత్వ మంత్రిత్వశాఖలకు అవసరమైన రీతిలో ఎఐని అందుబాటులోకి తీసుకు రావడం ప్రధాన బాధ్యతలుగా ఇండియా ఎఐ మిషన్‌చూస్తోంది. ఇక విద్యాబోధనలో కూడా ఎఐని తప్పనిసరి చేసేవిధంగా ఇండియా ఎఐ భవిష్యత్తు నైపుణ్య సామర్థ్యం పెంచుతోంది. అలాగే డీప్‌టెక్ ఎఐ స్టార్టప్‌లకు ఆర్థిక సాయం అందించడం కూడా చేస్తుంది. పూర్తి రక్షణా త్మకంగాను, భద్రతాపూర్వకమైన కృత్రిమమేథ టెక్నాలజీని అందించే లక్ష్యంతోనే కేంద్రం ఈ నిధులను కేటాయించినట్లు ఎంఇఐటివై చెపుతోంది.

# బ్యాంకింగ్ రంగంలో తగ్గుతున్న ఎటిఎంలు

**ముంబయి, డిసెంబరు 30:** దేశంలో డిజిటల్ చెల్లింపుల వినియోగం భారీగా పెరగడంతో ఏటీఎంల వాడకం క్రమంగా తగ్గుతోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఏటీఎంల సంఖ్య భారీగా తగ్గిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తాజాగా విడుదల చేసిన ట్రెండ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ నివేదికలో వెల్లడించింది. నిర్వహణ ఖర్చులు పెరగడం, ఆన్‌లైన్ లావాదేవీలకు ప్రజలు మొగ్గుచూపుతుండటంతో బ్యాంకులు ఏటీఎంల సంఖ్యను తగ్గించుకుంటున్నాయి. ఆర్‌బీఐ నివేదిక ప్రకారం 2024 మార్చి నాటికి 2,53,417గా ఉన్న ఏటీఎంల సంఖ్య 2025 మార్చి 31 నాటికి 2,51,057కు పడిపోయింది. ముఖ్యంగా ప్రైవేట్ రంగ బ్యాంకులు తమ ఏటీఎం నెట్‌వర్క్‌ను భారీగా కుదించుకున్నాయి. గత ఏడాది 79,884గా ఉన్న ప్రైవేట్ బ్యాంక్ ఏటీఎంలు, ఈ ఏడాది 77,117కు తగ్గాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కూడా ఈ సంఖ్య 1,34,694 నుంచి 1,33,544కు స్వల్పంగా తగ్గింది. ఆఫ్ సైట్ ఏటీఎంల మూసివేత ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. బ్యాంకేతర సంస్థలు నిర్వహించే వైట్ లేబుల్ ఏటీఎంల సంఖ్య మాత్రం 34,602 నుంచి 36,216కు పెరగడం విశేషం. ప్రభుత్వ బ్యాంకులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమానంగా సేవలు అందిస్తుండగా, ప్రైవేట్ బ్యాంకులు మాత్రం ఎక్కువగా మెట్రో నగరాలకే పరిమితమయ్యాయి. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే ఏటీఎంలు తగ్గుతున్నప్పటికీ, బ్యాంక్ బ్రాంచుల సంఖ్య



మాత్రం పెరుగుతూనే ఉంది. 2025 మార్చి నాటికి దేశంలో బ్యాంక్ శాఖల సంఖ్య 2.8 శాతం పెరిగి 1.64 లక్షలకు చేరింది. కొత్త బ్రాంచుల ఏర్పాటులో ప్రైవేట్ బ్యాంకుల కంటే ప్రభుత్వ రంగ బ్యాంకులే దూకుడుగా ఉన్నాయని ఆర్బీఐ నివేదిక స్పష్టం చేసింది.

# జిడిపిని దాటేసిన భారతీయ కుటుంబాల్లోని పసిడి నిల్వలు

### జిడిపి 4.1లక్షలకోట్ల డాలర్లు ఉంటే, బంగారం నిల్వల విలువ ఐదు లక్షలకోట్ల డాలర్లు



**న్యూఢిల్లీ,డిసెంబరు 30:** భారతీయుల కుటుంబాల్లో ఉన్న బంగారం దేశ ప్రస్తుత జిడిపి విలువలకు మించి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరగడంతో భారతీయ కుటుంబాల వద్ద ఉన్న బంగారం మొత్తం విలువ మన స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) పరిమాణాన్ని మించిపోయింది. అంత ర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో బంగారం ధర ఔన్సుకు 4,500 డాలర్లు దాటడంతో ఈ పరిస్థితి నెలకొంది. మోర్గాన్ స్టాన్లీ అంచనాల ప్రకారం భారతీయ ఇళ్లలో దాదాపు 34,600 టన్నుల బంగారం నిల్వ ఉంది. మార్కెట్ ధరల ప్రకారం లెక్కిస్తే భారతీయుల వద్ద ఉన్న ఈ బంగారం విలువ 5 లక్షల కోట్ల డాలర్ల కంటే ఎక్కువ. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం భారత జీడీపీ సుమారు 4.1 లక్షల కోట్ల డాలర్లుగా ఉంది. అంటే దేశం మొత్తం ఉత్పత్తి చేసే ఆదాయం కంటే ప్రజల ఇళ్లలో ఉన్న పసిడి విలువే ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ అంశంపై ఇన్ఫోమెరిక్స్ వాల్యుయేషన్ అండ్ రేటింగ్స్ చీఫ్ ఎకనామిస్ట్ డాక్టర్ మనోరంజన్ శర్మ మాట్లాడుతూ జీడీపీ అనేది ఒక ప్రవాహం లాంటిది, బంగారం అనేది నిల్వ ఉండే ఆస్తి. ఈ రెండింటిని నేరుగా పోల్చలేం. కానీ, భారత ఆర్థిక వ్యవస్థలో బంగారానికి ఉన్న సామాజిక, ఆర్థిక, మానసిక ప్రాధాన్యతను ఈ గణాంకాలు స్పష్టంగా చూపిస్తున్నాయన్నారు. బంగారం విలువ పెరగడం వల్ల గృహాల బ్యాలెన్స్ షీట్లు బలపడతాయని మోర్గాన్ స్టాన్లీ వంటి సంస్థలు చెబుతున్నప్పటికీ, భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఎమ్కే గ్లోబల్ విశ్లేషణ ప్రకారం ఇళ్లలో ఉండే బంగారంలో దాదాపు 75 నుంచి 80 శాతం ఆభరణాల రూపంలోనే ఉంటుంది. భారతీయులు దీన్ని పొదుపుగా భావిస్తారు తప్ప, విక్రయించి సొమ్ము చేసుకునే ఆస్తిగా చూడరు. అందుకే ధరలు పెరిగినా వినియోగంపై పెద్దగా ప్రభావం ఉండదని నిపు ణులు అంటున్నారు. కేవలం ప్రజలే కాదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కూడా తన బంగారం నిల్వలను పెంచుకుంటోంది. 2024 నుంచి ఇప్పటివరకు ఆర్బీఐ సుమారు 75 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేయడంతో మొత్తం నిల్వలు 880 టన్నులకు చేరాయి. యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితి సమయాల్లో బంగారం సురక్షితమైన పెట్టుబడి కావడంతో కేంద్ర బ్యాంకులు కూడా దీని వైపు మొగ్గు చూపుతున్నాయి. అయితే ఆర్థిక పరంగా చూస్తే బంగారం ఒక ఉత్పాదకత లేని ఆస్తి అని, ప్రజలు ఈటీఎఫ్ వంటి బాండ్ల వైపు మళ్లాలని నిపుణులు సూచిస్తున్నా, భౌతిక బంగారంపై మోజు మాత్రం తగ్గడం లేదు.

# రూ.32వేల కోట్ల బాండ్ల విక్రయానికి కేంద్రం సిద్ధం

**ముంబయి,డిసెంబరు 30:**దేశీయ మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు రూ.32,000కోట్ల విలువైన ప్రభుత్వసెక్యూరిటీలను విక్రయించనున్నట్లు కేంద్రంప్రకటించింది. 6.48శాతం ప్రభుత్వ సెక్యూరిటీ 2035 రీఇష్యూ కింద ఈ విక్రయాలు జరుగుతాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ముంబై కార్యాలయం ఆధ్వర్యంలో జనవరి2న ఈ వేలంజరగనుంది.మల్టిపుల్ ప్రైస్ విధానంలో ఈ వేలాన్ని నిర్వహిస్తారు. ఈ సెక్యూరిటీపై మరో రూ.2,000కోట్ల వరకు అదనపు సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకునే వెసులు బాటు ప్రభుత్వానికి ఉంటుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ స్పష్టంచేసింది. ఈ వేలంలో పాల్గొనేవారు ఆర్బీఐ కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఈకుబేర్) ప్లాట్‌ఫామ్ ద్వారా ఎలక్ట్రానిక్ రూపంలో బిడ్లను దాఖలు చేయాలి. నాన్‌కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30నుంచి 11:00 గంటల మధ్య, కాంపిటీటివ్ బిడ్లను ఉదయం 10:30నుంచి 11:30గంటల మధ్య సమర్పించాల్సి ఉంటుంది. అర్హులైన వ్యక్తులు, సంస్థల కోసం మొత్తం నోటిఫైడ్ మొత్తంలో 5శాతం నాన్‌కాంపిటీటివ్ బిడ్డింగ్‌కింద కేటాయించారు. సాధారణంగా ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లోటును భర్తీ చేసుకోవడానికి, మౌలిక సదుపాయాలు, సంక్షేమపథకాల వంటి ప్రజా ఖర్చులకునిధులు సమీకరించడానికే ఇలా బాండ్లను విక్రయిస్తాయి. వేలం ఫలితాలను జనవరి 2న ప్రకటిస్తారు. విజయవంతమైన బిడ్డర్లు జనవరి5న చెల్లింపులు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వ హామీ ఉండటం తో ఈబాండ్లను సురక్షితమైన, తక్కువ రిస్క్ ఉన్నగా పరిగణిస్తారు.




# ప్యూరిఫయర్లపై ఇక 5% మాత్రమే జిఎస్టీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 30:** జిఎస్టీ మండలి సమావేశంలో ఈసారి వస్తుసేవల పన్ను మరోసారి సవరణలు తెస్తోంది. వాటర్ ప్యూరిఫయర్లు, ఎయిర్ ప్యూరిఫయర్లపై ఉన్న జిఎస్టీ 18శాతాన్ని ఐదుశాతానికి తీసుకువచ్చేందుకు నిర్ణయించిందని సమాచారం. దేశరాజధాని ఢిల్లీలోనుపరిసర రాష్ట్రాల్లోనే కాకుండా పర్యావరణ కాలుష్యం, జలకాలుష్యం ఎక్కువ కనిపిస్తుండటంతో జిఎస్టీని ప్రస్తుతం ఉన్న 18శాతం నుంచి ఐదుశాతానికి తగ్గించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఢిల్లీహైకోర్టు, సుప్రీం కోర్టులు సైతం ఎయిర్‌ప్యూరిఫయర్లపై పన్నులు తగ్గించాలని కూడా సూచించింది. ఈ పరికరాలు మరింతగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి కాలుష్యానికి గురికాకుండా చూడాలన్న లక్ష్యంతోనే జిఎస్టీని కుదిస్తున్నట్లు కేంద్రం చెపుతోంది. అలాగే సురక్షిత మంచినీరు లభించడం కూడా ఇపుడు దేశంలో అందని ద్రాక్షగా ఉంది. ప్రత్యేకించి ఈశాన్య ప్రాంతాల్లో సురక్షిత మంచినీరు లభించకపోవడం ఆపై వాటర్ ప్యూరిఫయర్లపైనా అధికపనులతో అందుబాటులోకి రాకపోవడంతోకేంద్రం దృష్టిసారించింది. అందువల్లనే ఇపుడు జలశుద్ధిసామగ్రి, వాయు శుద్ధిపరికరాలపై జిఎస్టీని 5శాతానికి తీసుకురావాలని నిర్ణయించింది. వచ్చే జిఎస్టీ సమావేశంలోనే ఈనిర్ణయం ప్రకటిస్తారని తెలుస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 31, డిసెంబర్ 2025




# శ్రీవారి ఉత్తర ద్వార దర్శనంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, కుటుంబ సభ్యులు





నర్సీపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ డాక్టర్ సువర్ణ దంపతులు, అలాగే కౌన్సిలర్ చింతకాయల రాజేష్ దివ్యశ్రీ దంపతులు స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. అనంతరం 10వ పేజిలో

# మరింత ఆకర్షణీయంగా కైలాసగిరి

## క్షేత్ర స్థాయిలో పర్యటించిన అభివృద్ధి కమిటీ బృందం -అభివృద్ధి పనులు, పర్యాటకుల తాకిడి, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణపై చర్చ



(ప్రభాతవార్త -విశాఖపట్నం)

పర్యాటక ప్రదేశమైన కైలాసగిరిపై చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు భద్రతాపరమైన చర్యలపై కైలాసగిరి అభివృద్ధి కమిటీ పలు నిర్ణయాలను తీసుకుంది. మంగళవారం వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ అధ్యక్షతన అభివృద్ధి కమిటీ మొదటి సమావేశం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ ప్రత్యేక ఆహ్వానితులుగా మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్, సంబంధిత శాఖల సభ్యులుగా ఇటీవల నియమించిన అభివృద్ధి కమిటీ మంగళవారం ఉదయం సంయుక్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటించింది. పర్యాటకుల రద్దీ నియంత్రణ చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, అదనంగా పార్కింగ్‌కు అనువుగా ఉన్న స్థలాలను 10వ పేజిలో

# గ్రేటర్‌కు నూతన సంవత్సర శోభ



విశాఖపట్నం,ప్రభాతవార్త

మహా విశాఖ నగరానికి నూతన సంవత్సర శోభ వచ్చేసింది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. పర్యాటక కేంద్రాలతో పాటు విశాఖ తీర ప్రాంతంలో ఈ సందడి మరింత అధికంగా కనిపిస్తుంది. బుధవారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతను మరింత ఆకట్టుకునే విధంగా నిర్వాహకులు ప్రణాళికలు సిద్ధం చేసేసుకున్నారు. మహా విశాఖలో ఉన్న హోటళ్లు, రిసార్ట్స్ ఇప్పటికే బుక్ అయిపోయాయి. నూతన సంవత్సర పార్టీలకు వేదికగా మారిపోనున్నాయి. యువతను ఆకట్టుకునేలా, కుటుంబాలతో వచ్చే వారికి నోరూరించే విందు పార్టీలు సిద్ధం చేస్తున్నారు. కొన్ని హోటళ్లు, రిసార్ట్స్ లో రాత్రంతా సాంస్కృతిక వేడుకలు, ఫ్యాషన్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తుంది. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని అర్ధరాత్రి వేళ ఎటువంటి 10వ పేజిలో

## సింహాద్రిపై వైకుంఠ ధామం..

# కనుల పండువగా ముక్కోటి ఏకాదశి



గోపాలపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి సన్నిధిలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి) వేడుకలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక వెల్లువలా జరిగాయి. అంబరాన్ని అంటిన సంబరం.. నేల మీద వెలిసిన వైకుంఠంఖి అన్నట్లుగా సాగిన ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని తరించారు. మంగళవారం తెల్లవారుజామున 1:00 గంటలకు స్వామివారికి శాస్త్రోక్తంగా సుప్రభాత సేవ నితో వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన అత్యంత పవిత్రమైన ఉత్తర ద్వారం గుండా స్వామివారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉత్తర ద్వార దర్శనం ప్రారంభమైన తదుపరి, తొలుత ఆలయ ధర్మకర్త కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భీమిలి నియోజకవర్గ శాసన సభ్యులు, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్నారు. వారితో పాటు ప్రభుత్వ విప్ గణబాబు, ఇతర ప్రముఖులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సింహాచల దేవస్థానం వారి నూతన సంవత్సర (2026) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలనే ఉద్దేశంతో దేవస్థానం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. క్యూలైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా, ప్రతి భక్తుడికి కనీసం 15 నిమిషాల పాటు స్వామి, అమ్మవార్ల దివ్య మంగళ స్వరూపాన్ని కళ్లారా వీక్ి ంచేలా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా నిత్య కళ్యాణం వంటి ఆర్జిత సేవలను రద్దు చేసి, కేవలం ఖిలఘు దర్శనంఖి మాత్రమే అనుమతించారు. మధ్యాహ్నం 12:30 10వ పేజిలో

## స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు సేకరణ తర్వాతే..

# రుషికొండ భవనాలపై తుదినిర్ణయం

### భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు



10లో

# సమతుల్యతతో కూడిన అభివృద్ధి దేశానికి అవసరం

### గిరిజన యువత ముఖాముఖిలో విశాఖ ఎంపి శ్రీభరత్





10లో

# తగ్గిన నేరాల రేటు, సాంకేతికతతో పెరిగిన నేర పరిశోధన

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా




10లో

# కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

### వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్



విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

గత ఏడాది కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతర కృషి చేస్తున్నారని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విశాఖపట్నాన్ని పర్యాటక, ఐటీ, పారిశ్రామిక, వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా కీలక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విశాఖ ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటికే గూగుల్-రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయని, కాగ్నిజెంట్‌కు 10వ పేజిలో

# ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### రాజకీయ పార్టీల నేతలతో కలిసి గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



10లో

# నేడు నూతన రెవెన్యూ డివిజన్ కేంద్రానికి నామకరణం!

10లో



వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని శ్రీ రమా సహిత శ్రీ సత్య నారాయణ స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం (విశాఖపట్నం- ప్రభాతవార్త)

# రీ సర్వేకి సహకరించండి: తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి



10లో

# 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి : జిల్లాఎస్పీ అమిత్ బర్దర్

12లో

## సీఐటీయూ అఖిలభారత మహాసభల జయప్రదం కోసం..

# రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు




10లో

## వేడుకలు పేరుతో జన జీవనానికి ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు :గాజువాక సిఐ పార్థసారథి

గాజువాక, డిసెంబర్ 30,(ప్రభాతవార్త)



నూతన సంవత్సరం వేడుకలు పేరుతో జన జీవనానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు అని గాజువాక లా అండ్ ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ పార్థసారథి హెచ్చరించారు. మంగళవారం 'వార్త' గాజువాక ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకలలో పాల్గొనే వారు పాటించవలసిన మార్గదర్శకాలను నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి సూచించారని తెలిపారు. గాజువాక పోలీస్టేషన్ పరిధిలో నిర్వహించే ఈవెంట్లకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని, హోటల్స్, లో పబ్ లలో సీసీటీవీ కెమెరాలు, భద్రత ఉండాలని పేర్కొన్నారు. డ్రగ్స్, అశ్లీలతకు తావులేకుండా వేడుకలు జరుపుకోవాలని చెప్పారు. మహిళల రక్షణ కోసం శక్తి టీమ్స్ అందుబాటులో ఉంటాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. పౌర జీవనానికి ఇబ్బందులు కలిగించిన వారు, సంఘ విద్రోహ శక్తుల ఎంతటి వారైనా ఉక్కు పాదంతో తొక్కేస్తామని హెచ్చరించారు. ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి, పౌరులకు ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అని పార్థసారధి తెలిపారు.

## సింహాచలం వైకుంఠ ఏకాదశి ఉత్సవంలో మోడేకుర్తి సత్యనారాయణ సేవలు

గాజువాక,డిసెంబర్ 30,(ప్రభాతవార్త)




సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామి వారి వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా గాజువాకకు చెందిన కవి, రచయిత, రేడియో,టీవీ ఆర్టిస్ట్ మోడేకుర్తి వీర వెంకట సత్యనారాయణ 12 గంటలపాటు నిర్విరామంగా స్వచ్ఛంద సేవలు అందించారు. మంగళవారం తెల్లవారుజాము 4 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలీస్ ఔట్‌పోస్ట్, దేవస్థానం పబ్లిక్ అనౌన్స్‌మెంట్ రూముల నుంచి మైక్ అనౌన్సర్‌గా భక్తులకు సూచనలు, భద్రతా జాగ్రత్తలు, తప్పిపోయిన వారి వివరాలు ప్రకటించారు.ఆయన సేవలను పోలీస్, దేవస్థానం అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. గత నాలుగు సంవత్సరాలుగా చందనోత్సవం, గిరి ప్రదక్షిణ, వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో స్వచ్ఛందంగా సేవలందిస్తున్నారు.

## ఘనంగా ముగిసిన సెయింట్ ఆన్స్ ప్రత్యేక సేవా శిబిరాలు

గాజువాక,డిసెంబర్ 30,(ప్రభాతవార్త)



ఈ నెల 24వ తేదీ నుంచి నిర్వహించిన సెయింట్ ఆన్స్ జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రత్యేక సేవా శిబిరాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. 60వ, 61వ వార్డుల పరిధిలోని జవహర్ నగర్, ఇందిరా కాలనీ, పల్లి వీధి, ప్రకాష్‌నగర్, వెంకన్నపాలెం ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో ముగింపు సమావేశాలు జరిగాయి. సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్రిస్టిన్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి బి.కుమార్ రాజు, వార్డు నాయకులు ముఖ్యఅతిథులుగా పాల్గొని సేవలను అభినందించారు. జిల్లా ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి ఈ.పి.ఎస్. భాగ్యలక్ష్మి కార్యక్రమాలను సమన్వయ పరిచారు. శిబిరాల ద్వారా 500 మందికి ఉచిత కంటి పరీక్షలు, 95 మందికి ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేయగా లంటీర్ల చైతన్య కార్యక్రమాలతో పారిశ్రామిక ప్రాంతాలు ఉత్సాహభరితంగా మారాయి.

## ఘనంగా 'కెమ్ క్వెస్ట్ 2కె25' నిర్వహణ

గాజువాక,డిసెంబర్ 30,(ప్రభాతవార్త)



గాజువాక ఆదిత్య డిగ్రీ కాలేజ్ (మహిళలు)లో 'కెమ్ క్వెస్ట్ 2కె25' కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాలేజ్ ప్రిన్సిపల్ పి.ప్రదీప్ కుమార్, నార్త్ ఆంధ్ర రీజనల్ మేనేజర్ రామకృష్ణ రెడ్డి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. హెటెరో కార్పొరేట్ కార్యాలయ హెచ్ఆర్ మిస్టర్ రాజు గోర్లే ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీమ సర్, ఇన్‌ఛార్జ్ నరసింహమూర్తి సర్, హెచ్ఓడీ ఎం.సత్యసునీత కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కర్రి సాయికృష్ణ

యలమంచిలి, డిసెంబర్ 30,(ప్రభాతవార్త)



ముక్కోటి ఏకాదశి శుభ సందర్భంగా అనకాపల్లి జిల్లా యల మంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం నాగులపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ పాల్గొన్నారు. అదేవిధంగా పాటిపల్లి గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అహోబిలం లక్ష్మీ నరసింహస్వామి వారిని, గవర్ల అనకాపల్లి గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సమృద్ధిగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు కర్రి సాయికృష్ణ తెలిపారు. తెలుగుదేశం పార్టీ మునగపాక మండల అధ్యక్షులు పెంటకోట విజయ్, పీఏసీఎస్ అధ్యక్షులు విల్లూరి నరసింహారావు, రాజు నాయుడు, మద్దాల కృష్ణ, పెంటకోట శ్రీరామమూర్తి, మళ్ల నరసింహారావు, దాడి గంగాజీ, దాడి శ్రీను, దాడి జగన్నాధరావు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ఆనందపురం, డిసెంబర్ 30, (ప్రభాతవార్త)



ఆనందపురం మండలంలోని గండిగుండంలో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సిఐ వాసునాయుడు తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి. గండిగుండానికి చెందిన చెందిన పెంటకోట సూరిబాబు(36)కు మండలంలోని కణమాం గ్రామానికి చెందిన రమాదేవితో పదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఒక పాప ఉంది. సూరిబాబు కూలిపనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు న్నాడు. ఇదిలా ఉండగా కొన్నాళ్ళ క్రితం భార్య రమాదేవికి ప్రమాదం జరిగి కాళ్ళు విరిగిపోవడంతో మంచానికే పరిమితమైంది. దీంతో కణమాంలో తన కన్నవారి ఇంటివద్ద ఉంటోంది. దీంతో సూరిబాబు ఒంటరిగా ఉంటున్నాడు. మూడురోజుల క్రితం తనకు కడుపునొప్పిగా ఉందని తమ్ముడు పైడిరాజుకు తెలిపాడు. ఒంటరిగా ఉండడంతో పాటు కడుపునొప్పి ఎక్కువకావడంతో జీవితం పై విరక్తి చెందిన సూరిబాబు మంగళవారం ఇంట్లో ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు సీఐ చింతా వాసునాయుడు కేసు నమోదు చేయగా హెచ్ సి వెంకటరావు దర్యాప్తు చేస్తున్నారు.

## స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలు సేకరణ తర్వాతే..

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రుషికొండ భవనాలపై ప్రభుత్వం ఇంకా తుదినిర్ణయం తీసు కోలేదని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎంవీపీ కాలనీలోని నివాసంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మ్యూజియం, ఆధ్యాత్మిక కేంద్రం, రిసార్ట్ తదితరాలకు ఈ భవనాలను ఇవ్వాలని వివిధ సంస్థలు ప్రతిపాదించ చాయని తెలిపారు. ఏడాదిన్నర నుంచి నిర్ణయం తీసుకోపోవడం వల్ల.. భవనాలు పాడైపోతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించదన్నారు. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చెప్పినట్లు స్థానిక ప్రజా ప్రతినిధుల అభిప్రాయం తీసుకున్న తర్వాతే రుషికొండ భవనాలపై ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు. సింహాచలం ప్రసాదంలో నత్త ఉందంటూ ఓ జంట సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటామని, నిజం లేదని తేలితే వారిపై పోలీస్ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రసాదాల కౌంటర్ సిబ్బంది నొప్పనిసరిగా మాట్లాడారని ఆరోపణ చేసిన జంట, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించడం సరి కాదని వ్యాఖ్యానించారు. అటవీ శాఖతో ముడిపడిన అదనపు కాలభైరవ స్వామి ఆలయ రోడ్డు సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని గంటా వెల్లడించారు. విశాఖ వ్యాలీ రోడ్డు విస్తరణ అటవీ శాఖ అభ్యంతరం పెట్టినప్పటికీ 2014-19లో నిర్మాణం పూర్తి చేశామని గంటా చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలిగించిన అంశంగానే అటవీ శాఖ చూడాలన్నారు. ప్రభుత్వం చేసే మంచి పనులకు ఆ పార్టీ మద్దతు ఇవ్వకపోయినా పర్వాలేదు గానే దుష్ప్రచారం చేసి అడ్డుపడడం సరి కాదన్నారు. రప్పా.. రప్పా.. అంటూ మారణాయుధాలతో హాల్ చల్ చేయడం, పుట్టినరోజు నాడు రక్తాభిషేకం చేయడం.. ప్రజలను భయాందోళనలకు గురి చేయడమేనని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామన్నారు. 164 సీట్లలో కూటమిని గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధిలో ఏపీని నెంబర్ వన్ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో చోటు చేసుకున్న చిన్నపాటి తప్పిదాల కారణంగా వైసీపీకి 11 సీట్లు వచ్చాయని, లేని పక్షంలో సింగిల్ డిజిట్‌కి ఆ పార్టీ పరిమితమయ్యేదన్నారు. ఏడాదిలో చేసిన సంక్షేమాన్ని.. అభివృద్ధిని.. కొత్త ప్రాజెక్టులను వివరించారు. కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నేతలు చిక్కాల విజయ్‌బాబు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, ఎర్ర రాజు, వాండ్రాసి అప్పలరాజు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు నిచ్చింది. నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేలు జరిమానా, బాధితురాలికి జరిమానా నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించింది. నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి ఉత్తర్వుల మేరకు ప్రయారిటీ ట్రయిల్‌గా సదరు కేసును తీసుకొని ఛార్జిషీట్ వేసిన 7 నెలలోనే ముద్దాయికి శిక్ష పడేలా చేశారు. 2025లో ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో చేపల వేటకు వెళ్లే అలవాటున్న నిందితుడు సెల్‌ఫోన్‌లో అశ్లీల చిత్రాలు చూసేవాడు. ఈ క్రమంలో, తన పిల్లలతో ఆడుకోవడానికి వచ్చిన 8 ఏళ్ల మైనర్ బాలికపై అశ్లీల చిత్రాల ప్రభావంతో తన లైంగిక వాంఛను తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. బాలికను తన ఇంట్లోకి తీసుకెళ్లి, తలుపులు వేసి ఆమెపై తీవ్రస్థాయి లైంగిక దాడికి పాల్పడ్డాడు.ఈ మేరకు మంగళవారం ఈ కేసులో విశాఖపట్నం స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి విచారణ ముగిసిన తర్వాత నిందితుడు కోల నరసమ్మ అలియాస్ నర్సింగ్ (35) లకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.20 వేలు జరిమానా, బాధితురాలికి జరిమానా నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించారు.

## సీఐటీయూ అఖిలభారత మహాసభల జయప్రదం కోసం..

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

సిఐటియు అఖిలభారత మహాసభల జయప్రదం కోసం మంగళవారం ఉదయం రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు కాళీమాత గుడి నుంచి ఏయూ కన్వెన్షన్ హాల్ మహాసభలు జరిగే ప్రాంగణం వరకు నిర్వహించారు. ఈ కవాతులో అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి, లేబర్ కోడ్స్ రద్దు చేయాలిని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు, పబ్లిక్ సెక్టర్‌ను కాపాడుకుందాం, రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, సోషలిజం అజేయం, కులం మతం నశించాలి, కార్మిక కర్షక ఐక్యత వర్ధిల్లాలి, ప్రజా పోరాటాల వర్ధిల్లాలి, వర్కర్స్ యూనిటీ వర్ధిల్లాలి, జిందాబాద్ సిఐటియు అనే నినాదాలుతో ఎర్రదండు కవాతు జరిగింది. ఒకవైపు ఉదయించే ఎర్రని సూర్యుడు ఇంకొక వైపు కవాతు చేస్తున్న ఎర్రసైన్యంతో మంగళవారం ఉదయం బీచ్ ఆహ్లాదకరంగా ఎరుపు రంగును అద్దుకుంది. ఈ కవాతులో యువత పాల్గొన్నారు. ఇప్పటికే మహాసభల కోసం అన్ని ఏర్పాట్లు జరిగాయి. నగరం అంతా కూడా ఎరుపు రంగుతో ముస్తాబయింది. రేపు ఉదయమే మహాసభలు ప్రారంభం కాబట్టి దానికి సంబంధించిన ఏర్పాటులు జరిగాయి. మహాసభలు నిర్వహణ కోసం 21 రకాలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు అన్నింటికీ వాలంటీర్స్‌నీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కవాతులో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్కె ఎస్ వి కుమార్, రాష్ట్ర కోశాధికారి కె.ఆర్.కె మూర్తి, కే.లోకనాథం, కేం శ్రీనివాస్, పి.మణి, ఐద్వా ఆల్ ఇండియా నాయకులు డి.రమాదేవి, విశాఖ జిల్లా సిఐటియు నాయకులు, జోన్ నాయకులు, మొదలైన వారు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. గ్రామీణ మండలం చినగది లిలో ఉన్న ఈవీఎం గోదాములను త్రైమాసిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఉదయం భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల భాగంలో కూడా పర్యటించారు. అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీ క్రమంలో లాగ్ బుక్‌లో సంతకం చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై కలెక్టర్ కాసేపు నేతలతో మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీల వారీగా భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను కలెక్టర్ కు ఎన్నికల విభాగం అధికారులు వివరించారు.పర్యటనలో ఆయన వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సింహాద్రిపై వైకుంఠ ధామం..

9వ పేజీ తరువాయి

నుండి 3:00 గంటల వరకు నివేదనల నిమిత్తం విరామం మినహా, రోజంతా భక్తుల ప్రవాహం కొనసాగింది.

### ఆధ్యాత్మిక శోభతో తిరివీధి ఉత్సవం

ఉదయం 11:30 గంటలకు క్షేత్రస్థాయిలో నిర్వహించిన తిరివీధి ఉత్సవం భక్తులను మంత్రముగ్ధులను చేసింది. వేదమంత్రాల ఘోష, మంగళ వాయిద్యాల నాదస్వరం, నెమలి పింఛాలతో కోలాటాల నృత్యాల మధ్య స్వామివారు మాడ వీధుల్లో విహరించారు. ఆలయ స్థానాచార్యులు, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఊరేగింపులో భరతనాట్య కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భక్తులందరికీ ఉచితంగా పొంగలి ప్రసాదాన్ని నిరంతరాయంగా పంపిణీ చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల కోసం మంచినీరు, మజ్జిగ, బిస్కెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా అందజేశారు.అత్యవసర పరిస్థితుల కోసం ప్రత్యేక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్యులను అందుబాటులో ఉంచారు.

## కూటమితోనే రాష్ట్రాభివృద్ధి

9వ పేజీ తరువాయి

శంకుస్థాపన జరిగిందన్నారు. పెట్టుబడులు పెరగడంతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.ఉపాధి – ఉద్యోగాలుకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తూ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు.సంక్షేమంలో కొత్త దిసూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో సూపర్ హిట్ అయ్యాయని,తల్లికి వందనం పథకం కింద రూ.10,090 కోట్లు,స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు.ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్లకు రూ.50,000 కోట్లకు పైగా వ్యయం చేసినట్లు వెల్లడించారు.రైతులు – పేదల సంక్షేమంఅన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల రైతులకు రూ.6,310 కోట్లు జమ చేశామని,దీపం–2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని చెప్పారు.ఆటో డ్రైవర్లకు, మత్స్యకారులకు, నేతన్నలకు ప్రత్యేక సాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు.అభివృద్ధి – పెట్టుబడులుసీఐఐ సమ్మిట్‌లో రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు దక్కాయని, రాష్ట్ర ఆర్థిక వృద్ధి 11.28 శాతం డబుల్ డిజిట్ గ్రోత్ నమోదు చేసిందన్నారు.మౌలిక వసతులురోడ్లు, రహదారుల నిర్మాణానికి వేల కోట్ల రూపాయలు వెచ్చించామని, పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టుల్లో వేగం పెరిగిందన్నారు. అమరజీవి జలధార ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యమని తెలిపారు.భద్రత – పాలక్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందని, గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. వాట్సప్ గవర్నెన్స్, డేటా డ్రివెన్ పాలనతో వేగవంతమైన సేవలు అందిస్తున్నామని వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ స్పష్టం చేశారు.

## తగ్గిన నేరాల రేటు, సాంకేతికతతో పెరిగిన నేర పరిశోధన

అనకాపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వార్షిక పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,2025 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని నేరాల గణాంకాలను మరియు పోలీస్ శాఖ సాధించిన పురోగతిని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో మొత్తం నేరాలు 23 మేర తగ్గాయని ఎస్పీ పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి జిల్లాలోని ప్రధాన నేర గణాంకాలను పరిశీలిస్తే, గత ఏడాదితో పోలిస్తే మొత్తం నేరాల సంఖ్యలో 23 తగ్గుదల నమోదైంది. వివిధ విభాగాల వారీగా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. మహిళా మరియు చిన్నారులపై నేరాలు:.. మహిళలపై నేరాలు గత ఏడాది 387 ఉండగా, ఈ ఏడాది 291కి తగ్గి 25 క్షీణతను కనబరిచాయి. చిన్నారులపై జరిగే పోక్సో కేసులు 44 నుండి 43కి స్వల్పంగా తగ్గాయి. తీవ్రమైన నేరాలు ప్రాణహాని కలిగించే నేరాలు.. 29 తగ్గి, 591 నుండి 417కి పడిపోయాయి. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు. గణనీయంగా 54 మేర తగ్గుముఖం పట్టడం విశేషం. హత్య కేసులు.. 2024సం.,లో 17 కేసులు, 2025 సం.,లో 11 కేసులు 35!! తగ్గుముఖం పట్టింది. ఆస్తి , ఆర్థిక నేరాలు ఆస్తి సంబంధిత నేరాలు.. 406 నుండి 417కి పెరిగి 3!! స్వల్ప వృద్ధిని నమోదు చేశాయి. మోస పూరిత కేసులు.. 131 నుండి 125కి, నమ్మకద్రోహం కేసులు 18 నుండి 17కి (6!!) స్వల్పంగా తగ్గాయి. సాంకేతిక నేరాలు, ఇతర విభాగాల్లో నేరాలు తగ్గుతున్నప్పటికీ, సైబర్ నేరాలు 61 నుండి 76కి పెరిగి 25!! పెరుగుదలను సూచిం చాయి. అలాగే సోషల్ మీడియా వేధింపుల కేసులు కూడా 19 నుండి 21కి పెరిగాయి.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీల ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు, డీఎస్పీలుజి.ఆర్.ఆర్.మోహన్, ఈ.శ్రీనివాసులు, బి.మోహనరావు, ఎం.శ్రావణి, పి.శ్రీనివాసరావు, ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య, పరిపాలన అధికారి తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, బాల సూర్యారావు, లక్ష్మి, రమేష్, వెంకటనారాయణ, ప్రేమ్‌కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, దేముళ్ళు, ఎస్సైలు ప్రసాద్, రమణయ్య, సురేష్‌బాబు, శిరీష, అంజిబాబు, విశ్వనాథం, సత్యనారాయణ,అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేకి సహకరించండి: తహశీల్దార్ ఆర్.నరసింహమూర్తి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



జనవరి 2వ తేదీ నుంచి ఎంపిక కాబడిన గ్రామాల్లో భూముల రీ సర్వే నిర్వహిస్తున్నామని, దీనికి రైతులు, సరిహద్దుదారులు సహకరించాలని మండలంలోని చిన్న దొడ్డుగల్లు గ్రామంలో అవగాహన నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో రీ సర్వేకి సంబంధించిన పూర్తి స్థాయి వివరాలను రైతులకు ఆయన తెలియజేశారు. పిఎసిఎస్ అధ్యక్షులు వెలగ శ్రీనివాసరావు, మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వేలగా ఈశ్వరరావు, సర్పంచి చంద్రావు, ఎంపీటీసీ తోట సత్తిబాబు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, సర్వేరు పొడగట్ల సత్తిబాబు, వీఆర్వో రాజబాబు, తదితరులు ఉన్నారు.

## మరింత ఆకర్షణీయంగా కైలాసగిరి

9వ పేజీ తరువాయి

గుర్తించడం, కైలాసగిరిపై చేపట్టవలసిన మరిన్ని అభివృద్ధి పనులు తదితర అంశాలపై పరిశీలించారు. అనంతరం వీఎంఆర్డీఏ సమావేశమందిరంలో నిర్వహించిన కైలాసగిరి అభివృద్ధి కమిటీ మొదటి సమావేశంలో చేపట్టవలసిన పలు కీలక అంశాలపై కూలంకుషంగా చర్చించారు. విశాఖ ఎంపీ భరత్ మాట్లాడుతూ, నిపుణ్కులైన ఇంజనీర్లతో సమగ్ర అధ్యయనం చేసిన తరువాత పర్యావరణ వ్యవస్థ దెబ్బతినకుండా రాబోయే రెండేళ్ల కాలానికి తాత్కాలికంగా పనులను చేపట్టాలన్నారు. ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాట్లు చేయాలని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, చైర్‌పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ పర్యాటకులకు మెరుగైన వసతుల కల్పనతో పాటుగా, మెడికల్ ఎయిడ్ సెంటర్, అగ్నిమాపక నియంత్రణ పరికరాలు కూడా ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, భీమిలి ఆర్డీఓ సంగీత్ మాథుర్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, కార్యదర్శి మురళీకృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి అదనపు కమిషనర్ ఆఫ్ పోలీస్ నరసింహమూర్తి, జీవీఎంసీ అదనపు కమిషనర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారిస్ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన అగనంపూడి జెడ్సీ మనీషా త్రిపాఠి



అగనంపూడి, ప్రభాతవార్త

ప్రజాపిత ఈశ్వరయ్య విశ్వవిద్యాలయ అగనంపూడి శాఖలో దివ్య జ్యోతి భవనంలో అగరంపూడి జోనల్‌కి నూతన కమిషనర్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన మనిషా త్రిపాఠిని, ఏపీ ఈపీడీసీఎల్ అగనంపూడి సెక్షన్ కార్యాలయానికి నూతన డిడిఈ గా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న కె ప్రసన్న రాణికి బ్రహ్మకుమారి స్థానిక పెద్దలు ఘనంగా సన్మానించితిరి. అనంతరం వారు ఇరువురు 2026 నూతన సంవత్సర ఆవిష్కరించితిరి. జెడ్సి మనిషా త్రిపాఠి మాట్లాడుతూ బ్రహ్మకుమారి సేవలను కొనియాడారు మెడిటేషన్ ప్రతి ఒక్కరికి చాలా అవసరము ముఖ్యంగా పిల్లలకు యూత్ కు చిన్ననాటి నుండే నేర్పించినట్లయితే వారు దేశ అభ్యుదయ నిక్కి ఎంతో తోడ్పడుతుంది. దివ్య జ్యోతిభవన్ ఇంచార్జ్ బీకే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ టిడిపి నాయకులు గంతకోరు అప్పారావు, కొర్రాయి జగదీష్, బండారు చందు రమేష్, పలక అచ్యుత్, జనసేన పార్టీ నాయకులు బొబ్బరి అర్జున, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కేజే నాయుడు రామ్ గోపాల్ మాస్టర్, దాసరి ఈశ్వరరావు, జేఈ జె తేజేశ్వరి, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ టి శ్రీనివాసరావు బి కే త్రివేణి, బికే గంగా లక్ష్మి ,బికే రాము, కోట్ని నరసింహుమూర్తి బ్రహ్మకుమారి పరివార్ పాల్గొన్నారు.

## నేడు నూతన రెవెన్యూ డివిజన్ కేంద్రానికి నామకరణం!

(ఎస్. రాయవరం- ప్రభాతవార్త)

జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన నక్కపల్లి రెవిన్యూ డివిజన్ కార్యాలయం ను ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం సచివాలయంలో బుధవారం తాత్కాలి కముగా ఏర్పాటు చేయడం జరుగుతుంది. నూతనంగా ఏర్పాటు అయ్యే అడ్డు రోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయానికి బుధవారం ఉదయం 10.00 గంటలకు నర్సీపట్నం ఆర్.డి.ఒ. వి.వి.రమణ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరిస్తూ ఏర్పాటు అవుతుంది. హోం విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సారధ్యంలో ఏర్పాటయ్యే డివిజన్ కేంద్రానికి శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు పాల్గొంటారు .

## శ్రీవారి ఉత్తర ద్వార దర్శనంలో స్పీకర్..

9వ పేజీ తరువాయి

ఆలయ పండితులు.. వారికి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## సమతుల్యతతో కూడిన అభివృద్ధి దేశానికి అవసరం

విశాఖపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

దేశం, ప్రాంతం అభివృద్ధి చెందాలంటే సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా పర్యాటకం, మైనింగ్ అవసరాలు, రహదారుల నిర్మాణంలో అటవి ప్రాంతాలను తొలగించే సందర్భంలో అడవుల పునరుద్ధరణకు ప్రాధాన్యతను ఇవ్వాల్సి ఉంటుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు, గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ పేర్కొన్నారు. కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గీతం విశ్వ విద్యాలయం ఆవరణలో జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి హజరైన యువతీయువకులతో మంగళ వారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన యువత సందేహాలను నివృత్తి చేశారు. అభివృద్ధి పేరుతో చేపట్టే కార్యక్రమాలను ప్రజల సహకారంతో అమలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతి రాజధానిని రైతుల సహకారంతో నిర్మిస్తోందని ఆయన తెలిపారు. అభివృద్ధి కోసం ఛత్తీస్‌ఘడ్ ప్రాంతంలో అడవుల నరికివేతను ఎలా చూడాలి అనే యువత ప్రశ్నకు ఆయన సమాధానంగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో, దేశంలో ప్రభుత్వాలు సమతుల్యత పాటించక పోతే జరిగే నష్టాలను ఆయన వివరించారు. యువత రాజకీయాలలోకి ప్రవేశించాలంటే ముందుగా రాజకీయ వ్యవస్థలోని వివిధ దశలను అర్థం చేసుకోవడంతో పాటు మంచి వ్యక్తులుగా, నాయకులుగా ఎదిగిన వారి మార్గదర్శకంలో కొంత కాలం పనిచేయాలని తద్వారా ఎదగాలని సూచించారు. వెనకబడిన తమ ప్రాంతాలలో యువత ఆంగ్ల బాషలో వెనకబడి ఉంటోందని దానిని అధిగమించడం ఎలా అన్న గిరిజన యువత ప్రశ్నకు సమాధానంగా ఆయన బాల్యంలో 10 సంవత్సరాల వరకు మాతృభాషను పూర్తిగా నేర్చుకోవాలని తర్వాత ఇతర భాషల గురించి ఆలోచించాలని అలాగే సరైన అధ్యాపకుల మార్గదర్శకం తీసుకోవాలన్నారు. జిఎస్‌టిని ప్రభుత్వం ఎందుకు అమలు చేస్తోంది అనే ప్రశ్నకు సమాధానంగా వ్యాపారస్తులలో జవాబుదారి పెంచడానికి, ప్రాంతీయ పన్ను వసూళ్ళను పెంచడానికి, నల్లధనం ప్రభావాన్ని తగ్గించడానికి జిఎస్‌టి ఉపయోగపడగలదన్నారు. ఐపిఎస్, ఐఎస్ వంటి సర్వీసులలోకి ప్రవేశించాలంటే ఉన్నత లక్ష్యంతో చదువులు పూర్తిచేసి యుపిఎస్‌సి పరీక్షల ద్వారా ఎంపిక కావాలని సూచించారు. గిరిజన యువతలో ప్రతిభను ప్రోత్సహించి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అందిస్తున్నామని దీనికి గీతం ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న పలు కోర్సులలో సహితం గిరిజన విద్యార్థులు క్యూట్ పరీక్ష ద్వారా ప్రవేశాలు పొందవచ్చునని సూచించారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌కు నూతన సంవత్సర శోభ

9వ పేజీ తరువాయి

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఆంక్షలు విధించారు. హద్దు మీరితే చర్యలు తప్పవని కూడా పోలీస్ యంత్రాంగం హెచ్చరికలు జారీ చేసింది.

## నూతన సంవత్సర వేడుకలపై అనకాపల్లి జిల్లా పోలీసుల ఆంక్షలు

: నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త



2026 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూనే, వేడుకల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని అనకాపల్లి జిల్లా పోలీసు యంత్రాంగం హెచ్చరించింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలను జారీ చేశారు. హోటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వినోద కార్యక్రమాల్లో అశ్లీలత లేదా నగ్న ప్రదర్శనలు ఉండకూడదు. కార్యక్రమాలు నిర్దేశించిన సమయానికి ముగించాలి. పార్టీల్లో డ్రగ్స్, నార్కోటిక్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగంపై కఠిన నిఘా ఉంటుంది. అగ్ని ప్రమాదాల నివారణకు బాణసంచా కాల్చడం నిషేధించబడింది. అలాగే డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగంపై పరిమితులు విధించారు. ముందస్తు అనుమతి లేని ర్యాలీలు లేదా ఊరేగింపులు నిర్వహించకూడదు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కోసం కీలక ప్రాంతాల్లో అగ్నిమాపక యంత్రాలు మరియు అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. అసాంఘిక శక్తులపై నిరంతరం నిఘా ఉంటుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ కోరారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, VELAGA RAJU S/O VELAGA VENKATA RAO, previously called VELAGA RAJULU, R/O 20-22-15/1, SIKUVANIPALEM, PEDAGANTYADA, VIZAG now changed my name from VELAGA RAJULU to VELAGA RAJU. Henceforth I will be called as VELAGA RAJU for all purposes.
(Ro.No. 36708)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్-2 (RACPC-2), ఎక్సోటికా, హెమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం-530007. ఫోన్: 0891-2561535. ఇ-మెయిల్: sbi.18241@sbi.co.in

(రూల్-8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హెమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం.39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారములతో సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన బకాయి తేది 15.10.2025 నాటికి మొత్తం రూ. 68,18,258/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి మొత్తమును తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత(లు): 1. శ్రీ డింగరి సురేష్ కుమార్, బి ఫ్లాట్ నెం. 503, శ్రీ నివాస్, డి.నెం. 31-7-2 దగ్గర, శాతవాహననగర్ దగ్గర, రోడ్ నెం. 5, కూర్మన్నపాలెం, విశాఖపట్నం- 530046. మరొక చిరునామా: శ్రీ డింగరి సురేష్ కుమార్, తండ్రి: శ్రీ లోపాసింగ్ డింగరి, 31-11-4/2, కూర్మన్నపాలెం, శాతవాహననగర్, గాజువాక మండలం, దువ్వాడ, విశాఖపట్నం-530046. 2. శ్రీమతి డింగరి మమతాదేవి, భర్త: శ్రీ డింగరి సురేష్ కుమార్, ఫ్లాట్ నెం. 503, శ్రీ నివాస్, డి.నెం. 31-7-2 దగ్గర, శాతవాహననగర్, రోడ్ నెం. 5, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046. మరొక చిరునామా: శ్రీమతి డింగరి మమతాదేవి, భర్త: శ్రీ డింగరి సురేష్ కుమార్, 31-11-4/2, శాతవాహననగర్, దువ్వాడ స్టేషన్ రోడ్, కూర్మన్నపాలెం, గాజువాక మండలం, వడ్లపూడి, విశాఖపట్నం-530046 వారిని కోరుతూ తేది 15.10.2025 న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది. (తేది: 29.10.2025న వార్తాపత్రికలో సంక్షిప్త డిమాండ్ నోటీసును ప్రచురించడమైనది).

ఋణగ్రహీత సదరు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 నందలి రూల్ 8 ప్రకారం దిగువ వివరించిన ఆస్తిని తేది 29.12.2025న నిర్మాణాత్మక స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీత & ప్రజానీకమునకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఋణగ్రహీత/హామీదారు మరియు యావన్మంది సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తితో జరిపే ఏ లావాదేవీలైనా తేది 15.10.2025 నాటికి బకాయి మొత్తం రూ.68,18,258/- (అక్షరాల అరవై ఎనిమిది లక్షల పద్దెనిమిది వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొ॥నవి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హోమ్ లోన్ సెంటర్-2, ఎక్సోటికా, హెమా'స్ ట్విన్ బ్లిస్, 3వ అంతస్తు, డోర్ నెం. 39-11-76/2/1, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. ఒకవేళ ఆసులు ఉన్నచో వాటిని తగ్గించబడును.

చట్టం యొక్క సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించదమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు:

విశాఖపట్నం జిల్లా, గాజువాక యొక్క సబ్-జిల్లా, విశాఖపట్నం యొక్క రిజిస్ట్రేషన్ జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, కూర్మన్నపాలెం గ్రామం యొక్క సర్వే నెం.124/16 నందు మొత్తం విస్తీర్ణం 1076 చ॥గ॥లులోని విస్తీర్ణం 823.33 చ॥గ॥లుకు సమానమైన 688.413 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 57.173 చ॥గ॥లు లేదా 47.80 చ॥మీ॥లు స్థలంతో శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1750 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలిపి) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా కలిగిన రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం.503. హద్దులు : తూర్పు : M/s. శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ వారికి చెందిన స్థలం మరియు జి.కె. ఆనంద్ గారి మిగిలిన స్థలం, దక్షిణం : ఇతరుల ఖాళీ స్థలం, పడమర : 30 అ॥ల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 30 అ॥ల వెడల్పు రోడ్డు.

శ్రీ నివాస్ యొక్క నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం.503 హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం : మెట్లు మరియు ఓపెన్ డక్ట్.

తేది : 29.12.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

vsp - 11_vsp - 11.qxd 12/31/2025 12:28 AM Page 1






## నేత్రపర్వంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు..

### - బారులు దీరిన భక్తులు



**కసింకోట, డిసెంబర్ 30, ప్రభాతవార్త;**
మండల కేంద్రమైన కసింకోటలో స్థానిక శివాలయం వీధిలో గల శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరంలో మంగళవారం నేత్రపర్వంగా వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ధ్యాన మందిరంలో శ్రీ భూదేవి శ్రీదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవలు, నవకలన అభిషేకం, సహస్రనామార్చన, విశేష అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు, భక్తులకు ఉత్తర గోపుర ద్వార దర్శనం కల్పించారు. స్వామివారి దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు ఆలయ వద్ద బారులు తీరారు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ వద్ద బాలికలచే సాంస్కృతిక నృత్య



ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ మూర్తులను కసింకోడ్ గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు రేజిటి రామాచార్యులు ఆధ్వర్యంలో రేజిటి మారుతి, రేజేటి శ్రీరామచరణ్ చార్యులు సారధ్యంలో పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఆలయం వద్ద భక్తులకు సౌకర్యం ఏర్పాట్లు చేశారు. అలాగే మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామంలో శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

## కసింకోటలో నేటి నుండి మండల స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలు

**కసింకోట, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జనవరి 4న జన్మదిన సందర్భంగా కసింకోట గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గల మైదానంలో మండల స్థాయి సెటిల్ టోర్నమెంట్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు పెంటకోట గోవిందా, తాడి నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆటలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 3000, తృతీయ బహుమతి 1500 నగదు బహుమతులు ఇవ్వబడునని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 830 9161 268, 903041 42 99 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మద్యం తాగి బైక్‌లు నడిపితే కఠిన చర్యలు

### - కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు



**కసింకోట, డిసెంబర్ 30, ప్రభాతవార్త;**
ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా మండలంలో ఎవరైనా మద్యం తాగి బైక్ లు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు హెచ్చరించారు. ఎస్సైలు లక్ష్మణరావు , మనోజ్ కుమార్ పోలీసు సిబ్బందితో రాత్రిపూట, జంక్షన్ లు, ప్రజా రహదారులు, హోటల్లు పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. బహిరంగంగా మద్యం తాగిన, మద్యం తాగి వాహనాలు నడిపిన, గ్రామాల్లో ఆ సాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఏ సోమిరెడ్డి హెచ్చరించారు. మండల ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండాలని మండల ప్రజలకు సీఐ స్వామి నాయుడు విజ్ఞప్తి చేశారు.

## గారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు బట్టలు పంపిణీ

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని తెరువుపల్లి గ్రామంలో గారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ గారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న అనాధ వృద్ధులకు సంక్షేమం చూడటం, నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం, గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతాలలో కంటి చికిత్సలు నిర్వహించడం, దళిత ఉద్యోగులుకు వారి చదువును బట్టి ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేయడం, ఎలమంచిలి రాంబిల్లి మండలాలలో ఎంపిక చేసుకుని గత తొమ్మిది సంవత్సరాలు నుండి సహాయం చేస్తున్న వృద్ధులకు పూర్తిస్థాయిలో సంక్షేమం చూడటం కనీసం 150 మంది అనాధ వృద్ధ మహిళలను ఎంపిక చేసుకుని వారికి సహాయ సహకారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులు మహిళలకు బట్టలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి కళ్యాణ్ రావు, శ్రీనివాస్, పత్తివాక రాంబాబు, వి రాజేంద్రప్రసాద్, బి వెంకటేశ్వరరావు, ఎల్ అర్జున్ రావు, డి ఏ నాయుడు, రమణ, బి అప్పారావు, ఎం సుదర్శన్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



పట్టణంలోని ధర్మవరంలో గల కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో అర్బన్ మార్కెట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 స్టాల్స్ ను ఏర్పాటు చేసి ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు తయారు చేసిన వాటిని ఇందులో ఉంచి వాటిని విక్రయించారు. ప్రతినెల ఆఖరి వారంలో ఈ అర్బన్ మార్కెట్ను నిర్వహిస్తున్నట్లు మెప్మా డి ఎం సి వరలక్ష్మి,సి ఎం ఎం పద్మావతి తెలిపారు. ఇలా మా స్టాల్స్ ని ఏర్పాటు చేసి ఎస్ హెచ్ జి తయారుచేసిన వాటిని విక్రయించడం ద్వారా గ్రూప్ సభ్యులకు లాభం వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రూప్ సభ్యులు తయారుచేసిన ఉత్పత్తులను మార్కెట్లోని అమ్మకాలు ద్వారా సుమారు 30 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి సభ్యులు, ఓబి, ఆర్.పి లు పాల్గొన్నారు.

## తేరువుపల్లి గ్రామంలోపొలం పిలుస్తుంది

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మండలంలోనీ పొలం పిలుస్తుంది కార్యక్రమం తేరువుపల్లి, పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మోహనరావు మాట్లాడుతూ వరి కోతలు అనంతరం మినుములు, పెసలు వేసుకున్న రైతులకు మూడు నుంచి నాలుగు ఆకుల దశలలో వేప నూనె సంబంధిత పురుగుమందులు పిచికారి చేసుకున్నట్లయితే ఎటువంటి రసం పీల్చే పురుగులు సోకకుండా ఉంటుందని ఒక లీటర్ నీటికి 5 మందు ద్రావణం ఒక ఎకరానికి 200 లీటర్ల ముందు ద్రావణం పిచికారి చేసుకున్నట్లయితే రసం పీల్చే పురుగులను నివారించుకోవచ్చని అన్నారు. ఎలమంచిలి, షేకిల పాలెం, పోతిరెడ్డి పాలెం లైన్ కొత్తూరు రైతు సేవ కేంద్రంలో యూరియా 72 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంది అని , మినుములు, పెసలు కాకుండా చోడి విత్తనములు నువ్వుల విత్తనములు వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు ఆధార్ కార్డు భూమి పాసు బుక్కు తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అపరాలు సాగుచేసిన రైతుల వివరాలు పంట నమోదులో నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి నారాయణరావు రైతులు గల్లా రాము పాల్గొన్నారు.

# నూతన రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై కూటమి నేతలు సంబరాలు.!

### - అనితమ్మ మనకు దొరకడం అదృష్టం..
### ఆమె రుణం తీర్చుకోలేం: టిడిపి నేతలు..





**(నక్కపల్లి, ప్రభాతవార్త)**
పాయకరావుపేట నియోజకవర్గంలోని అడ్డురోడ్డు కేంద్రంగా కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో ఎన్డీఏ కూటమి నేతలు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. నక్కపల్లి హోం మంత్రి అనిత నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, హోం మంత్రి అనిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా "అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ రాజకీయ చరిత్రను రాష్ట్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకొని అనితమ్మ కే సాధ్యమని నిరూపించుకోవడమే కాకుండా ఈనాడు ఎవరు ఊహించని విధంగా తీసుకొచ్చే విషయంలో ఆమె చేసిన కృషికి నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకోలేరని అన్నారు. పాయకరావపేట నియోజకవర్గానికి అనితమ్మ మణిరత్నం లాంటిదని ఆమె దొరకడం అదృష్టమని అన్నారు. ఎస్ రాయవరం మండలం అడురోడ్డు కేంద్రంగా రెవిన్యూ డివిజన్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమన్నారు. ఇప్పటికే అధికారులు స్థలాన్ని పరిశీలించారని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం హోం మంత్రి అనిత నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆమె సారథ్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, 2019 నుంచి 2024 వరకు తెలుగుదేశం పార్టీ కోసం పోరాటాలు చేశారని చెప్పారు. స్టీల్ ప్లాంట్, బొమ్మల పరిశ్రమతో పాటు పలు పరిశ్రమలను ఈ ప్రాంతానికి తీసుకురావడంలో మంత్రి అనిత కీలక పాత్ర పోషిస్తున్నారని, దీని ద్వారా లక్షలాది మందికి ఉద్యోగావకాశాలు కలగనున్నాయని తెలిపారు. వ్యాపార రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నేత ధర్మశ్రీ వ్యాఖ్యలపై స్పందిస్తూ, అడ్డురోడ్డు వ్యాపార రంగానికి కీలక కూడలి అని, ఎలమంచిలిలో రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తాం అనుకున్నప్పుడు గత ఐదు సంవత్సరాలు మీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. నేరం, ఘోరం, భారం అంటున్నారు, అసలు ప్రభుత్వానికి మీరే భారమన్నారు. మూడు సంవత్సరాల తర్వాత రెవెన్యూ డివిజన్ ఎలమంచిలి తెచ్చుకుంటాం అంటే,మీ ప్రభుత్వం వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. మరో 30 సంవత్సరాలు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మాటలు మాట్లాడే ముందు ఆలోచించాలని, ఎస్. రాయవరం మండల ప్రజల తరపున హోం మంత్రి అనితకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కోరుప్రోలు పిఏసిఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ అడ్డరోడ్ గ్రామానికి రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన హోంమంత్రి అనిత గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అడ్డురోడ్‌లో జన్మించినందుకు మేమంతా గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ నాలుగు మండలాల నుండి ముఖ్య నాయకులు గింజల లక్ష్మణరావు, పెద్దిరెడ్డి చిట్టిబాబు, చించెలుపు ప్రదీప్ ,వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



మెప్మా ఆధ్వర్యంలో పురపాలక సంఘంలో పట్టణ మహిళా సమాఖ్య సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణ సమాఖ్య సంవత్సర కాలంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి చర్చించారు. అనంతరం ప్రగతి నివేదిక, ఆర్థిక నివేదిక, ఆడిట్ రిపోర్టు, తదుపరి సంవత్సరంలో నిర్వహించే కార్యక్రమాలు తదితర కార్యాచరణ ప్రణాళికను వైస్ ప్రెసిడెంట్ సభ్యుల కు తెలియజేశారు. ఎస్ హెచ్ జి 45 మంది సభ్యుల పొదుపు లు, అప్పులు నివేదికను సమర్పించారు. టిసిఎఫ్‌లో మొత్తం 17 లక్షల వరకు సభ్యులకు వారి వ్యాపారాల అభివృద్ధికి రుణాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజు మాట్లాడుతూ టిసిఎఫ్ ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించారని, ఆర్థికంగా బలోపేతం అవుతున్న సభ్యులందరూ సామాజిక అంశాలపై కూడా దృష్టి పెట్టాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానంలో మహిళలందరూ భాగస్వాములై స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని సూచించారు. తొమ్మిదవ సర్వసభ్య సమావేశం నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అనంతరం నూతన ప్రెసిడెంట్గా చెన్నా విజయలక్ష్మి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఓఎంసి వరలక్ష్మి, సీఎంఎం పద్మావతి 45 ఎస్ హెచ్ జి నుండి ఓబి సభ్యులు, సిఓఎస్, ఆర్పిలు పాల్గొన్నారు.

## భూ రీసర్వేను రైతులు వినియోగించుకోవాలి

**మాకవరపాలెం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ సర్వే ను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ బి.వెంకటరమణ కోరారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని వజ్రగడ రెవెన్యూ పరిధిలో భూ రీసర్వే కార్యక్రమాన్ని తాసిల్దార్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సంబంధించిన భూములలో సాగులో ఉన్న రైతులను గుర్తించి, విస్తీర్ణంలో తేడాలు, సరిహద్దులు, సరి చేయడం జరుగుతుందన్నారు. భూ సర్వే చేస్తున్న అధికారులకు రైతులు, పూర్తిస్థాయిలో సహకరించాలని తాసిల్దార్ కోరారు. సర్వేశ్వర సమయంలో అధికారులకు సాగు రైతులు దగ్గర ఉండి తమ భూములకు సరిహద్దులు చూపించాలన్నారు. రైతులు తమ దగ్గర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు ఇతర రికార్డులు, ఆధార్ కార్డు, భూ రీసర్వే అధికారులకు చూపించాలన్నారు. కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ సర్వేర్ వెంకటేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు తమరాన అప్పలనాయుడు, గ్రామ రెవెన్యూ అధికారి సర్వేసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం...

### - ఇదే మా సంకల్పం.. ఏపీఆర్‌లో విద్యార్థులు ప్రతిజ్ఞ

**గొలుగొండ డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఇదే మా సంకల్పం అంటూ విద్యార్థులచే నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ప్రతిజ్ఞ చేయించారు. సంకల్పం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో స్థానిక ఏపీ ఆర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ రావతమ్మ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కఠినమైన దృఢమైన సంకల్పంతో మత్తు పదార్థాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత విద్యార్థులు ప్రజల్లో అవగాహన పెంచాలని పేర్కొన్నారు. ఈ దశలోనే అన్నిటిపై ఆకర్షణ పెరుగుతుందని ఆకర్షణను విద్య భవిష్యత్తుకు సద్వినియోగం చేసుకునేలా తమను తాను మలుచుకోవాలన్నారు. విద్యార్థులకు గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలను అధిగమించేలా సే నోటు డ్రగ్స్ అనే నినాదాలు మనసులో నిలుపుకోవాలన్నారు. డ్రగ్స్ ద్వారా కలిగే దుష్ప్రభావాలను పలు వీడియో క్లిప్పింగుల ద్వారా విద్యార్థులకు చూపించారు. యువత మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, గంజాయి లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం ఏదైనా తెలిసిన వెంటనే 112 లేదా 1972 నంబర్లకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా "వద్దు వద్దు గంజాయి వద్దు", "శీత్రివీ గవీ దీళిగబీళీ" నినాదాలతో సుమారు 600 మంది విద్యార్థులు స్కూల్ నుంచి గొలుగొండ జంక్షన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. గొలుగొండ ఎస్ ఐ పి రామారావు, కళాశాల ప్రిన్సిపల్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎంపీ చలపతిరావు

**(రాంబిల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండలం దిమిలి గ్రామంలో ముక్కోటి ఏకాదశి పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు, దిమిలి లో శ్రీ వల్లభ నారాయణస్వామి ఆలయంలో తెల్లవారి జాము నుంచి భక్తులు పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు, ప్రత్యేక పూజలతో గ్రామములో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు, అర్చకులు నేతేటి గోపాలకృష్ణ చార్యులు, రామచంద్రాచార్యులు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి.

## సిఐటియూ అఖిల భారత మహాసభలకు.."అల్లూరి స్మారక జ్యోతి "

**గొలుగొండ డిసెంబర్ 30 ప్రభాతవార్త**



సిఐటియు అఖిల భారత మహాసభలకు మంగళవారం మండలంలో కృష్ణాదేవిపేట అల్లూరి పార్కు నుండి అల్లూరి స్మారక జ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యాత్ర ప్రారంభానికి ముందు అల్లూరి సీతారామరాజుకు సమాధులకు ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సాపిరెడ్డి నారాయణమూర్తి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, డిసెంబర్ 31 నుండి ప్రారంభం కానున్న సిఐటియూ అఖిల భారత మహాసభలకు, "అల్లూరి స్మారక జ్యోతి " నేడు అల్లూరి పార్కు నుండి 31 కి విశాఖపట్నం మహాసభల ప్రాంగణముకు చేరుకుంటుందన్నారు. మన్యం వీరుడు, బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు నడియాడిన నేలపై సీఐటీయూ అఖిలభారత 18వ మహాసభలు నిర్వహిస్తున్నామని అల్లూరి సీతారామరాజు పార్కు నుండి అల్లూరి సీతారామరాజు యొక్క ఉద్యమ స్ఫూర్తిని చాటేలా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. భవిష్యత్తు కార్మిక వ్యతిరేక పోరాటాలకు ఉత్తేజం కలిగించేందుకు అల్లూరి స్మారక జ్యోతి యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. కేంద్రంలో మూడోసారి అధికారం చేపట్టిన బిజెపి కార్మిక వ్యతిరేక విధానాలను వేగంగా అమలకు పూనుకుంది, అందులో భాగంగానే లేబర్ కోడ్స్ ను అమలు చేస్తున్నారు. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. దేశంలో భూములు గనులు వంటి ప్రకృతి వనరులను పెట్టుబడిదారులకు దారాదత్తం చేసేలా నేను విధానాలు ఉన్నాయన్నారు.

## పారిశుద్ధ్య మెరుగుకు ప్రజలు సహకరించాలి

**మాకవరపాలెం డిసెంబర్ 30 ప్రభాతవార్త**



చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే వేసి పారిశుద్ధ్యనికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ అల్లంపల్లి శిరీష కోరారు. ఈమేరకు మంగళవారం మండల కేంద్రం మాకవరపాలెంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పంచాయతీకి మంజూరైన ట్రాక్టర్ ను సర్పంచ్ శిరీష ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాకవరపాలెంలోని 12పంచాయతీ వార్డులలో చెత్త సేకరణకు ఈట్రాక్టరు వినియోగించడం జరుగుతుందన్నారు. పారిశుద్ధ్య మెరుగుకు ప్రజలు పూర్తిస్థాయిలో తన సిబ్బందితో సహకరించాలని ఆమె కోరారు. పంచాయతీ సిబ్బంది నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే చెత్తను వేయాలని ఆమె సూచించారు. కేటాయించిన ట్రాక్టర్ ద్వారా సేకరించడం జరుగు తుందన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల అవ్వాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమానికి సహకరించి స్వచ్ఛ గ్రామ సంకల్పానికి మాకవరపాలెం ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, టిడిపి నాయకులు అల్లంపల్లి వెంకటరమణ, పెద్దన్నయ్య, ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పగటిపూట వెలుగులే వెలుగులు

**(రాంబిల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త)**



గ్రామాల్లో పగలు వీధి దీపాలు వెలుగుతూనే కనిపిస్తున్నాయి, మండలంలో 30 పంచాయతీలో ఇదే దుస్థితి, ఒక్కో గ్రామంలో విద్యుత్ స్తంభానికి రెండు దీపాలు వెలుగుతూనే ఉండడం రాంబిల్లి మండలంలో చూడవచ్చు, అలాగే కొన్నిచోట్ల పూర్తి చీకటితో ఉన్న గ్రామాలు కూడా లేకపోలేదు, పగలు వీటిని ఆపేందుకు వీలుగా ఎటువంటి ఏర్పాట్లు లేవు, రోజంతా వెలుగుతున్న దీపాలు కొద్దిరోజులకే కాలిపోతున్నాయని కొందరు గ్రామస్తులు చెబుతున్నారు ఆ తర్వాత అంధకారం అలుముకుంటుందని వాపోయారు,అధికారులు చర్యలు తీసుకొని పగటిపూట వెలగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు

**ఎస్. రాయవరం ప్రభాతవార్త**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎస్.రాయవరం మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అడ్డురోడ్డు తిమ్మాపురం గ్రామంలోని శరణ్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు, అలంకరణలు నిర్వహించగా, ఎస్.రాయవరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాహం భజన కార్యక్రమం ఘనంగా జరిగింది. సాయంత్రం పురవీధిలో స్వామివారి ఉత్స మూర్తులను పల్లకిలో ఊరేగించారు. ఈ కార్యక్రమాలు పండితులు చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు, పోలీసు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



## నూతన సంవత్సర వేడుకలపై అడ్డతీగల ఎస్సై బి వినోద్ మార్గదర్శకాలు



**అడ్డతీగల డిసెంబర్ 30 ప్రభాతవార్త**
2026 నూతన సంవత్సర వేడుకలు సురక్షితంగా, ప్రశాంతంగా జరగాలని అడ్డతీగల ఎస్సై బి వినోద్ ప్రజలకు సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడ్డతీగల పరిధిలో కఠిన భద్రతా చర్యలు అమలు చేస్తామని తెలిపారు. అశ్లీల ప్రదర్శనలు, నగ్నతకు తావులేదని, అన్ని కార్యక్రమాలు నిర్దేశిత సమయానికే ముగియాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పూర్తిగా నిషేధమన్నారు. యువత బైక్, కారు రేసింగ్‌కు దూరంగా ఉండాలని, అతివేగం, అజాగ్రత్త డ్రైవింగ్‌పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణ కోసం బాణసంచా కాల్చడం నిషేధమని, డీజే శబ్దానికి పరిమితులు ఉంటాయని చెప్పారు. ముందస్తు అనుమతి లేని ర్యాలీలు, ఊరేగింపులు నిషేధమని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్సై బి వినోద్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అగ్నిమాపక వాహనాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంటాయని, ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## గిరిజన విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలి: ఎస్.ఐ శివకుమార్

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**



గిరిజన విద్యార్థినులు చదువుపై దృష్టి సారించినప్పుడే ఉన్నత లక్ష్యం ను చేరుకోగలరని రాజవొమ్మంగి ఎస్. ఐ. శివకుమార్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి ప్రభుత్వ కళాశాల విద్యార్థినుల వసతి గృహంలో పలు అంశాలపై అవగాహనను కల్పించారు. ఆన్ లైన్ యాప్స్ లో రుణాలను తీసుకొని మోసపోవద్దని అన్నారు. శక్తి యాప్ ఉపయోగాలను వివరించారు. కిశోర దశలో జరిగే ఆకర్షణకు లోనై ఉజ్వలమైన భవిష్యత్ ను పాడు చేసుకోవద్దన్నారు. పరీక్షలుల్లో నష్టం ఏర్పడినప్పుడు తొందరపాటు నిర్ణయాలను తీసుకోకూడదన్నారు. బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి చిరంజీవి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉన్నతిలో ఉపాధి అవకాశాలపై తెలుపండి.. ఏ. పి. ఓ శ్రీనివాస్

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**



ఉపాధిహామీ పథకంలో 100 రోజులు పూర్తి చేసుకొన్న కుటుంబాల్లో నిరుద్యోగులు ఉంటే వారికి స్వయం ఉపాధికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఏ. పి. ఓ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి ఉపాధి హామీ కార్యాలయంలో ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సిబ్బందితో వారాంతపు ప్రగతిపై సమావేశం జరిగింది. ఉపాధిహామీ పనులు చేస్తూ 10 వతరగతి, ఇంటర్, ఇంకా చదువుకున్న వారికి 100 రోజులు పూర్తి అయితే కుట్టుమిషను, కంప్యూటర్, ఇలా అన్ని రకాల పనుల్లో మూడు నెలలు పాటు రోజుకు రూ. 307 లు, భోజన వసతులు కూడా ఉచితంగా కల్పించడం జరుగుతుందన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి వివరాలను ఇవ్వాలన్నారు. 2026 27 సం.లో భాగంగా జీడిమామిడి, ఉద్యాన పంటల సాగు చేపట్టే వారి వివరాలను నమోదు చేసి అందించా లన్నారు. ఉపాధిహామీ వేతనాదారుల సంఖ్యను పెంచాలన్నారు. ఈకార్యక్రమంలో జె.ఈ ఈ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్. తులసి, సి. హెచ్. రాజబాబు, కె. లోవకుమారి, కె. వీరవరలక్ష్మి, పి. అర్జున్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

## గొబ్బిలమడుగులో సంచార వైద్య శిభిరం

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**



గడుఓకుర్తి పంచాయతీ గొబ్బిల మడుగు గ్రామంలో మంగళవారం సంచార వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 30 మంది రోగులకు యం. ఎల్. హెచ్. పి. సుష్మ వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చలి తీవ్రతను తట్టుకోవడానికి చలి మంటలు పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి. సుష్మ, ఏ. ఎన్. యం. కృష్ణవేణి, 104 డి. ఇ. ఓ శ్రీనివాస్, పైలట్ శివకనకరాజు, ఆశ వర్కర్స్ దేవి, వెంకటలక్ష్మి, చిన్నారి పాల్గొన్నారు.

## భక్తజన సందోహంలో ముక్కోటి ఏకాదశి పూజలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పూజలు భక్త జన సందోహంతో కన్నుల వైకుంఠంగా సాగింది. ఆలయంలో ఉదయం నుండి అభిషేకాలు ప్రారంభమయ్యాయి. భక్తులతో లక్ష తులసి దళాల పూజను పురోహితులు శ్రీనివాస్, రమాకాంతశర్మ చేయించారు. గోవింద నామస్మరణతో ఆలయం మారుమ్రోగింది. భక్తులకు ప్రసాదాలు అందించారు.

## పేద రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించండి : ఎంపిపి

**ఏ.ఆర్.పురం,డిసెంబర్ 30,(ప్రభాతవార్త**



ఎజెన్సీ గిరిజన ప్రాంతమైన మండలంలోని పేద ప్రజలు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చినా, సర్కారు ఆసుపత్రికే వస్తుంటారని, వైద్యాధికారులు, రోగులకు సేవా దృక్పథంతో వైద్యం అందించాలని, ఎంపిపి కారం.లక్ష్మి వైద్యాధికారి షేక్.నీలుఫర్ ని కోరారు. మంగళవారం ఎంపిపి లక్ష్మి రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రికి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు రూ 10 లక్షల వేయడంతో మంజూరైన ప్రహరి గోడ నిర్మాణ పనులకు గాను స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, ఎంపిటిసి బంధం.విజయలక్ష్మి లతో కలిసి టెంకాయలు కొట్టి, పనులు ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించారు. వైద్యాధికారితో మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆడి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపిటిసి పూనెం.ప్రదీప్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, ఆ పార్టీ నాయకులు కారం.సుందరయ్య, పొడియం.శ్రీరామ్మూర్తి, కమ్మిచిన్న.సత్యనారాయణ, గుండుపూడి.లక్ష్మణరావు, వీరయ్య.తాతబాబు, నల్లారపు.ప్రకాష్ రావు, వల్లా.హేమంత్, పీసా కమిటీ సభ్యులు సారా.పాండురాజు, కార్యదర్శి వేటుగారి.సూరి తదితరులు పాల్గొన్నారు.

## 38 సం. ఉపాధ్యాయులుగా చిన్నబ్బాయి సేవలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు పని చేస్తున్న వజ్జు చిన్నబ్బాయి 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. 38 సం. పాటు ఎందరో విద్యార్థినీ, విద్యార్థులకు విద్యను బోధించారు. ఉద్యోగంలో 1987 సం. జనవరిలో రంపచోడవరం మండలం కొత్తపల్లి పాఠశాలలో చేరారు.. అక్కడ నుండి తాటిపల్లి, గుర్తేడు పులిమెట్ల, మంగంపాడు ( వై. రామవరం ), రాజవొమ్మంగి మండలంలో లోదొడ్డి, వాతంగి, అమ్మిరేకుల, తాళ్లపాలెం, రాజవొమ్మంగి బాలికల ఆశ్రమోన్నత పాఠశాల, బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్నారు. మృదుస్వభావి, విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన లు ప్రత్యేకతగా చెప్పవచ్చు.

## ఉపమాక క్షేత్రంలో 8 వాహనాలపై శ్రీవారి ఊరేగింపు

**నక్కపల్లి, ప్రభాతవార్త**
మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రం లో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రాత్రి శ్రీవారి ఊరేగింపు కన్నుల వైభవంగా సాగింది. ఉదయ దేవరులతో శ్రీ రంగనాయుడిగా ఉపమాక వెంకన్నను పుణ్య కోటి వాహనంలో శేష పాన్పు పై అలంకరించగా రాజాధిరాజు వాహనం పై గోదాదేవి అమ్మవారు ఆంజనేయ వాహనంపై సీతారాముల ఉత్సవములు అశ్వ హంస,గజ ,పొన్న, పల్లకి వాహనాలపై ఇతర దేవత మూర్తులను అలంకరించి ఊరేగించారు.

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ విజయాలు: చలపతిరావు

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



పట్టణములోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ 2025 సంవత్సరంలో కూటమి సారథ్యంలో సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. 2025 సంవత్సరంలో సాధించిన విజయాలను తెలియజేస్తూ తల్లికి వందనం : రూ.10,090 కోట్లు చెల్లింపు, 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం,స్త్రీ శక్తి : ఆగస్ట్ 15 నుంచి పథకం ప్రారంభం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం... ఇప్పటి వరకు 3.25 కోట్ల ప్రయాణాలు. ఇప్పటి వరకు ఈ పథకానికి రూ.1,144 కోట్ల వ్యయం. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. వీరు ఎక్కడైనా పింఛను తీసుకునే అవకాశం,అన్నదాత సుఖీభవ : 46 లక్షల మంది రైతులకు... రూ.6,310 కోట్లు రైతుల ఖాతాలో జమ,దీపం-2 : ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2,684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా : ఇప్పటివరకు రూ.50,000 కోట్లకు పైగా పెన్షన్ల కోసం వ్యయం... ఏడాదిలో రూ.33,000 కోట్లు పంపిణీ, నెలకు రూ.2,750 కోట్లు, మత్స్యకార భరోసా : ఏడాదికి 20 వేల చొప్పున 1.25 లక్షల మందికి రూ.250 కోట్లు, నేతన్నలకు ఉచిత విద్యుత్ : మర మగ్గాలకు నెలకు 500 యూనిట్లు, మగ్గాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆటో డ్రైవర్ల సేవలో : ఏడాదికి రూ.15,000... రూ.436 కోట్లు జమ, 2.90 లక్షల మందికి లబ్ధి,అన్నా క్యాంటిన్ : 204 అన్నా క్యాంటిన్లు. ఇప్పటి వ రకు 4 కోట్ల భోజనాలు, గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపు,వివాదాలకు తావివ్వకుండా ఎస్సీ వర్గీకరణ స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేశారన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధి,పూర్వోదయ పథకంలో రాష్ట్రానికి దక్కిన చోటు విశాఖ రైల్వేజోన్ ప్రధాన కార్యాలయం పనులు,కేంద్రంతో సమన్వయం, దాదాపు 90 కేంద్ర పథకాల పునరుద్దరణ, మోదీ గారి సహకారం, రాష్ట్రానికి సెమీ కండక్టర్ పరిశ్రమలు స్టీల్ ప్లాంట్ కు రూ. 11440 కోట్లతో కేంద్ర ఊతం,లక్ష కోట్ల విలువైన నేషనల్ హైవే ప్రాజెక్టులు, రైల్వే ప్రాజెక్టులు. ,కొత్తగా మరో రెండు జిల్లాల ఏర్పాటుకు ప్రజామోదం, 26 నుంచి 28కి పెరగనున్న జిల్లాల సంఖ్య. పైన తెలిపినవి కాకుండా మరెన్నో కార్యక్రమాలను రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ మూర్తి, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్,యూనిట్ ఇంచార్జ్ కొత్తలంక రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు

**ఎలమంచిలి డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



పట్టణములోని బస్టాండ్ సమీపంలో గల వాడపల్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీ పప్పల చలపతిరావు. వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను చలపతిరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దాడి రమేష్, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, కొత్తలంక రాజేష్, గుర్రాల రాము, నానేపల్లి సుబ్బయ్య నాయుడు పాల్గొన్నారు.

## ఏపీపీఎఫ్ జిల్లా కార్యవర్గంలో నక్కపల్లికి చోటు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో నక్కపల్లి మండలానికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా కార్యవర్గంలో అధిక ప్రాధాన్యత కల్పించారు. జిల్లా కమిటీలో నక్కపల్లి మండలానికి చెందిన ఏ పి టి ఎఫ్ కార్యవర్గంలో రాష్ట్ర కౌన్సిలర్‌గా డి. కొండలరావు, జిల్లా కార్యదర్శిగా ఎన్. విజయ శ్రీ, అకాడమిక్ సెల్ సభ్యులుగా ఎస్.ఫాల్గుణరావు,ఆడిట్ కమిటీ సభ్యునిగా బి. శ్రీనివాసరావు లను ఎంపిక చేశారు. జిల్లా కార్యవర్గంలో చోటు సంపాదించుకున్న ఏపిటిఎఫ్ నక్కపల్లి మండల శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ నక్కపల్లి మండలానికి ఇంతటి ప్రాధాన్యతను కల్పించిన జిల్లా ఏపీటీఎఫ్ శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లా అధ్యక్షులు కర్రి ధర్మారావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## హెట్టిరో ఫైనాన్స్ డైరెక్టర్ "సుబ్బారెడ్డి"ని సత్కరించిన గ్రామస్తులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామానికి గ్రామంలో ఉన్న ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఆధ్వర్యంలో ఫైనాన్స్ డైరెక్టర్ ఎం. సుబ్బారెడ్డిని ఉపమాక గ్రామస్తులతోపాటు పలువురు మండలానికి చెందిన పెద్దలు సత్కరించారు. సుబ్బారెడ్డితో పాటు ఉపమాకకు చెందిన కోరుకొండ వరహాలులను సత్కరించిన వారిలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, ఎంపిటిసి కొల్లాటి బుజ్జి, లతోపాటు గొర్ల గోవిందు ,సకురు రమణ లు కోరుకొండ వరహాలు బాబును సత్కరించారు.

## విద్యార్థులకు మత్తుపదార్థాలపై వ్యాసరచన పోటీలు

**ఎస్.రాయవరం ప్రభాతవార్త**
అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, మంగళవారం ఎస్. రాయవరం ఎస్సై విభీషణరావు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక వినయ్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల, ప్రజ్ఞ జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ క్యాంప్‌లో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విభూషణరావు విద్యార్థులను మత్తు పదార్థాల నుండి దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి పెట్టకుండా చదువులో ప్రగతి సాధించాలని, భవిష్యత్తులో తల్లిదండ్రులు ఆశించినట్లుగా మంచి విద్యాభివృద్ధి సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్. రాయవరం పోలీస్ బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గోవింద నామ స్మరణతో మారు మ్రోగిన ఉపమాక వెంకన్న ఆలయం

**నక్కపల్లి, ప్రభాతవార్త**
జిల్లాలో అత్యంత ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ఉదయం నుంచి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. తరలి వచ్చిన భక్తులతో ఉపమాక వెంకన్న ఆలయం గోవింద నామ స్మరణతో మారుమ్రోగింది. తరలి వచ్చిన భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి. స్వామి దర్శనానికి రెండు గంటల సమయం పట్టింది. సాయంత్రం వాహన సేవలు ఘనంగా నిర్వహించారు.

## 2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ న్యూఇయర్ వేడుకలు సంతోషంగా జరుపుకోవాలి

***- న్యూఇయర్ వేడుకల్లో పోలీస్‌శాఖ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవ్: - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్***

**పాడేరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
2026 నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలను అల్లూరి జిల్లా పోలీస్ శాఖ తరుపున తెలియజేస్తున్నామని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సంతోషంగా, సురక్షితంగా న్యూఇయర్‌వేడుకలు జరుపుకోవడానికి అనుకూల వాతావరణం నెలకొల్పడం మా ప్రాథమిక ధ్యేయమణి ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా, సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి, అప్రమత్తత కలిగి ఉండటానికి కొన్ని మార్గదర్శకాలు మరియు హెచ్చరికలను జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ విడుదల చేసిన ప్రకటనలో ఆదేశించారు. హోటళ్ళు, బహిరంగ ప్రదేశాలలో నిర్వహించే వినోద కార్యక్రమాలలో అశ్లీల ప్రదర్శనలు, నగ్నత ఏవీ ఉండకూడదన్నారు. అన్ని కార్యక్రమాలు నిర్దేశించిన సమయానికి ముగించాలన్నారు. ఏదైనా పార్టీ లేదా సమావేశంలో డ్రగ్స్, నార్కోటిక్స్ లేదా ఇతర మత్తుపదార్థాల వినియోగంపై కఠినమైన నిఘా ఉంటుందనీ నిబంధనలు ఉల్లంఘించే నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కఠినంగా నిషేధించబడిందన్నారు. ఈ నియమం ఉల్లంఘనపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నామన్నారు.బహిరంగ ప్రదేశాలలో (పబ్లిక్ ప్లేసెస్) మద్యం సేవించడం పూర్తిగా నిషేధం: యువత బైక్ రేసింగ్, కారు రేసింగ్ వంటి ప్రమాదకర కార్యకలాపాల్లో పాల్గొనకూడదు.అతివేగం, అజాగ్రత్తగా వాహనాలు నడపడంపై కేసులు నమోదు చేస్తామన్నారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి బాణసంచా కాల్చడం నిషేధించబడింది. జిల్లా శాంతి భద్రతలను భంగపర్చడానికి ప్రయత్నించే ఏవైనా అసాంఘిక శక్తులపై కఠినమైన నిఘా ఉంటుందనీ ఎస్పీ తెలిపారు.అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కోసం కీలక ప్రాంతాలలో అగ్నిమాపక వాహనాలు మరియు అంబులెన్స్లు సిద్ధంగా ఉంచాలన్నారు.ఏవైనా అనుమానాస్పద చర్యలు గమనించినా, సహాయం అవసరమైనా, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలి.జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా ప్రజలందరి సహకారంతో, ఈ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, ఉల్లాసభరితంగా జరుగుతాయని పోలీస్ శాఖ నమ్ముతుందన్నారు. హెచ్చరిక: పైన పేర్కొన్న ఏవైనా నియమాలు/నిబంధనలు ఉల్లంఘించబడినా, సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగించే ఏవైనా ప్రయత్నాలు చేసినా, పోలీసు శాఖ కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకొంటామన్నారు జిల్లా పోలీసు శాఖ అధిపతి అమిత్ బర్దర్ ప్రజలందరినీ ఈ మార్గదర్శకాలను పాటించి, పోలీసులకు సహకరించి, అల్లూరి జిల్లా యొక్క గౌరవానికి భంగం కలగ కుండా, నూతన సంవత్సర వేడుకలను సురక్షితంగా జరుపుకోవాలని ఎస్పీ అమిత్ బర్దర్ కోరారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు బారులు తీరిన భక్తులు

**చోడవరం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



ధనుర్మాసంలో అతి పవిత్రమైన ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు చోడవరం మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ దేవాలయాల్లో తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు. దీనిలో భాగంగా చోడవరం ఆపదహరా శ్రీనివాస క్షేత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అలాగే కేశవ స్వామి ఆలయంలోనూ జగన్నాథ స్వామి ఆలయంలో రామాలయంలోనూ ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుని మోక్షం ప్రసాదించాలంటూ వేడుకున్నారు. ఉత్సవాల సందర్భంగా స్వామివారిని పట్టణ వీధుల్లో ప్రజలు దర్శనార్థం ఊరేగింపు నిర్వహించారు. ఆపదహర క్షేత్రంలో మహిళలు పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజుతోపాటు పలువురు ప్రముఖులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం చేశారు అలాగే గోవాడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కూడా ముక్కోటి ఏకాదశి పవిత్ర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు అనేక మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రధాన అర్చకులు గుంటూరు శాంతాచార్యులు, సుదర్శనం సీతారామాచార్యులు, గుంటూరు వాసు భక్తులకు స్వామివారి ఆశీస్సులతో పాటు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## అన్న స్ఫూర్తితో కళ్ళ దానం పలువురు ప్రశంసలు



**చోడవరం, డిసెంబర్ 30, ప్రభాతవార్త**
మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలం వేచలం గ్రామానికి చెందిన శ్రీనాథ్ వెంకట్రావు మంగళవారం స్వర్గస్తులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన రెండు నేత్రాలను విశాఖకు చెందిన ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు దానం చేశారు. మృతుని భార్య శ్రీనాథ్ రామలక్ష్మి, కుమార్తె పుట్టా మాధవి, అల్లుడు సతీష్ ఇందుకు సహకరించారు. నేత్రదానం చేసినందుకు గ్రామస్తులు పలువురు పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.గతంలో అతని అన్నయ్య శ్రీనాథ్ దేముళ్ళు మరణం సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు కూడా నేత్రదానం చేయడం వీరికి స్ఫూర్తినిచ్చిందనీ చెప్పాలి.

## మట్టి తరలింపులో ప్రైవేట్ కాంట్రాక్టర్ల వసూళ్లు జెడ్పీ సమావేశంలో ప్రశ్నించిన జడ్పిటిసి గిరిబాబు

**గొలుగొండ డిసెంబర్ 30 ప్రభాతవార్త**



సామాన్యుడు అవసరాల కోసం ఒక ట్రాక్టర్ మట్టి తరలించాలంటే ప్రైవేట్ కాంట్రాక్టర్లకు నగదు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి సొర్ల వెంకటగిరి బాబు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సమావేశంలో పలు అంశాలపై మాట్లాడుతూ మట్టి, సదరం సర్టిఫికెట్ తోపాటు పని అంశాల్లో సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు కల్పిస్తున్నారని అన్నారు. మట్టి తోలుకుంటే ప్రైవేట్ కాంట్రాక్టర్ వచ్చి డబ్బులు చెల్లించాలని లేనిపక్షంలో కేసులు నమోదు చేస్తున్నారని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. అలాగే సదరన్ సర్టిఫికెట్ పొందాలంటే 300 కిలోమీటర్ల పైగా వికలాంగులు ప్రయాణించి కేటాయించిన ఆసుపత్రులకు చేరుకోవడం మరియు దుర్భరంగా మారిందన్నారు. మెడికల్ అండ్ హెల్త్ విభాగం పై చర్చ జరిగేటప్పుడు, సదరన్ సర్టిఫికెట్ల కోసం వికలాంగులను రెండు మూడు వందల కిలోమీటర్ల దూరంలో ఉదాహరణకు సీతంపేట ఏరియా హాస్పిటల్ కి, కడప ఏరియా హాస్పిటల్ కి అంత దూరం వికలాంగులు ప్రయాణం చేసి సర్టిఫికెట్ పొందగలరా అని ప్రశ్నించారు. అమాయకులను పేదవారిని ఎందుకంత బాధ పెట్టడం జిల్లా పరిధిలో ఉన్న హాస్పిటల్స్ కి వెరిఫికేషన్కు పంపించేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, అనకాపల్లి డి ఎం అండ్ హెచ్ ఓ ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ లబ్ధిదారులు కొంచెం ఓపిక పడితే ఒక్క రెండు మూడు నెలలు ఆలస్యం అయితే అవుతుంది కానీ దగ్గర్లోనే,, అనగా సొంత జిల్లాలోనే వెరిఫికేషన్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని బదులిచ్చారన్నారు. తదుపరి చీడిగుమ్మల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాలుగేళ్లు గడిచినప్పటికీ ఇంతవరకు నిర్మాణం దిశగా చర్యలు చేపట్టలేదని,

## రోడ్డు భద్రత వారోత్సవాలలో బైక్ ర్యాలీలో పాల్గొన్న ట్రైనీ డిఎస్పి

**ఎలమంచిలి, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎలమంచిలి ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ డీఎస్పీ కృష్ణ చైతన్య,సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ దారుణం తప్పనిసరిగా చేయాలని రోడ్డు భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. వేగంగా వెళ్లే ప్రయాణం కన్నా జాగ్రత్తగా వెళ్లే ప్రయాణం మిన్నా అని అన్నారు. ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అతివేగంగా వాహనం నడపరాదని, మైనర్లు కు వాహనాలను ఇవ్వరాదని అన్నారు.ఈ సందర్భంగా ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్, కౌన్సిలర్ రామకృష్ణ,జనసేన పార్టీ నాయకులు ఊట కూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్ ,ట్రాఫిక్ ఎస్సే రామకృష్ణ, రూరల్ ఎస్సై ఉపేంద్ర, పట్టణ ఎస్ఐ సావిత్రి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో యలమంచిలి జడ్జి రమేష్ దంపతులకు ప్రత్యేక పూజలు



**ఎస్.రాయవరం ప్రభాతవార్త**
రాయవరం శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామివారిని యలమంచిలి జడ్జి వైకుంఠ ఏకాదశి సందర్భంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూ తిని అందించారు.నిర్వాహకులు జడ్జినిఆహ్వానించి సన్మానిస్తూ గౌరవించారు.

## పాదయాత్రతో ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్న భక్తులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



వైకుంఠ ఏకాదశి సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం చిన దొడ్డి గల్లు గ్రామానికి చెందిన వేలాదిమంది భక్తులు చిన దొడ్డి గల్లు నుండి ఉపమాక శ్రీ వెంకటేశ్వరస్వామి వార్ని దర్శించు కోవడం కోసం కాలినడకన చేరుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల ఆంక్షలు

**నక్కపల్లి,ప్రభాతవార్త**



నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతూనే, వేడుకల పేరుతో నక్కపల్లి సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నక్కపల్లి సర్కిల్ సీఐ జూరెడ్డి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ కీలక ఆదేశాలను జారీ చేశారని మంగళవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు. హోటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వినోద కార్యక్రమాల్లో అశ్లీలత లేదా నగ్న ప్రదర్శనలు ఉండకూడదని. కార్యక్రమాలు నిర్దేశించిన సమయానికి ముగించాలని చెప్పారు. పార్టీల్లో డ్రగ్స్, నార్కోటిక్స్ లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగంపై కఠిన నిఘా ఉంటుందని. నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది: తహశీల్దార్ నరసింహమూర్తి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో వివిధ ఆర్ ఎస్ కె లు, ప్రాథమిక సహకార సంఘాల ద్వారా రిటైల్ దుకాణాల ద్వారా రైతులకు కావలసిన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జెడి ఆదేశాల మేరకు డీలర్స్ లకు సమీక్ష నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయం చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఈ సంవత్సరం లో ఇప్పటివరకు 710 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగింది. వివిధ ఆర్ ఎస్ కె లలో 22 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని చెప్పారు.వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ మాట్లాడుతూ ఆర్ ఎస్ కె సిబ్బంది కి పంటల కాలం సరళి అనుసరించే విధం గా ఆయా ఆర్ ఎస్ కె లలో అవసరమైన మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. ఈ సమీక్షా సమావేశం లో రిటైల్ డీలర్స్, పాక్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించేది తెలుగుదేశం పార్టీయే



గరివిడి డిసెంబర్,30 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి గుర్తింపు, గౌరవం కల్పిస్తుందని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు అన్నారు. కార్యకర్తలకి అండగా నిలిచేది టిడిపి అని ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం నిరంతరం పాటుపడే కార్యకర్తలకి సముచిత గౌరవం అందించే సంస్కృతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. కాగా పార్టీ పురోభివృద్ధిలో కీలక భూమిక పోషించిన కార్యకర్తలకి పార్టీ తరపున ఉత్తమ కార్యకర్త పురస్కారాన్ని మంగళవారం ఆయన అందించారు. ఉత్తమ కార్యకర్తలకి ఆయన ప్రశంసా పత్రాన్ని అందించి వారి సేవలను కొనియాడారు. గరివిడి పట్టణానికి చెందిన గొట్టిముక్కల సత్తిరాజు, శీరపు శ్రీను, వైగల సత్యం, బాగు రాంబాబు, వైగల రమేష్, చింతలపూడి శ్రీరాములు, గుషిడి నాగరాజు, మొండి దివాకర్ లకు ఎమ్మెల్యే కళా ఉత్తమ పురస్కారాలను అందించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, మాజీ ఎంపిపి పైల బలరాం, రౌతు కామునాయుడు, ఎస్.సురేష్,గవిడి నాగరాజు, కుమరావు రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



కొమరాడ,డిసెంబరు 30,ప్రభాతవార్త

పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని అరుకు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షురాలు ఎం తేజవతి హామీ ఇచ్చారు. కొమరాడ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆమెను కలిశారు. ఆమె మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కూటమి విద్యా డంకా మోగించాలని కోరారు. తెదేపా జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## శ్రీ వారి ఉత్తరద్వారం ద్వారా దర్శనం చేసుకున్న విప్ జగదీశ్వరి



కురుపాం,డిసెంబర్ 30ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే తోయిక జగదీశ్వరి.వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉత్తర ద్వారం గుండా దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ దర్శనం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైకుంఠ ఏకాదశి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, సౌభాగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు.. స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



శృంగవరపుకోట,డిసెంబర్ 30:ప్రభాతవార్త

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఎస్.కోట మండల కేంద్రంలో గల పుణ్య తిరుమల గిరి క్షేత్రం పద్మావతి గోదా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి అలాగే భర్తాపురం శ్రీకళ్యాణ ప్రసన్న వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో మంగళవారం ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి.వైకుంఠ ద్వారాలు తెరుచుకోవడంతో భక్తులతో ఆలయాలు కిక్కిరిసిపోయాయి.ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి,రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు అలాగే ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు వేడుకల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు డి.అచ్చెం నాయుడు,పీఏసీఎస్ చైర్మన్ జీ.ఎస్ నాయుడు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాంతి యుతంగా వేడుకలు నిర్వహించుకోవాలి..నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు సీఐ హెచ్చరిక..



శృంగవరపుకోట,డిసెంబర్30,ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకలు శాంతి యుతంగా ఇంటి వద్దే కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించుకోవాలని నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ విఎన్ మూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.మద్యం తాగి వాహనాలు నడపరాదని డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదైతే జైలుకు పంపిస్తామని తెలిపారు.బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట తరువాత రహదారులపై తిరగరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని సీఐ మూర్తి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేశారు.

## ఉత్తర ద్వారం ద్వారా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు



దత్తిరాజేరు డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండలంలోని దత్తి గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారుఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా మంగళవారం వెంకటేశ్వర స్వామిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేసి స్వామివారినీ దర్శించు కొన్నారని ఆలయ ధర్మకర్త పెంకు తిరుపతి లక్ష్మి దంపతులు తెలిపారు ఆలయంలో తెల్లవారి నాలుగు గంటల నుండి భక్తులు క్యూలో నిల్చున్నారు అర్చకులు కందాల హరికృష్ణ ఆచార్యులు భక్తులకు గోత్రనామాలు చదివి ఆశీకూలు చేశారు వచ్చిన భక్తులకు ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు .

## డ్రోన్ పిచికారి కోసం రైతులు ఈ నెంబర్కు 7981374938 సంప్రదించండి



పాచిపెంట డిసెంబర్ 30 ప్రభాతవార్త

డ్రోన్ సహాయంతో పురుగుమందులు తెగులకు కలుపు మందుల తో పాటుగా వేసే మందులు నానో యూరియా వంటివి డ్రోన్ తో పిచికారి చేసిన మందుల పనితనం బాగుంటుందని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కొత్తవలస గ్రామంలో రైతు బొంగు శ్రీనివాసరావు మొక్కజొన్న పొలంలో డ్రోన్ ద్వారా పురుగుమందుల పిచికారి మాట్లాడుతూ డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు నానో యూరియాతో కలిపి పిచికారి చేసుకుంటే పురుగుమందులు ప్రభావవంతంగా పనిచేస్తాయని తెలిపారు. తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో ప్రభావవంతంగా పిచికారి చేయాలంటే డ్రోన్ ఒకటే మార్గమని పంటకు నీటి తడులు ఇచ్చినప్పుడు మనుషుల ద్వారా పిచికారి చేయడం కష్టమని ఆ సమయంలో కూడా డ్రోన్ ద్వారా పిచికారి చేసుకోవచ్చని రైతులకు వ్యవసాయ అధికారి సూచించారు. కావలసినవారు ఈ నెంబర్ 7981374938 సంప్రదించాలని కోరారు.

## వ్యాసరచన,వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు



రామభద్రపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ యునైటెడ్ కలాం ఫౌండేషన్ ఏపి ఆధ్వర్యంలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు మంగళవారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ ఆజాద్‌రఫీజాన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలు ప్రథమ,ద్వితీయ తృతీయ బహుమతులు వరుసగా యస్.కీర్తన, పి.తనుశ్రీ, సిహెచ్. దీక్షితలకు, వక్తృత్వ పోటీల్లో కే.కీర్తి,జక్కు దేవి,కె.గణేష్ లకు,కన్సోలేషన్ బహుమతి దీపక్ లకు అందజేసారు. విజేతలకు అభినందనలు తెలిపారు. ఇంటర్నేషనల్ కలాం ఫౌండేషన్ ఏపి అధ్యక్షులు మమ్ముల తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ గిరిధర్,ప్రముఖ కవి, రచయిత సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె.దాలినాయుడు,విఆర్వో పేలూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## తోటపల్లి ఆలయమునకు తరలివచ్చిన భక్తజనం...



గరుగుబిల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామం పవిత్ర నాగావళి నదీ తీరాన స్వయంభూ క్షేత్రం ఉత్తరాంధ్ర తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భంగా శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం నందు ఉత్తర ద్వారం నుండి ఉదయం 8 గంటలకు హనుమత్ వాహనంపై సీతా రామ లక్ష్మణ్ స్వామి వారిని ఉత్తర ద్వారం వద్ద నంది వేదమంత్రోచ్చారణ మంగళ వాయిద్యాల కోలాటాలు భక్తుల జేజే హర్షధ్వానాల మధ్య ఊరేగింపుగా శ్రీ కోదండ రామాలయం నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పుట్ట దేవుని వరకు తిరువీధి వాహన సేవ జరిగినది. తదుపరి సర్వదర్శనాలు భక్తులకు కల్పించడం అయినది. టీటీడీఎస్పీ వ్యవస్థాపకులు డి. పారినాయుడు మాస్టారు, ఆలయ చైర్మన్ మార్కొండ ఫకీర్ నాయుడు, ధర్మకర్తలు సంభంగి ఫకీరునాయుడు తదితరులు, గిరిదీశ్ నాయుడు ఎం వాసుదేవరావు, టి.ఫకీర్ నాయుడు, గౌరు నాయుడు,డి. గోవింద నాయుడు,చంద్ర శేఖర్ శ్రీవారి సేవకులు పాల్గొన్నారు అని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి శ్రీనివాసరావు తెలిపారు.

## యాజమాన్య పద్ధతుల ద్వారానే అధిక దిగుబడులు

బొండపల్లి డిసెంబర్ 30 ప్రభాతవార్త

యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారానే రైతులు అధిక దిగుబడులు సాధించగలరని వ్యవసాయ శాఖ జిల్లా జెడిఏ వీటి రామారావు అన్నారు. మండలంలోని గరుడ బిల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఎరువులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలన్నారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు లభిస్తాయి అన్నారు. ఎరువులు పురుగు మందులు అధికంగా వాడినట్లయితే భూసారం క్షీణించడంతోపాటు పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. వ్యవసాయ శాఖ సూచనలను రైతులు పాటించాలని ఆయన కోరారు.

## పదో తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం : డిఈఓ మాణిక్యంనాయుడు



రామభద్రపురం, డిసెంబర్,30 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యం నాయుడు అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయన పదవ తరగతి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు.ఉపన్యాసం వివిధ రకాలు,వినియోగదారుల హక్కులు అంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు.తెలుగు భోదన విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో ఉండాలని సూచనలు చేశారు. మండల విద్యాశాఖాధికారులు ఏ.తిరుమలప్రసాద్, యమ్.పెంటయ్య, ఇన్చార్జి హెచ్ యమ్ పూడి పద్మావతి, సీనియర్ ఉపాధ్యాయుడు కె.దాలినాయుడు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థుల పాత్ర



కురుపాం, డిసెంబర్30ప్రభాతవార్త.

మాదక ద్రవ్యాలు నివారణపై విద్యార్థుల పాత్ర అంశంపై వ్యాస రచన పోటీలు కురుపాం పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. అభ్యుదయం సైకిల్ యాత్ర పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు జరిగిన సైకిల్ యాత్రలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు, పాలకొండ సబ్ డివిజన్ డిఎస్పి. ఏం. రాంబాబు ఆధ్వర్యంలో, ఎల్విన్ పేట సి ఐ.బి. హరి ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. పాలకొండ సబ్ డివిజన్కి సంబంధించిన అన్ని పోలీస్ స్టేషన్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు కురుపాం పోలీస్ స్టేషన్లో సమాజం పై గంజాయి, ఇతర మాదకద్రవ్యాల ప్రభావం, వాటి దుష్పరిణామాలు, మాదకద్రవ్యాల నివారణలో విద్యార్థుల యొక్క పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి హరి, కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం మరో ఉద్యమంకు సిద్ధం : సీఐటీయ



సాలూరు డిశంబర్ 30 ప్రభాతవార్త

దేశంలో కార్మిక హక్కులు కాపాడడం కోసం యావత్ కార్మిక వర్గం మరో పోరాటానికి సిద్ధపడాలని సిఐటియు పిలుపునిచ్చింది.అందులో భాగంగా అఖిలభారత 18వ సిఐటియు మహాసభలు విశాఖలో రేపటినుండి జన వరి 4 వరకు జరుగుతున్న సందర్భంగా ప్రచారం చేప ట్టింది. మంగళవారం సాలూరు టౌన్ రూరల్లో ప్రచార కార్యక్రమాలు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై. నాయుడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం శ్రీను అంగన్వాడి యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గౌరీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే అఖిలభారత సభలకు అందరూ హాజరు అవ్వాలని పిలుపు నిచ్చారు.మరియమ్మ, సుజాత, ఇందిర,నారాయణమ్మ, పోలమ్మ పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి పూజలు



కొండపల్లి డిసెంబర్ 30 : ప్రభాతవార్త

ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండల కేంద్రమైన బండపల్లి తో పాటు దేవుపల్లి అంబటి వలస తదితర గ్రామాలలోని దేవాలయాలలో పూజలు ఘనంగా నిర్వహించారు. బొండపల్లి లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జగన్నాథ ఆచార్యులు పూజలు నిర్వహించారు. బొండపల్లి తదితర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

## ఉత్తర ద్వారం దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు



మెరకముడిదాం,డిసెంబర్ 30 : ప్రభాతవార్త

బైరిపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారం గుండా వేలాది భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. బైరిపురం పరిసర గ్రామాల నుండి సుమారుగా 5000 మంది భక్తులు వేకువ జాము నుండే బారులు తీరారు. ఆలయ ఆవరణలో చిన్న పిల్లలతో కోలాటం నిర్వహించారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ అర్చకులు ఎస్వి.ఎల్.ఎన్ ఆచార్యులు, శ్రీధర్ ఆచార్యులు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



మెరకముడిదాం, డిసెంబర్ 30 : ప్రభాతవార్త

మండలంలో పెద పూతిక వలస పంచాయతీ భవన నిర్మాణానికి చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ భవన నిర్మాణానికి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నుండి 7 లక్షలు, ఆర్ జి ఎస్ నుండి 25 లక్షలు, 32 లక్షల అంచనా విలువతో భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసినాయుడు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి సన్యాసినాయుడు, సీనియర్ నాయకులు కోట్ల మోతిలాల్ నాయుడు, ఎ.ఎం.సి చైర్మన్ తాడ్డి. చంద్రశేఖర్, చల్లా శ్రీరామ్, సుబ్బరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు పోషకాలతో వున్న ఆహారం అందించాలి

### ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి -ప్రిన్సిపాల్ రజని కుమారితో కలిసి పరిశీలించిన ఎంపీడీవో

### విద్యార్థులతో భోజనం చేసిన ఎంపీడీవో పైడితల్లి

గరుగుబిల్లి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

రక్తహీనత నివారణే ధ్యేయంగా గురుకుల పాఠశాల కళాశాలలో చదువుతున్న విద్యార్థిను లకు పోషకాలతో కూడిన ఆహార మును అందించాలని మండల పరిషత్ అభివ ద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరి యు కళాశాలను మంగళవారం ఎంపీడీవో జి. పైడితల్లి పరిశీలించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల మరియు కళాశాలను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించిన అనంతరం రుచి చూశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనము ను అందజేయాలని ప్రిన్సిపాల్ అరసాడ రజనీకుమారికి తెలియజే శారు. ఈపరిశీలనలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల, కళాశాల ప్రిన్సిపాల్ అరసాడ రజనికుమారి, గురుకుల పాఠశాల మరియు కళాశాల సిబ్బం ది పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి



బలిజిపేట డిసెంబర్ 30 ప్రబాతవార్త

బలిజిపేట మండలంలో శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద మంగళవారం ముక్కోటి ఏకాదశి అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో వేకువజామున మేల్కొని గ్రామప్రవేదంలో నామ సంకీర్తన చేస్తూ విగ్రహ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఆలయం వద్ద వేదపండితులు హరి స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి భక్తులు తండా తండాలుగా దర్శించుకున్నారు ఎంతో పర్వదిరమైన ఈ ఏకాదశి సందర్భంగా ఉపవాసం ఉంటూ దేవుని స్మరణతో మారుమోగిపోయింది శ్రీ కలియుగ దైవమైనటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు తదనంతరం ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు కార్యక్రమం చేస్తూ మంగళహారతితో ముగించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బి శ్రీధర్ నాగరాజు మరియు వేద పండితులు రిత్విజులు భక్తులు పాల్గొన్నారు

## నూతన సంవత్సర వేడుకలలో నిబంధనలు పాటించాలి



పార్వతిపురం, డిసెంబర్30, ప్రభాతవార్త

ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలి అని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలను జిల్లాలో ప్రశాంతయుతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు. 31 రాత్రి బహిరంగ ప్రదేశాల్లో, రహదారులపై నూతన సంవత్సర వేడుకలను నిర్వహించరాదన్నారు. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ఇంటి వద్దనే ఆనందోత్సవాలతో జరుపుకోవాలని, చట్ట వ్యతిరేఖ కార్యకలపాలకు పాల్పడకుండా ప్రజలు పోలీసుశాఖకు సహకరించాలని ఎస్పీ కోరారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాములు దగ్ధం



మక్కువ డిసెంబర్ 30 ప్రభాతవార్త:

మండలంలోని ఏ వెంకంపేట గ్రామంలో మంగళవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 16 గడ్డివాములు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా సిబ్బందివచ్చి మంటలను అదుపుచేశారు.స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గత కొన్నేళ్లుగా గడ్డివాములు ఉన్న ప్రాంతంలో హెచ్ టి వైర్ల నుండి అనేకసార్లు నిప్పులు పడుతున్నట్లు విద్యుత్ సిబ్బందికి తెలిపా మన్నారు. మంగళవారం కూడా అలాగే నిప్పులు రావటంతో గడ్డివాములు తగులుపడ్డాయి అన్నారు. సోమవారం వరకు ఇదే కళ్ళం లో ధాన్యం కూడా ఉండేవని ఒక్కరోజు ముందు ధాన్యాన్ని తరలించామని లేకపోతే అవి కూడా అగ్నికి ఆహుతి అయ్యేవని తెలిపారు.

## అక్రమ మద్యం మరియు నాట్ సారా ఏడుగురుపై బైండోవర్ కేసు సిఐ డి పద్మవతి



బలిజిపేట డిసెంబర్ 30 ప్రభాతవార్త

బలిజిపేట మండలం మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద అక్రమ మద్యం మరియు నాటు సారాయి కేసుల్లో పట్టుబడిన 7 మంది ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడమైనది. ఒక సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం లేదా నాటుసారాయి కేసుల్లో పట్టుబడిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించబడును అనితెలిపినారు. ప్రైవేట్ తి4 మద్యం షాప్ యజమానులకు చట్టంలో గల నియమనిబంధనలను పాటించాలని, మధ్యాన్ని లీలిశి ధరలకే విక్రయించాలని, ఎక్కడైనా గొలుసు దుకాణాలు గాని,ఇతర రాష్ట్రాలకి చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ గాని,నాటు సారాయి గాని అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోబడునని మరియు టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి లేదా 9440902373 నెంబర్‌కి తెలియపరచాలని వారి వివరములు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై గణేష్ హెచ్చరిక



నెల్లిమర్ల, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నూతన సంవత్సర వేడుకల పేరుతో కవ్వింపు చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నెల్లిమర్ల ఎస్.ఐ బి.గణేష్ హెచ్చరించారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. అసాంఘిక కార్యక్రమాలు చేసినా, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడినా వారిని కచ్చితంగా జైలుకి పంపించి శిక్ష విధిస్తామని ఆయన స్పష్టం చేశారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో కొంతమంది ఆకతాయిలు రోడ్డుపై వేగంగా బైకులు నడపడం, తాగిన మైకంలో చాలామందిని ఢీ కొని యాక్సిడెంట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. సైలెన్సర్లతో శబ్ద కాలుష్యాన్ని పెంచడం ఆకతాయి, చేష్టలు చేసేవారిని వదిలిపెట్టబోమని నెల్లిమర్ల ఎస్ఐ గట్టి వార్నింగ్ ఇచ్చారు.

## రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీల్లో జిల్లా విద్యార్థులకు బహుమతులు

నెల్లిమర్ల,డిసెంబర్ 30, ప్రభాతవార్త

తిరుపతి సాంస్కృతిక యూనివర్సిటీలో గత రెండు రోజులు పాటు జరిగిన రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీల్లో విజయనగరం జిల్లా నుంచి పాల్గొన్న నలుగురు విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు.8వ తరగతి పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో ఏ. సాయి వైష్ణవి ప్రథమ బహుమతి (మల్లెచెర్ల) సాధించింది. ఈ విద్యార్థినికి గైడ్ టీచర్‌గా కాకినాడ సుబ్రహ్మణ్యం వ్యవహరించారు. దాడి తనుశ్రీ (జరజాపుపేట) తృతీయ బహుమతి సాధించింది. ఈ బాలికకు గైడ్ టీచర్లు గా శివుకు బంగారయ్య, బాసిన శ్రీనివాసరావు వ్యవహరించారు.9వ తరగతి రీల్స్ ప్రజెంటేషన్ విభాగంలో సూర్యప్రకాష్(శ్రీరామ్ నగర్) ద్వితీయ బహుమతి సాధించాడు.గైడ్ టీచర్గా జి. బాలమురళీకృష్ణ వ్యవహరించారు.కన్సొలేషన్ ప్రైజ్: కె.భార్గవి( అయ్యన్నపేట)కి కన్సోలేషన్ బహుమతి లభించింది. గైడ్ టీచర్గా సూర్యప్రభ వ్యవహరించారు.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ డైరెక్టర్, ప్రముఖుల చేతుల మీదుగా శనివారం జరిగిన కార్యక్రమంలో బహుమతులు అందజేశారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి.. ఉత్తర ద్వార దర్శనంలో పాల్గొన్న దివ్యా మృతస్వామిజి



లక్కవరపుకోట, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పలు రామలయాలు విష్ణు ఆలయాలలో ప్రత్యేక పూజలు భక్తులు భక్తి శ్రద్ధ లతో నిర్వహించడం ఎల్ కోటలో వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలోసంగం వీధి జామి వీధిలో సంతపేట గ్రామంలో ఈ పూజలు నిర్వహించడం జరిగింది కొత్యాడలో నూతనంగా నిర్మించిన శ్రీ విజయ వెంకటేశ్వర స్వామి ఆలయం లో లక్ష తులసి దళార్చన లక్ష పూలతో ప్రత్యేక పూజలు వేద పండితులు కోవెలపల్లి కమలాకర రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది గుమ్మడి సత్యన్నారాయణ స్వాతి రత్నం దంపతులు ఈ పులను అందించడం జరిగింది ఆలయ ధర్మ కర్త కొత్యాడ మహేష్ దేవి దంపతులు ఇతర పెద్దల ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. దివ్యామృత స్వామి జి పాల్గొని భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. సాయి నాళ్లలయ ధర్మకర్త కొత్యడ మహేష్ దేవి (సర్పంచ్), మరియు కమిటీ సభ్యులు కోసూరి వెంకటరమణ , విద్యుత్ రమేష్ , కరెడ్ల దేముడు, అచ్చిబాబు, సమక్షంలో లక్ష పువ్వులు లక్ష తులసి దళాలతో మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి సత్యనారాయణ (సింగపూర్ )ముఖ్య నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది 2000 మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

## కూటమి ప్రభుత్వ విజయాలు



పార్వతీపురం, డిసెంబర్30, ప్రభాతవార్త:

గత వైసిపి ప్రభుత్వంలో అగాధంలోకి వెళ్లిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెట్టారని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిని సాధించేలా పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు . టిడిపి ఉత్తమ కార్యకర్తలకు ఎమ్మెల్యే , అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు మోజోరు తేజోవతి అవార్డులను ప్రదానం చేశారు. టిడిపి కొప్పుల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు, బోను చంద్రమోళి, గొట్టాపు వెంకటరమణ, గవరపారి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు వేరుశెనగ విత్తన పంపిణీ

కురుపాం,డిసెంబర్30ప్రభాతవార్త

కురుపాం మండలం, వలసభల్లేరు పంచాయతీలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం వేరుశెనగ విత్తనాల పంపిణీ చేశారు .ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పువ్వుల నాగేశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కుటుంబ ఆధారిత కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకె) నుండి డాక్టర్ ఎస్. దుర్గా (సమన్వయకర్త), డాక్టర్ ఎస్. స్రవంతి పాల్గొన్నారు. రబీ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో వేరుశెనగ పంటపై వచ్చే తెగుళ్ళు, సస్యరక్షణ పద్ధతులు, పిచికారి విధానాల గురించి,డ్రోన్ సహాయంతో పిచికారి చేయడం వంటి ఆధునిక పద్ధతులను రైతులకు అవగాహన కల్పించారు.కేవీకె సమన్వయకర్త డాక్టర్ దుర్గా, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించడానికి రైతులకు మైక్రో న్యూట్రిషన్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామ వ్యవసాయాధికారి విజయ్, మహేశ్వరి,నిమ్మల నీలకంఠస్వరరావు, ఏపీసీఐ సిబ్బందిగా ఎఫ్ఎంటీ సన్నిధోర, మిన్నారావు, తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పవర్ ప్రాజెక్టు వలన గిరిజనులకు నష్టం: మాజీ డిప్యూటీ సీఎం దొర



మక్కువ డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల వైయస్సార్ సిపి అధ్యక్షుడు మావుడి రంగు నాయుడును మంగళవారం మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర కలిశారు. పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దుగ్గేరు ప్రాంతంలో చింత గ్రీన్ పంపుడు ప్రాజెక్టు వలన గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతుందని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాట్లాడారు. పోడు వ్యవసాయం చేసి జీవనాధారం పొందుతున్న గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు.సాలూరు నియోజకవర్గం వైసీపీ అధ్యక్షులు దండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనికీలు కొత్త ఏడాది సందర్బంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు ఎస్ ఐ



లక్కవరపుకోట డిసెంబర్ 30 ప్రభాతవార్త


మండలం లోని ఎల్ కోట పోలీస్ స్టేషన్ పరిధిలోని విశాఖపట్నం అరకు ప్రధాన రహదారిపై ఎల్ కోట ఎస్ఐ నవీన్ పడాల్ ఆధ్వర్యం లో పోలీసులు వాహన తనికీలు నిర్వహించడం జరిగింది ప్రతి వాహనంని క్షుణ్ణంగా తనికీ చేశారు అక్రమంగా మద్యం గంజాయి వాటివి ఉన్నాయేమో సోదా చేయడంతో పాటు వాహనంపై చలానాలు ఉంటే వెంటనే కట్టేలా చర్యలు తీసుకున్నారు. ఏఎస్ఐ శ్రీనివాస్ ఎచ్సిలు పిసిలు పాల్గొన్నారు

## అగ్ని ప్రమాద భాదితులకు అండగా

తెర్లాం డిసెంబర్ 30(ప్రభాతవార్త)

తెర్లాం మండలం చిన్న గొలుగువలస గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఒక వృద్ధురాలు సహా 12 పూరిల్లు కాలిపోయినవి ఈ సంఘటన దృష్టిలో పెట్టుకొని ఉత్తరాంధ్ర సాధన సమితి కార్యకర్తలు మానవత దృష్టితో పట్టణ ప్రజల వద్దకు వెళ్లి విరాళాలు సేకరించి ఈ అగ్ని బాధితులకు అండగా నిలిచారు మరియు ఈ సహాయ కార్యక్రమానికి ఎస్ ఆర్ షాపింగ్ మాల్ వారు 12 చీరలు అందించి సహకరించారు అలాగే విరాళాల ద్వారా వచ్చిన డబ్బులు ఇల్లుకాలిపోయిన ఒక్కొక్క కుటుంబానికి 950/రూపాయల చొప్పున 12 ఇండ్లకు ఇవ్వడం జరిగింది.ఉత్తరాంధ్ర సాధన సమితి వ్యవస్థాపకులు !! కన్వీనర్ వేమిరెడ్డి లక్ష్మం నాయుడు మరియు కార్యవర్గ సభ్యులు వజ్జిరవికుమార్ చుక్క సన్యాసిరావు దొంతల వాసుమొదలగు వారు పాల్గొన్నారు.

## ఏ పి ఎన్ జి జి ఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్, శ్రీధర్ ఎన్నిక



విజయనగరం డిసెంబర్ 30 ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అండ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడుగా సురేష్, కార్యదర్శిగా శ్రీధర్ ఎన్నికయ్యారు. ఎన్నికలు మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగాయిఅధ్యక్షులుగా సురేష్, కార్యదర్శిగా శ్రీధర్‌లతో పాటు ట్రెజరర్‌గా చంద్రశేఖర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఆదిలక్ష్మి, వైస్ ప్రెసిడెంట్లుగా కే శ్రీనివాసరావు, బి రామారావు, ఎల్.తవుడు, కే.బి శ్రీనివాసరావు, ఏ ప్రవీణ్ కుమార్, ఏ. కళావతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సురేష్ కుమార్, జాయింట్ సెక్రటరీలుగా కే. రాజు, ఎం. సూర్యనారాయణమూర్తి, కే. రాధిక ,ఆర్. సత్యారావు, జి. అనంతరావు ,ఆర్. శ్రీ స్వప్నలు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా కోనసీమ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా కృష్ణ , పరిశీలకుడుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వ్యవహరించారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ నుండి ఎన్జీవో హోం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మన్యం జిల్లా అధ్యక్షులు కిషోర్ గ, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రౌతు రామ్మూర్తి, మాజీ ఎన్జీవో నాయకులు పెద్దింటి అప్పారావు , నారాయణ , సత్తిరాజు , ప్రభోజీ , తదితరులు పాల్గొన్నారు.



## 31న అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

**కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
యువత డిసెంబర్ 31 రాత్రి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కోటబొమ్మాళి ఎస్సై వై.సత్య న్నారాయణ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలు కంటే ముందు రోజు జరుపుకునే థర్టీ ఫస్టు నైట్‌లో యువత తాగిన మైకంలో అత్యుత్సాహం ప్రదర్శించకుండా ఎవ్వరికి ఇబ్బంది లేకుండా రాత్రి 12.30లోపల వేడుకను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. డిసెంబర్ 31వ రోజు నూతన సంవత్సర వేడుకలు ముగిసేంత వరకు పూర్తి స్థాయిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, అందులో పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తీసి అధిక శబ్దాలతో రోడ్లపైకి వచ్చి, డ్రింక్ చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల్లో ఎవరూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు భంగం కలిగిస్తే ఉపేక్షించమని అన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వంటశాల ప్రారంభం

**కవిటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



బెలగాం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరైన వంటశాల సదుపాయం లేకపోవడంతో పాఠశాల యాజమాన్యం విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలియడంతో వంటశాల మంజూరు చేసి మంగళవారం రూ.1,50,000ల నిధులతో వంటశాలను కడియాల పద్మ ప్రకాష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మణిచంద్ర ప్రకాష్, సర్పంచ్ ప్రతినిధి మద్దెల ఈశ్వరరావు, ఎంపీటీసీ ప్రతినిధి సంతోష్ పట్నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ నీలయ్య, రైల్వే బోర్డు మెంబర్ రంగా రౌలో, మాజీ సర్పంచ్ నేతాజీ, ప్రధాన ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తి పారవశ్యంతో ముక్కోటి ఏకాదశి పూజలు

**కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
కంచిలి మండలంలో సామంత రామచంద్రపురం కంచమ్మ తల్లి గుడి ఆవరణలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అలాగే కొల్లూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. మంగళవారం వేకువజాము నుండి భక్తులు స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఏర్పాటు చేశారు. దేవాలయం ప్రాంగణంలో భక్తులచే సత్యనారాయణ వ్రతం కార్యక్రమం పూజారి సంతోష్‌చే నిర్వహించారు. సాయంత్రం ఒంజల్ సేవ ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. కొల్లూరులోఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభ పాడి వైకుంఠ ఏకాదశి ప్రశస్తి గూర్చి వివరించారు. ఉత్తర ద్వారం ద్వారా తనను దర్శించుకోవడానికి వచ్చే భక్తులను వీక్షించుటకు ముక్తిని ప్రసాదించుటకు గరుడ వాహనుడై ముప్పది మూడు కోట్ల మంది దేవి దేవతలతో కలిసి భూలోకానికి శ్రీ మహావిష్ణువు వస్తారని అందుకే ఈ వైకుంఠ ఏకాదశిని ముక్కోటి ఏకాదశిగా పిలుస్తారని అంతే గాక వైకుంఠ ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన పవిత్రత కలిగి ఉంటుంది. ఈ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీకృష్ణుడు అర్జునునికి గీతోపదేశం గావించినట్లు కూడా చెబుతారు. అనంతరం శ్రీ జగన్నాథ స్వామి వారికి ప్రీతికరమైన తులసి దళములతో సహస్ర అర్చన అర్చకులు పద్మనాభ పాడి చేశారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో ఘనంగా వైకుంఠ ఏకాదశి

**-పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు... ఎస్సై ఆధ్వర్యంలో భారీ బందోబస్తు**

**సీతంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర దివ్య క్షేత్రంలో మంగళవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడానికి భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. ఉదయం 4 గంటల నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని క్యూ లైన్‌లో నిల్చుని ఉత్తర ద్వార దర్శనం చేసుకోవడం వలన తమకు పుణ్యం లభిస్తుందని భక్తులు కుటుంబ సమేతంగా వచ్చి దర్శనం చేసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు సీతంపేట ఎస్సై ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద ఎత్తున సేవకులు తరలివచ్చి ప్రత్యేక భజనలను నిర్వహించారు. వెంకటేశ్వర ఆలయంలో గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు నిమ్మాడ కార్యాలయం సర్వం సిద్ధం


**కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
2026 కొత్త సంవత్సరం ఆరంభ వేళ టెక్కలి నియోజకవర్గం నిమ్మాడలోని క్యాంప్ కార్యాలయం నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధమైంది. వేదిక ప్రాంగణం సందడితో కళకళలాడనుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరానున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూలైన్లు, క్రమబద్ధమైన ఏర్పాట్లు చేపట్టడంతో పాటు భద్రతాపరంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అభిమానులు తనను కలవడానికి వచ్చే వారు పూల బొకేలు, దండలు, శాలువాలు, కానుకలు తీసుకురావొద్దని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఆ ఖర్చుతో పేదలకు సాయం చేయాలని, ముఖ్యంగా పేద విద్యార్థులకు నోటుబుక్స్, చదువు సామగ్రి అందించాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించాలి :ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్



**వీరఘట్టం, డిసెంబరు 30 ప్రభాతవార్త**
బోధనేతర పనులు, యాప్‌ల భారం తగ్గించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.ఎస్ సత్య నారాయణ రెడ్డి, అన్ను వెంకటరావులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు సౌకర్యాన్ని సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయడం ద్వారా ఉపశమనం కలిగించే మార్గం సుగమం చేయాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు డ్రాప్ అవుట్ రేట్ తగ్గింపుకోవడానికి ప్రతి దశలవారీ పాఠశాలల పని వేళలు అనంతరం, విద్యా బోధనకు ట్యూటర్లను నియమించాలని వారు కోరారు. అలాగే 12వ పీఆర్సీని ప్రకటించి, ఉద్యోగుల మనోభీష్టాన్ని, అనుగుణంగా మధ్యంతర భృతిని సంక్రాంతి కానుకగా, ప్రకటించాలని, ఆదివారం, రెండవ శనివారం సంక్రాంతి సెలవుల్లో 100 డేస్ పదో తరగతి విద్యార్థులకు అమలవుతున్న యాక్షన్ ప్లాన్‌లో ఉపాధ్యాయులకు పూర్తి వెసులుబాటు కల్పించాలని వారు కోరారు. ఈ ఉపాధ్యాయ ఉద్యోగ పెన్షనర్లకు రావలసిన బకాయిలను విడుదల చేయాలని, దశాబ్దాల ఏకీకృత సర్వీస్ రూల్స్ ఒక కలగానే మిగిలిందని వారు వాపోయారు. దీని కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న 2026 సంవత్సరంలో ఆప్షనల్ హాలిడే స్కూల్ అంతటికీ వర్తింపజేయాలని, 11వ పీఆర్సీ బకాయిలు డిఏ బకాయిలు విడుదల చేయాలని, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ లోన్లను నిధులను విడుదల చేసి అకౌంట్లో జమ అయ్యేటట్లు చేయాలని వారు కోరారు. అదేవిధంగా రిటైర్ అయ్యే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు సంక్రాంతి పండగ కానుకగా వీటిని ప్రకటించాలని సత్యనారాయణ రెడ్డి, వెంకటరావులు కోరారు. వీరితో పాటుగా, చీఫ్ అడ్వైజర్ పోతల దుర్గారావు, గౌరవ అధ్యక్షులు కె.డేనియల్, కోశాధికారి ఎ.అప్పన్న, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంపోలు సూర్యనారాయణ, వన్నల శ్యామసుందరరావు, గుణాన దుర్గాప్రసాద్, అన్నెపు ప్రసాదరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం



**సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
మండలంలోని వల్లేవలస ఉన్నత పాఠశాలలో విశ్వ హిందూ పరిషత్ సంతబొమ్మాళి మండల కార్యవర్గం విద్యార్థులకు శ్రీ రామాయణం కథాంశంపై పరీక్ష నిర్వహించారు. విద్యా వికాస సేవా సమితి సౌజన్యంతో నిర్వహించిన ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు. ఈ పరీక్షలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారికి మండల పరిషత్ రాసిన ప్రతి విద్యార్థికి బహుమతులు మనవడి వెల్ఫేర్ అసోసియేషన్, పత్రికేసు సభ్యులు అందించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా కన్వీనర్ బాదన రాజశేఖర్ మాట్లాడుతూ బాల్యం నుండే విద్యార్థులు ఇతిహాసాలు చదవడం అలవాటు చేసుకోవాలని దాని సారాంశాన్ని తెలుసుకొని నిజ జీవితంలో సన్మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మనవడి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాస్టర్, భజరంగ్‌దళ్ అధ్యక్షులు గేదెల శివారెడ్డి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ఇప్పిలి అప్పన్న, ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



తుట్టసాయిలో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో టీడీపీ కంచిలి మండల అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపీ కంచిలి మండల అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, హరిబాబు, చిన్నబాబు పాల్గొన్నారు. ప్రభాతవార్త-కంచిలి



## వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు

**మెళియాపుట్టి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
మెళియాపుట్టి మండలం పెద్ద పద్మాపురం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నేడు పవిత్ర పర్వదినం వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవోపేతంగా ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక గ్రామం నుండే కాకుండా ఇతర గ్రామాల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## తెలుగుదేశంతోనే రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన

**ఆముదాలవలస, డిసెంబర్ 30 (ప్రభాతవార్త)**



టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం శారద ఫంక్షన్ హాల్‌లో కూన రవికుమార్ అధ్యక్షతన కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌చార్జీలతో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. పేదలకు కూడు, గుడ్డ, నీడ కల్పించే ఉద్దేశంతో ఏర్పడిన తెలుగుదేశంతోనే సంక్షేమ పథకాలు అమలులో అగ్రగామిగా టీడీపీ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను మొట్టమొదటి ప్రవేశపెట్టిన ఘనత స్వర్గీయ ఎన్టీ రామారావుదని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడి గడిచిన 18 నెలల కాలంలో అభివృద్ధి పరుగులు పెడుతున్నదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం జరిగిందని వివరించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకొని వెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మనమందరం రుణపడి ఉంటామని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం అనేక పరిశ్రమలను రప్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారని వివరించారు. రానున్న స్థానిక సంస్థల సర్పంచులు, ఎంపీటీసీ ఎన్నికల్లో టిడిపి నాయకులందరూ ఏకతాటిపై నడిచి టిడిపి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నెల ఇస్తున్న పెన్షన్ కార్యక్రమంలో కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు స్వర్గీయ తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకుడు చంద్రశేఖర్ యాదవ్, డిసిసి చైర్మన్ సివ్వాల సూర్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, ఆనేపు రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వ ప్రసాద్, రాష్ట్ర కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, శిమ్మ మాధవి, సంపదరావు మురళీధర్, చిగురుపల్లి రామ్మోహన్రావు, తమ్మినేని నాని, కె.వి రాజ్యలక్ష్మి, చాపర విజయలక్ష్మి బాయ్, చాపర సుధాకర్, బోయిన సునీత, గోండు రమణమూర్తి, సీపాన శ్రీరంగనాయకులు, కూన అమ్మాజీ, కూన ఆంజనేయులు, ఎండ అప్పలనాయుడు, రాడ విజయ్ కుమార్, నాగళ్ళ మురళీధర్, నియోజవర్గం కార్యకర్తలు, టిడిపి అభిమానులు పాల్గొన్నారు.



## గరికపాడులో గ్రామసభ

**సంతకవిటి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
మండలంలో గరికపాడు గ్రామంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ జై బాబు హాజర య్యారు. జనవరి నుంచి భూమి రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. రీ సర్వేలో ఏఏ సమస్యలు పరిష్కరించ బడతాయో చెప్పారు. భూమి సరి చేసుకోవడానికి కావలసిన పత్రాల ఆధార్ ప్రూఫ్ ఫోటో మీ గ్రామానికి వచ్చినప్పుడు సర్వేయర్‌లకు చూపించవలసిందిగా తెలి పారు. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్, విఆర్‌ఓ కనకమ్మ, సర్వేయర్, గ్రామస్తులు, సర్పంచ్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

**ఆమదాలవలస, డిసెంబర్ 30 (ప్రభాతవార్త)**
సరుబుజ్జిలి సబ్ స్టేషన్ 33/ 11 కె.వి సరుబుజ్జిలి ఫీడర్ ఫీడర్ పరిధిలో బుధవారం చెట్ల కొమ్మలు తొలగించటకు ఆర్‌డిఎస్‌ఎస్ పనిలో భాగంగా 33/11 కె.వి ఉప కేంద్రంలో కొత్త బ్రేకర్ నియమించుట మరియు విద్యుత్ లైన్ల నిర్వహణ కొరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సరుబుజ్జిలి, నందికొండ కాలనీ, ఎఫ్ సి ఐ గోడౌన్ నుంచి వెన్నెలవలస, నవోదయ స్కూల్ మరియు తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. విద్యుత్ వినియోగదారులు, పరిసర ప్రాంత ప్రజలు సహకరించవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు.

## శ్రీకోదండ రామాలయంలో 110 జంటలతో ప్రత్యేక పూజలు

**సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా సంతబొమ్మాళి మండలంలో పలు ఆలయాలలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సంతబొమ్మాళి శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్వదినం దండుగోపాలపురం శ్రీ కోదండ రామాలయంలో ఆస్థాన పురోహితులు భాగవతుల నరేంద్ర శర్మ ఆధ్వర్యంలో 110 జంటలు శ్రీ సత్యన్నారాయణ స్వామి వ్రతం భక్తి శ్రద్ధలతో ఏకాదశి పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో దండు గోపాలపురం, కోటపాడు చెట్లతాండ్ర తదితర గ్రామ భక్తులు పాల్గొనడం విశేషం. అలాగే సవరపేట, నౌపడ, బోరుభద్ర, అంట్లవరం, లక్ష్మీపురం, కాశీపురం తదితర ఆలయాలలో ముక్కోటి ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి.

## బుడగరాయి ఆశ్రమ పాఠశాలను ఏపీవో ఆకస్మిక తనిఖీ

**టీచర్ అవతారమెత్తి విద్యార్థులకు బోధన**



**సీతంపేట, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
బుడగరాయి ఆశ్రమ పాఠశాలను ఐటిడిఏ ఏపీవో చిన్నబాబు మంగళవారం ఆకస్మికం తనిఖీ చేశారు. పాఠశాలలో టీచర్ అవతారమెత్తి టెన్త్ విద్యార్థులకు మ్యాథ్స్ పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఎఫ్ఏ, ఎస్ఏ పరీక్షల మార్కులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డ్రైనేజీని శుభ్రం చేయాలని, విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని అన్నారు. స్టాక్ రూమ్‌ను పరిశీలించారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పాల్గొన్నారు.

## డ్రోన్‌తో నానో యూరియా పిచికారి

**వీరఘట్టం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండలంలోని కిమ్మి గ్రామంలో మంగళవారం జిల్లా వనరుల కేంద్రం ఎ.డి.ఎ బి.శారద, మండల వ్యవసాయ శాఖాధికారి జక్కు సౌజన్య ఆధ్వర్యంలో మొక్కజొన్న మీద డ్రోన్ సహాయంతో నానో యూరియా పిచికారి చేయించారు. ఈ సందర్భంగా పిచికారి ఏ విధంగా చేయాలి, ఎంతవరకు మోతాదును వాడాలి తదితర అంశాలపై రైతులకు వివరించారు. అనంతరం గ్రామంలో అలుజు హరిబాబు పొలంలో పిచికారి చేయించి స్వయంగా రైతులకు చూపించారు. సచివాలయంలో పిఎంఆర్కే వివై రబి 2025-26 పథకం కింద రబీలోని వేసే వివిధ పంటలన్ని సమగ్ర యాజమాన్య పద్ధతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చీడపీడల గుర్తించి విధానం వాటి నివారణ చర్యలు రైతులకు వివరించారు. మొక్కజొన్నలో మొదటి విడత యూరియా డిఏపి భూమిలో కలియ దున్ని తర్వాత మొక్క మొలచిన 20 రోజులకు ఒకసారి నానో డీఏపీ మరియు నానో యూరియా కలిపి పిచికారి చేయాలన్నారు. ఎత్తిన 40 రోజుల తర్వాత నానో యూరియా ఎకరానికి లీటరు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. నాలుగో విడతగా పూత దశలో పొటాష్ మరియు యూరియా కలిపి జల్లుకున్నట్లయితే దిగుబడి బాగా వస్తుందని వారన్నారు అయితే ఇప్పటికే ఎ.నాగభూషణం అనే రైతు మొక్కజొన్న మీద ఉపయోగిస్తున్నారని దీని ప్రభావం ఎంతో బాగుందని తెలపడం హర్షనీయమన్నారు. అంతే కాకుండా ట్రైకోడెర్మా విరిడి రైతులకు ఇవ్వడం జరిగిందనీ, వంగ నారును పొలం గట్ల మీద కిచెన్ గార్డెన్స్‌లో వేసుకోవడానికి ఉచితంగా పంపిణీ చేయడం జరిగినదనీ ఎ.ఓ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏవో వివి సృజన, ఏ.ఈ.ఓ ఎస్.రాజేష్, వి.ఎ.ఎ.జి నవీన్, రైతులు పాల్గొన్నారు.

## విశాఖలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలు విజయవంతం చేయాలి

**కోటబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**




జనవరి 4న విశాఖపట్నంలో నిర్వహించనున్న సిఐటియు అఖిల భారత 18వ మహాసభను విజయవంతం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు అంజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కోటబొమ్మాళికి జీపు జాత చేరుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులు కోసం కేంద్రంలో బిజేపి ప్రభుత్వం చేస్తున్న చర్యలను మహాసభలో ఎండగట్టాలని ఆయన కోరారు. కేంద్రంలో ప్రభుత్వం వచ్చిన వెంటనే గతంలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్న ఎటువంటి హామీలు నెరవేర్చకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ చేయనున్న కేంద్ర ప్రభుత్వంను అడ్డుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కామ్రేటు రాష్యకు చెందిన రెలిన్ కార్మికులకు ఎనిమిది గంటలు మాత్రమే పనియని మొట్టమొదటిసారి ప్రతిపాధించిన వ్యక్తి ఆయననేనని, అయితే దానికి బిన్నంగా నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 12 గంటలు పని చేయడం సరి కాదన్నారు. అసంఘటిత వర్కర్లును అందరిని శాశ్విత పాదిపదికన వారి ఉద్యోగాలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు మట్ట ఖగేశ్వరరావు, జిల్లా ప్రదాన కార్యదర్శి పి.తేశ్వరరావు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కె.నాగమణి, సిఐటియు జిల్లా ఉపాధ్యాక్షులు అల్లు మహాలక్ష్మి, జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి, ఏపీ రైతుసంఘం ఉపాధ్యాక్షుడు కె.మోహనరావు, జిల్లా అంగన్వాడీ వర్కర్లు కార్యదర్శి డి.సుధర్శన, అశా వర్కర్లు మండల స్థాయి ప్రతినిధులు డి.రాజేశ్వరి, డి.చంద్రవతి, గొండు నీలన్న, బోర శ్రీను, ఎర్రయ్య, సిఐటియు నాయకులు హనుమంతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త





## వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 30 ప్రభాతవార్త:**
వైకుంఠ ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. బొడ్డఖాళి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేకువజామున 3 గంటల నుంచి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గిలాయివీధి వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా భక్తులు బారులు తీరారు. స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో ఉన్న ఉపాలయంలో జగన్నాథ స్వామి ఆలయంలో మరియు అన్ని వైష్ణవ ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

## విజయవంతంగా అభ్యుదయ యాత్ర



**కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభ్యుదయ యాత్ర విజయవంతంగా సాగింది. మంగళవారం కంచిలి మండలం తలతంపర గ్రామం వద్ద అభ్యుదయ సైకిల్ యాత్రకు విశేష స్పందన లభించింది. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా సాగిందని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్తు పదార్థాలు నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో యువత గంజాయి బారిన పడ్డారని అన్నారు. కూటమి అధికారం చేపట్టిన వెంటనే మత్తు పదార్థాలపై ప్రత్యేక చర్యలు చేపట్టి నివారణ కోసం ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు, పైల సూర్యనారాయణ రెడ్డి, వాసాల రమేష్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పూర్ణ, విద్యార్థులు, ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, సోంపేట సిఐ బి.మంగరాజు, కంచిలి ఎస్సై పి.పారినాయుడు పాల్గొన్నారు.

## వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు అనుసరించాలి



**రణస్థలం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా పంటల దిగుబడి గణనీయంగా పెరుగుతుందని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సి.హెచ్.వెంకటరావు, వ్యవసాయ శాఖ రణస్థలం డివిజన్ ఏడీ వడ్డాది శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని వెల్పురాయి గ్రామంలో మంగళవారం ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం, శ్రీకాకుళం వారు రబీ 2025-26 సీజన్‌లో పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న, వరి పంటలలో ఎరువుల యాజమాన్యం, పురుగు, తెగులు యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం, రాగోలు శాస్త్రవేత్త డాక్టర్ పి.ఉదయ బాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై.సురేష్, మండల వ్యవసాయాధికారి డి.విజయభాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కోటి ఏకాదశి... వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు

**రణస్థలం, డిసెంబర్ 30 ప్రభాతవార్త**



మండల కేంద్రం గరికిపాలేంలోని అయ్యప్పస్వామి పంచాయతన దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు దర్భముళ్ళ వెంకట నారాయణమూర్తి గురుస్వామి, కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా వచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు.

## ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో టీడీపీలోకి భారీ చేరికలు



**పాతపట్నం, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
పాతపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోంది. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమర్థ నాయకత్వం మరియు తెలుగుదేశం పార్టీపై విశ్వాసంతో వైకాపాని విడిచి పాతపట్నం జెడ్పిటిసి సభ్యురాలు లింగాల ఉషారాణితో పాటు సుమారు 500 కుటుంబాలతో మంగళవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సమక్షంలో టిడిపిలో చేరారు. అలాగే మాజీ జెడ్పిటిసి జన్ని అప్పన్న (కోదూరు) సుమారు 100 కుటుంబాలతో, స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్ మాజీ డైరెక్టర్ కనకల క్రిరెన్న ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు, పోలుబోతు రామారావు మేజర్ పంచాయతీ 9వ వార్డ్ మెంబర్, ఎన్ని తిరుపతిరావు ఆధ్వర్యంలో 20 కుటుంబాలు, హెచ్.గోపాలపురం గ్రామానికి చెందిన 18 వ వార్డ్ మెంబర్ కోస్ట మాధవరావు 20 కుటుంబాలతో చేరారు. సీతారాంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చక్రపాణి సోయి, ఉప్పాడ దాస్ రెడ్డి మరియు 8 మంది వార్డ్ మెంబర్లతో సూమారు 250 కుటుంబాలు, సరాళి గ్రామానికి చెందిన వైస్ సర్పంచ్ యజ్జల లింగమూర్తితో పాటు 10 కుటుంబాలు మొత్తంగా సుమారు 1000 కుటుంబాలు టిడిపిలో చేరినట్లు కార్యాలయం వారు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు నూతనంగా పార్టీలో చేరిన వారిని టీడీపీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ పాలన అందించడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఎల్లప్పుడూ పార్టీ కట్టుబడి ఉంటుందని, కొత్తగా పార్టీలో చేరిన వారికి, పాతవారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పైల బాబ్జి, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నాయకులు మద్దు రామారావు, శివాల చిన్నయ్య, కలమట భుజంగరావు, సిర్ల ప్రభాకరరావు, మండల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

**వివాహానికి కనీస వయస్సు 18 సంవత్సరాలు**



**సంతబొమ్మాళి, డిసెంబర్ 30 ప్రభాతవార్త**
సంతబొమ్మాళి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సమన్వయంతో పిల్లల లైంగిక దుర్వినియోగం నిరోధక చట్టంపై మంగళవారం అవగాహన కార్యక్రమం వివిధ విభాగాల అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ మనస్తత్వవేత్త (ఫిజికల్జిస్ట్) డాక్టర్ సురేష్, సంతబొమ్మాళి వైద్యాధికారిణి డాక్టర్ నందిని మాట్లాడుతూ పిల్లల లైంగిక దాడులు, వేధింపులు, అశ్లీల వినియోగం వంటి వాటిపై అవగాహన కల్పించారు. బాల్య వివాహం చట్ట విరుద్ధమని, బాలికల విద్య, ఆరోగ్య హక్కులకు హానికరమని, లింగ వివక్షకు దారితీస్తుందని వివరించారు. పిల్లల లైంగిక వేధింపులతో పనిచేయడానికి అవసరమైన నైపుణ్యాలు మానసిక ఆరోగ్యం చట్టపరమైన పరిణామాలను ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని వివాహానికి కనీస వయస్సు 18 ఏళ్లు దాటాలని, ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడితే కఠిన శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. అమ్మాయికి వివాహం జరిపించాలంటే కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలని అప్పుడే బాలికలు మానసికంగా ధైర్యంగా నిలబడతారని వారు తెలిపారు. బాల్యంలోనే వివాహం జరిగితే చిన్న వయసులోనే పిల్లలు పుట్టే అవకాశం ఉందన్నారు. దానివల్ల పుట్టే పిల్లల్లో ఆరోగ్యం దెబ్బతింటుందని వైద్యులు పేర్కొన్నారు. బాలికలకు చిన్న వయస్సులో వివాహమైతే వారికి పుట్టే పిల్లలు తక్కువ బరువుతో పుడతారని ముందస్తు ప్రసవం వల్ల నవజాత శిశువుల జన్మించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు, విద్యా శాఖ నుండి ఎంఈఓలు ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొల్లూరులో గ్రామసభ

**కంచిలి, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**
కొల్లూరు పంచాయతీలో మంగళవారం జరిగిన మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ గ్రామ సభలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, డిఆర్‌పి గురుమూర్తి, ఏపీఓ ధనుంజయరావు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## జల జీవన్ పనులకు శంకుస్థాపన



**రణస్థలం, డిసెంబర్ 30 ప్రభాతవార్త :**
మండలంలోని యర్రవరం పంచాయతీలోని పెదయామలపేట గ్రామంలో జలజీవన్ పనులకు తెదేపా నాయకులు మాతా అప్పారావు శంకు స్థాపన చేసారు. ఈ పనుల మంజూరుకు కృషి చేసిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బోనేల అప్పయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పద్మనాభం పుణ్యక్షేత్రంలో వైభవంగా వైకుంఠ ఏకాదశి



పద్మనాభం, డిసెంబరు 30, ప్రభాతవార్త

ముక్కోటి దేవతలు కొలువుదీరే వైకుంఠ ఏకాదశి పర్వదినంను మంగళవారం పద్మనాభం పుణ్యక్షేత్రంలో ఆలయ ఈ.ఒ.పి.ఎల్.ఎన్.రాజు అధ్వర్యంలో భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపైన, దిగువన వేంచేసియున్న అనంతునిని, కుంతీమాధవస్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకులు పంచామృత అభిషేకాలు చేసారు. అనంతరం ఉత్తర ద్వారం ఎదురుగా వైకుంఠాన్ని తలపించేలా పలు రకాల సుగంధాల పూలమాలలతో అలంకరించిన వేదికపై పట్టు వస్త్రాలతో సిద్ధం చేసిన శ్రీదేవి భూదేవి సమేత అనంతునిని వేంచేయించారు.అనంతరం భక్తులకి ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఏడాదికి ఒకసారి వచ్చిన ఈ ఏకాదశిని పాపహరణం, మోక్షదాయికమని ప్రగాడ విశ్వాసంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు.దీంతో పద్మనాభం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.వైకుంఠ ఏకాదశి నాడు స్వామిని దర్శించుకుని భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందారు.ఎన్నడూ లేనివిధంగా భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు, భక్తబృందం అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు, సర్పంచ్ పాప, ఎంపిటీసీ లక్ష్మి త్రి, పిఏసిఎస్ అధ్యక్షులు కృష్ణంరాజు, అన్నమయ్య, నాయకులు దాము, నారాయణరావు, సత్యనారాయణ, అప్పలరాజు పద్దు, ఎర్రినాయుడు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలలో పోలీస్ కమీషనర్ ఆదేశాలు పాటించాలి

### మల్కాపురం సిఐ గొలగాని అప్పారావు



గాజువాక, డిసెంబర్ 30, ప్రభాతవార్త

న్యూ ఇయర్ వేడుకలలో పాల్గొనే వారు నగర పోలీస్ కమీషనర్ శంకభత్ర బ్యాగచి ఆదేశాలు పాటించాలని లేనియెడల కఠినచర్యలు తప్పవని మల్కాపురం పోలిస్టేషన్ హౌస్ ఆఫీసర్ (సిఐ) గొలగాని అప్పారావు తెలిపారు. ఆయన మంగళవారం వార్త ప్రతినిధితో మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకల కోసం నగర పోలీస్ కమిషనర్ కఠిన మార్గదర్శకాలు విడుదల చేశారని అన్నారు. ఈవెంట్లకు ముందస్తు అనుమతి తప్పనిసరి అని,సీసీటీవీ కెమెరాలు, భద్రత ఉండాలని పేర్కొన్నారు. డ్రగ్స్, అశ్లీలతకు తావులేకుండా వేడుకలు జరుపుకోవాలని చెప్పారు. మహిళల రక్షణ కోసం శిశక్తి టీమ్స్ఖి అందుబాటులో ఉంటాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడితే రూ.10,000 జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. పౌర జీవనానికి ఇబ్బందులు కల్గించిన వారు, సంఘ విద్రోహ శక్తులు ఎంతటి వారైనా ఉక్కు పాదంతో తొక్కేస్తామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి, పౌరులకు ముందుగా నూతన సంత్సరం శుభాకాంక్షలు అని తెలిపారు.

## డిప్యూటీ ఎండిఒగా పదోన్నతి పొందిని నూర్జహానకి ఘన సత్కారం



పద్మనాభం, డిసెంబరు 30, ప్రభాతవార్త

మండలంలో రెడ్డిపల్లి, పొట్నూరు గ్రామాలకి కార్యదర్శిగా పనిచేసిన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండల డిప్యూటీ ఎండిఒగా పదోన్నతిపై వెళ్లిన నూర్జహాన్ ను మంగళవారం పద్మనాభం మండల పరిషత్ సమావేశ మందిరంలో నాయకులు, అధికారులు ఘనంగా సన్మానించారు. నూర్జహాన్ మండలంలో పదిహేను సంవత్సరాల పాటు ప్రజలకి సేవలందించారని నాయకులు పేర్కొన్నారు. అయితే విడిఓగా ఉద్యోగంలో చేరి డిప్యూటీ ఎండిఒగా ఈనెల 31 న పదవీ విరమణ చేయనున్నారని అన్నారు. అనంతరం నూర్జహాన్ ను శాలువలు,బహుమతులతో నాయకులు, గ్రామ సచివాలయ సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయుమ,దాము, ఆదిబాబు, ఈశ్వరరావు, నందీష్, మజ్జి శ్రీను, సూపరింటెండెంట్ పాల్గొన్నారు.

## విశాఖలో తగ్గిన క్రైమ్ రేట్


**లా అండ్ ఆర్డర్ కేసులు 20 శాతం.. క్రైమ్ కేసులు 12 శాతం తగ్గుముఖం వార్షిక నేర సమీక్ష వివరాలను వెల్లడించిన సీపీ శంఖబ్రత బాగ్చి**



(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

గడిచిన ఏడాదితో పోలిస్తే లా అండ్ ఆర్డర్, క్రైమ్ విభాగాలలో నేరాల శాతం తగ్గుముఖం పట్టినట్టు సీపీ శంఖబ్రాత భాగ్చి తెలిపారు. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం నగర పోలీస్ కమిషనరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోవార్షిక నేర సమీక్ష వివరాలు వెల్లడించారు. లా అండ్ ఆర్డర్ కేసులు 20 శాతం తగ్గాయని అలాగే క్రైమ్ 12 శాతం తగ్గిందని సీపీ తెలిపారు. గత మూడేళ్లుగా మహిళలపై దాడులు 22 శాతం తగ్గగా,చిన్నారులపై లైంగిక వేధింపుల కేసులు కూడ తగ్గాయని, మొత్తంగా అన్ని విభాగాల్లో క్రైమ్ కేసులు తగ్గాయని చెప్పారు. గత ఏడాది హత్యలు 24 జరిగితే, ఈ ఏడాది 35 నమోదు అయ్యాయన్నారు. మహిళలపై హత్యాచారాలు గత ఏడాది 126 జరిగితే, ఈ ఏడాది 63 జరిగాయని తెలిపారు. మొత్తంగా సైబర్ క్రైమ్‌లో 1020 కేసులు పరిష్కరించామని, ఇప్పటి వరకు లోన్ యాప్ ద్వారా 126 మంది బాధితులకు 56 లక్షలు రికవరీ చేసి అందించామని తెలిపారు.చోరీకి సంబంధించిన 4959 కేసులలో బాధితులకు రూ10.56 కోట్లు రికవరీ చేసి ఇచ్చామన్నారు. గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్నామని, ఏడాది 40 కేసులు నమోదు చేసి 10.147 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుందామని వెల్లడించారు. అలాగే 19.2 లీటర్ల యష్ ఆయిల్ కూడా పట్టుకున్నామని తెలిపారు. నగరంలో 13వేల సి సి కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా 15 డ్రోన్లు 22 పోలీస్ స్టేషన్ల పరిధిలో పని చేసేలాగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా 453 కేసులు నమోదు చేశామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే పోగొట్టుకున్న చోరీకి గురైన సెల్ ఫోన్ల రికవరీ పెరిగిం దన్నారు. ఆరు మందిని హత్య చేసిన కేసులో ఒకరికి ఈ ఏడాది ఉరిశిక్ష పడిందని తెలిపారు. అలాగే సింహాచలం, దువ్వాడ ప్రాంతాల్లో రెండు పోలీస్ అవుట్ పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా కమిషనరేట్ పరిధిలోని 2576 మంది పోలీసులకు రూ.30లక్షలు భీమా అందజేశామన్నారు. 2024లో 1182 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, ఈ ఏడాది తగ్గాయని తెలిపారు. అలాగే జరిగిన ప్రమాదాలపై జాతీయ రహదారుల శాఖతో నివారణ నివారణ కోసం చర్చిస్తున్నామన్నారు.రూ.17 కోట్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన చలానాలు విధించామని తెలిపారు. అలాగే సుమారు లక్ష మంది వాహన చోదకుల లైసెన్స్ సస్పెండ్ చేశామని తెలిపారు. బెగ్గింగ్ ఫ్రీ సిటీగా చేయడానికి 200 మందిని అదుపులోకి తీసుకొని రీ హ్యాబిటేషన్‌కి తరలించామన్నారు. సైబర్ క్రైమ్ కేసుల పరిష్కారంలో రాష్ట్రం లోనే విశాఖ పోలీసుకు ఏబీసీడీ అవార్డ్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. వచ్చే కొత్త సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఆధునిక టెక్నాలజీ ఏఐ సహాయంతో విశాఖను బెస్ట్ ట్రాఫిక్ నియంత్రణ జోనుగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. డీసీపీలు మణికంఠ చందోలు, మేరీ ప్రశాంతి, క్రైం డీసీపీ కె. లతామాధురి, ట్రాఫిక్ ఏడీసీపీ కె.ప్రవీణ్ కుమార్, ఎస్బి ఏడీసీపీ బి.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.


## వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు



గాజువాక,డిసెంబర్ 30,ప్రభాతవార్త

గాజువాక 72వ వార్డు పాతకర్నవానిపాలెం రామాలయంలో మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామివారికి వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు జ్యోతి దంపతులు, వేలాదిగా భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వారం గుండా వెళ్లి స్వామివారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. ముక్కోటి దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన పుణ్య ఫలం లభిస్తుందని అన్నారు. రవికుమార్ శర్మ పంతులు ఆద్వర్యంలో ఉదయం ఐదు గంటల నుండి పూజలు ప్రారంభం అయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరసపల్లి అప్పారావు, కార్యదర్శి సాలాపు నూకరాజు మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమించే వారికి గుర్తింపు తప్పక లభిస్తుంది : ప్రభుత్వ విప్ గణబాబు



గోపాలపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో పార్టీ పరంగా ఉత్తమ సేవలు అందించి పనిచేసిన కార్యకర్తలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో ఉత్తమ కార్యకర్తల ఎంపిక పారదర్శకంగా జరిగిందని, వారందరికీ లోకేష్ స్వయంగా ప్రశంసా పత్రాలను పంపారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, బొమ్మిడి రమణ, ఎస్ రాజశేఖర్, జి.చిన్న తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గణబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నాయని తెలిపారు.

## జూదం ఆడుతున్న ఏడుగురి అరెస్ట్

ఆనందపురం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

మండలంలోని సొంట్యాం శివారున పేకాడుతున్న ఏడుగురు వ్యక్తులను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. బహిరంగ ప్రదేశంలో జూదం ఆడుతున్నట్టు అందిన సమాచారం మేరకు ఎస్ఐ శివ సిబ్బందితో దాడి చేయగా ఏడుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద రూ. 6వేలు నగదును, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## న్యూ ఇయర్ వేడుకలు జోష్‌గా జరుపుకోండి

**హద్దులు మీరితే మాత్రం కఠిన చర్యలే -న్యూ ఇయర్ ఈవెంట్స్ నిర్వహించే హోటల్స్, క్లబ్స్, పబ్స్ నిర్వాహకులకు మార్గదర్శకాలు -ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించండి - విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి**



(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)

న్యూ ఇయర్‌లోకి అడుగు పెట్టేందుకు ఇంకా కొన్ని గంటలకు మాత్రమే సమయం ఉంది. ఈ నూతన సంవత్సర వేడుకలు లైఫ్ లాంగ్ గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ ప్లాన్ చేసుకుంటుంటారు. కొన్నిచోట్ల ఇప్పటికే వేడుకల జోష్ ఊపందుకుంది. ఇదే సమయంలో న్యూ ఇయర్ వేడుకల పేరుతో మితిమీరి ప్రవర్తిస్తే మాత్రం ఊరుకునేది లేదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఆనందంగా గడపాల్సిన సమయంలో హద్దులు దాటి ప్రవర్తిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి అపశ్రుతులకు తావులేకుండా న్యూ ఇయర్ వేడుకలు చేసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే న్యూ ఇయర్ వేడుకలు నిర్వహిస్తున్న హోటల్స్, క్లబ్బులు, పబ్బుల నిర్వహకులకు మార్గదర్శకాలను తెలియజేశారు.. పోలీసులు అనుమతులు లేకుండా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించరాదని హెచ్చరించారు.హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలకు మార్గదర్శకాలు నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి నూతన సంవత్సరం రాత్రి వేడుకల సంబంధించి హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలకు మార్గదర్శకాలను జారీచేశారు.హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు, కార్యక్రమాలు/ఈవెంట్స్ నిర్వహించాలనుకుంటే, వారు విశాఖ పోలీసు కమిషనర్‌కి అనుమతి కోసం ముందుగా దరఖాస్తు చేసుకోవాలి.ఏపీ పబ్లిక్ సేఫ్టీ (మెజర్స్) ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్, 2013 ప్రకారం, కార్యక్రమ నిర్వాహకులు తమ సంస్థలోని అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లలో రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. అలాగే, పార్కింగ్ ప్రదేశాల్లో కూడా రికార్డింగ్ సౌకర్యం ఉన్న సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. ప్రతీ జంక్షన్ వద్ద పోలీస్ టీం ఉంటుంది. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను.కార్యక్రమ నిర్వాహకులు మరియు నిర్వహణ ప్రదేశంలో ట్రాఫిక్ నిర్వహణ, భద్రత/ప్రవేశం కోసం సరైన సెక్యూరిటీ గార్డులను నియమించాలి. ఎక్కువ సంఖ్యలో ప్రవేశం / నిష్క్రమణ ద్వారాలు ఏర్పాటు చేయాలి.నిర్వాహకులు లేదా ఆర్గనైజర్లు ఈ విషయాలు జాగ్రత్తగా పరిగణించాలి. దుస్తులు, నృత్యాలు, చర్యలు, మాటలు అన్నీ సముచితమైన దృక్పథంతో ఉండాలి. ఏటువంటి అశ్లీలత లేదా న్యూడిటీ ఉండకూడదు.ప్రైవేటు రిసార్టు యాజమాన్యాలు 24/7 ఒక సుపర్వైజర్ లేదా గార్డుని వారి స్విమ్మింగ్ పూల్ వద్ద నియమించి, మద్యం మత్తులో ఉన్న ఎవ్వరినీ కూడా స్విమ్మింగ్ పూల్ లోనికి ప్రవేశించకుండా తగు చర్యలు తీసుకోవాలి.శబ్ద స్థాయిలు 45 డెసిబెల్స్ లేదా దాని కంటే తక్కువగా ఉండాలని నిర్ధారించాలి.కార్యక్రమ నిర్వహకులు, ఈవెంట్ ప్రదేశంలో ఎలాంటి ఆయుధాలను అనుమతించరాదు, దీనిని పాటించని యెడల నిర్వహుకులపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయి. కార్యక్రమ నిర్వాహకులు, సామర్థ్యాన్ని మించిపోయే పాస్‌లు/టికెట్లు/కూపన్లు ఇవ్వరాదు, ఎందుకంటే ఇది చట్టసమ్మతమైన మరియు శాంతియుత పరిస్థితులను కాపాడలేకపోవచ్చు. కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయాలి, ట్రాఫిక్ స్వేచ్ఛగా ప్రవహించడంలో ఎలాంటి అడ్డంకులు లేకపోవడం నిర్ధారించాలి.ఆర్గనైజర్లు ప్రాంగణంలో శాంతియుత వాతావరణం, క్రమబద్ధతను నిర్వహించాలి. కపుల్‌ల కోసం నిర్వహించే కార్యక్రమాలు, పబ్‌ల, బార్‌లలో మైనర్లను ప్రవేశపెట్టకుండా జాగ్రత్త పడాలి. కార్యక్రమాల నిర్వాహకులకు కఠినంగా హెచ్చరించబడింది ఎలాంటి వ్యక్తికి మాదకద్రవ్యాలు, నార్కోటిక్, సైకోట్రోపిక్ పదార్థాలను ఉపయోగించడానికి అనుమతి ఇవ్వరాదు. నిర్వాహకులు ఈ విషయాన్ని అడ్డుకోవడంలో విఫలమైతే, వారిపై చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయి, డ్రగ్స్ రహస్యంగా అమ్మబడే పార్కింగ్ ప్రాంతాలు మరియు ఇతర ప్రదేశాలపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నిర్వాహకులు ప్రాంగణంలో వ్యవస్థీకృత పార్కింగ్, ప్రవేశనిష్క్రమణ ద్వారాల ముందు ట్రాఫిక్ నిర్వహణ కోసం సరిపడిన సంఖ్యలో భద్రతా గార్డులను నియమించాలి. నిర్వాహకులు ఎక్సైజ్ విభాగం అనుమతించిన సమయానికి మించి మద్యం అందించకూడదు.మద్యం సేవించి ఉన్న కస్టమర్లను వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరడానికి డ్రైవర్లు/క్యాబ్‌లను అందించే అవసరమైన ఏర్పాట్లు చేయడం పబ్‌లు/బార్‌ల నిర్వహకుల బాధ్యత.ఏ విధమైన మందుగుండు సామాగ్రి ప్రదర్శించడం లేదా ఉపయోగించడం చేయరాదుజిల్లా అగ్నిమాపక అధికారి/రీజనల్ అగ్నిమాపక అధికారి ఇచ్చిన సూచనలను తప్పకుండా అనుసరించాలి. చైన్ స్నాచర్లు మీ చుట్టుపక్కలు ఉండవచ్చును కనుక మీ యొక్క విలువైన వస్తువులు, బ్యాగులు, జాగ్రత్తగా చూసుకోవాలి.నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్కె బీచ్, భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో"శక్తిటీమ్స్"లను ఏర్పచినారు. కనుక మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే, సంబంధిత"శక్తిటీమ్స్"లను సంప్రదించండి.క్రింది సూచనలను స్టార్ హోటల్స్, పబ్‌లు, క్లబ్‌లు, బార్లు మరియు రెస్టారెంట్లు ప్రవేశ ద్వారం , నిష్క్రమణల వద్ద ప్రదర్శించాల్చి.మద్యం తాగి వాహనం నడపడం మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 185 ప్రకారం నేరం. అనుమతించబడిన మద్యం పరిమితి: రక్తంలో 30 మి.గ్రా/100 మి.లీ లేదా దాని కంటే తక్కువ (30 మైక్రోగ్రామ్/100 మి.లీ). బ్రెత్ అనలైజర్ ద్వారా రికార్డ్ చేసినప్పుడు ఇంతకంటే ఎక్కువ ఉంటే, ఇది చట్ట ఉల్లంఘన. .మీరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారితమైతే, మీపై పోలీసులు కేసు నమోదు చేస్తారు. ఆ పరిస్థితిలో, మీతో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వ్యక్తి ఉంటే, అతను కూడా బ్రెత్ టెస్ట్ చేయించుకోవాలి. అతను మద్యం సేవించనట్లు తేలితే, వాహనం అతనికి అప్పగించబడుతుంది. లేకుంటే, వాహనం తాత్కాలికంగా పోలీసు స్టేషన్‌కు తరలించబడుతుంది. వాహనాన్ని తిరిగి పొందడానికి, తదుపరి పని దినంలో మీ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్స్ , వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో కలిసి పోలీసు స్టేషన్‌కు రావాలి. పోలీసుల సమన్లు వచ్చినప్పుడు కోర్టులో హాజరుకావాలి. మీపై చార్జ్ షీట్ దాఖలు చేయబడుతుంది. శిక్షలు ఇలా ఉంటాయి మద్యం తాగి వాహనం నడపడం కోసం జరిమానా రూ. 10,000 /లేదా 6 నెలల జైలుశిక్ష.డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుంది.మైనర్‌లు వాహనాన్ని నడపకూడదు. ఈ విషయంలో వాహన యజమానులపై బాధ్యత విధించబడుతుంది. ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసివేయకూడదు. శబ్ద కాలుష్యాన్ని నివారించాలి.వాహనాలను అధిక వేగంతో, ప్రమాదకర డ్రైవింగ్ మరియు ప్రజా ప్రదేశాల్లో రేసింగ్ చేయడం కూడా మోటార్ వాహనాల చట్టం సెక్షన్ 183, 184 ప్రకారం శిక్షార్హం."డిజిగ్నేటెడ్ డ్రైవర్" అనే సదుపాయాన్ని వినియోగదారులకు వివరించి, వారికి కనిపించే ప్రధాన ప్రదేశాల్లో ప్రదర్శించాలి. ఈ విధానం ప్రకారం, డ్రైవర్ రోజంతా మద్యం సేవించకుండా సహప్రయాణికులను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లాలి. ఇది వారి భద్రత కోసం అవసరమైన చర్యగా అమలు చేయాలి.నగరంలో గల అన్ని లాడ్జీల, హోటళ్లు, రిసార్టులు యందు, హోం స్టేలు, పార్టీ హాలులు, క్లబ్బులు, పబ్బులు, పార్కులు, బీచ్ లు, గంజాయి, ఇతర మాదకద్రవ్యాల సేవించే నిర్మానుష్య ప్రాంతాల యందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.నగరంలో గల పాత డ్రగ్ పెడ్లర్ల పై, డ్రగ్స్ సరఫరా చేస్తున్నారన్న అనుమానిత వ్యక్తులపై పూర్తి నిఘా ఉంటుంది.బస్సు స్టాండ్లు, ఎయిర్పోర్ట్‌లు, రైలు స్టేషన్లు, హైవే లు, చెక్ పోస్టు, నగర సరిహద్దుల వద్ద, జనసమ్మర్ధ ప్రాంతాలలో నిత్యం తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది.డ్రగ్స్ తో సంబంధముతో ఎన్డిపిఎస్ కేసు నమోదు కావడం జరిగితే సదరు నిందితులకు నాన్ బైలబుల్, కఠిన కారాగార శిక్షలతో పాటుగా, పెద్ద మొత్తం లో జరిమానాలు ఉంటాయి.నూతన సంవత్సరం కార్యక్రమ నిర్వాహకులు తప్పనిసరిగా నో డ్రగ్స్/ నో స్మోకింగ్ బోర్డులను కార్యక్రమం నిర్వహించే ఆవరణలో ఏర్పాటు చేయాలి.డిసెంబర్ 31 న నగరంలో పోలీసులు మరియు ఈగల్ టీంలు కలిసి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరిగితుంది.నగరంలో ఎక్కడైనా డ్రగ్స్ ఉన్నట్లు లేదా డ్రగ్స్ సేవిస్తునట్లు అనుమానం కలిగితే నగర పోలీసు కమిషనర్ గారి ఫోన్ నెంబర్ 7995095799 కు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నం 1972 కు లేదా ఎన్.సి.బి మానస్ హెల్ప్ లైన్ నం 1933 కు తెలియజేయగలరు, వివరాలు తెలిపిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని సీపీ తెలిపారు.

## ఆత్మీయ కలయిక



గోపాలపట్నం, డిసెంబర్ 30, ప్రభాతవార్త

నాలుగున్నర దశాబ్దాల కాలంనాటి తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తమ తమ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1978-79 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయ కలయికను ఏర్పాటు చేసుకొని తమ చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. చిన్నయ్య, శ్రీనివాసు, సూర్యారావుల నేతృత్వంలో వీరంతా కలుసుకొని అనుభవాలను జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకుల ను చెప్పుకున్నారు. ప్రతి ఏడాది ఇదే మాదిరిగా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

## సమాజ ప్రగతిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయం

### రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గంటా నూకరాజు -ఎస్సిఆర్‌డబ్ల్యుఏ భీమిలి యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్స్ పంపిణీ



విశాఖపట్నం- ప్రభాతవార్త

సమాజ ప్రగతిలో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి గంటా నూకరాజు కొనియాడారు. భీమిలిలోనే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో మంగళవారం ఎస్సీఆర్డబ్ల్యుఏ భీమిలి యూనిట్ సభ్యులకు డైరీలు, స్వీట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట నూకరాజు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని అన్నారు. విపత్కర సమయాల్లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్య పరుస్తున్నది జర్నలిస్టులే అని కొనియాడారు. సమాజాన్ని ప్రభావితం చేసే వార్తా కథనాల ద్వారానే సమాజ అభివృద్ధితోపాటు ప్రజలు చైతన్యవంతులు అవుతారని, ఆ తరహాలో జర్నలిస్టులు ప్రయత్నం చేయాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు అద్వితీయమని ప్రశంసించారు. భవిష్యత్‌లో స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. మరో అతిథి జీవిఎంసీ 3వ వార్డు టీడీపీ అధ్యక్షులు గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ నిత్యం ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని కొనియాడారు. స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ మాట్లాడుతూ గడిచిన దశాబ్ద కాలంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం సహా పునఃచరణ తరగతులు నిర్వహిస్తూ విలువలతో కూడిన పాత్రికేయులను తయారు చేయడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని అశోక్ చెప్పారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా ఎస్సీఆర్డబ్ల్యూఏ భీమిలి యూనిట్ సభ్యులకు డైరీలు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి క్రి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎం.పీ.ఏ.రాజు, కార్యదర్శి గణపతిరావు,రోజా ఇతర సీనియర్ పాత్రికేయులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు

(విశాఖ క్రైమ్- ప్రభాతవార్త)



విశాఖ నగర ప్రజలందరికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి 'నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా సురక్షి తముగా, ఆనందోత్సహాలతో జరుపుకుంటూ తెలిపిన ట్రాఫిక్ నిబంధనలను పాటించి పోలీసు లకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్ ఆంక్షలు ఇవే.. వేమన మందిరం నుండి డిఎల్‌వో జంక్షన్ వరుకు గల ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై వాహనదారుల భద్రత దృష్ట్యా తేది 31122025 ది రాత్రి 8 గంటల నుండి తేది 1012026 తెల్లవారుఝామున 5 గంటల వరకు వాహనములు, పాదచారుల రాకపోకలు అనుమతించ బడవు. సంపత్ వినాయక టెంపుల్: 01వ తేదిన సంపత్ వినాయక గుడి వద్ద వాహనములకు పూజ జరిపించుకొనువారు వారి యొక్క వాహనములను గోటీ సన్స్ నుండి కళామందిర్ వరకు రోడ్డుకి ఎడమ వైపున వాహన రాకపోకలకు ఆటంకము కలుగ కుండా ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకొనవలెను. అదేవిధముగా రోడ్డుకు కుడి వైపున జి.వి.యం.సి కమీషనర్ బంగ్లా నుండి వేమన మందిరం వరకు ఒకే ఒక వరుసలో పార్కింగ్ చేసుకొనవలెను. గుడి ముందు వాహన పూజలు అనుమతింపబడవు.పార్కు హోటల్ నుండి ఎన్టీఆర్ స్టాట్యూ వరకు తేది 31122025 రాత్రి 8 గంటల నుండి తేది 1012026 తెల్లవారుఝామున 5 గంటల వరకు ఎలాంటి వాహనాల రాకపోకలు , పార్కింగ్ చేయుటకు అనుమతించబడవు. రాత్రి 8 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు బిఆర్టిఎస్ రోడ్ హనుమంతవాక నుండి అడవివరం జంక్షన్, గోశాల జంక్షన్ నుండి వేపగుంట జంక్షన్, పెందుర్తి జంక్షన్ నుండి ఎన్ఏడి జంక్షన్ మీదుగా కాన్వెంట్ జంక్షన్ వరకు మధ్య లైను ముసివేయబడును. అత్యావసర వాహనాలు ఇరువైపులా ఉన్న సర్వీసు రోడ్డు గుండా ప్రయాణించవలెను మరియు వాహనదారుల భద్రత దృష్ట్యా రాత్రి 10 గంటల నుండి ఉదయం 5 గంటల వరకు మద్దిలపాలెం జంక్షన్ నుండి రామా టాకీస్ వరకు ఉన్న బిఆర్టిఎస్ రోడ్ మధ్య లైను మరియు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న అండర్పాస్ మూసివేయబడును అని ప్రజలు గమనించ మనవి. ఆర్కె బీచ్ కు వచ్చు సందర్శకుల వాహనాల పార్కింగ్ స్థలములు: బీచ్ సందర్శకులు తమ వాహనములను పోలీసులను సూచించిన పార్కింగ్ స్థలములలో పార్కు చేసికొని కాలినడకన బీచ్ కు రావలెను. సి ఆర్. రెడ్డి జంక్షన్, ఆల్ ఇండియా రేడియో జంక్షన్ వైపు నుండి వచ్చు వాహనదారులు వారి వాహనములను, ఏపీఐఐసీ గ్రౌండ్ లోను తమ వాహనములను పార్కు చేసుకొనవలెను.కలెక్టర్ ఆఫీస్, కోస్టల్ బాటరీ, నౌరోజీ రోడ్, పందిమెట్ట వైపు నుండి వచ్చు వాహనదారులు వారి వాహనములను గోకుల్ పార్కు, సీ పెరల్ 1,2, 3 పార్కింగ్ ప్రదేశంలలో పార్కు చేసుకొనవలెను.సిరిపురం, పార్కు హోటల్ వైపు నుండి వచ్చు వాహనచోదకులు తమ వాహనము లను ఆంధ్ర యూనివర్సిటీ ఎక్సిబిషన్ గ్రౌండ్ లోను మరియు డచ్ హౌస్ అపార్ట్మెంట్స్ ముందు గల జీవీఎంసీ పార్కు నందు పార్కు చేసుకొని బీచ్ రోడ్డు లోకి రావలెను.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే నిర్వాహకులు నిబంధనలు ప్రకారం సరియైన సమయానికే కార్యక్రమాలు ముగించాలి. వాహనాలను సక్రమంగా పార్కింగు చేయుటకుగాను స్థలమును కేటాయించి అదనపు సెక్యూరిటీ సిబ్బందిని వాడవలెను. వాహన రాకపోకలకు ఇబ్బంది కలిగించరాదు. ప్రతీ జంక్షన్ వద్ద పోలీస్ టీం ఉంటుంది. కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండవలెను. మద్యం త్రాగి వాహనములు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వాహనాలను నడిపే వారిపై ఆల్కో మీటర్లతో ప్రత్యేక డ్రైవ్లు తేది 31122025 ది రాత్రి 8 గంటల నుండి తేది 1012026 తెల్లవారుఝామున 05:00 గంటల వరకు నిర్ హించబడును. అటువంటి సంఘటనల్లో వారి వాహనాన్ని సీజ్ చేసుకొని నిందితులను డ్రంకెన్ డ్రైవ్ నేరం కింద కేసులు బుక్ చేసి సంబంధిత కోర్టులలో హాజరు పెట్టబడును. ఆకతాయిలను, మితిమీరి ప్రవర్తించే వారిపై, రోడ్లపై చిందులు తొక్కే మందుబాబులపై టౌన్ న్యూసెన్సు కేసులు మరియు బహిరంగంగా మద్యం సేవించేవారిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసి తగు చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.ఇష్టానుసారంగాను మద్యం సేవించి వాహనా లను నడిపేవారిని చిత్రీకరించేందుకు బాడీ వార్న్ కెమెరాలను ,వీడియో కెమెరాలను ఉపయోగించి, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.ద్విచక్ర వాహనం పై ముగ్గురు ప్రయాణించడం (ట్రిపుల్ డ్రైవింగ్), మైనర్ లు వాహనాలు నడపడం, వాహనాలను అతి వేగంగా నడపడం, సైలెన్సర్ తీసి మరియు హారన్స్ అదే పనిగా మ్రోగించిశబ్ద కాలుష్యం చేసే వాహనములను, రాంగ్ రూటులలో డ్రైవ్ చేయడం, వాహనం పై విన్యాసాలు చేయడం, జిగ్ జాగ్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయడం, రాంగ్ పార్కింగ్ చెయ్యడం, బైక్ రైడర్ మరియు బైక్ వేనుకకూర్చున్న వ్యక్తి (పిలియన్ రైడర్) హెల్మెట్ ధరించకుండా ఉన్నా, ట్రాఫిక్ సిగ్నల్స్ అతిక్రమించడం మొదలైన చర్యలను నిరోధించడానికి ప్రత్యేక బలగాలను రంగంలోకి దింపి అటువంటి వారి వాహనములను సీజ్ చేసి, వారి డ్రైవింగ్ లైసెన్సు లను రద్దు చేసి, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనములు ఇచ్చిన యెడల పిల్లల పైన మరియు వాహన యజమానుల పైన క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.హెల్మెట్ ధరించకుండా మోటార్ సైకిళ్ళపై ప్రయాణించడం ప్రమాదం , నేరము. కావున అటువంటి వారిపై కేసులను నమోదు చేయబడును. వాహనములను అనుమతి లేని చోట పార్కింగ్ చేయరాదు. అట్లు చేసిన యెడల అట్టి వాహనములను టోయింగు చేసి కేసు నమోదు చేయబడును. బీచ్ రోడ్డు: నూతన సంవత్సర వేడుకలలో భాగంగా బీచ్ రోడ్డులో చాలా మంది సందర్శకులతో రద్దీ గా ఉంటుంది కావున ప్రజల సౌకర్యార్థము సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, ప్రమాదాలు జరుగకుండా, ఆకతాయి చేష్టలు నిరోధించుటకై తగు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. శుభాకాంక్షలు తెలిపే నెపంతో ఇతర మహిళల చేతులను పట్టుకొని వేధించడము, అసభ్యకర పదజాలం ఉపయోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును. అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయబడును. డ్రోన్ కెమెరాలతో బీచ్ పరిసర ప్రాంతములలో నిఘా పెట్టడము జరిగినది. ఫైర్ క్రాకర్సను (బాణాసంచా) బీచ్‌లో కాల్చరాదు.నూతన సంవత్సరం సందర్భంగా సందర్శకులు బీచ్‌లో రాత్రి సమయం లో సముద్ర స్నానానికి దిగరాదు. డ్రగ్స్ వినియోగం పూర్తిగా నిషిద్ధం మరియు చట్ట ప్రకారం శిక్షార్హమైన నేరం, డ్రగ్స్ వినియోగించి పట్టుబడినట్టు అయితే వారితో పాటూ నిర్వహించిన ప్రాంత యాజమాన్యం మరియు నిర్వాహుకులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుంది.నగర పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు అనుమానం కలిగినా సీపీ గారి వాట్సాప్ నంబర్ కు 7995095799 పోలీసు హెల్ప్ లైన్ 112 కు తెలియజేయవలసినదిగా, తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని నగర పోలీసు వారి విజ్ఞప్తి. చైన్ స్నాచార్లు మీ చుట్టుపక్కలు ఉండవచ్చును కనుక మీ యొక్క విలువైన వస్తువులు, బ్యాగులు, జాగ్రత్తగా చూసుకోవాలి.నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్.కె బీచ్, భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో షీటీమ్స్‌లను ఏర్పచినారు. కనుక మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే, సంబంధితషీటీమ్" లను సంప్రదించండి. డ్రగ్స్ కోసం తెలిస్తే సమాచారం ఇవ్వండి నగరంలో ఎక్కడైనా డ్రగ్స్ ఉన్నట్లు లేదా డ్రగ్స్ సేవిస్తునట్లు అనుమానం కలిగితే నగర పోలీసు కమిషనర్ ఫోన్ నెంబర్ 7995095799, ఈగల్ టోల్ ఫ్రీ నం 1972,ఎన్.సి.బి మానస్ హెల్ప్ లైన్ నం 1933,డైల్112 కు తెలుపగలరు, వివరాలు తెలిపిన వ్యక్తుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సిపి శంఖబ్రత బాగ్చి తెలిపారు. విశాఖ నగరాన్ని రోడ్డు ప్రమాదరహిత నగరంగా తీర్చిదిద్దటానికి సహకరించి నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలని ఆయన కోరారు..

## ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్నిట్యూట్ ఓనర్స్ నూతన భవనం ప్రారంభం



గాజువాక,డిసెంబర్ 30,ప్రభాతవార్త

ఆటో నగర్‌లో ఏపీ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్నిట్యూట్ ఓనర్స్ అసోసియేషన్ నూతన భవనాన్ని మంగళవారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి టెక్నికల్ విద్య అత్యంత అవసరమని, నిరుద్యోగ యువతకు అత్యున్నతమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించాలని, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నిరుద్యోగ యువత శిక్షణ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్నిట్యూట్ అసోసియేషన్ అధ్యక్షులు కరణం కనకారావు, కోశాధికారి ప్రసాద్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఆసుపత్రిలో టోమోథెరపీ ఎక్విప్మెంట్ ప్రారంభించిన ఎంపీ శ్రీ భరత్

ఆరిలోవ, డిసెంబర్ 30, ప్రభాతవార్త



రాష్ట్రంలో మొదట టోమోథెరపి రాడిక్సాక్ట్ ఎక్విప్మెంట్ మహాత్మా గాంధీ క్యాన్సర్ రీసెర్చ్ ఇన్నిట్యూట్‌లో మంగళవారం విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి శ్రీ భరత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విపరీతంగా సమాజంలో క్యాన్సర్ వ్యాధి పెరుగుతుందని, దీనికి కారణం జీవనశైలి మార్పులు ముఖ్యంగా మనం బయట తీసుకునే ఆహారం, అదే విధంగా కలుషితమైన కాలుష్యం కారణంగా క్యాన్సర్ వ్యాధి మరింత వ్యాప్తి చెందుతుందని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలకు క్యాన్సర్ వ్యాధి వచ్చినప్పుడు ఆరోగ్యశ్రీలో చికిత్స పొందిన మరలా క్యాన్సర్ పెరిగినప్పుడు చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులకు లోనై ఆ కుటుంబం రోడ్డుపై వచ్చే పరిస్థితి చూస్తున్నామని, ఈ విషయంపై బసవతారక హాస్పిటల్స్ తోపాటు మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్స్ కలిసి ఈ సమస్య పరిష్కారానికై ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మురళీకృష్ణ వూన్న మాట్లాడుతూ టోమోథెరపీ రాడిక్సాక్ట్ ద్వారా అడ్వాన్సుడ్ ప్రికాషన్ అడాప్టివ్ రేడియో థెరపీ అందించవచ్చునని తెలిపారు. దీని ద్వారా క్యాన్సర్ గడ్డను కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని చుట్టూ ఉన్న ఆరోగ్యకర అవయవాలకు తక్కువ నష్టం కలిగే విధంగా రేడియేషన్ చికిత్స అందించవచ్చునని పేర్కొన్నారు. 20 సంవత్సరాలుగా క్యాన్సర్ చికిత్సలో విశిష్ట సేవలు అందిస్తూ ఇప్పటివరకు రెండు లక్షల పైగా రోగులకు మెరుగైన సేవలు మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్ సమగ్ర క్యాన్సర్ చికిత్సను అందిస్తుందని తెలిపారు.

vsp - 12_vsp - 12.qxd 12/31/2025 12:28 AM Page 1






# జిల్లాలో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్స్, సర్వే సమస్యలను త్వరితగతిన పూర్తిచేయాలి

**- జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు ఐటిడిఏ పిఓ తిరుమణి శ్రీ పూజ**

**పాడేరు,డిసెంబర్30, ప్రభాతవార్త**



జిల్లా లోని మండల రెవెన్యూ అధికారి, ఆర్వో లాగిన్ లో పెండింగ్ లో ఉన్నటువంటి మ్యుటేషన్స్, రీ సర్వే త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ పాడేరు, ఐటిడిఏ పీవో తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. మంగళవారం ఐటిడిఏ పీవో తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారులు, మండల రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్,రీ సర్వే సంబంధిత సమస్యలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు పెండింగ్ ఉన్నటువంటి భూ సంబంధిత సర్వేలపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్నటువంటి మ్యూటేషన్స్, రీసర్వే సంబంధిత సమస్యలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరిష్కారం కాని సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తేవాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలో రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ శతశాతం పూర్తి చేయాలనీ, పంపిణీలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. రెన్యువల్ కొరకు చౌక ధరల దుకాణాల సంబంధిత దస్త్రాలను ఆర్డీవో కార్యాలయానికి పంపించి అనుమతులు తీసుకోవాలన్నారు. స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్ల నమోదు, తొలగింపు సమగ్ర సమాచారంతో చేపట్టాలన్నారు. పెండింగ్ లో ఉన్న సభ్యుల ఈ కెవైసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా మంజూరైన గృహాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలను నిరంతరం పర్యవేక్షించి, పూర్తి అయిన నిర్మాణాలకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలన్నారు. జీవో ఎమ్ఎస్ 23 ప్రకారం లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాలను గుర్తించాలన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొనుటలో ప్రభుత్వ రాయితీలను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఇంచార్జ్ పివో శుభం నొక్వాల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, పాడేరు ఇంచార్జ్ ఆర్ డివో లోకేశ్వరరావు, వివిధ మండలాల రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు గిరి కైలాస క్షేత్రంలో వెలసిన శ్రీ పద్మావతి లక్ష్మీ సమేత వైభవ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**పాడేరు,డిసెంబర్30, ప్రభాతవార్త:**



పాడేరు గిరి కైలాస క్షేత్రంలో వెలసిన శ్రీ పద్మావతి లక్ష్మీ సమేత వైభవ వెంకటేశ్వర స్వామి వారి ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసారు.ఉదయం నుంచి ప్రత్యేక పూజలు ప్రసాద పంపిణీ భక్తులకు భగవద్గీతను మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.తమర్భ నరసింగరావు,సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం, ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి, కిముడు ప్రభాకర్ కాత్యాయని, కొట్టగుల్లి రామారావు, భాగ్యలక్ష్మి, సిద్దనాతి కొండలరావు, రవి కొమ్మోజి వెంకటరమణ, దాసరి నాకు, దిలీప్, ఈశ్వరమ్మ, జ్యోతి, పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సిల్వర్ పతకాలు సాధించిన నాగి రెడ్డి

**ఏటపాక: డిసెంబర్ 30 (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని నల్ల కుంట గిరిజన ఆశ్రమ పాఠశాల లో పి.డి. గా పనిచేస్తున్న యస్.నాగిరెడ్డి డిసెంబర్ 27,28 తేదీ ల్లో పన్నెండవ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర చాంపియన్షిప్ 2025 డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ వేదిక లో ముప్పై సంవత్సరాల వయసు నుండి నూట పది సంవత్సరాల వయసు వరకు వివిధ కేటగిరీలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో షాట్ ఫుట్ లో గోల్డ్ మెడల్, వంద .మీ పరుగు పందెంలో సిల్వర్ మెడల్ జావెలిన్ త్రో లో సిల్వర్ మెడల్ సాధించి జనవరి ముప్పై నుండి ఫిబ్రవరి రెండు వరకు రాజస్థాన్ లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.ఇన్ని విజయాలు సాధించి పతకాలు సాధించి పాఠశాలకు పేరు తెచ్చినందుకు అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తోటి ఉపాధ్యాయులు, ప్రముఖులు అభినందించారు.

## యువత గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**పాడేరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త:**



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పాడేరు ఎస్సై జి. గోవిందరావు ఆధ్వర్యంలో కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులకు సమాజంపై గంజాయి ఇతర మాదకద్రవ్యాల యొక్క ప్రభ్వావ,వాటి యొక్క దుష్పరిణామాలు నివారణ చర్యలలో యువత యొక్క పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనముచిట్టబ్బాయి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, ఉన్నతమైన చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ జి.గౌరీ శంకర్రావు, పాడేరు ఎస్సై జి.గోవిందరావు కానిస్టేబుల్ పడాల్ కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

**పాడేరు, డిసెంబర్ 30, ప్రభాతవార్త**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఈసందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాలు మేరకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాసి రాము,కిల్లు చంద్రమోహన్ కుమార్ కిల్లు రాధాకృష్ణం నాయుడు, కొణతాల సతీష్ ,లకేరత్నబాయి, పలాసి రమణమ్మ జంపరంగి సత్తిబాబు, మోద స్వరూప, టి సత్యవతి, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అడ్డతీగల-రంపచోడవరం ఆర్టీసీ బస్సుల కొరత.. ప్రయాణికుల అవస్థలు

**అడ్డతీగల, డిసెంబర్ 30, ప్రభాతవార్త**




అడ్డతీగల నుంచి రంపచోడవరం వెళ్లే ఆర్టీసీ బస్సుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం మారేడుమిల్లి నుంచి ఉదయం 10.45 గంటలకు, మధ్యాహ్నం 2.45 గంటలకు, అలాగే పాడేరు నుంచి చోడవరం వెళ్లే బస్సు సాయంత్రం 7 గంటలకు మాత్రమే ఈ మార్గంలో సేవలందిస్తున్నాయి. అయితే ఇవన్నీ బయటి డిపోల నుంచి వచ్చే సర్వీసులు కావడంతో అడ్డతీగల చేరేసరికి బస్సులు పూర్తిగా నిండిపోతున్నాయి. ఫలితంగా అడ్డతీగల నుంచి రంపచోడవరం వెళ్లాలనుకునే ప్రయాణికులకు చోటు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది.ప్రత్యామ్నాయం లేకపోవడంతో ప్రయాణికులు తప్పనిసరిగా ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. దీంతో అదనపు ఖర్చు భరించాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గిరిజనులు వివిధ ప్రభుత్వ పనుల నిమిత్తం, ఉన్నతాధికారులను కలవాలంటే రంపచోడవరం వెళ్లక తప్పని పరిస్థితి. అయితే నేరుగా బస్సు సౌకర్యం లేకపోవడంతో అడ్డతీగల నుంచి గంగవరం వెళ్లి, అక్కడి నుంచి ఆటోలో రంపచోడవరం చేరాల్సి వస్తోంది. గతంలో రంపచోడవరం అడ్డతీగల మధ్య షటిల్ సర్వీస్ బస్సు నడిచేదని, ఆ సర్వీసు పునఃప్రారంభం చేస్తే తమ సమస్యలు తీరతాయని ప్రయాణికులు కోరుతున్నారు. ఉదయం 10 గంటల లోపు రంపచోడవరం చేరుకునేలా బస్సు సౌకర్యం లేకపోవడంతో అధికారులు కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న సమయానికి కలవలేకపోతున్నామని పలువురు తెలిపారు.అడ్డతీగలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ అనేక మంది గిరిజనులు రంపచోడవరం వెళ్లాల్సి ఉంటుందని, ఈ నేపథ్యంలో ఆర్టీసీ ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. గోకవరం నుంచి అడ్డతీగలకి ఎక్కువ సర్వీసులు నడుస్తున్నందున, వాటిలో ఒక బస్సునైనా రంపచోడవరం అడ్డతీగల మార్గంలో కేటాయించాలని ప్రయాణికుల డిమాండ్.

## వేటమామిడి గ్రామంలో ఎంపీడీఓ తనిఖీ

**అడ్డతీగల డిసెంబర్ 30 ప్రభాతవార్త**



అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామాన్ని మంగళవారం ఎంపీడీఓ కుమార్ సందర్శించారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించి, తడి పొడి చెత్త వేరు చేసి ఇంటింటి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సి ఆర్ పి కి సూచించారు. వాటర్ ట్యాంక్‌కు ప్రతిరోజూ క్లోరినేషన్, 15 రోజులకు ఒకసారి శుభ్రపరిచే పనులు చేయాలని, ట్యాంక్ పరిసరాల్లో పిచ్చి మొక్కలు తొలగించాలని ఆదేశించారు. కరెంట్ మీటర్‌కు ప్రమాదం లేకుండా బోర్డు ఏర్పాటు చేసి కప్పివేయాలని, ట్యాంక్‌కు తెలుపు రంగు వేయించాలని పంచాయతీ కార్యదర్శికి తెలిపారు.

## పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే సీలేరు పాఠశాల విద్యార్థిని నందిని మృతి

**- వారిపై చర్యలు తీసుకోకపోతే జి.ఎస్‌యు ఆందోళన**

**పాడేరు,డిసెంబర్ 30, ప్రభాతవార్త**



సీలేరు పాఠశాల విద్యార్థిని నందిని మృతి కేవలం పాఠశాల యజమాన్యం మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా అధికారులు వలనే జరిగిందని వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మాధవరావు డిమాండ్ చేసారు. అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సిలేరు బాలికల ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువు చున్న విద్యార్థిని నిమ్మ గొంది గ్రామానికి చెందిన పాంగి నందిని మరణించడానికి ప్రధాన కారణం విద్యాశాఖ, మరియు పాఠశాల యాజమాన్యం నిర్లక్షయం వలనే విద్యార్థిని మృతి చెందడానికి కారణమని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిదే మాధవరావు అన్నారు. అదేవిధంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వార్డెన్ ఇతర పాఠశాలల్లో అదనపు బాధ్యతలు చేపట్టడం వలన పర్యవేక్షించలేని పరిస్థితులు నెలకొని ఉన్నాయన్నారు. వార్డెన్ ఒక్కరే అన్ని చోట్ల వార్డెన్ పోస్టులో ఉండడం వలన పర్యవేక్షణ లేని కారణంగా ఇటువంటి సంఘటన జరిగిందన్నారు. విద్యార్థి మృతి ఘటన ప్రధానంగా పర్యవేక్ష ణలోపంగా తెలుస్తుందని జి ఎస్ యు పేర్కొంది. విద్యార్థినికి ఒక్క బ్లడ్ లేని కారణంతో చనిపోవడం ఏమిటి అనే అనుమానాలు వ్యక్తమవుతుందన్నారు.ఒక్కరోజు వ్యవధి కాలంలో విద్యార్థిని చనిపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుందన్నారు. చనిపోయే చివరి రోజు వరకు విద్యార్థిని పట్టించుకోక పోవడం పాఠశాల, వార్డెన్, హెచ్ఎం ల నిర్లక్షయమే దీనికి ప్రధాన కారణం అని గిరిజన విద్యార్థి సంఘం ఆరోపించారు. అదే విదంగా డిడి , డిఈఓ లు గతంలో మరణించిన పాఠశాలలో పనిచేస్తున్నటువంటి యాజమాన్యంపై మండల విద్యాశాఖ అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మరణాలు ఎక్కువ జరుగుతున్నాయని అదేవిధంగా గిరిజన విద్యార్థి సంఘం ఎన్నో సార్లు ప్రతి పాఠశాలకు హెల్త్ వాలంటీర్లను నియమించాలని అధికారులకు కోరినా కనీసం పట్టించుకోకపోవడం వల్లనే మరణాలు అల్లూరి జిల్లాలో ఎక్కువ జరుగుతుందని అయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి ఎక్స్ గ్రేసియా కింద నష్టపరిహారం చెల్లించి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జి ఎస్ యు డిమాండ్ చేసింది. నిర్లక్ష్య ధోరణికి పాల్పడి విద్యార్థిని మరణానికి కారణమైన వార్డెన్, హెచ్ఎంలపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో గిరిజన విద్యార్థి సంఘం భారీ ఆందోళనాల చేపడతామని గిరిజన విద్యార్థి సంఘం హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు వర కిషోర్, మాధవ్ బాబుజి, పార్థు, అనిల్, కుమార్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆదుకోవాలని మంగళగిరి పార్టీ కార్యాలయంలో అర్జీ జీ.కే వీధి మండల టిడిపి నాయకులు

**గూడెం కొత్తవీధి, డిసెంబర్ 30, (ప్రభాతవార్త)**



మండలంలోని రింతాడ పంచాయతీ ఆసరాడ గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త సలిమితి జగదీశ్వరరావుకు పార్టీ అందించనున్న భీమా 5,00,000/ నగదుతో కుటుంబ సభ్యులకు ఆదుకోవాలని సంబంధిత పత్రాలు మంగళగిరి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమర్పించడం జరిగిందని గూడెం కొత్త వీధి తెలుగుదేశం పార్టీ సంకాడ పంచాయతీ కార్యకర్తలు సమర్పించారు.ఈ సందర్భంగా పార్టీ తమ కార్యకర్తలను ఆదుకోవడంలో ఎవ్వరిని వదలదని పార్టీ కార్యకర్తలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంకాడ గ్రామాకమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, లక్కవరపేట గ్రామాకమిటీ అధ్యక్షులు శెట్టి రామారావు, మండల ట్రెజరర్ తగ్గి శ్రీరాములు,సలిమితి బాబ్జి, సాగిన ప్రసన్నకుమార్, నామిని సలిమితి రాములమ్మ పాల్గొన్నారు.

## మండలానికి పూర్తిస్థాయి ఏ.టి.డబ్ల్యూ నీ నియమించాలి..

**- గాలికొండ ఎం.పి.టి.సి బుజ్జి బాబు డిమాండ్**

**గూడెం కొత్తవీధి,డిసెంబర్ 30 (ప్రభాతవార్త):**



జీ.కే వీధి మండలానికి ప్రత్యేకంగా పూర్తిస్థాయి ఎ.టి.డబ్ల్యూ నియమించాలని ప్రభుత్వానికి గాలికొండ ఎం.పి.టి.సి బుజ్జి బాబు డిమాండ్ చేశారు. మండలంలో వివిధ పాఠశాలలో జరుగుతున్న, వివిధ సంఘటనలు జరగకుండా ఉండాలంటే మండలానికి పూర్తి స్థాయి ఏ.టి.డబ్ల్యూ ను నియమించాలని ఆయన కోరారు.ఆదివారం సీలేరు బాలికల ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పాంగి నందిని మరణం గత నెలలో జర్రెల బాలుర పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వంటి సంఘటనలు జరగకుండా పాఠశాల సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసేందుకు అధికారులు పూర్తిస్థాయి ఏ.టి.డబ్ల్యూ.ఓను నియమించి ఉంటే ఇటువంటి సంఘటనలు జరిగేవి కాదన్నారు.కనుక జిల్లా కలేక్టర్,ఐటిడిఎ పిఒ.తక్షణమే పూర్తి స్థాయి ఎ.టి.డబ్ల్యూ నియమించాలని ప్రతి పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్స్,హాస్టల్లో వంటకుక్‌లను నియమించాలని బుజ్జి బాబు కోరారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు

**రాజవొమ్మంగి, డిసెంబరు 30, ప్రభాతవార్త**



జడ్డంగి పోలీస్ స్టేషన్ ఎదురుగా 516 ఈ జాతీయ రహదారిపై మంగళవారం సి. ఐ. గౌరీశంకర్ ఆధ్వర్యంలో జడ్డంగి ఎస్. ఐ చినబాబు, పోలీసులు ఆకస్మికంగా పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేని వాహనదారులకు ఎస్.ఐ చినబాబు జరిమానాలను వేయడం జరిగింది. వాహన నిబంధనలను ప్రతీ వాహనదారులు పాటించాలని సి. ఐ. అవగాహనను కల్పించారు. ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో సి. ఐ. గౌరీశంకర్, ఎస్. ఐ చినబాబు, హెడ్ కానిస్టేబుల్ లు సుబ్బారావు, గోవిందరాజులు ఏ. పి. ఎస్. పి. సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**డుంబ్రిగుడ: డిసెంబర్: 30:(ప్రభాతవార్త)**



మండలంలోని అరకుపాడేరు జాతీయ రహదారిలోని జైపూర్ కూడలిలో రెండు బైకులు ఢీ కొన్నాయి. ఈ సంఘనటలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. డుంబ్రిగుడ మండలం గుంటగన్నెల, పంచాయతీ గేదలబందకు చెందిన ద్విచక్ర వాహనదారులు అరకులోయవైపు వెళ్తున్నారు. ప్రమాదవశాత్తు పక్కపక్కన ఢీ కొట్టడంతో ఇద్దరు గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్స్ లో క్షతగాత్రులను అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**- జిల్లా అధ్యక్షులుగా ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా ముఖి శేషాద్రి ఎన్నిక**

**పాడేరు, డిసెంబర్ 30 ప్రభాతవార్త:**



అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరిసీతారామరాజు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు గిరిజన ఉద్యోగుల సంఘ భవనంలో ఎన్నికల ప్రధాన అధికారి పలాసి కృష్ణారావు,అసిస్టెంట్ ఎన్నికల అధికారి జి.వి.వి.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్నికలు జరిగాయి.ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఏ ప్యానెల్ నామినేషన్ వేయకపోవడంతో నామినేషన్ వేసిన మాసాడి ఈశ్వరరావు,ముఖి శేషాద్రి ప్యానెల్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల ప్రధాన అధికారి పలాసి కృష్ణారావు,అసిస్టెంట్ ఎన్నికల అధికారి ప్రసాద్ ప్రకటించారు.గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షులుగా మాసాడి ఈశ్వరరావు,ప్రధాన కార్యదర్శిగా ముఖి శేషాద్రి,మహిళా సెక్రటరీగా శెట్టి శాంత కుమారి,కోదాడి కారిగా వలసనాయిని కొండలరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీగా మినుముల ప్రసాదరావు,జోన్ ఆరకు వైస్ ప్రెసిడెంట్ గా చెందా బాలకృష్ణ జాయింట్ సెక్రటరీగా పాంగి నందో, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పేటేలీ ఆనందరావు, కొర్ర అమర్నాద్,, కొర్ర రమేష్,జోన్ పాడేరు, 2 వై స్ ప్రెసిడెంట్ గా రేగం అనిల్ కుమార్,జాయింట్ సెక్రటరీగా కూడా ఈశ్వరరావు,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాలురు రామచంద్ర రాజు,చెప్పాలి యువరాజు,నందోలీ మహేష్,జోన్ 3 పెదబయలు వై స్ ప్రెసిడెంట్ గా చెందా బాలకృష్ణ,జాయింట్ సెక్రటరీగా పలాసి తిరుపతి రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రెడ్డి కమల కుమారి,పళ్ళుల లింగన్న, జోన్ 4చింతపల్లి వైస్ ప్రెసిడెంట్ గా కురుస శివ ప్రసాద్,జాయింట్ సెక్రటరీగా చింతర్ల సతీష్ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కూడా స్వామి నందన్,కొర్ర మల్లేశ్వరరావు,గంప సింహాచలం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు ప్రకటించారు.జిల్లా నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

## ఫిబ్రవరి నుంచి మీ ఇంటికి.. మీ డాక్టర్ వైద్యులు, నర్సు, ఫార్మసిస్టు తదితర ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, డిసెంబరు 30, ప్రభాతవార్త**

మీ ఇంటికి మీ డాక్టర్ ప్రాజెక్టును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఏపీ రాష్ట్ర శాఖ, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఫౌండేషన్, న్యూఢిల్లీ ఆర్థిక సాయంతో పశ్చిమలో ప్రారంభం కానుంది. పేద, మారుమూల మరియు అందుబాటులోలేని గిరిజన కుటుంబాలకు ఈ ప్రాజెక్టు వర్తిస్తుందని పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్యక్షులైన గవర్నర్ ప్రారంభించను న్నారు. జిల్లాలో రూ.8.41 కోట్లతో మూడేళ్ల పాటు ఈ ప్రాజెక్టు అమలు అవుతుంది. ప్రజలకు మొ బైల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ఇంటి వద్దకే ప్రాథమిక వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థతో కలిసి మొబైల్ హెల్త్ క్లినిక్స్ నిర్వహణతో ప్రజారోగ్య వ్యవస్థను బలో పేతం చేయడం, మాతా శిశు మరణాలు తగ్గించడం, సంక్రమణ వ్యాధుల నియంత్రణ, ప్రాజెక్టు ప్రాంతం లో నూరు శాతం టీకాలు అందించడం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. మొబైల్ హెల్త్ క్లినిక్ నిమిత్తం డాక్టర్, నర్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్ పోస్టు లకు అభ్యర్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నా మని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. డాక్టర్, నర్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం డాక్టర్లకు విద్యార్హత: ఎంబీబీఎస్, ఎండి, నెలవారీ వేతనం: రూ.80 వేలు, నర్సుకు విద్యార్హత: జీఎన్ఎం, బీఎస్సీ చదివి ఉండాలి. నెలవారీ వేతనం: రూ.25 వేలు, పార్మసిస్టుకు ఆర్హత: బి.పార్మసీ, డిప్లొమా ఇన్ ఫార్మసీ చదివి ఉండాలి. నెలవారీ వేతనం: రూ 18 వేలు, డ్రైవర్: హెవీ వాహనాలు నడిపేందుకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి, కనీసం అయిదేళ్ల అనుభవం అవసరం. వేతనం: రూ.18 వేలు డాక్టర్, నర్స్, ఫార్మసిస్టు పోస్టులకు మహిళా అభ్యర్థులే అర్హులు. డ్రైవర్ పోస్టుకు స్త్రీ, పురుషులు అర్హులు, ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో కూడిన దరఖాస్తులను జనవరి 15 2026లోపు పంపాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలైన ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగా భారీ అన్న సమారాధన

**- వేలాది మంది భక్తులు హాజరు**

**పాడేరు,డిసెంబర్30, ప్రభాతవార్త**



ముక్కోటి ఏకాదశి సందర్భంగా పాడేరు పట్టణం గుడివాడ కొండపై వెలసిన భూదేవి శ్రీదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ విరాట్ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని వేలాది మంది భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తుల సహకారంతో 3000 వేల మంది అన్న సమారాధన కార్యక్రమం హాజరై స్వామి వారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

